ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 275, పేజీలు : 10+6 వెల : 6.50

**డ్రైవర్ వద్ద రూ.5 కోట్ల నగదు స్వాధీనం**
5లో

**అక్రమంగా అమెరికాలోకి.. 97వేల మంది అరెస్టు**

# కులగణనకు కేబినెట్ ఓకే

## ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు
## ఆర్‌అండ్‌బిలో 467 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం
## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు అనుమతి
## హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిప్లాంట్‌కు గ్రీన్‌సిగ్నల్



**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మంత్రి మండలి సమావేశం సీఎం జగన్ అధ్యక్షతన సచివాలయంలో జరిగింది.38 అజెండా అంశాలు కీలకంగా జరిగిన ఈ మండలి బేటీలో కీలక తీర్మానాలు చేసారు.ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల ఆర్డర్ డ్రాఫ్ట్-2023కు మంత్రి మండలి ఆమోదంతెలిపింది. రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టాలనే ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో ఇటీవల మొత్తంగా రూ.19,037 కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. 69,5656 మందికి ఈ పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు లభిస్తాయి. రూ.4,640కోట్లు పెట్టుబడితో చిత్తూరు జిల్లా పుంగనూరులో ఎలక్ట్రిక్ బస్సుల తయారీ పరిశ్రమ, విజయనగరంజిల్లా ఎస్‌కోటలో జెఎస్‌డబ్ల్యూఇండస్ట్రియల్‌ను రూ.531 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తారు. శ్రీకాకుళం జిల్లా అచ్యుతాపురం ఎస్‌ఈజెడ్‌లో స్టైల్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.166 కోట్లు పెట్టుబడితో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్ తయారీ యూనిట్‌ను, నెల్లూరుజిల్లా కృష్ణపట్టణం కోస్టల్ ఆంధ్రా పవర్‌లిమిటెడ్(రిలయన్స్ పవర్) తన పారిశ్రామిక కార్యకలాపాన్ని మార్చుకునేందుకు సమావేశంలో నిర్ణయం చేసారు. వీటన్నింటికి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ధర్మల్ పవర్ స్థానంలో కొత్త తరహా, సాంప్రదాయేతర పర్యావరణహిత గ్రీన్ హైడ్రోజన్,గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ప్లాంటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.దీనికి రూ.6,174 కోట్లు పెట్టుబడి అవుతుంది.ఇవి కాక తూర్పుగోదావరి జిల్లా కడియం వద్ద రూ.4వేలు కోట్లుతో ఆంధ్రా పేపరు లిమిటెడ్ విస్తరణ,విశాఖ పట్టణం జిల్లా అచ్చుతాపురం ఎస్‌ఈజెడ్‌లో ఏటీపీ టైర్ లిమిటెడ్ విస్తరణను రూ. 679కోట్లు పెట్టుబడి చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సమీపంలో ఎలక్ట్రోస్టీల్ లిమిటెడ్ కంపెనీని రూ.933 కోట్లు పెట్టుబడి విస్తరించేందుకు. ఏలూరు జిల్లా కొమ్మూరు వద్ద రూ.114 కోట్లు పెట్టుబడితో శ్రీవెంకటేశ్వర బయోటెక్ లిమిటెడ్‌కు, విశాఖ పట్టణం జిల్లా పద్మనాభ మండలం మద్దివద్ద రూ.50 కోట్లు పెట్టుబడితో ఒరిల్ ఫుడ్స్ లిమిటెడ్ ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.సంబంధిత ప్రతిపాదనలను మంత్రి మండలి సమావేశం ఆమోదించింది. వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు,వైఎస్సార్ కల్యాణ్‌మస్తు-షాది తోఫా మూడో విడత,జగనన్న విద్యాదీవెన మూడో విడుతకు ఆమోదం లభించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటా యిం పునకు పచ్చజెండాను సీఎం జగన్ ఊపారు.

≫2

## చంద్రబాబుపై కేసులు
# రాజకీయ కుట్రలే
## సిఎంపై గవర్నర్ కేంద్రానికి ఫిర్యాదు చేయాలి: మీడియాతో టిడిపి నేతలు

**అమరావతి, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పిచ్చి సిఎం పిచ్చి పనులపై ప్రజలంతా ఆలోచన చేయాలని, కక్షసాధింపులే ధ్యేయంగా బతుకుతున్న జగన్ వద్ద నిజంగా చంద్రబాబు తప్పుచేశారనే ఆధారాలు ఉంటే, నాలుగేళ్లపాటు ఆగేవారా? అని టిడిపి శ్రేణులు ప్రశ్నించాయి. ఇసుకాసురుడు జగన్ రెడ్డి రూ.40వేల కోట్ల ఇసుక దోపిడీని టిడిపి అధినేత చంద్రబాబు ఆధారాలతో సహా ప్రజల ముందు పెట్టారన్న అక్కసుతోనే ఆయనపై ఇసుక కేసు పెట్టారని విమర్శించారు. నాలుగేళ్లలో టిడిపి నేతలపై ఇటీవల చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులకు సంబంధించి ఏ ఒక్క కేసులో అయినా ఈ ప్రభుత్వం చార్జిషీట్ వేసిందా? అని నిలదీశారు. రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా పెడుతున్న కేసులు కాబట్టే చార్జిషీట్లు వేయటంలేదని అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గతంలో దేశంలో అధ్వాన్న రాష్ట్రంగా బీహార్ పేరు చెప్పేవారని, ఇపుడు ఆస్థానాన్ని ఎపి భర్తీ చేసిందన్నారు. ఎపిని పరిపాలిస్తున్న

≫2



## యథావిధిగా చంద్రబాబు
# బెయిలు షరతులు
## రాజకీయ ర్యాలీల్లో పాల్గొన రాదు మీడియాతో మాట్లాడ కూడదు -హైకోర్టు తీర్పు

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల్లో ఇచ్చిన ప్రతి షరత్తును పాటించి తీరాల్సిందేనని ఏపీ హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పు స్పష్టం చేసింది.బెయిల్ షరతులను వక్రీకరించి వివరించే విధానాలపైన చంద్రబాబు న్యాయవాదులు సమన్వయంతో వ్యవహరించాలని హైకోర్టు వెల్లడించింది.హైకోర్టులో న్యాయవాదుల మధ్య వాద,ప్రతి వాదనలు సాధారణ న్యాయ ప్రక్రియని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఈ సందర్భంలో కొన్ని అంశాలపై చట్టబద్ధంగానే స్పష్టత కోసం ప్రశ్నలు వేస్తోంది.వీటికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రచారం చేయడం సరికాదని న్యాయస్థానం వ్యాఖ్యానించినట్లు సమాచారం.స్కిల్ స్కామ్ అంశాలను మీడియాతో మాట్లాడటం, రాజకీయ ర్యాలీల్లో పాల్గొన వద్దనే అంశాల్లో ఇచ్చిన ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు.లేని పక్షంలో మధ్యంతర బెయిల్ రద్దు అంశంపై నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించింది.అయితే చంద్రబాబు బెయిల్ షరతులను పాటిస్తున్నారా?లేదా అనే అంశంపై ఇద్దరు డీఎస్పీల పర్యవేక్షణకు సీఐడీ ప్రత్యేకంగా అనుమతికోరడం సరికాదని వ్యాఖ్యానించి, ఈ అభ్యర్ధనను తోసి పుచ్చింది. చంద్రబాబు బెయిల్‌పై అదనపు షరతులు విధించాలంటూ సీఐడీ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వెలువరించింది. స్కిల్ స్కామ్ కేసు అంశాలపై గతంలో ఇచ్చిన అన్ని షరతులు అన్ని పాటించాల్సిందేనన్నారు.

# ఓటర్ల చేరికకు ప్రత్యేక శిబిరాలు
## కార్డుల్లో తప్పుల సవరణకు అర్జీలు

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 3, ప్రభాతవార్త :** ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు సరిచేసేందుకు భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 4,5తేదీల్లో, డిసెంబర్ 3,4తేదీల్లో జిల్లావ్యాప్తంగా ప్రత్యేకశిబిరాలు నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. శిబిరాలు జరిగే తేదీల్లో బిఎల్‌ఓలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కేంద్రంలో ఉండి ఓటర్ల చేర్పులు, తొలగింపులు, ఓటరుకార్డులో తప్పులు సవరణ అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు. ఈశిబిరాలను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముసాయిదా జాబితాపై డిసెంబర్ 9వతేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించి డిసెంబర్ 26వతేదీలోపు వాటిని పరిష్కరించి 2024 జనవరి 5వతేదీన తుదిఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. 2024 జనవరి 1వతేదీనాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

**రుతుక్రమసమస్యలపై అవగాహన కల్పించండి : కలెక్టర్**

మహిళలు, బాలికల్లో రుతుసమస్యల పట్ల అవగాహన కల్పించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు జిల్లామెనుస్ట్రువల్ హెల్త్‌మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం కమిటీసభ్యులతో వర్చువల్‌గా సమావేశం అయిన ఆయన మాట్లాడుతూ రుతుక్రమం అనేది సృష్టిరహస్యమని అదిసామాజిక రుగ్మత కాదన్నారు. యునిసెఫ్ సహకారంతో ఏర్పడిన ఈకమిటీ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేసారు. శానిటరీ న్యాప్‌కిన్‌లను అందుబాటులో ఉంచాలని రుతుక్రమం అంటే రుగ్మతగా భావిస్తున్నారని, ఈఆలోచనా విదానాన్ని మార్చేందుకు కమిటీ కృషిచేయాలని సూచించారు. అవగాహనాలేమీ, సాంప్రదాయ కట్టుబాట్ల కారణంగా రుతుక్రమం గురించి మాట్లాడేందుకు జంకుతున్నారని తెలిపారు. ఈపరిస్థితిని మార్చేందుకు కమిటి సభ్యులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, యునిసెఫ్ ప్రతినిధి డాక్టర్ ప్రభాత్, ఎన్ఎస్ఎల్.రెడ్డి, దోవిందరాజులు, ఐసిడిఎస్ పిడి జి.ఉమాదేవి, డిఈఓ రేణుక, డిపిఓ జయచంద్రగాంధీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రుక్మాంగదయ్య తదితరులు పాల్గొన్నారు.

**15వతేదీ నుండి ధాన్యం కొనుగోలు : జాయింట్ కలెక్టర్**

ఎన్‌టిఆర్ జిల్లాలో ఈనెల 15వతేదీ రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లాజాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఉదయం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మిల్లర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది ఖరీఫ్‌సీజన్‌లో జిల్లావ్యాప్తంగా ఉన్న 169 క్లస్టర్ రైతుభరోసా కేంద్రాల ద్వారా 1.38లక్షలటన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్లు పాత్రపై ఇప్పటికే ప్రభుత్వం విధివిదానాలను రూపొందించిందన్నారు. మిల్లర్ల వద్ద సమస్యలు పరిష్కరించేందుకు ప్రతిమిల్లుకు కస్టోడియల్ అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి రైతుల వద్దనుండి పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిజియం జి.వెంకటేశ్వర్లు, డిఎస్ఓ మోహన్‌బాబు రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.



ఎన్‌టి ఆర్‌జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

# తెలంగాణలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
## మొదలైన నామినేషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్3:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేసింది.అధికారులు ఫారం-1 నోటీసును జారీ చేసిన అనంతరం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. నోటిఫికేషన్ ప్రకటించిన తర్వాత 119 నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు నామినేషన్లు స్వీకరించడం ప్రారంభించారు. ఈనెల 10 వరకు అభ్యర్థులు ప్రతి రోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈనెల 13న నావమినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా ఈనెల 15 వరకు ఉపసంహారణకు గడువు విధించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చు. అయితే డిపాజిట్ మాత్రం ఒక దరఖాస్తుకు మాత్రమే తీసుకుంటారు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయరాదు. నామినేషన్ల దాఖలు లో ఆర్‌వో, ఏఆర్‌వో కార్యాలయం సమీపంలోని వంద మీటర్ల పరిధిలోకి గరిష్టంగా మూడు వాహనాలనే అనుమతిస్తారు.నామినేషన్ ప్రక్రియ,కార్యాలయం వెలుపుల వీడియో,సీసీటీవీ ద్వారా రికార్డు చేస్తారు. అభ్యర్థులునామినేషన్లను ఆన్‌లైన్‌లోనూ సమర్పించవచ్చని,ఈసీ అందుబాటులోకి తీసుకొచ్చిన సువిధ పోర్టల్‌ద్వారా ఆ సదుపాయం ఉందని అధికారులు చెప్పారు.కాగా, వారాలు, వర్జ్యాలు, ముహూర్తాలు, తిథుల ప్రకారం ఈనెల 7,9 తేదీల్లోనే ఎక్కువ మంది నామినేషన్ వేసే అవకాశం ఉంది.

## జగన్ ఆర్థిక వ్యవహారాల కేసు
# సిబిఐకి 'సుప్రీం' నోటీసులు



**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ ఆర్థిక వ్యవహారాలు, లావాదేవిలపై దాఖలైన పిటిషన్‌పై తదుపరి విచారణను శుక్రవారం సుప్రీంకోర్టు 2024 జనవరికి వాయిదా వేసింది.వైకాంగ్రెస్ పార్టీకి చెందిన తిరుగుబాటు అభ్యర్ధి నర్సాపురం ఏంపీ కనుమూరి రామ కృష్ణంరాజు ఈ పిటిషన్ దాఖలు చేసారు.సీఎం ఆర్థిక వ్యవహా రాలపై సీబీఐ విచారణను 10ఏళ్ళుగా విచారిస్తోందని పిటిషన్‌లో వివరిం చారు.ఈ కేసు విచారణను ఇతర రాష్ట్రాలకు బదలాయించాలని పిటిషనర్ కోరారు.సీబీఐ నమోదు చేసిన 11 కేసులు ఇప్పటి వరకు 3,041 సార్లు వాయిదాపడ్డాయి,వీటి విచారణ త్వరగా జరిపి నిందితులను శిక్షించాలన్న ఉద్దేశంతో సీబీఐలో కన్పించడం లేదని పిటిష నరు ఆరోపించారు.ఈ కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న జగన్‌కు ఇష్టానుసారంగా వాయిదాలు కోరే స్వేచ్ఛను ఇచ్చారు.దీని వల్ల ఈ కేసుల విచారణకు అంతులేకుండా పోతుంది. ప్రస్తుతం పరిస్థితులను బట్టి చూస్తుంటే కేసుల విచారణ ప్రారంభమయ్యే పరిస్థితే కనిపించడం లేదన్నారు. అందువల్ల సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుని వీటి విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని ఏంపీ కనుమూరి రామకృష్ణంరాజు తన పిటిషన్‌లో కోరారు. సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి,సహా ప్రతివాదులుగా ఉన్న అరబిందో, హెటిరో గ్రూప్, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్. ఎం. శ్రీనివాసరెడ్డి, కె.నిత్యానందరెడ్డి, పి.శరత్‌చంద్రరెడ్డి, బీపీ ఆచార్య, యద్దనపూడి విజ యలక్ష్మి,పీఎస్ చంద్రమౌలి, జగతి పబ్లికేషన్స్,జనని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.

# తెలంగాణ తరహాలోనే జనసేనతో పొత్తు
## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి


మీడియాతో మాట్లాడుతున్న పురందేశ్వరి

**కాణిపాకం, నవంబర్ 3 ప్రభాతవార్త:** లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.మేము ప్రశ్నలు లేవనెత్తాం కాబట్టి ఒంకొకరి మీద నెపం నెట్టాలని చూడడంఅనేది ప్రభుత్వ నిరంకుశత్వమేనని బిజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ధ్వజమెత్తారు. శుక్రవారం కాణిపాకం పర్యటనకువిచ్చేసిన ఆమె స్వామివారి దర్శనానంతరం బెంగుళూరు-తిరుపతి సిక్స్‌లేన్ రోడ్డు వద్ద ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రస్తుతం తెలంగాణలో బిజేపీ, జనసేన పార్టీల మధ్య పొద్దు వుందని, అలాగే రాష్ట్రంలో కూడా వుందని ఈపొత్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. అయితే టీడీపీతో పొత్తుల విషయం బిజేపీ పార్టీ అధిష్టానం నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. సాధారణంగా ఇతర పొత్తుల విషయం సమయానుకూలంగా ఎన్నికల ఒకటి రెండు నెలల ముందు నిర్ణయం తీసుకుంటారని పురందేశ్వరి తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ఇసుక విధానం వల్ల నిర్మాణ రంగం పూర్తిగా కుదేలైపోయిందని తెలిపారు. రోడ్లు, భవనాలు నిర్మాణం పూర్తిగానిలిచిపోయిందని తెలిపారు. దీనితో రాష్ట్రంలో సుమారు 35 నుండి 45 లక్షల కుటుంబాల భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని తెలిపారు. అలాగే నదుల్లో ఇసుక రీచ్‌లలో జెసీబిలు పెట్టి ఇసుకను తరలిస్తుండడంతో బోట్స్ మెన్ సొసైటీలు నిర్వీర్యమై పోయి వారి కుటుంబాలు ఆర్థికంగా చితికి పోత్తున్నాయని తెలిపారు. బిజేపీనే దేశంలో సబ్‌కే సాత్, సబ్‌కే వికాస్ అంటూ నిజమైన సామాజిక న్యాయం చేస్తోందని తెలిపారు. అలాగే చంద్రబాబు అరెస్ట్ అక్రమంగా జరిగిందని మొట్టమొదటిగా గళం విప్పిందే బిజేపీ పార్టీ అని ఆమె తెలిపారు. ఆయన పేరు ఎఫ్ఐఆర్‌లో లేకుండా వారికి నోటీసులు ఇవ్వకుండా వేళల్లో వున్నపళంగా అరెస్ట్ చేయడం అక్రమమని గళం విప్పింది తమపార్టీనేనన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బిజేపీపార్టీజిల్లా అధ్యక్షుడు ఎస్.జగదీశ్వర నాయుడు, ఉపాధ్యక్షుడు కెవి.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు షర్మిల మద్దతు
## ఆమె పార్టీ విధానం: సజ్జల



**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలన్న వైఎస్ షర్మిలమ్మ నిర్ణయం ఆమె పార్టీ విధానమైన అంశం కావొచ్చునని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఏపీలో పునర్జీవం అందించిన దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి ఆ పార్టీ తీరని అన్యాయం చేసిందన్నారు. వైఎస్ కుటుంబాన్ని కాంగ్రెస్ ఇబ్బంది పెట్టిందన్నారు. సోనియా దగ్గరికి వెళ్ళినప్పుడు జగన్‌తో పాటు షర్మిలమ్మ కూడా వచ్చిందన్నారు.షర్మిలమ్మ తెలంగాణ మెట్టింటినింటి ఆడపడచు అన్నారు.ఆమె తెలంగాణ రాష్ట్ర రాజకీయాలల్లో చురుగ్గా ఉన్నారన్నారు.అక్కడి స్థానికాంశాలు,పార్టీపరమైన విధాన నిర్ణయాల్లో భాగంగా షర్మిలమ్మ కాంగ్రెస్‌కు మద్దతిచ్చి ఉండొచ్చనన్నారు.సీఎం జగన్,తమ పార్టీ కచ్చితంగా కాంగ్రెస్ విధానాలను వ్యతిరేకిస్తుందన్నారు. ఇతర రాష్ట్ర రాజకీయాల్లో సీఎం జగన్ పెద్దగా పట్టించుకోరన్నారు.భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి బిజెపి ముసుగులో టీడీపీ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఆమె కేవలం చంద్రబాబును తిరిగి సీఎంను చేయాలనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నారన్నారు. చంద్రబాబు ఆయన ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు.ఉచిత ఇసుక పేరుతో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. తమ వారికి లబ్ధి చేకూరేలా రెండుసార్లు ఇసుక పాలసీని మార్చారన్నారు.టీడీపీ నాయకులు ఇసుక ద్వారా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. పురందేశ్వరి ఫిర్యాదు చేస్తే చంద్రబాబుపై కేసు ఎందుకు పెడతారని సజ్జల వ్యాఖ్యానించారు.


# పరాకాష్టకు చేరిన దళితుల అణచివేత
## టిడిపి నేత లోకేష్



**అమరావతి, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల సైకో పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, జగన్‌రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం

≫2

# దేవరకద్ర-కృష్ణా మధ్య విద్యుత్ రైలుమార్గం పూర్తి
## దక్షిణ మధ్య రైల్వే జిఎం జైన్



**గుంతకల్లు రైల్వే, నవంబర్ 3 ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో దక్షిణాది నుంచి వివిధ ప్రాంతాలకు విద్యుత్ రైళ్లతో నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్‌లోని మహబూబ్‌నగర్-కృష్ణాల మీదుగా ఇరువైపులా విద్యుత్ రైళ్లను నిర్వహించేందుకు ఏర్పాటు చేసి రైలు మారాలను మినహాయించి ప్రస్తుత రైలు నెట్‌వర్క్‌కు విద్యుద్దీకరణ ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసింది. తదుపరి దశలో, కొత్తగా, నిర్మించిన లైన్ల విద్యుదీకరణలో భాగంగా, దేవరకద్ర-కృష్ణా మధ్య 64కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గాన్ని నిర్దేశిత కాలవ్యవధిలో లోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులను శర వేగంగా చేపట్టి విద్యుద్దీకరించింది. దక్షణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలోని మహబూబ్‌నగర్-నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని మునీరాబాద్ నూతన రైలుమార్గం ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణా-దేవరకద్ర మధ్య నూతన బ్రాడ్‌గేజ్ లైన్ పనులు పూర్తి చేసి ఇటీవలే ప్రారంభించి, ఈ కొత్త మార్గంలో డెమో ప్యాసింజర్ రైలు సేవలను అక్టోబర్, 2023నుంచి అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం దేవరకద్ర-కృష్ణా సెక్షన్ హైదరాబాద్ నుంచి రాయచూర్, గుంతకల్లు, బళ్లారి, ఆసుపత్రి, హుబ్లీ, గోవా వంటి దక్షిణాద్రి రాష్ట్రాల్లోని అనేక ముఖ్యమైన నగరాలకు ఈ రైలు మార్గం అత్యంత ఉపయోగకరంగా ఉంటుంది.

# డిసెంబర్ 23నుండి వైకుంఠద్వార దర్శనం

23న వైకుంఠ ఏకాదశి, 24న ద్వాదశిఘడియలు,
ఈనెల 10న ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు విడుదల
ఆన్‌లైన్‌లో పదిరోజులకు 2.25లక్షల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో పదిరోజులకు 4.25లక్షలు టైమ్‌స్లాట్ టోకెన్లు

3లో




శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'చాణక్య డిఫెన్స్ డైలాగ్' కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్ఖడ్

# కులగణన సర్వేకు కేబినెట్ ఓకే

వెంటనే ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపాలన్నారు.జగనన్న ఆరోగ్య సురక్షపై స్టేటస్ రిపోర్టుకు ఆమోదం తెలిపింది.పలు పరిశ్రమలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది.కర్నూలులో రెండవ నేషనల్ లా యూనివర్సిటీకి మరో 100 ఎకరాల భూకేటాయింపు కేబినెట్ పచ్చిన ఆమోద ముద్రవేసారు.పోలవరం నిర్వాసితుల ఇళ్లపట్టాలు, స్థలాల రిజిస్ట్రేషన్కు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీల మినహాయింపు నిర్ణయానికి ర్యాటిఫై చేసింది.అణగారిన వర్గాల అభ్యున్నతికి కులగణన మరింత ఉపయోగపడుతుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.కులగణన బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కులగణనలో జరుగుతున్న జాప్యం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని సీఎం జగన్ అన్నారు.మంత్రులందరు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు ఆరోగ్య శ్రీపై మరోసారి అవగాహన కార్యక్రమం ఏర్పాటవుతుందన్నారు.6,790 ప్రభుత్వ స్కూళ్లలో ఫ్యూచర్ స్కిల్స్పై బోధన అన్నారు. క్రీడాకారుడు సాకేత్ మైనేనికి గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం మం త్రి మండలి తీసుకుంది.ఫెర్రో అల్లాయ్ కంపెనీలకు ఎలక్ట్రిసిటీ చార్జీల మినహాయింపు కల్పించారు.దీంతో ప్రభుత్వంపై రూ.766కోట్లు భారం పడుతుంది.50వేల మంది కార్మికులు ఆధారపడినందున నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6790 ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్రాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.కర్నూలు జిల్లాలో 800 మెగా వాట్ల పవన విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.పిడుగురాళ్ల మున్సిపాలిటీకి చెందిన ఎకరం భూమి తనఖాపై కేబినెట్లో చర్చ జరిగింది. మున్సిపాలిటీలో రూ.8కోట్ల రుణ సేకరణకు అను మతించాలని కేబినెట్కు పురపాలక శాఖ ప్రతిపాదించింది.రోడ్లు,భవనాలశాఖ గెస్ట్హౌస్లలో జాబ్ సోర్సింగ్ పద్ధతిలో 467 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలపనుంది.వ్యవసాయవ్యవసాయ,సహకార శాఖకు రూ.అయిదువేల కోట్ల గ్యారంటీ ఇస్తూ మార్క్ఫెడ్ ద్వారా రుణం ఇవ్వాలని నిర్ణయించారు.మార్కాపురం మెడికల్ కాలేజీలో న్యూరాలజీ డిపార్ట్మెంట్లో 21 పోస్టు క్రియేషన్కి కేబినెట్ ఆమోదం తెలిపింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించిన మంత్రిమండలి.ఐదేళ్ల అనుభవం ప్రతిపాదికన మూడు సెంట్లు ఇళ్ళ స్థలం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికల హామీని నిలబెట్టుకున్నట్లు ఈ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించిందని సందర్భంగా సీఎం జగన్ వెల్లడించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య శ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారు.

**విపక్షాల దుష్ప్రచారాన్ని బలియంగా తిప్పి కొట్టండి:** ప్రభుత్వంపై విపక్షాల దుష్ప్రచారాన్ని బలియంగా తిప్పి కొట్టాలని మంత్రిమండలి సమావేశం అనంతరం అందుబాటులో ఉన్న మం త్రులు,ఎంఎల్ఏలు, ఎంఎల్సీలతో సీఎం జగన్ వ్యాఖ్యానించారు.నేరాల చేసి,చేసి వ్యవస్థలను మేనేజ్ చేసి తప్పించుకోవాలని ప్రయత్నించిన చంద్రబాబు తాను తీసుకున్న గోతిలో తానేపడ్డారని సీఎం జగన్ అన్నట్లు సమాచారం. సామాజిక సాధికార యాత్రకు స్వచ్ఛందంగా జనం తరలివస్తున్నారంటే అది మన ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకం అన్నారు. 53 నెలల్లో మంచే చేసాం,ధైర్యంగా ప్రజల్లోకి వెల్దామన్నారు.మనం జనం మధ్యకు ధైర్యంగా వెళ్ళగలమన్నారు.చంద్రబాబు ఎన్ని తిప్పలు పడ్డా, జనం ఆయనను నమ్మరన్నారు.మనం ప్రజలతో మమైకమవుతూ జనం సహాయంతోనే తిరిగి అధికారంలోకి వస్తామన్నారు.

# చంద్రబాబుపై కేసులు రాజకీయ కుట్రలే

ఒక పిచ్చి వ్యక్తి వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రజలను, ప్రతిపక్షాలను వేధిస్తున్న తీరుని గురించి పక్క రాష్ట్రాలు కథలు కథలుగా చెప్పుకుంటున్నాయని, నిజంగా ఎపి ప్రజలకు సిగ్గుచేటని బొండా ఉమా పేర్కొన్నారు. పిచ్చి సిఎం పిచ్చి పాలనపై గవర్నర్ దృష్టి పెట్టాలని, పిచ్చోడి చేతిలో రాయిలా మారిన జగన్ పాలనపై గవర్నర్ కేంద్రానికి నివేదిక ఇవ్వాలన్నారు. నిజమైన కేసులంటే, జగన్పై సిబిఐ, ఇడి పెట్టిన కేసులు, ప్రివెంటీవ్ ఆఫ్ కరప్షన్ అంటే జగన్ ప్రజల నుంచి కొట్టేసిన రూ.43 వేలకోట్లను ఈడి చేయటంమే అన్నారు.

**జగన్రెడ్డి ఇసుక కుంభకోణంలో ప్రధాన ముద్దాయిగా వెంకటరెడ్డి జైలుకెళ్లటం ఖాయం:** చంద్రబాబు ఎన్నికల వరకు జైలులోనే ఉంటారంటున్న ఈ మంత్రులు, ప్రభుత్వాన్ని, ఏమనాలని మాజీ మంత్రి ఆనంద్ బాబు ప్రశ్నించారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెడుతూ, ఈ ప్రభుత్వం, సిఎం తమకు కొత్తదారి చూపాయన్నారు. భవిష్యత్లో టిడిపి అధికారంలోకి రాగానే నేడు తప్పుడు కేసులు పెట్టినవారంతా మూల్యం చెల్లించుకుంటారన్నారు. జగన్రెడ్డి ఇసుక కుంభకోణంలో వెంకటరెడ్డి ప్రధాన ముద్దాయిగా జైలుకెళ్లటం ఖాయం అన్నారు. కుట్రలు, కుతంత్రాలతో చంద్రబాబును జైల్లో పెట్టి అనందించాలనుకునే వారిని ప్రజలు పిచ్చి కుక్కల్ని తరిమినట్లు తరిమేయటం ఖాయం అని అన్నారు. సీనియర్ టిడిపినేత, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ, నాలుగేళ్లలో టిడిపి నేతలపై ఇటీవల చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులుకు సంబంధించి ఏ ఒక్క కేసులో అయినా ఈ ప్రభుత్వం చార్జిషీట్ వేసిందా? అని అన్నారు. రాజకీయంగా కక్ష తీర్చుకోవటానికే ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోందన్నారు. జగన్రెడ్డి అవినీతి కేసుల విచారణలో ఏళ్లతరబడి జరుగుతున్న జాప్యంపై న్యాయస్థానాలు సమాధానం చెబుతాయా?, ప్రధాని సమాధానం చెబుతారా? అని ప్రశ్నించారు.

# పరాకాష్టకు చేరిన దళితుల అణచివేత

వరకు ఎంతోమంది దళిత బిడ్డలు బలికాగా, తాజాగా మరో దారుణం చోటుచేసుకుందని టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్కుమార్ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగు గంటలపాటు చిత్రహింసలపాలు చేయటమే కాకుండా, దాహం వేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రం పోసి అవమానించారని లోకేష్ దుయ్యబట్టారు.. సిఎం జగన్కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళితులకు న్యాయం చేసేందుకు ఏర్పాటైన చట్టబద్ధ సంస్థకు అధిపతి అయిన ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్బాబు ఈ ప్రభుత్వంలో నేనే బాధ్యుడిని అని వాపోవటం జగన్ జమానాలో దళితులపై అణచివేత చర్యలకు పరాకాష్ట అని లోకేష్ పేర్కొన్నారు.

# రాజ్యసభ ఛైర్మన్కు క్షమాపణ చెప్పండి.. ఆప్ ఎంపీకి 'సుప్రీం'సూచన

**న్యూఢిల్లీ,నవంబర్3 :** సెలెక్ట్ కమిటీ వ్యవహారంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్కు బేషరతు క్షమాపణ చెప్పాలని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దాకు సుప్రీం కోర్టు సూచించింది. ఢిల్లీ సర్వీసెస్ బిల్లును పరిశీలించే సెలెక్ట్ కమిటిలో కొంతమంది ఎంపీల పేర్లను అనుమతి లేకుండా చేర్చారనే ఆరోపణలతో ఆప్ఎంపీ రాఘవ్ చద్దా పై నిరవధిక సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. దీని సవాలు చేస్తూ సుప్రీం కోర్టు చద్దా దాఖలు చేసిన పిటిషన్పై విచారణ జరుపుతోన్న సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. శుక్రవారం కీలక సూచనలు చేసింది.ఈ వ్యహారంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్ను కలసి బేషరతు క్షమాపణ చెప్పాలని చద్దాకు సూచించింది. అదే విధంగా రాజ్యసభ ఛైర్మన్ సైతం ఆప్ ఎంపీ క్షమాపణలను సానుభూతితో పరిగణనలోకి తీసుకుని,వివాద పరిష్కారానికి చొరవ చూపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది చద్దా పిటిషన్పై దీపావళి సెలవుల తర్వాత తదుపరి విచారణ చేపడతామని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఈమధ్యలో జరిగే పరిణామాలను తమకు తెలియజేయాలని అటార్నీ జనరల్ వెంకట రమణి కోరింది. ఇదిలా ఉండగా.. దిల్లీ బిల్లును పరిశీలించే ప్రతిపాదిత పెలెక్ట్ కమిటీ భాగస్వాములను చేయడానికి కొంత మంది ఎంపీల పేర్లను వారి అనుమతి తీసుకోకుండానే చేర్చారనేది చద్దాపై ఉన్న అభియోగం. ఇందుకుగానూ సభ నుంచి సస్పెండ్ చేయాలంటూ భాజపా ఎంపీలు తీర్మానాన్ని ఆమోదించారు. దీంతో ఆగస్టు 11 నుంచి ఆయనపై నిరవధిక సస్పెన్షన్ అమలులో ఉంది. ఈ వ్యహారంపై సభా హక్కుల కమిటీ విచారణ పెండింగ్ ఉంది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:03/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 338350
2nd Prize Rs.7000/- 11504
3rd Prize Rs.3500/-
25166 26148 55136 56268 60308
61530 66513 73312 86440 98720
4th Prize Rs.200/-
2386 2389 3520 4933 7351 7786 9591
9689 9889 9972
5th Prize Rs.100/-
0817 3812 5173 5907 5988 6050 6282
7041 7461 8566
6th Prize Rs.50/-
0036 1555 2688 4216 5235 6604 8993
0087 1597 2726 4232 5258 6903 9000
0199 1629 2734 4287 5322 6906 9056
0432 1673 2764 4297 5365 6937 9117
0610 1760 2789 4415 5484 6991 9145
0664 1808 2847 4676 5549 7008 9162
0692 1864 2877 4680 5572 7024 9231
0737 1914 2946 4768 5717 7136 9633
0827 2010 3121 4844 5722 7166 9752
0863 2109 3255 4910 6064 7241 9908
1013 2267 3369 4924 6197 7249
1025 2284 3448 5004 6200 7833
1176 2330 3544 5156 6332 7849
1260 2482 3979 5157 6462 8081
1380 2494 4146 5234 6534 8904

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 465872
2nd Prize Rs.7000/- 91292
3rd Prize Rs.3500/-
17362 18014 24279 31099 37039
40432 53978 56256 61498 70023
4th Prize Rs.200/-
0050 1326 1634 3090 3165 3498 5389
7703 9368 9386
5th Prize Rs.100/-
0437 0984 1558 3490 4382 7281 7505
8179 8553 8860
6th Prize Rs.50/-
0026 1426 3098 4704 6391 7327 9159
0188 1565 3172 4760 6513 7425 9224
0379 1622 3245 4837 6546 7599 9242
0483 1640 3294 4934 6547 7793 9394
0556 1644 3437 4937 6663 7850 9485
0790 1668 3444 5046 6698 7867 9508
0911 1705 3627 5075 6806 7868 9613
0992 2324 3664 5255 6811 7897 9614
1034 2463 3864 5291 6836 8030 9728
1104 2719 3930 5535 7029 8271 9840
1213 2762 4028 5772 7092 8558
1224 2781 4270 6099 7096 8743
1238 2914 4422 6148 7176 8806
1346 2961 4641 6232 7288 8888
1383 3051 4648 6255 7292 8981

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:03/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 597541
2nd Prize Rs.7000/- 89498
3rd Prize Rs.3500/-
13926 14931 34669 55651 61772
63783 69390 71640 74852 79044
4th Prize Rs.200/-
0615 1870 2149 3790 4269 4853 5411
8048 9270 9450
5th Prize Rs.100/-
0596 1899 2577 2741 4567 5277 5440
6227 7458 9908
6th Prize Rs.50/-
0408 2153 4202 5451 6669 8103 8914
0413 2494 4231 5477 6673 8147 9004
0533 2667 4310 5685 6743 8186 9089
0890 3403 4517 6099 6760 8190 9094
1013 3435 4602 6211 6825 8205 9122
1090 3460 4684 6257 6919 8270 9398
1206 3591 4780 6308 7033 8283 9652
1417 3776 4798 6340 7040 8300 9761
1509 3815 4799 6420 7066 8407 9778
1699 3839 4802 6538 7091 8522 9835
1893 3971 4989 6568 7098 8588
1922 3989 5022 6625 7347 8648
1950 4008 5188 6629 7380 8718
2104 4017 5328 6660 7951 8819
2126 4079 5447 6661 7996 8884

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 172136
2nd Prize Rs.7000/- 12598
3rd Prize Rs.3500/-
05005 16055 17023 18938 27510
30491 32060 51351 89471 90002
4th Prize Rs.200/-
1219 1697 4320 4527 5042 5265 7038
7286 8073 8536
5th Prize Rs.100/-
0441 1918 2638 2650 3587 3640 6042
7149 7190 9131
6th Prize Rs.50/-
0022 1443 3238 4454 6018 7488 8975
0371 1465 3271 4582 6115 7569 9001
0397 1609 3328 4606 6200 7811 9108
0446 1683 3550 4667 6336 7824 9234
0455 1878 3588 4684 6338 7850 9446
0481 1917 3603 4921 6384 7873 9461
0503 2158 3770 4965 6554 7928 9493
0606 2513 3827 5095 6659 8043 9536
0753 2516 3889 5297 6688 8107 9721
0978 2627 3910 5331 6945 8114 9835
1032 2691 3950 5588 6949 8402
1094 2753 4123 5691 7002 8428
1105 2767 4245 5962 7011 8532
1336 3109 4310 5970 7074 8788
1372 3232 4420 5988 7083 8974

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:03/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 834219
2nd Prize Rs.7000/- 28675
3rd Prize Rs.3500/-
16666 40562 45704 50197 90241
94561 95059 95240 95370 96532
4th Prize Rs.200/-
0971 1724 1813 2411 4012 4388 5517
6242 6807 8085
5th Prize Rs.100/-
0746 0891 1512 2915 3388 4953 5389
5911 6535 6896
6th Prize Rs.50/-
0062 1779 3136 4483 5579 7227 9056
0133 1807 3267 4515 5723 7246 9126
0147 1863 3335 4554 5877 7332 9220
0215 1894 3340 4579 5916 7367 9353
0242 1919 3369 4692 6067 7486 9419
0395 2048 3372 4937 6181 7770 9479
0409 2198 3590 4957 6324 7960 9800
0433 2208 3827 4989 6343 8162 9830
0663 2231 3838 5165 6422 8253 9940
0951 2403 3898 5242 6517 8453 9967
1149 2482 3914 5375 6757 8488
1187 2494 4172 5382 6933 8629
1430 2511 4315 5415 6971 8657
1664 2537 4348 5439 7167 8876
1669 2693 4418 5454 7198 8950

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 527525
2nd Prize Rs.7000/- 81873
3rd Prize Rs.3500/-
02818 28720 40057 41578 53903
58861 68163 72327 97234 99702
4th Prize Rs.200/-
1372 1469 2598 3442 7882 8331 8710
9125 9567 9578
5th Prize Rs.100/-
0449 1420 3622 3720 5887 5987 6450
7206 9823 9914
6th Prize Rs.50/-
0070 1455 2956 4052 5692 7195 8831
0088 1549 3012 4233 5754 7292 9119
0327 1661 3031 4282 5814 7402 9403
0414 1681 3050 4303 6165 7473 9546
0483 1846 3103 4397 6235 7519 9622
0549 1954 3125 4489 6350 7802 9632
0612 1976 3233 4505 6383 7830 9644
0646 2022 3362 4544 6417 7876 9794
0665 2076 3542 4622 6466 8120 9813
0686 2192 3717 4660 6738 8146 9921
0723 2239 3864 4695 6780 8225
0755 2305 3882 4765 7040 8253
0873 2312 3909 4807 7045 8290
1135 2547 3980 4832 7106 8341
1141 2898 4007 4838 7186 8537

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:03/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 225591
2nd Prize Rs.7000/- 30252
3rd Prize Rs.3500/-
00664 15941 26673 26710 28923
29848 59078 59161 77671 88476
4th Prize Rs.200/-
0384 0585 2048 3021 5408 5862 7268
7870 8256 9135
5th Prize Rs.100/-
3685 4043 4450 4826 4992 5379 6302
6758 7807 8488
6th Prize Rs.50/-
0001 2202 3443 4475 5969 7771 9020
0003 2240 3548 4526 6031 7782 9088
0105 2558 3726 4571 6150 7871 9204
0163 2593 3752 4700 6431 7952 9299
0387 2678 3784 4701 6454 7986 9666
0391 2740 3804 4796 6617 8047 9675
0435 2785 3839 4798 6659 8179 9686
0566 2836 3911 4840 7175 8354 9717
0702 2857 4093 4923 7311 8397 9801
0733 2878 4097 5069 7324 8482 9985
1249 2933 4161 5323 7397 8734
1257 2968 4282 5438 7437 8755
1277 3199 4334 5623 7598 8783
2039 3212 4390 5743 7641 8789
2089 3329 4425 5940 7689 8823

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 713405
2nd Prize Rs.7000/- 19651
3rd Prize Rs.3500/-
09476 13505 32028 57291 64391
72473 75316 77189 95381 99277
4th Prize Rs.200/-
1051 1187 1440 2605 3564 5261 5496
6217 7183 8565
5th Prize Rs.100/-
0988 1478 2728 3300 4955 5903 6647
9294 9337 9566
6th Prize Rs.50/-
0041 1758 3689 4735 6149 7600 9442
0287 1843 3693 4786 6164 7754 9503
0323 1983 3714 4857 6252 8030 9538
0392 2011 3736 5103 6554 8040 9642
0408 2050 3761 5205 6821 8058 9819
0423 2052 3811 5224 6894 8088 9868
0459 2137 3833 5392 6967 8219 9873
0619 2437 3960 5559 6984 8312 9954
0799 2682 4090 5575 7076 8692 9965
0995 2774 4100 5635 7147 8800 9967
1000 2957 4209 5654 7156 8822
1402 2958 4216 5827 7245 9002
1626 3174 4404 5918 7365 9209
1631 3246 4509 5972 7486 9342
1701 3276 4643 6082 7495 9371

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:03/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 825366
2nd Prize Rs.7000/- 77934
3rd Prize Rs.3500/-
16620 46415 49123 51197 52606
56248 66558 71178 79878 97131
4th Prize Rs.200/-
0386 0571 0666 1297 3453 3787 4581
4760 5031 7128
5th Prize Rs.100/-
4280 4834 7120 7506 7660 8080 8492
8870 9062 9127
6th Prize Rs.50/-
0117 1310 2764 5135 6627 8226 9328
0204 1431 2907 5202 6633 8262 9403
0328 1437 2955 5270 6737 8327 9409
0461 1657 3142 5378 7089 8384 9451
0533 1686 3177 5501 7409 8429 9572
0539 1772 3401 5527 7526 8446 9652
0540 1882 3693 5550 7550 8501 9918
0662 2163 4084 5683 7572 8676 9954
0669 2173 4223 5843 7709 8853 9968
0693 2328 4278 6168 7823 8937 9986
0744 2330 4439 6255 7838 8978
0852 2408 4616 6336 7912 9017
0869 2678 4644 6521 7920 9050
0926 2705 4713 6553 8020 9071
0967 2762 4876 6554 8222 9150

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 134621
2nd Prize Rs.7000/- 62415
3rd Prize Rs.3500/-
15701 21035 33963 36917 73242
74555 80862 87607 90078 94459
4th Prize Rs.200/-
0636 2033 3532 5748 6504 7788 8565
9164 9803 9858
5th Prize Rs.100/-
0351 0613 1050 5349 5406 5938 7560
8392 8487 9248
6th Prize Rs.50/-
0013 2103 3259 4566 5861 7434 8956
0191 2120 3347 4663 5945 7475 9234
0254 2127 3702 4694 6019 7679 9249
0257 2157 3730 4802 6037 7763 9412
0401 2192 3785 4948 6218 7918 9450
0414 2235 3798 4952 6335 7946 9483
0530 2518 3829 5018 6487 8123 9619
0960 2533 3868 5187 6600 8199 9673
0980 2604 3962 5275 6615 8243 9805
1175 2619 3985 5376 6818 8301 9982
1283 2716 4170 5462 6883 8374
1496 2752 4241 5532 6970 8408
1619 2862 4320 5602 7138 8428
1912 2913 4423 5612 7175 8453
1981 3080 4462 5678 7340 8617

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:03/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 574415
2nd Prize Rs.7000/- 96605
3rd Prize Rs.3500/-
17344 17887 28419 39778 41108
41465 52396 63444 74908 96248
4th Prize Rs.200/-
1795 2412 3315 3834 4113 4799 5240
6881 7330 7358
5th Prize Rs.100/-
0391 0853 2600 3010 3018 3962 5578
5968 6158 6381
6th Prize Rs.50/-
0020 2042 3181 4615 6374 7470 8963
0251 2235 3375 4790 6405 7534 9251
0319 2442 3458 4797 6406 7636 9300
0623 2481 3510 5254 6502 7835 9302
1067 2556 3527 5326 6524 7943 9381
1111 2731 3598 5478 6586 8074 9492
1196 2853 3667 5566 6658 8099 9561
1226 2875 3697 5661 6751 8149 9569
1333 2993 3757 5783 6971 8160 9806
1427 3048 3970 5906 6991 8223 9887
1590 3059 4187 5914 7130 8314
1632 3090 4280 6037 7200 8479
1710 3117 4345 6084 7345 8595
1807 3160 4373 6219 7396 8660
1899 3173 4611 6341 7452 8894

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 984339
2nd Prize Rs.7000/- 49342
3rd Prize Rs.3500/-
16424 27143 38527 49458 49908
51407 62723 73915 84524 95959
4th Prize Rs.200/-
0008 1256 2161 5097 5975 7572 8097
8548 8672 8868
5th Prize Rs.100/-
0000 2541 2715 4945 4965 5892 5997
6559 6781 7508
6th Prize Rs.50/-
0092 1384 3414 4298 5411 6631 8651
0180 1397 3441 4472 5448 6633 8973
0356 1495 3485 4672 5595 6971 9124
0433 1815 3486 4782 6007 7079 9146
0443 1964 3504 4797 6023 7275 9510
0464 2182 3659 4804 6044 7317 9535
0627 2271 3676 4807 6064 7330 9699
0880 2403 3971 4818 6109 7424 9743
0976 2506 3988 5011 6138 7454 9846
1033 2703 4025 5037 6187 7639 9983
1074 2859 4042 5085 6188 7732
1130 2892 4086 5096 6269 7874
1204 2961 4109 5119 6375 7985
1257 3397 4119 5208 6422 8191
1343 3399 4159 5341 6510 8412

# నామినేషన్ వేస్తాం...మంచి ముహూర్తం చెప్పండి

## జ్యోతిష్యుల వద్దకు అభ్యర్థుల పరుగు

## 9న దివ్యమైన ముహూర్తం, భారీ సంఖ్యలో నామినేషన్లకు ఏర్పాట్లు

**హైదరాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కీలక ఘట్టానికి తెరలేచింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈనెల 10న చివరి తేదీగా ఎన్నికల సంఘం ప్రకటించడంతో ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నుంచి ఖరారైన అభ్యర్థులు సెంటిమెంట్ను సైతం పాలో అవుతున్నారు. మంచి ముహూర్తం చూసుకుని నామినేషన్ వేస్తే తమ గెలుపు ఖాయమనే విశ్వాసంతో ఆ తేదీ కోసం పంతుళ్ల వద్దకు పరుగులు పెడుతున్నారు. తమకు తెలిసిన పంతుళ్ల వద్దకు వెళ్లి పంచాంగం ప్రకారం తమ పేరు మీద ఏ రోజు ముహూర్త బలం బాగుందో అడిగి తెలుసుకుంటున్నారు. ఎన్నికలలో విజయం సాధించడానికి ఈ వారం రోజుల్లో ఏ రోజు ముహూర్తం బాగుందో తెలుసుకోవడానికి జ్యోతిష్యుల వద్దకు క్యూ కడుతున్నారు. వారి సలహా మేరకు తిథి, వార, నక్షత్రం వంటివి అన్నీ కలిసే రోజు చూసుకుని ఆ రోజు నామినేషన్ వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఈనెల 3, 6, 9 తేదీల్లో ఎక్కువగా ముహూర్తాలు బాగున్నాయని జ్యోతిష్యులు పేర్కొంటున్నారు. మిగతా రోజుల్లోనూ కొంత వరకు బాగున్నప్పటికీ ఈ మూడు రోజుల్లో ముహూర్త బలం విశేషంగా ఉందని చెబుతున్నారు. ఇందులో భాగంగా నామినేషన్ల స్వీకరణ తొలి రోజయిన శుక్రవారం కొందరు నామినేషన్లు దాఖలు చేశారు. 6వ తేదీ ఉదయం 10.40 గంటల నుంచి మధ్యాహ్నం 2.16 వరకు, 7వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు, 8వ తేదీ ఉదయం 10.11 గంటల నుంచి 3.16 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు మంచి ముహూర్తాలు ఉన్నట్లు వివరిస్తున్నారు. ఇక 9వ తేదీ, ఏకాదశి, ద్వాదశి రెండు తిథులు ఒకే రోజు వస్తున్నాయనీ, వర్జ్యం కూడా లేని కారణంగా దివ్యమైన ముహూర్తం ఉందనీ, ఆరోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3.16 వరకు నామినేషన్లు దాఖలు చేస్తే అభ్యర్థులకు శుభ ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. అలాగే, 10వ తేదీ ఉదయం 9.16 గంటల నుండి మధ్యాహ్నం 2.51 వరకు శుభ ముహూర్తాలు ఉన్నాయని జ్యోతిష్యులు చెబుతున్నారు. దీంతో ఈనెల 9న నామినేషన్లు దాఖలు చేయడానికి పెద్ద ఎత్తున అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ సైతం నవంబర్ 9ననే నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. కాగా, నవంబర్ 15వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కానుంది. నవంబర్ 30న పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.



త్రిపుర కొత్త గవర్నర్ ఇంద్రసేనారెడ్డి శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

# వాగ్నర్ ముఠా నుంచి హిజ్బుల్లాకు ఆయుధాల సరఫరాకు ఏర్పాట్లు

**జెరూసలెం,నవంబర్3 :** హెజ్బొల్లాకు మద్దతుగా రష్యాకు చెంది వాగ్నర్ గ్రూపు ఆయుధాలను సరఫరా చేసే అవకాశం ఉన్నట్లు అమెరికా వర్గాలు గుర్తించాయి. ముఖనయంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఎదుర్కొనేందుకు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను అందించనుందని అమెరికా పత్రికలు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్పై యుద్ధానికి సిద్ధంగా ఉన్నలెబనాన్లోని హెజ్బొల్లా మిలిటెంట్లకు రష్యా కిరాయి ముఠా నుంచి ఆయుధాలు సరఫరా చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు అమెరికా ఇంటలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ విషయాన్ని వాల్స్ట్రీట్ పత్రిక కథనంలో పేర్కొంది. అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను హెజ్బొల్లాకు అందించేందుకు వాగ్నర్ గ్రూప్ సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం వాగ్నర్ -హెజ్బొల్లా మధ్య చర్చలు జరుగుతున్న విషయాన్ని అమెరికా నిఘా సంస్థలు గుర్తించినట్లు చెబుతున్నాయి. రష్యా కిరాయిముఠా నుంచి ఎస్ఏ-22 వ్యవస్థ తరలించే అవకాశాలున్నాయి. దీనిలో విమాన విధ్వంసక క్షిపణులు, యాంటి ఎయిర్ క్రాఫ్ట్ గన్స్ ఉంటాయి. దీనిని పింట్సర్-ఎస్1 వ్యవస్థగా పిలుస్తారు. ఇపపటికే రష్యా ఉక్రెయిన్ యద్ధంలో దీనిని వినియోగిస్తున్నారు. గాజాలో హామాస్ ఇజ్రాయెల్ దళాలు పోరు తీవ్రమైన కొద్దీ హెజ్బొల్లా కూడా ఈ పోరు లోకి దూకేఅవకాశం ఉంది. ఇప్పటికే రెండు గ్రూపులకు చెందిన కీలక వ్యక్తులు సిరియాలో ఉన్నట్లు న్యూయర్క్ పోస్టు పత్రిక పేర్కొంది. ఈ ఆరోపణలపై రష్యా స్పందంచలేదు. మరోవైపు ఇప్పటికే రష్యా చెందిన రెండు విమాన వాహక నౌకలను మధ్యధరా సమునరదంలో మోహరించారు. ఇప్పటికే హెజ్బొల్లా వద్ద లక్షలకు పైగా రాకెట్లు ఉన్నాయని ఇజ్రాయెల్ నిఘావర్గాల అంచనా. ఆర్థికంగా ఆయుధపరంగానూ ఈ సంస్థకు ఇరాన్ సాయం చేస్తోంద. హామాస్ ఉగ్రదాడి అనంతరం కొన్ని రాకెట్లను ఇజ్రజయెల్ భూభాగంపై ప్రయోగించింది. దీనికి స్పందనగా ఇజ్రాయెల్ వీరి స్థావరాలపై వైమానిక దాడులు చేస్తోంది. 1980ల్లో లెబనాన్లో ఏర్పడిన ఈ సంస్థ రాజకీయంగానూ, సాయుధ పరంగానూ బలోపేతమైంది. హామాస్ మిలిటెంట్లతో పోలిస్తే వీరి సంఖ్య అధికంగా ఉంది 1985, 2000, 2006 దళాలు, హెజ్బొల్లా మధ్య ఘర్షణలు జరిగాయి.

# దేశంలో కరోనా తాజా కేసులు-14

**భాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్3:** భారత్లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 14 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,343 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,802మంది కోలుకోగా 247 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,294కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,916కి చేరగా,80,23,311 మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,415కి చేరింది.అందులో 68,35,348మంది కోలుకున్నారు. 72,043 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,910కి చేరింది.అందులో 40,48,539మంది కోలుకున్నారు. 40,359 మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,722కి చేరింది.అందులో 35,72,632మంది కోలుకున్నారు. 38,081 మంది మరణించారు. ఉత్తరప్రదేశ్లో 21,45,492 మందికి కరోనా సోకింది. 21,21,721మంది కోలుకున్నారు.23,713మంది మరణించారు. పశ్చిమబెంగాల్లో కేసుల సంఖ్య 21,26,540కి చేరింది.అందులో 21,04,916మంది కోలుకున్నారు. 21,555మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,41,109మందికి కరోనా సోకగా, అందులో 20,14,437మంది డిశ్చార్ అయ్యారు.26,666 మంది మరణించారు. ఒడిశాలో 13,48,433మందికి కరోనా సోకగా, అందులో 13,39,164మంది కోలుకున్నారు. 9,215మంది మరణించారు. రాజస్థాన్లో 13,26,466మందికి వైరస్ సోకగా, అందులో 13,16,730 మంది కోలుకున్నారు.9,736 మంది మృతి చెందారు. గుజరాత్లో పాజిటీవ్ కేసుల సంఖ్య 12,91,441కి చేరగా,12,80,352మంది డిశ్చార్జ్ అయ్యారు.11,079మంది మరణించారు.

# గచ్చిబౌలి ఏఐజీ నుంచి చంద్రబాబు డిశ్చార్జి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

**హైదరాబాద్,నవంబర్2:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఆయన్ను డిశ్చార్జి చేశారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉన్నారు. రాజమండ్రి జైలులో అసౌకర్యాలతో... చంద్రబాబు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డారు. చంద్రబాబుకు గతంలో కంటి వైద్య చేసిన హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్కు చెందిన వైద్య నిపుణులు... ఆయనకున్న కంటి సమస్యలు, చేయాల్సిన చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓ నివేదికలో వివరించారు. కంటిలో శుక్లాలు ఏర్పడ్డాయని ఎడమ,కుడి కంటి చూపుల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉన్నందున 3 నెలల్లో కుడి కంటి శుక్లానికి కూడా సర్జరీ చేయాలని సూచించారు. అది కూడా ఇంట్రా ఆక్యులర్ ప్రెజర్ను మేనేజ్ చేస్తూ... గ్లకోమా వైద్య నిపుణుల పర్యవేక్షణలో, అన్ని వసతులూ ఉన్న ఐ ఇనిస్టిట్యూట్లోనే చేయాల్సి ఉంటుందని తెలిపారు. జైలులో ఉన్న సమయంలో కంటి సమస్య మరింత ఎక్కువైంది.

ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి వెళ్లనున్నారు. అక్కడే క్యాటరాక్టు సమస్యకు వైద్యులు చంద్రబాబుకు శస్త్రచికిత్స చేసే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 4-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
సప్తమి రా.12.59,
పునర్వసు ఉ.7.57,
వ.సా.4.47-6.34,
దు.ఉ.6.06-6.52
శుభసమయం ఉ.7.45-8.30, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు సామాజిక చర్చలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం :** ప్రజా సంబంధాలు అధికంగా ఉన్నటువంటి వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంది.

**మిథునం :** మరింతగా అభివృద్ధిని సాధించడానికి ఏమి చేస్తే మంచిదనే అంశంపై దీర్ఘాలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం :** స్థిరాస్తికి సంబంధించిన వివాదాలలో స్పష్టత ఏర్పడుతుంది. వాహన సౌఖ్యం.

**సింహం :** గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేయాలని భావిస్తారు. నూతన వస్తుకొనుగోలు

**కన్య :** ఎంతోకాలంగా కనుమరుగైన ఒకానొక ముఖ్యమైన ఆర్థిక పత్రం నేడు తిరిగి మీకు కనిపిస్తుంది.

**తుల :** ముఖ్యమైన విషయాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునేందుకు అవకాశం ఉంది.

**వృశ్చికం :** ధన వ్యయాన్ని అధికంగా గ్రహస్థితి సూచిస్తోంది. రాజకీయ ప్రచారాలలో పాల్గొంటారు.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమ వత్తిడి కలిగి ఉంటారు. సభలో పాల్గొంటారు.

**మకరం :** ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానం చెప్పడం మంచిది. ధనలాభం.

**కుంభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం అన్నివిధాలా మంచిది.

**మీనం :** క్రయవిక్రయాలలో జాగ్రత్తలు పాటించండి. కళ్ళు అలసటకు లోనుకాకుండా శ్రద్ధ వహించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

04-11Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:31 AM Page 1



# డిసెంబర్ 23నుండి వైకుంఠద్వార దర్శనం

## 23న వైకుంఠ ఏకాదశి,24న ద్వాదశిఘడియలు, ఈనెల 10న ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు విడుదల

## ఆన్‌లైన్‌లో పదిరోజులకు 2.25లక్షల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో పదిరోజులకు 4.25లక్షలు టైమ్‌స్లాట్ టోకెన్లు



**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి,ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పదిరోజులపాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తారు. ఈ ఏడాది కూడా తిరుమల ఆలయంలో డిసెంబర్ 23వతేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వార దర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లోవిడుదల చేయడానికి సిద్ధమైంది. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 10వతేదీ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు విడుదల చేయనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు.ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 100 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు. డిసెంబర్ 23వతేదీనుంచి జనవరి 1వతేదీ వరకు తిరుమలేశుని ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐలు దర్శనాలను రద్దుచేయడం జరిగిందని ఇఒ వెల్లడించారు.

**వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు 2వేలు శ్రీవాణి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబర్ 23నుంచి జనవరి 1వతేదీ వరకు పదిరోజులపాటు తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయవిజయులవరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆన్‌లైన్‌లో వైకుంఠ ద్వార దర్శన టిక్కెట్లు పొంది, టిటిడికి సహకరించాలని ఇఒ ధర్మారెడ్డి కోరారు.

# 19న తిరుమలేశుని పుష్పయాగం

## నేడు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదల, 14నుండి డిసెంబర్ 12వరకు కార్తీకమాసోత్సవాలు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల,నవరాత్రి బ్రహ్మోత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహనసేవలతోబాటు మూలమూర్తి దర్శనం కల్పించామన్నారు. ఇదేరీతిలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను ఈనెల 10వతేదీ నుండి 18వరకు జరిపించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలోడయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముందు టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవి,ఇతర అధికారులతో కలసి ఇఒ ధర్మారెడ్డి భక్తులనుద్దేశించి మాట్లాడారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో 10న ధ్వజారోహణం, 14న గజవాహనం, 15న స్వర్ణరథం, గరుడవాహనం, 17న రథోత్సవం, 18నపంచమీతీర్థం, 19న పుష్పయాగం నిర్వహిస్తామన్నారు. విశేషమైన పంచమీతీర్థంకు అశేష భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత భద్రతా ఏర్పాట్లుచేపడతామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. 19వతేదీ తిరుమల ఆలయంలో పుష్పయాగమహోత్సవం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5గంటల వరకు సుగంధపుష్పాలతో ఉత్సవమూర్తులకు అభిషేకం చేస్తారు. పుష్పయాగం కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులకు నేడు శనివారం ఉదయం ఆన్‌లైన్‌లో 1000టిక్కెట్లు విడుదలచేస్తామన్నారు. పుష్పయాగం ధర 700రూపాయలుగా నిర్ణయించామన్నారు. గృహస్థ భక్తులకు ఒక లడ్డూ, ఉత్తరీయం, రవికె బహుమానంగా ఇస్తామన్నారు. నవంబర్ 14వతేదీ నుంచి డిసెంబర్ 12వరకు కార్తీకమాసోత్సవాలు తిరుమల,తిరుపతితోబాటు విశాఖపట్నం, గుంటూరులో కార్తీకమాస దీపోత్సవాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 12వతేదీ దీపావళి ఆస్థానం, 24న కైశికద్వాదశి ఆస్థానం జరుపుకుంటున్నట్లు ఇఒచెప్పారు. అక్టోబర్‌నెలలో 21.75లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో కానుకల ద్వారా హుండీ ఆదాయం 108.65కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. 1.05కోట్లు లడ్డూలు విక్రయాలు జరిగాయి. 8.30లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారు. కాగా త్వరలో భక్తులకు గోవిందకోటి పుస్తకాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ గోవిందకోటి పుస్తకాలను టిటిడి ముద్రిస్తోందని, ఆన్‌లైన్‌తోబాటు టిటిడి కల్యాణమండపాలు,సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు.

# కొండపై అధిక ధరలను కట్టడిచేయండి

### శ్రీవారి ఆలయంలో భక్తులందరికీ ఒకే దర్శనం కల్పించండి

### శేషవస్త్రం నాణ్యత సరిగా లేదు

### 'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు..అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో తిరుమల ఆలయంలో రకరకాల పాయింట్ల నుండి దర్శనికి అనుమతిస్తున్నారని, అలాగాక భక్తులందరికీ ఒకే దర్శనం కల్పించాలని కొందరు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేగాక తిరుమలకు వచ్చిన భక్తులను పాస్ట్‌పుడ్‌సెంటర్లు, ట్యాక్సీలనిర్వాహకులు అధిక ధరలు వసూలుచేస్తున్నారని ఆదోనికి చెందిన శేఖర్, హైదరాబాద్‌నుండి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానమిస్తూ తిరుమలకొండపై చాలా సంవత్సరాలుగా స్థానికులు ఫాస్ట్‌పుడ్ సెంటర్లు, ఇతర వ్యాపారాలు చేస్తున్నారు. అధిక ఛార్జీల వసూలు నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.శ్రీవారి ఆలయంలో 1980 ప్రాంతంలో కులశేఖరపడి వరకు భక్తులు వెళ్ళి స్వామివారిని దర్శించుకునేవారు. ఆ తరువాత క్రమంగా రోజుకు 35వేలమంది భక్తులు దర్శనానికి రావడంతో కొలువు మండపం వరకువెళ్ళేవారు. 2006వ సంవత్సరం తరువాత భక్తుల సంఖ్య అనూహ్యంగా 70వేలమందినుండి 80వేలకు పెరగడంతో జయవిజయుల వద్దనుండి మహాలఘు దర్శనం అమలుచేస్తున్నారు. విఐపిలకు మూడు గంటలు మాత్రమే నిబంధనల ప్రకారం దర్శనం కల్పిస్తున్నాం. ఈ వ్యవస్థ అన్ని ఆలయాల్లోనూ ఉందన్నారు. తిరుమల అన్నమయ్యభవనంలో శుక్రవారం ఉదయం 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,ఇతర అధికారులతో కలసి ఇఒ ధర్మారెడ్డి ఈ కార్యక్రమంలో భక్తులు అడిగిన 28ప్రశ్నలకు సావధానంగా సమాధానమిచ్చారు. ప్రకాశంనుండి భరత్ మాట్లాడుతూ దేవుని దర్శనానికి వచ్చామని, శేషవస్త్రానికి దరఖాస్తుచేసుకుంటే ఇచ్చారని, అయితే వస్త్రం నాణ్యతలేదని ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఇఒ మాట్లాడుతూ మీతో మాట్లాడి వివరాలు తీసుకుని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌నుండి శంకర్ మాట్లాడుతూ నా వద్ద మూడు,నాలుగు దాతల రశీదులు ఉన్నాయని, అన్నీ కలిపితే 10లక్షలు దాటుతుందన్నారు. ఈ మేరకు ప్రయోజనాలు వర్తిస్తాయా?అని కోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా దాతలు విరాళం అందించిన తరువాత ప్రయోజనాలు పొందకుండా ఉన్నట్లయితే రిసిప్టులను కలిపి ఒక విరాళంగా పరిగణించి కొత్త ప్రయోజనాలు వర్తింపజేస్తామన్నారు.



అనంతపురంనుండి రఘు మాట్లాడుతూ మా గ్రామంలో టిటిడి కల్యాణమండపం పక్కనే ఉన్న స్థలంలో శ్రీవారి ఆలయం నిర్మించాలని కోరారు. దీనిపై ఇఒ స్పందనగా స్థలం పరిశీలించిన అవసరముంటే శ్రీవాణి ట్రస్ట్‌నిధుల ద్వారా ఆలయం నిర్మించేందుకు ప్రయత్నిస్తామన్నారు. పల్నాడు నుండి చరణ్, అనంతపురంనుండి ఏలుస్వామి, తమిళనాడుకు చెందిన సెల్వం మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శనానికి టిక్కెట్ ఉన్న భక్తులనే అనుమతినిస్తారా?అని కోరారు. దీనిపై ధర్మారెడ్డి సమాధానమిస్తూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 23నుంచి 2024 జనవరి 1వతేదీ వరకు 10రోజులపాటు భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామని, ఇందుకోసం నవంబర్ 10వతేదీ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు దర్శన టిక్కెట్లు 2.25లక్షలు విడుదల చేస్తామన్నారు. ఆ పదిరోజులు దర్శన టిక్కెట్లు లేనివారికి దర్శనం సాధ్యంకాదన్నారు. ఇలాంటి సమయంలో తిరుమలకు వచ్చి తలనీలాలు సమర్పణ, స్వామివారి లడ్డూప్రసాదం పొందవచ్చన్నారు. దర్శన టిక్కెట్లు లేకుండా భక్తులను అనుమతినిస్తే కిలోమీటర్లు మేరకు క్యూలైన్లలో భక్తులు వేచివుండి ఇబ్బందులు పడే అవకాశం ఉంది. గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది వైకుంఠద్వార దర్శనాలు అమలుచేస్తామన్నారు. నెల్లూరునుండి వెంకటరమణ మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శనాల సమయాల్లో లాకర్లు కూడా దొరకడంలేదని తెలిపారు. దీనిపై సమాధానంగా ఇఒ ఆ పదిరోజులు తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య ముందుగానే నిర్ణయించి టోకెన్లు, టిక్కెట్లు విడుదల చేయడంతో భక్తులు గదులు,లాకర్లు పొంది 24గంటల్లో గదులు ఖాళీ చేస్తే ఇతర భక్తులకు అవకాశం కలుగుతుంది. హైదరాబాద్ నుండి సూరిబాబు, వరంగల్ నుండి బాలాజీ, తాడేపల్లినుండి రామ్మోహన్ మాట్లాడుతూ దర్శనం టిక్కెట్ బుక్‌చేసుకున్నామని, అడ్వాన్స్ బుకింగ్‌లో గది దొరకలేదన్నారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా తిరుమలలో 7వేల గదులు మాత్రమే ఉన్నాయని,అడ్వాన్స్‌లో గదులు లభించని భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సిఆర్‌ఓలో నమోదు చేసుకుని కొంతసమయం వేచివుంటే గదులు పొందవచ్చన్నారు. లేకుంటే తిరుపతిలో కూడా గదులు పొందే అవకాశం ఉందన్నారు. విశాఖనుండి శ్రీనివాస్ మాట్లాడుతూ పరకామణి సేవకులకు కూడా లక్కీడిప్‌లో ఆలయ డ్యూటీలు ఇవ్వండని సూచించారు. దీనికి ఇఒ స్పందిస్తూ పరకామణి సేవ ముగిసిన తరువాత ఆలయంలో విధులు కేటాయించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒలు లోకనాథం(శ్రీవారిఆలయం),భాస్కర్ (వసతి కల్పనవిభాగం), సెల్వం (కల్యాణకట్ట), ఉద్యానవనవిభాగం డిప్యూటీడైరెక్టర్ శ్రీనివాసులు, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, విఎస్ఒ నందకిశోర్, ఏపిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# 10నుండి పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

## 9న అంకురార్పణ, 14న గజవాహనం, 15న గరుడవాహనం,18న పంచమీతీర్థం



**తిరుమల,నవంబరు3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ఈనెల 10వతేదీ నుండి 18వరకు తొమ్మిదిరోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం, 14న మంగళవారం గజవాహనం, 15న బుధవారం ఉదయం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా 18వతేదీ శనివారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 7వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. 9వ తేదీ గురువారం లక్షకుంకుమార్చన, అంకురార్పణ నిర్వహిస్తారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు ,ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు. దాదాపు 9కోట్ల రూపాయల వ్యయంతో అమ్మవారి పుష్కరిణి ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. త్వరలో నీటిని నింపి పుష్కరిణి అందుబాటులోకి తీసుకువస్తారు.



# ఆ రెండు మండపాల పునరుద్ధరణకు పురావస్తుశాఖ అనుమతులు అవసరం లేదు

### ఇవి పురావస్తుశాఖ పరిధిలోకి రాదు

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని పాపవినాశనం మార్గంలో ఉన్న పార్వేట మండపం పునర్నిర్మాణం అత్యంత సుందరంగా ఉందని,అలాగే అలిపిరి వద్ద భక్తుల విశ్రాంతి మండపం మరమ్మతులకు ఆస్కారం లేనివిధంగా శిధిలావస్థకు చేరుకుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈరెండు మండపాల పునర్నిర్మాణం కూడా పురావస్తుశాఖ అనుమతులు అవసరం లేదని చెప్పారు. ఇవి పురావస్తుశాఖ పరిధిలో లేవన్నారు. పార్వేటమండపం, అలిపిరి పాదాలమండపం వద్ద విశ్రాంతిమండపాల పునర్నిర్మాణానికి సంబంధించి బిజెపి నేత భానుప్రకాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఖండించారు. అన్నమయ్య భవనంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ పార్వేటమండపం స్థానంలో కళాఖండాలను యధాతధంగా ఏర్పాటుచేసి నూతన మండపాన్ని పునర్నిర్మించామని,ఇది అత్యంత సుందరంగా ఉందని ఇఒ చెప్పారు.అయితే బిజెపినేత పాతమండపమే బాగుందని వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు.ఈ విషయానికి సంబంధించి భానుప్రకాశ్ రెడ్డి నేరుగా వస్తే పాతమండపం ఫోటోలనూ, నూతన మండపాన్ని పరిశీలించి ఏది బాగుందో మీడియా సమక్షంలో స్పష్టం చేస్తామని తెలిపారు. అలిపిరి వద్ద పాడుబడిన విశ్రాంతి మండపాన్ని టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఆ మండపాన్ని పరిశీలించి పునరుద్ధరించాలని ఇచ్చిన నివేదిక మేరకు జీర్ణోద్ధారణ చేస్తున్నామన్నారు. సున్నితమైన ఇలాంటి విషయాలను వక్రీకరించి,స్వార్థంకోసం అసత్యప్రచారం చేస్తే వ్యవస్థపైన భక్తులకు అపనమ్మకం ఏర్పడుతుందని, ఇది హిందూ సమాజానికి అన్యాయం చేసినట్లవుతుందని తెలిపారు.

# స్వామి అమ్మవార్లకు కల్యాణోత్సవం:భక్తుల సంబరాలు

### అమ్మవారికి బంగారు పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,నవంబర్ 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికిబంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. కాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించినందుకు సీఎం జగన్‌ను సత్కరిస్తున్న మంత్రులు



# వెంకన్న ఆశీస్సులకు వెంకయ్యనాయుడు

### నేటి ఉదయం శ్రీవారి దర్శనం

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ శుక్రవారం సాయంత్రం తిరుమలకు విచ్చేశారు. పద్మావతిఅతిథి గృహం సమీపంలోని రచన అతిథి గృహం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేస్తున్న ఆయన శనివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనం సమయంలో ఇష్టదైవాన్ని దర్శించుకోనున్నారు. వెంకయ్యనాయుడుతోబాటు మాజీ టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.



# స్వామివారి ఆశీస్సులతో ప్రపంచకప్‌ను టీమిండియా కైవసం చేసుకోవాలి

### -క్రికెటర్లు పంత్,అక్షర్

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో వరుస విజయాలతో టీమిండియా క్రికెట్‌లో దూసకెళుతోందని, ఈ సారి పోటీల్లో ప్రపంచకప్‌ను టీమిండియా కైవశం చేసుకోవాలని స్వామివారిని ప్రార్థించినట్లు క్రికెటర్లు రిషబ్‌పంత్, అక్షర్‌పటేల్ తెలిపారు. ఇటీవల వరుస విజయాలతో ఆనందంగా క్రికెటర్లు శుక్రవారం తిరుమలకు వచ్చారు. దేవవుని ఆశీస్సులు పొందామని రానున్న క్రికెట్ పోటీల్లో ప్రపంచకప్ సాధించాలనేది తమ లక్ష్యమ న్నారు. అందుకు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్న వీరివురూ స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వాగ్దానాలు అమలు సిఎం జగన్ నైజం: మంత్రి వేణు

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి,అమలు చేయకుండా తప్పించుకుని తిరిగే నైజం సీఎం జగన్‌కులేదని సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు) స్పష్టం చేసారు. గత ప్రభుత్వం పాత్రికేయులతో సహా అందరిని శుష్కవాగ్దానాలను ఇచ్చి మోసం చేసిందన్నారు. శుక్రవారం రాష్ట్ర మంత్రిమండలిలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రులు కొట్టు సత్యనారాయణ, కె.నారాయణస్వామి, బూడి ముత్యాలనాయుడు, అంజాద్ బాషా, మంత్రులు మెరుగునాగార్జున,జోగి రమేష్. ఆదిమూలపు సురేష్,డాక్టర్ సిదిరి అప్పలరాజు,తానేటి వనతి,కెవి ఉషశ్రీచరణ్,కారుమూరు నాగేశ్వరరావులతో కలిసి చెల్లుబోయిన ముఖ్యమంత్రి జగన్‌ను కలుసుకున్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు..అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ తమ శాఖా పరిధిలోని జర్నలిస్టుల కనీస హక్కుగా ఇళ్ళ స్థలాలు ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు.జర్నలిస్టుల హెల్త్‌కార్డులు సదుపాయాన్ని మరింత మెరుగుపరుస్తామన్నారు మంత్రి మండలిలో జర్నలిస్టుల అంశంతో పాటు ధాన్యం సేకరణకు రూ.5వేల రుణం తీసుకునేందుకు పౌరసరఫరాల కార్పొరేషన్ ఆమోదం లభించినట్లు వివరించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్య శ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సాంకేతిక నైపుణ్యం కోసం ఇంజినీరింగ్ కళాశాలలతో మ్యాపింగ్, గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుకు ఎన్టీపీసీకి అనుమతి మంత్రి మండలి ఇచ్చిందన్నారు.ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు విద్యుత్తు డ్యూటీ 6పైసలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.పాత్రికేయుల ఇళ్ళ స్థలాల విషయంలో ఎటువంటి అనుమానాలకు తావులేదన్నారు.సంక్రాంతి కానుకగా వీటిని అందజేస్తామని స్పష్టం చేసారు.చంద్రబాబు తాను చేసిన తప్పులకు జైలుకు వెళ్ళాడన్నారు. తప్పులు చేసి,జైలుకు వెళ్లి ఆరోగ్యకారణాలు చూపించి, షరతులతో కూడిన బెయిల్‌పై బయటకు రావడం అంటే నేరం చేయలేదని అర్థమా? అన్నారు. నేరం చేసి సమర్థించుకునే నీచ నైజం చంద్రబాబుదన్నారు.

వార్త

మార్పు అనివార్యం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మార్పు స్థిరాంశం.

-బెంజమిన్ డిజ్రాయిలి

# వణికిస్తున్న విషజ్వరాలు!

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం, లక్ష్యంకోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంత గా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఎన్నేళ్లు దాటిపోయినా కను చూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నా యి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్య తరగతి పెట్టే ఖర్చులో దాదాపు 70శాతంపైగా మందుల కొనుగోలుకే ఖర్చు చేస్తున్నారు. మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనం అంచుకునకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదైఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మం దులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసు కుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఇలా నకిలీ మందులు వాడడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్ నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయివరకు ఆరోగ్య ఔషధవిభాగాల్లోని లొసుగు లను వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫ ల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ, మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందు లతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నా డు. అసలు వైద్యఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణా ళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశంలో గత నెల రోజులుగా విస్త రిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో డెంగ్యూ వ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పు తున్నది. యేటా దాదాపు నలభైకోట్ల మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారని అందులో నలభైవేల మందికిపైగా అసువులు కోల్పోతున్నట్లు అంచనా. ఆసియా ఖండం లోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. భారత్‌లో అధికారిక లెక్కల ప్రకారం ఈ యేడాది గత నెలవరకు దాదాపు 94వేల కేసులు నమోదయ్యాయి. తొంభై మందికిపైగా మరణించారు. రాష్ట్రాల వారీగా చూస్తే కేరళలో అత్యధిక కేసులు నమోదుకాగా ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగా ణలో వేలాది కేసులు నమోదయ్యాయి. గత యేడాది దేశవ్యాప్తంగా రెండులక్షల ముప్పైవేల కేసులు నమోదు కాగా మూడువందల మందికిపైగా మృత్యువాతపడ్డారు. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి సకాలంలో గుర్తించలేకపోతు న్నారు. వ్యాధి ముదిరి ప్రాణాలకు ముప్పు తెస్తున్నది. ఇక వైద్యం విషయంలో కూడా ఒక స్పష్టత లేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు ఖచ్చితమైన ఔషధం, టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక వ్యాధితోపాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యాలాంటి వ్యాధులు ప్రబలిపోతున్నా యి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనే చెప్పొచ్చు. దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం అందుబాటులోలేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత లేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సంద ర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి అంత కంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభైఏడు శాతా నికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో 18.8 శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగు చూసిం ది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం యునాని, సిద్ధ, యోగ విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగినవారు ముప్పై ఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టరు ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపదహారువేల మందికి డెబ్బైనాలుగు మంది డాక్టర్లు ఉన్నారు. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులు ఎదుర్కోబోతు న్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాల కులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

# విశ్వసనీయత లోపమే పార్టీలకు శాపం?

**కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో, గుర్తుతో పోటీచేసి ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాత్రికిరాత్రే పార్టీ మార్చి అధికార పార్టీలోకి అడుగులీడుతున్న సంప్రదాయం కాంగ్రెస్‌లో పెరిగిపోయింది. అందుకే ప్రజల్లో కూడా మనం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వారు మళ్లీ అధికారం కోసమో, లేక మరే ఇతర కారణాలతో పార్టీ మారిపోతారనే అనుమానాలు బలంగా ఉన్నాయి. వారు పార్టీ మార్చే అవకాశం ఇచ్చేకంటే అదేదో అధికార పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే సరిపోతుంది కదా అనే భావన ప్రజల్లో విస్తృతంగా ఉంది. దీనికి తగినట్టు కొందరు కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి, వారు ప్రవర్తిస్తున్న తీరు కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన కలిగిస్తున్నది.**

దామెర్ల సాయిబాబ

ఎవరికి కాలం ఒకే విధంగా ఉండదు. కాలం కలిసి వచ్చి నప్పుడు పరిస్థితులు వాటంతట అవే అనుకోకుండా ఎలా తోసుకు వస్తాయో, కలిసి రానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. 'కలిమి నిలువదు లేమి నిలువదు కలకాలం ఒక్క రీతి గడవదు, నవ్విన కళ్లే చెమ్మగిల్లవా, వాడిన బతుకే పచ్చగిల్లదా...' అంటూ ప్రముఖ కవి డాక్టర్ భుజంగరాయ శర్మ ఓ గీతం రాశారు. గత నాలుగైదు దశాబ్దాల క్రితం నుంచి ఎన్నో ఎన్నికలు చూశాం. ఒకనాడు ఒక వెలుగు వెలిగి మరుసటి ఎన్నికల నాటికే రాజకీయ జీవితం పరిసమాప్తం చేసుకున్నవారిని చూశాం. మరికొందరి జీవితాలపై కొన్ని ఎన్నికలతో చీకటి మబ్బులు కమ్మినా మొక్కవోని ధైర్యంతో పోరాడి వెలుగులోకి వచ్చిన వారిని కూడా చూశాం, చూస్తున్నాం. కొందరు కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్పే అన్నట్లుగా ఆనందోత్సవాలతో ఊగిసలాడడం, కలిసి రానప్పుడు పరనిందలు, నిర్వేదవిషాదంతో మునిగి తేలుతుంటారు. ఇది మానవనైజమే కావొచ్చు. ఈ జయాపజయా లకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది విస్మరించలేం. అయితే కలిసిరాని కాలంలో ప్రయత్నాల్లో అన్ని తప్పటడుగులే పడుతుంటాయనేది వేదాంతుల వాదన. 'ఓటమి అనేది కృంగిపోవాల్సిందికాదు. మరింత మెరుగైన స్థితికి చేరుకోవడానికి పనికి వచ్చే నిచ్చెన అది' అని పెద్దలు ఏనాడో అన్నారు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలు అవి. గతంలో ఎందరో ఎన్నోసార్లు పరాజయంపాలై అందులో నుంచి పాఠాలు నేర్చుకొని తిరిగి నూతనోత్సాహంతో ఎన్నికల కదనరంగంలోకి దూకి లక్ష్యాన్ని సాధించిన వారెందరో ఉన్నారు. అయితే పరాజయంపాలుకావడానికి కారకులు, కారణాలు, తప్పిదాలు, పొరపాట్లు కూలంకషంగా చర్చించి భవిష్యత్తులో అవి దొర్లకుండా చర్యలుచేపట్టి ముందుకు అడుగులు వేసిన నాడే అది నిచ్చెనలా పనికిచేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండుసార్లు అవమానకర పరాజయాల తర్వాత కాంగ్రెస్‌పార్టీ ఈసారి పటిష్ట మైన ప్రణాళికతో, వ్యూహాలతో అడుగులు వేస్తున్నది. అయితే గత అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం పాలుకావడానికి కారణాలే మిటి? కారకులు ఎవరు? ఎక్కడ పొరపాట్లు జరిగాయి? తదితర అంశాలపై లోతుగా అధ్యయనం చేసినట్లు కన్పించడం లేదు. ఎన్నో సమీక్షలు, సమావేశాలు చేశారు. ఒకనాడు కాంగ్రెస్‌పార్టీకి బ్రహ్మరథం పట్టిన తెలంగాణరాష్ట్ర ప్రజలు ఎందుకు వరుసగా రెండుసార్లు తిరస్కరించారు? పార్టీపరంగా జరుగుతున్న లోపాలు ఏమిటి? గ్రూపుల వల్ల జరిగిన నష్టమెంత? ఏయే నాయకుడు పార్టీకి ద్రోహం చేశాడు? తదితర అంశాలకు జోలికి వెళ్లినట్లు కన్పించడం లేదు. రాష్ట్రంలోని వివిధవర్గాలను ఆకర్షించేందుకు కనీవినీ ఎరుగని రీతిలో బిఆర్‌ఎస్ అధినేత ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు అనేక పథకాలు ప్రకటించారు. అందులో నిరుపేద, పేద, ముఖ్యంగా రైతులు, వృద్ధులకు చేయూతనిచ్చేం దుకు వృద్ధాప్య పెన్షన్, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలతోపాటు ఉచిత నాణ్యమైన కరెంటు ఏకంగా 24 గంటలు నిరంతరాయంగా అందివ్వాలి అనే కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. పేదల అవసరాలను అన్ని తీర్చేందుకు నడుం కట్టినట్లుగా ఉపన్యాసాలతో వాయుమార్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. చేసినవి, చేయబోయేవి చెబుతూ ఇంటికెళ్లి బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా కెసిఆర్ తనదైనశైలిలో ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆయన చెప్పిన పథకాలు కొన్ని అసంపూర్తిగా ఉన్నా మరికొన్ని కళ్లముందు కన్పిస్తున్నాయి. బిజెపి పార్టీకి సంబంధించినంత వరకు అభ్యర్థుల ఎంపికలోనే ఇంకా మునిగితేలుతున్నారు. గురువారం మూడోజాబితాతో కలిపి 88 మంది అభ్యర్థులను ప్రకటించారు. ప్రేరణ ఎవరో, కారకులు ఎవరో కానీ రాష్ట్రంలో బిజెపి కేడర్‌లోనూ, ప్రజల్లోనూ కొంతమేరకు నూతనోత్సాహాన్ని నింపి సమస్యలతో మమేకమై పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా ఒకగుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నంలో మునిగి తేలుతున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఆకస్మికంగా పక్కకు తప్పించడంతో కేడర్‌లో నిరుత్సాహం ఏర్ప డింది. దాన్ని పూడ్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకావడం లేదు. వ్యూహాత్మకపొరపాటుగనే కొందరు రాజకీయపరిశీలు అభిప్రాయపడుతుంటే ఇందులో పరమార్థం

## ఒక్క మాట

అంతర్గత లక్ష్యం వేరే ఉన్నదనేది మరికొందరి వాదన. ప్రధాన మంత్రితోసహా కేంద్రహోంమంత్రి మరెందరో కేంద్ర మంత్రులు పర్యటనల మీద పర్యటనలు చేస్తున్నా ఆశించినస్థాయిలో ప్రజల్లో స్పందన కన్పించడం లేదు. మళ్లీ ప్రధానమంత్రితో సహా పలువు రు కేంద్రపెద్దలు ప్రచారంలో పాల్గొబోతున్నారు. అయితే అధికా రంలోకివస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని ఆపార్టీ ప్రకటించ డం వెనుకబడిన వర్గాల్లోఆలోచింప చేస్తున్నది. ఇక కాంగ్రెస్ పార్టీకి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతోపాటు ఆరు పథకాలను ప్రకటిం చారు. ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తామని హామీలిస్తున్నారు. కాంగ్రెస్‌పట్ల ఈసారి మౌత్ పబ్లిసిటీ బాగా ఉన్నా కాంగ్రెస్‌లోని స్థానిక నాయకుల పట్ల ఇంకా ప్రజలకు అంత విశ్వాసం ఏర్పడలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారనే ప్రశ్న ఉదయిస్తున్నది. దానికి సంతృప్తికరమైన సమాధానం చెప్ప లేకపోతున్నారు. అన్నింటికంటే నమ్మకం అనేది ఎంతో ముఖ్యం. అది లోపించిన నాడు ఎన్ని మాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా నిరుపయోగం అనే విషయం ఈ ఎన్నికల్లో మరోసారి రుజువైం ది. విశ్వసనీయత అనేది ఒక సంఘటనతోనో, ఒక్కరోజులోనో ఏర్పడేది కాదు. ఎంతోకాలంగా నిశితంగా పరిశీలించి ప్రవర్తన, చెప్పే మాటలు, చేసే పనులు అన్నింటిని బేరీజు వేసుకున్న తర్వా తనే ఒక వ్యక్తిపై అభిప్రాయం ఏర్పడు తుంది. నమ్మకం, విశ్వసనీయత ఏర్పర్చుకోవడం ఎంత కష్టమో అది పోగొట్టుకోవడం అంత సులభం. అందుకే తమ పార్టీ ప్రకటించిన పథకాలు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని రాష్ట్రాని కి పిలిపించి ఆమె తోనే చెప్పించారు. తెలంగాణ ఇచ్చిన నేతగా ఇప్పటికీ కొన్ని వర్గాల్లో ఆమెపట్ల కృతజ్ఞత ఉన్నది. వాస్తవానికి కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో ఆమెకృషి విస్మరించలేనిది. అందుకే ఆమె నోటి నుండే ఈ పథకాలు ప్రకటింపచేశారు. ప్రజల్లో కూడా ఆలోచన మొదలైంది. ఎన్నికల లోగా మరోకసారి ఆమెను ప్రచా రంకు తీసుకరావాలనే ప్రయత్నంలో రాష్ట్ర కాంగ్రెసు పెద్దలు ఉన్నారు. ఆమె నోటి నుండి వెలువడితేనే ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందనేది నేతల ప్రగాఢ నమ్మకం. విశ్వసనీ యత లేకపోతే సాక్షాత్తు భగవంతుడే దిగివచ్చినా నమ్మరనే చెప్పడానికి ఎన్నో పౌరాణిక ఉదంతాలు న్నాయి. వ్యాసభారతంలో సాక్ష్యాత్తు శ్రీకృష్ణ భగవానుడే ఈ విషయాన్ని లోకానికి చాటిచెప్పా రు. పాండవులు విజయంసాధించిన తర్వాత వారికి రాజనీతి బోధించడం శ్రీకృష్ణుడు అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యుడిని కోరుతాడు. అవసానదశలో ఉన్నతాను ఎలా చెప్పగలను, తనకేమీ గుర్తురావడం లేదని, అయినా మాట్లాడే శక్తి లేదని తన అనాసక్తి ని వ్యక్తంచేశాడు. జ్ఞాపకశక్తితోపాటు సంపూర్ణ ఆరోగ్యం అన్నీ ఇస్తాను చెప్పండి అని కృష్ణుడు కోరగా అవన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించడం కన్నా మీరే చెప్పవచ్చు కదా అని భీష్మాచార్యుడు బదులిచ్చారు. కౌరవుల, పాండవుల పోరు జరుగుతున్నప్పుడు యుద్ధభూమిలోని అర్జునుడికి భగవద్గీత బోధించాను. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మీ జీవితానుభవంతో రాజనీతిని వడబోసి చెబితే అదివారికి ఉపయోగపడుతుంది. భావి తరాల కోసం నిలిచిపోతుందని కృష్ణుడు భీష్ముడి ఔన్నత్యాన్ని చెప్పకనే చెప్పాడు. ఇచ్చిన మాట కోసం రాజ్యాన్ని త్యజించడమే కాదు. ఆజన్మాంతం బ్రహ్మచారిగా, ఆదర్శజీవితం గడిపిన భీష్ము డిపైన పాండవులకే కాదు ఆనాటి ప్రజలకు కూడా అపార నమ్మ కం, విశ్వాసం ఉన్న కారణంగానే ఆయనతో కృష్ణుడు రాజనీతి చెప్పిం చాడు. ఇది విశ్వసనీయతకుఉన్న ఉదాత్తత. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో విశ్వసనీయత లోపించిన విషయం తెలియంది కాదు. కాంగ్రెస్ పార్టీ గుర్తుతో పోటీచేసి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు చెప్పి ఎన్నికలైన తర్వాత రాత్రికిరాత్రే పార్టీమార్చి అధి కార పార్టీలోకి అడుగులీడుతున్న సంప్రదాయం కాంగ్రెస్‌లో పేరుకుపో యింది. ప్రజల్లోకూడా మనం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వారు మళ్లీ అధికారం కోసమో, లేకమరే ఇతర ప్రలోభాలకో ఆశపడి పార్టీ మారి పోతారనే అనుమానాలు బలంగా ఉన్నాయి. అందుకే వారికి పార్టీ మార్చే అవకాశం ఇచ్చేకంటే అదేదో అధికార పార్టీ అభ్యర్థు లకు అవకాశం ఇస్తే సరిపోతుంది కదా అనే భావన ప్రజల్లో విస్తృతంగా ఉంది. దీనికి తగినట్టు కొందరు కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి, వారు ప్రవర్తిస్తున్న తీరు లోపాయికార ఒప్పందాలపై జరుగుతున్న ప్రచారంకాంగ్రెసు అభిమానుల్లో ఆవేదన అనుమానాలు కలిగిస్తున్నాయి. ఒక్కమాట కాంగ్రెస్ నేటికీ సజీవంగా ఉందంటే స్వాతంత్ర్యసమరంలో పెద్దలు చేసిన త్యాగమే. ఆ తర్వా త ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కర ణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్ని వర్గాల మనసుల్లో స్థానం సంపాదించి పెట్టా యి. ఆ వర్గాలు కూడా కొందరి నాయ కుల చేష్టలతో క్రమేపీ దూర మవుతున్నాయి. కాంగ్రెసు పార్టీ ఒక్కటే కాదు మిగిలిన పార్టీల పెద్ద లు కూడా మనసు పెట్టి ఆలోచించాలి. ప్రజాభిమానం, విశ్వాసం అనేది చాలా సున్నితమైనవి. ఒకసారి విశ్వాసం సన్నగిల్లిడం ఆరంభ మైతే ఎంతటి దుర్భేద్యమైన కోటలైనా బీటలు బారక తప్పదు. ●

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేక పోవచ్చు. కానీ మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.



డేనియల్

# ప్రజావాక్కు

## ఇక దళిత సిఎం లేనట్టేనా?

ప్రత్యేక తెలంగాణ సాకారం అనంతరం ముచ్చటగా మూడో సారి ఎన్నికలకు నగారా మోగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రా నికి తొలి ముఖ్యమంత్రిగా దళితున్ని సిఎంగా చేసి రాష్ట్రానికి కాపలా ఉంటానని కెసిఆర్ ఎన్నో సార్లు హామీ ఇచ్చారు. తాజాగా పదేళ్లు సిఎం సీటుపై కూర్చున్నాక కూడా కెసిఆర్‌కి పదవిపై మోజు తీరనట్టున్నది. వరుసగా రెండుసార్లు సిఎంగా దాదాపు పదేళ్లుగా పదవిని అనుభవించి రికార్డు సృష్టించారు. దళితులకుమూడెరకాల భూమిపై కూడా సిఎంమాట తప్పారు. దళితబంధు కూడా తూతూమంత్రంగానే అమలు చేస్తున్నారు. ఎస్సీ కార్పొరేసన్ పత్తా లేకుండాపోయింది. ఇప్పటికైనా బిఆర్‌ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తే దళితున్ని సిఎం చేయాల్సిన అవసరంఉంది. దీనికి సంబంధించి కెసిఆర్ ఖచ్చితంగా పదవి త్యాగం చేయాలి. రాష్ట్రంలోని దళిత ప్రజ లు కూడా దళిత సిఎం హామీపై బిఆర్‌ఎస్ పార్టీతో పోరాడాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లా కావలి వద్ద ఆర్టీసీ డ్రైవర్‌పై పలువురు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచిన ఘటనలో ఆర్టీసీ ఉద్యోగుల రక్షణ చర్చనీయాంశం అయింది. ఈ ఉదంతాన్ని బస్సులోని ఓ ప్రయాణికుడు చరవాణిలో వీడియో తీస్తుండగా అతనిపై దాడికి పాల్పడి చరవాణిని ధ్వంసం చేశారు. బస్ డ్రైవర్‌పై జరిగిన దాడిని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## ఎన్నికలే తాత్కాలిక ఉపాధి అజెండాలు

**కాస్తంత** మీసంపై నుండే రోషాన్ని పక్కనబెడితే ఎన్నికల సీజన్‌లో తాత్కాలిక స్వయం ఉపాధి పొందడంతేలికే కావచ్చు. దీనికి లింగబేధం కానీ, వయసు అర్హత కాలనీ, చదువులో డిగ్రీలు కానీ ఏమీ అవసరం లేదు. నచ్చిన సమయంలో తాత్కాలికంగా మెచ్చిన నాయకుడు ఇచ్చిన పైకం పుచ్చుకుంటే చాలు. ఉదయం నుంచి మధ్యాహ్నా వరకు ఒక పార్టీ జెండా, మధ్యాహ్నం సమయంలో మరోరంగు జెండా, సాయంత్రం ఇంకో జెండా. ఎరుపైనా, పసుపైనా, నీలమైనా, గులాబీ అయినా, కాషాయమైనా, భాష ఏదైనా, భావమేదైనా, రంగం ఏదైనా, రంగేదైనా సాయంత్రానికి కుటుంబ పోషణకు, సొంత ఖర్చులకు డబ్బు, ఆకలి తీర్చే బిర్యానీ, అందలమెక్కించే బీరు ప్రతిరోజూ సమయం బిజీగా గడిచిపోతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## అవగాహన కల్పించాలి

**వస్తుసేవలను** వినియోగించే వినియోగదారులకు హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీ వస్తువుల వల్ల ప్రజలు నష్టపోయి నప్పుడు వారు ఫిర్యాదు చేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ 'జాగృతి పేరుతో' 2005 సంవత్సరం నుంచి మేలుకో వినియోగదారుడా మేలుకో" అని పత్రిక, టీవీ, వంటి ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీ ఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటి ప్రసార మాధ్యమాల్లో కనిపించడం లేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలో నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేయడానికి వినియోదారుల కమిషన్ అధికారులు గ్రామస్థాయిలో ఉంటున్న ప్రజల దగ్గరి నుంచి మొదలు పట్టణ ప్రాంతాల్లోని వారందరికి వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

-ఎ.త్రివిక్రమ్, హైదరాబాద్

## అందరూ అవినీతిపరులే

**ఎల్లకాలం** ఒక పార్టీయే అధికారంలో ఉండలేదు. ఈరోజు అధికార పార్టీగా ఉన్న పార్టీ రేపటికి ప్రతిపక్ష పార్టీగా మారి పోవచ్చు. ముఖ్యమంత్రులు, మంత్రులు, మాజీలైపోవచ్చు. ఇలా ఇప్పటికి ఎన్నోసార్లు జరిగింది. భవిష్యత్తులో జరుగుతూనే ఉంటుంది. కేంద్ర మాజీ మంత్రులు, ఎమ్‌పిలు, జగన్ ఈమధ్య చంద్రబాబు, ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అవినీతి ఆరోపణలుఎప్పటినుంచో వస్తున్నాయి. అధికారాన్ని అడ్డుపెట్టు కొని ఆయన అడ్డగోలుగా అవినీతికి పాల్పడుతున్నారని, ఎన్ని కలలో ఓడిపోయి ప్రతిపక్షంలోకి పోతే అందరిలాగానే ఈయ నపైన దర్యాప్తులు, దాడులు మొదలవుతాయి. చంద్రబాబు లాగే చంద్రశేఖర్ కూడా అరెస్టు అవుతారు. ఎపిలో జగన్ ఓడిపోతే ఈయనపై కూడా కేసులు రీ ఓపెన్ అవుతాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ప్రజాదరణ ఉంటే చాలు

**కాంగ్రెస్‌పార్టీ** ఎన్నోసార్లు చీలిపోయింది. దాన్నుంచిమరెన్నో కాంగ్రెస్ పార్టీలు పుట్టుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీరామారావు చంద్రబాబు హయాంలో కూడా ఇలానే జరిగింది. కాంగ్రెస్ పార్టీలోనే తెలుగుదేశంపార్టీ కూడా ఎన్నో సంక్షోభాలను, ఆటుపోట్లను, ఒడిదుడుకులను ఎదుర్కొంది. పరాజయాలను చవిచూసింది. అయినా తన ఉనికిని కోల్పో లేదు. అలానే ఉంది. ఈరెండు పార్టీలే కాదు ప్రజాదరణ ఉన్న ఏ పార్టీ అయినా ఎంత కాలమైనా ఉంటాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉచిత హామీలకంటే ఉపాధి మేలు!

అంజద్ మీయా

ఆవును తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడ తాయి. మా నీళ్లు, మా నిధులు మా నియామకాలు మాకు వస్తాయని గల్లీ నుండి ఢిల్లీ దాకా నాటి నాయకులు నుండి నేటి యువకుల దాకా ఢిల్లీ గుండెల్లో రైళ్లను పరిగెత్తించి, దాదాపు 1200 మంది యువకుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ. కానీ ఏం జరుగుతోంది. నేడు దేశంలో తెలంగాణ రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉందని, సగర్వంగా ప్రకటించుకునే నాయకులకు ఇటీవల విడుదలైన నివేదికల ఆధారంగా తెలంగాణలో నిరుద్యోగ రేటులోనూ అగ్రస్థానంగా ఉందన్న విషయం బోధపడటం లేదా అన్న విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. నేడు రాష్ట్రాన్ని పీడిస్తున్న సమస్యల్లో నిరుద్యోగ సమస్య అతికీలకమైంది. అలాంటి సమస్యను పెడదారిపట్టిస్తూ, ప్రస్తుత ఎన్నికల తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీలు రాజ కీయ లబ్ధికై ప్రకటించే తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ అంశాన్ని గుర్తించకపోవడం దారుణం. ఎంతసేపు వృద్ధాప్య పెన్షన్, విక లాంగుల పెన్షన్, ఆసరా పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ అంటూ ఒకవైపు కులాల పేరుతో దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు అంటూ మరోవైపు ఒకరిని మించి ఒకరు హామీలిస్తున్నా రే కానీ మరి ఈ రాష్ట్ర భవిష్యత్తుకు వెన్నెముక అయినటువంటి యువకుల ప్రస్తావనేది? గత యేడాది అసెంబ్లీ సాక్షిగా అతి త్వరలో 86వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని స్వయంగా ప్రకటించిన ముఖ్యమంత్రి అందుకు అనుగుణంగా నామమాత్రంగా వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశారు. కానీ అందులో ఒక్కటంటే ఒక్క నోటిఫికేషన్ సమర్థవంతంగా విజయవంతంగా నిర్వహించిన దాఖలాలు లేవు. ఇవే కాదు గత దశాబ్దకాలంగా 200 పై చిలుకు నోటిఫికేషన్లు జారీ చేసిన ప్పటికీ లీకేజీల పేరుతో, వాయిదాల పేరుతో ఇలా ఏదో ఒక



కారణంగా విడుదల చేసిన అన్ని నోటిఫికేషన్లు కోర్టులలో పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వం కావాలనే నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు గతంలో ఇదే అసెంబ్లీ సాక్షిగా బడ్జెట్ సమావేశంలో రాష్ట్రముఖ్య మంత్రి వచ్చే యేడాది నుంచి రాష్ట్రంలోని ప్రతి అర్హత కలిగిన నిరుద్యోగికి నిరుద్యోగ భృతిని కల్పిస్తామని ప్రకటించారు. కానీ నేటికీ ఆ మాటలు నీటిమూటలుగానే మిగిలిపోయాయి. అప్పుల ఊబిలో చిక్కుకొని తలమునకలవుతున్న పక్క రాష్ట్రం ఓవైపు రాష్ట్రరాజధాని నిర్మాణం కోసం మరోవైపు పాలనాపరంగా నిధుల కొరతతో సతమతమవుతున్నా విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యదీవెన, నిరుద్యోగ భృతి, ఆంగ్ల విద్య, ఉపాధికల్పన కేంద్రాలను ఏర్పాటుచేస్తూ యువత అభివృద్ధికి కృషి చేస్తున్నా యి. కానీ మిగులు నిధులతో ఉన్న తెలంగాణలో మాత్రం యువతకు సరైనఅవకాశాలు లభించక ఆత్మహత్యలకు పాల్పడు తుంటే ప్రభుత్వం మాత్రం మొక్కుబడి పేరుతో పండుగల పేరు తో ఇనాముల పేరుతో, నజరానాల పేరుతో కోట్లాను కోట్లరూపా యలు ప్రజాధనాన్ని వృధ చేయడం ఘోరం. ఉద్యోగం వస్తే మా బతుకులు బాగుపడతాయని అనేక మంది నిరుద్యోగులు ఏళ్లకుయేళ్లు కన్నతల్లిదండ్రులని పుట్టిన నేలను వదిలేసి ఉన్న కాసింత పొలాలను అమ్ముకొని కోటిఆశలతో ఈ విశ్వనగరానికి వచ్చి బతుకు జీవుడా అంటూ తిండితినో తినకనో రాత్రనకా పగలనకా ఉద్యోగాలకై సన్నద్ధమవుతుంటే నోటిఫికేషన్ రాక వచ్చినా వాయిదా పడుతూ లేదా రద్దవుతూ, పరీక్ష ఫలితాలు విడుదలవ్వక సమతమవుతూ ఇటు నచ్చని ఉద్యోగం చేయలేక అనేక మంది యువకులు మానసిక క్షోభను అనుభవిస్తూ ఆత్మ హత్యే శరణ్యమనుకుంటున్నారు. ఈ తప్పు ఎవరిది? ఎంచుకున్న ప్రభుత్వానిదా లేదా వ్యవస్థదా? వీటికోసమా కొట్లాడి తెలం గాణ సాధించుకున్నది. ఇప్పటికైనా సమాజంలోని రాజకీయ పార్టీ లు మేల్కొనిజరగబోయే ఎన్నికల్లోప్రజలను సోమరులుగామార్చే ఉచిత హామీ పథకాల కంటేస్వయం కృషితో ఎదిగే పథకాలకు అలాగే విద్య, వైద్యరంగాలకు పెద్దపీటవేస్తూ తెలంగాణశ్రేయస్సు కోసం పాటుపడాలి. ఎందుకంటే ఉచితపథకాలు ప్రస్తు తానికి రాజకీయంగా లబ్ధిచేకూర్చినా భవిష్యత్తు చాలాప్రమాదకరం. ●

# మౌలిక సదుపాయాలలో తెలంగాణ ముందంజ

మోటె చిరంజీవి

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం రాకముందు ఎలా ఉండే, ఇప్పుడు ఎలా ఉంది. తెలంగాణలో తొమ్మిది ఏళ్ల క్రితం ఉన్న కష్టాలేవి ఇప్పుడు లేవు. పల్లెల్లో మౌలిక సౌకర్యాలు మెరు గుపడ్డాయి. గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. అదే విధంగా 2.5 కోట్ల రాష్ట్ర గ్రామీణ జనాభా కోసం తొమ్మిదేళ్లలో వెచ్చిం చింది రూ.8.41 కోట్లు. అంటే ప్రతి పౌరుడి కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం రూ. 3,36,000. ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. కాళేశ్వరం జలాలతో పోటీ పడ్డట్టే గత తొమ్మిదేళ్లలో తెలంగాణ పల్లెల్లో నిధుల ప్రవాహం జరుగుతుంది. సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా కెసిఆర్ ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తు న్నది. కళ్యాణలక్ష్మి నుంచి పింఛన్ల వరకు అందిస్తుంది. అనేక కార్యక్రమాలు పేదల బతుకులలో వెలుగులు నింపాయి. వారికి కొండంత భరోసాను, ఆర్థిక అవసరాలు కల్పించాయి. జీవన స్థితి గతుల్ని మార్చడం ద్వారా ఆర్థిక శక్తిని పెంచాయి. తద్వారా సమాజ పురోగతికి కారణమయ్యాయి. అందుకు తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజల జీవన స్థితిగతుల్లో వచ్చిన మార్పే ఒక ఉదా హరణ. రాష్ట్ర ఆవిర్భావంతో స్వపరిపాలన సాధ్యంకాగా, సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం కొత్త పుంతలు తొక్కుతుంది. ప్రగతి పదం వైపు నడుస్తుంది. సుదీర్ఘ మధనం తర్వాత అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల ఆర్థికస్థితిని మెరుగుపరిచి దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాయి. ఒకప్పుడు బుక్కెడు బువ్వ కోసం ఏడ్చిన పల్లెలు నేడు 10 మందికి బువ్వ పెట్టే స్థాయికి ఎదిగాయి. స్వరాష్ట్రం రాకముందు తెలంగాణ భూములకు ధర తక్కువగా ఉంది. నేడు వ్యవసాయ భూముల ధరలు భారీగా పెరిగాయి. రాష్ట్రంలో 9 ఏళ్లలో ప్రజల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 4,46,276 కోట్లు జమ అయింది. మరో 3,94,803 కోట్లు వివిధ అభివృద్ధి మౌలిక సదుపాయాల పథ కాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు చేశారు. మొత్తంగా రూ. 8,41,079 ఒట్లను ప్రభుత్వం ఖర్చుచేసింది. వీటితోపాటు ప్రభు త్వ ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలను నేరుగా జమ చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఉచిత విద్యు త్‌ను నిరంతరాయంగా అందిస్తుంది. కావలసినంత సాగునీరు అం దించడం చేస్తుంది. అవసరమైన పెట్టుబడిని అందిస్తూ పంటలను ప్రభుత్వమే కొంటున్నది. 2014-15లో కేపిటల్ వ్యయం కేవలం రూ. 11,583 కోట్లు ఉండగా, 2021-22తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి అది రూ. 61,343 కోట్లకు చేరింది. అంటే ఐదు రెట్లకుపైనే వృద్ధి నమోదయింది. ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నీతి ఆయోగ్ స్పష్టం చేస్తున్న గణాంకాలు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రోడ్లు, విద్యుత్, నీటిపారుదల ప్రాజెక్టులు, తది తర పథకాలకు 87 శాతం క్యాపిటల్ వ్యయాన్ని అదనంగా నిధు లను ఖర్చు చేసిందని లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం గ్రామా ల ప్రజలకు నేరుగా నిధుల్ని అందిస్తుండడంతో ప్రజల ఆర్థిక స్థితి మెరుగైంది. ప్రజల కొనుగోలు శక్తిపెరిగింది. వ్యవసాయ భూము లకు పుష్కలంగా సాగునీరు అందించడం, 24 గంటల విద్యుత్, సరైన సమయంలో ఎరువులు, విత్తనాలు సరఫరా అన్నింటికి మించి రైతుబంధుతో అన్నదాతలకు పంట పెట్టుబడి సాయంతో, వ్యవసాయ భూములకు భారీ డిమాండ్ పెరిగింది. ప్రజల కొను గోలు శక్తి పెరగడం ద్వారానే ఇవన్నీ సాధ్యమయ్యాయి. తద్వారా వారి ఆదాయం, రాబడి పెరిగింది. ఆసరా పింఛను, రైతు బీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, దళితబంధు, ఉపాధి హామీ కూలి, సిఎంఆర్‌ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గొర్రెల కొనుగోలు, ఉద్యోగుల వేతనాలు, ఇలా అనేక మార్గాల్లో ప్రభు త్వం బ్యాంకు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్నది. వ్యవసాయం దాని అనుబంధ రంగాలు, పరిశ్రమలు, ఐటి, ఫార్మా, రియల్ ఎస్టేట్, పర్యాటకం, మెడికల్, టూరిజం రంగాల్లో జరుగుతున్న వర్తక వాణిజ్యంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తులను ప్రోత్సహించడం మూలంగా అనేక లాభాలను అర్జిస్తున్నారు. వివిధ కులవృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకొని రూ. లక్ష ఇచ్చి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని, నిధివిధానాలపై సబ్ కమిటీ వేసింది. ఇవే కాకుండా గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, పట్టణ ప్రగతి పల్లెప్రగతి సహ అనేక పథకాలను అమలుచేసింది. వీటన్నింటితో గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రజలకు స్థాని కంగా ఉన్న వనరులు, రవాణా వాహనాలు, మొదలైన వాటికి డిమాండ్ ఏర్పడడంతోపాటు స్థానికులకు ఉపాధి దొరుకుతుంది. రోడ్లు, భవనాలు ఇతర మట్టిపనులకు స్థానికంగా అందుబాటులో ఉండే కూలీలను విని యోగిస్తున్నారు. ఇలా సోషల్ ఇన్వెస్ట్మెంట్ ప్రధానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారు. అందుకే పల్లె పచ్చగా ఉంది. 9 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ప్రజల ఖాతాల్లో వేసింది రూ. 4.5 లక్షల కోట్లు. అంటే యేడా దికి రూ.56వేల కోట్లు ప్రజల చేతికి అందించింది. తెలంగాణలో ఉన్న మొత్తం 12,769 గ్రామపంచా యతీల వారిగా చూస్తే 9ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సగటున ఒక్కో గ్రామానికి అందించిన మొత్తం రూ. 66 కోట్ల పైమాటే. అందుకే తెలంగాణ పల్లె పరిఢవిస్తున్నది. జాతీయ స్థాయిలో మెరుస్తున్నది. ●

4-11Pg5:Layout 1 1/1/02 6:32 AM Page 1



# గాజా గగనతలంలో అమెరికా డ్రోన్లు

**గాజా, నవంబరు 3:** హమాస్ అపహరించిన బందీల జాడ తెలుసుకునేందుకు అమెరికా డ్రోన్లు రంగంలోకి దిగాయి. తాజాగా గాజా గగనతలంలో అమెరికా నిఘా డ్రోన్లు చక్కర్లు కొడుతున్నాయి. బందీలను దాచిన ప్రదేశాలకు సంబంధించిన



ఇంటెలిజెన్స్‌ను సేకరిస్తున్నాయి. దాదాపు వారం క్రితం నుంచే ఇవి గాలింపు చేపట్టాయని ఇజ్రాయెల్ అధికారి ఒకరు వెల్లడించారు. పదుల సంఖ్యలో అమెరికన్లు హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కుందని జోబైడెన్ పేర్కొన్నారు. ఆయన వాషింగ్టన్‌లో చిలీ, డొమినికన్ రిపబ్లిక్ నాయకులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తనను తారు రక్షించుకొనేందుకు ఇజ్రాయెల్ చేసే ప్రయత్నాలకు అమెరికా మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అదే సమయంలో గాజాలోని ప్రజలకు మానవతా సాయం అందిస్తామని అమెరికా పేర్కొంది. ఈ సమావేశంలో చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్, డొమినికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు లూయిస్ ఉన్నారు. గాజాలో పౌర మరణాలు జరగకుండా ఏమైనా నిబంధనలు విధించి ఇజ్రాయెల్‌కు ఆయుధాలను సరఫరా చేస్తారా? అని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌ను లండన్‌లో విలేకర్లు ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ, 'మేం ఇజ్రాయెల్‌కు మద్దతు కొనసాగిస్తాం. ఒక విషయం స్పష్టం చేయదల్చుకొన్నారు. అక్టోబరు 7న 1400 మంది అమాయక ప్రజలను చంపేశారు. ఓ కార్యక్రమానికి హాజరైన వందల మందిని హత్య చేశారు. అందుకే మేము మద్దతు ఇవ్వడానికి ఎలాంటి నిబంధనలు విధించదల్చుకోలేదు. యుద్ధం ఎలా చేయాలనేది మేము ఇజ్రాయెల్‌కు చెప్పదల్చుకోలేదు' అని స్పష్టం చేశారు. అమెరికా మద్దతు లేకపోతే కొన్ని రోజుల్లోనే ఇజ్రాయెల్ ఓడిపోతుందని ఇరాన్ అగ్రనేత అయాతుల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఆయన ఈ మేరకు ఎక్స్‌లో మెసేజ్ చేశారు. ఇజ్రాయెల్‌ను యూదు సంస్థతో పోల్చారు. 'యూదు సంస్థ మీకు అబద్ధం చెబుతోంది. అది నిస్సహాయంగా, గందరగోళంలో ఉంది. అమెరికన్ల మద్దతు లేకపోతే కొన్ని రోజుల్లోనే కుప్పకూలిపోయేది' అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



# 'మోడీ గ్యారంటీ' 2023 పేరుతో మేనిఫెస్టో విడుదల

**రాయ్‌పూర్, నవంబర్ 3:** ఛత్తీస్‌గఢ్: అసెంబ్లీ ఎన్నికల బిజెపి మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం విడుదల చేశారు. మోడీకి గ్యారంటీ 2023 పేరుతో రాయపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ మేనిఫెస్టోను రిలీజ్‌చేశారు. రాబోయే అయిదేళ్లలో ఛత్తీస్‌గఢ్‌ను పూర్తి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అమిత్‌షా హామీ ఇచ్చాడు. ఛత్తీస్‌గఢ్ మాజీ సిఎం రమణ్‌సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కృషి ఉన్నతి యోజన కింద ఎకరాకు 21 క్వింటాళ్ల పంటను సేకరిస్తామని, వివాహిత మహిళలందరికీ యేడాదికి రూ.12,000 చొప్పున ఇవ్వాలని నిర్ణయించామని అమిత్‌షా చెప్పారు. రేండేళ్లలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి యోజన కింద 18 లక్షల ఇళ్లు నిర్మిస్తామని, ట్యాప్‌ల ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన నీళ్ల అందిస్తామని, కౌలు రైతులకు వార్షికంగా రూ.10,000 సాయం అందిస్తామని, కొత్తగా 500 జన్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనికి ముందు, పండారియా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో అమిత్‌షా మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో ఉండేవన్నీ కుంభకోణాలేనని, బిజెపికి అధికారం ఇస్తే అవినీతికి పాల్పడే వాళ్లను జైళ్లకు పంపుతామని అన్నారు. ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ కాంగ్రెస్ ప్రీపెయిడ్ సిఎం అని విమర్శించారు. రాష్ట్ర ఖజానాను కాంగ్రెస్ పార్టీకి ఎటిఎంగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో మత మార్పిడులు పెరిగి పోతుంటాయని, రాజ్యాంగం ప్రతి మనిషికి తమకు నచ్చిన మతవిశ్వాసాలు పాటించే హక్కు ఇచ్చినప్పటికీ పేద గిరిజనుల మతమార్పిడికి రాష్ట్ర యంత్రాంగాన్ని కాంగ్రెస్ వినియోగిస్తోందని ఆరోపించారు. ఫలితంగా రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో, గ్రామంలో ఘర్షణలు తలెత్తుతున్నాయని, శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తోందని అన్నారు. కాగా 90 అసెంబ్లీ స్థానాలున్న ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీకి తొలి విడతగా నవంబర్ 7న 20 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. తక్కిన 70 నియోజకవర్గాల్లో నవంబర్ 17న తుది విడత పోలింగ్ ఉంటుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 సీట్లకు 68 స్థానాలు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. బిజెపి కేవలం 15 సీట్లకే పరిమితమైంది. మాజీ సిఎం అజిత్ జోగి సారథ్యంలోని జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్ (జె) 5 సీట్లు, బిఎస్పీ 2 సీట్లు గెలుచుకున్నాయి.

# ప్రమాదస్థాయిలో ఢిల్లీలో వాయు నాణ్యత



**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఢిల్లీలో మరోసారి కాలుష్య తీవ్రత ప్రమాదస్థాయికి చేరింది. శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యత్ తీవ్రస్థాయి'కి చేరుకుంది. మొత్తంగా సెంట్రల్ సొల్యూషన్ బోర్డు గణాంకాల ప్రకారం వాయునాణ్యత సూచి 346గా నమోదైంది. లోధీ రోడ్, జహంగీర్‌పురి, ఆర్కేపురం, ఐజిఐ ఎయిర్‌పోర్టు టి3 వద్ద పొగమంచు తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాల్లో వరుసగా 438, 491, 486, 463గా వాయు నాణ్యత నమోదైంది. లోధి రోడ్డు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నీటిని చల్లుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని సెక్టార్ 62, సెక్టార్ 1, సెక్టార్ 116 వద్ద గాలి నాణ్యత పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అనవసరమైన నిర్మాణ పనులకు తక్షణమే నిలిపివేయాలని అధికారులు ఆదేశాలు జారీచేశారు. 'శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందిపడే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. చాలా మంది దగ్గు, జలుబు, కళ్ల నుంచి నీరు కారడం, కళ్లు మండడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు' అని నిఃల్ మోడీ అనే వైద్యుడు వెల్లడించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాజధానిలో ఐదు రోజుల పాటు నిర్మాణ పనులు చేపట్టకూడదని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఆదేశాలు జారీచేశారు. వాహనాల నుంచి వచ్చే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు నగరంలో రెడ్ సిగ్నల్ పడగానే వాహన ఇంజిన్ ఆపేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పాటు 1,000 సిఎన్‌జి ప్రైవేట్ బస్సులను ప్రవేశపెట్టేందుకు యత్నాలు చేస్తున్నారు.

# హైకమాండ్ అడిగితే సిఎం పదవి చేపట్టేందుకు సిద్ధం: ప్రియాంక్ ఖర్గే

**బెంగళూరు,నవంబర్3 :** కర్ణాటక ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం పదవిపై కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు భాజాపా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కర్ణాటక ముఖ్య మంత్రి మార్పు అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సీఎం సిద్ధరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు దీనిపై స్పష్టత ఇచ్చినప్పటికీ, మంత్రు



లు, ఎమ్మెల్యేలు సీఎం కుర్చీపై తమ మనసులోని కోరికను వెలిబుచ్చుతూనే ఉన్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కుమారుడు, కర్ణాటక ఐటీశాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే సైతం సీఎం పీఠంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఆదేశిస్తే ముఖ్య మంత్రి పదవి చేపట్టేందుకు తాను సిద్ధమేనని అన్నారు. శుక్రవారం విలే కరులు అడిగిన ప్రశ్నకు సమా ధానంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ముఖ్య మంత్రి పదవి చేపట్టాలని హైకమాండ్ నన్ను అడిగితే.. నేను సరే అంటాన్ను అని అన్నారు. దీంతో ప్రియాంక్ ఖర్గే వ్యాఖ్యలు కర్ణాటకలో రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు రాష్ట్ర భాజపా నాయకులకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రూ. వెయ్యికోట్లు పంపారని ప్రియాంక్ ఖర్గే ఆరోపించారు. అంతకుముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ మారితే రూ. 50కోట్లు నగదు, మంత్రి పదవి ఇస్తామని కొందరు భాజపా నాయకులు ఆశ చూపారని కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ ఆరోపించారు. రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. గురువారం సీఎం మార్పు అంశంపై సిద్ధరామయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికార మార్పు ప్రసక్తే లేదని ఐదేళ్లపాటు తానే ఈ పదవి కొనసాగుతానని తేల్చిచెప్పారు. ఓసారి ఆపరేషన్ కుమలం విజయం సాధించడంతో మరోసారి అలాగే చేయచ్చని ప్రయత్నిస్తున్నారు. కానీ ఈసారి శివకుమరాన సైతం భాజాపాపై విమర్శలు చేశారు.



# కేసుల వరుస వాయిదాలపై సిజెఐ అసహనం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** న్యాయస్థానాల్లో కేసులు పదేపదే వాయిదా పడడంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 3,668 కేసుల్లో వాయిదాలు కోరినట్లు వెల్లడించారు. ఈ వివరాలు వెల్లడిస్తూ ఆయన బాలీవుడ్ సినిమా దామినిలోని తారిక్ పే తరిక్' (వాయిదా మీద వాయిదా) అనే డైలాగ్‌ను ప్రస్తావించారు. 'ఈ ఒక్కరోజే 178 కేసులు వాయిదా వేయాలని డిమాండ్లు వచ్చాయి. ఈ న్యాయస్థానాలు వాయిదాల మీత వాయిదాలు వేసే వాటిగా ఉండాలని మేం కోరుకోవడం లేదు. దానివల్ల కేసుల్ని త్వరతగతిన పరిష్కరించాలనే ఉద్దేశం నెరవేరదు' అని సిజెఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలీవుడ్ చిత్రం 'దామిని'లో సన్నీదేఓల్ న్యాయవాదిగా నటించారు. ఆయన అత్యాచార బాధితురాలి తరపున కేసు వాది స్తారు. నిందితుడి తరపు న్యాయవాది అతడిని కేసు నుంచే తప్పించే ఉద్దేశంతో వాయిదాలు కోరతాడు. ఈ క్రమంలోనే సన్నీ తారిక్ పే తరిక్ డైలాగ్ ఉపయోగిస్తారు. న్యాయస్థానాల్లో ఖాళీలు, వాటి మూలంగా పెరుగుతున్న పని భారం కేసుల్లో తీర్పులు ఆలస్యం అయ్యేందుకు కారణమవుతున్నాయనే వాదనా ఉంది. సుప్రీంకోర్టుతో సహా దిగువ న్యాయస్థానాల్లో పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మణిపూర్, మేఘాలయ, సిక్కిం, త్రిపుర హైకోర్టులు మాత్ర మే పూర్తి సిబ్బందితో సేవలు అందిస్తున్నాయి. ఇక పెండింగ్ కేసుల విషయంలో డిసెంబరు 31, 2022 వరకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఈ యేడాది ఫిబ్రవరిలో కేంద్ర న్యాయశా పార్లమెంట్‌కు వెల్లడించింది. జిల్లా, దిగువ స్థాయి కోర్టుల్లో 4.32 కోట్లకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. సుప్రీంకోర్టులో 69వేలకుపైగా, హైకోర్టుల్లో 59 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. గణాంకాలపై అప్పటి న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఇది న్యాయమూర్తి తప్పుకాదని, వ్యవస్థలో లోపం అని అన్నారు. ఆ లోపాన్ని సరిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

# పాము విషంతో రేవ్ పార్టీ బిగ్‌బాస్ ఒటిటి విజేతపై కేసు!

**నోయిడా, నవంబరు 3:** నోయిడాలోని సెక్టార్ 49లో జరుగుతున్న ఓ రేవ్‌పార్టీపై పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. ఈ సందర్భంగా ఐదురుగు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. బిగ్‌బాస్ ఒటిటి హిందీ) సీజన్-2 విజేత, ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఎల్విష్ యాదవ్ పేరును కూడా ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. కొన్ని పాములను స్వాధీనం చేసుకోగా వాటిల్లో ఐదు త్రాచులు, ఒక కొండ చిలువ, రెండు తలల పాము, ర్యాట్ స్నేక్ ఉన్నాయి. వీటితో పాటు పార్టీలో 20 ఎంఎల్ పాము విషాన్ని కూడా గుర్తించి సీజ్ చేశారు. ఎల్విష్ ఒక పామును చేత్తో పట్టుకొని ఆడుతున్న విడియో బయటకు రావడంతో అతడిపై కేసు పెట్టినట్లు పోలీసులు చెప్పారు. ఈ దాడి సందర్భంగా అరెస్టు చేసిన వారిని ప్రశ్నించగా, ఎల్విష్ పేరు బయటకు వచ్చింది. ఎల్విష్ నిర్వహించే పార్టీలకు తరచూ పాములను సరఫరా చేస్తుంటామని వారు వెల్లడించారు. ఇందుకోసం భారీ మొత్తంలో డబ్బు తీసుకుంటామని అంగీకరించారు. ఈ దాడుల్లో మాదకద్రవ్యాల నిరోధక శాఖ, అటవీ శాఖ, నోయిడా పోలీసులు పాల్గొన్నారు. కేసు నమోదు చేసిన విషయం బయటకు రాగానే ఎల్విష్



పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. మరోవైపు ఈ కేసుపై ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్మన్ స్వాతీ మాలీ వాల్ స్పం దించారు. ఎల్విష్‌తో కలిసి హ ర్యానా ముఖ్య మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ దిగిన ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్‌చేశారు. 'ఎల్విష్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదైందని తెలిసింది. అతడు రేవ్ పార్టీలు నిర్వహిస్తుంటాడని, పాము విషం మత్తు వాటిల్లో వాడతారని పోలీసులు ఆరో పించారు. ఇలాంటి వ్యక్తిని సిఎం వేదికపై ప్రమోట్ చేశారు. మరోవైపు ఆయన ప్రభుత్వం సాక్షిమాలిక్, బజరంగ్ పునియా వంటి ప్రతిభా వంతులను కర్రలతో కొడుతుంది. ఇతడు విడియోల్లో మహిళ లను దూషిస్తుంటాడు' అని ఆరోపణలు చేశారు.



# విమానాశ్రయంలో ఎన్నారై అరెస్టు భార్యను కడతేర్చి విదేశాలకు పారిపోయే యత్నం

**చండీగఢ్, నవంబరు 3:** ఓ ఎన్నారై తన భార్యను చంపేసి విదేశాలకు పారిపోయేందుకు యత్నించాడు. అయితే విమానాశ్రయంలో గుర్తించిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని కపుర్తలా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సంధు చాతా గ్రామానికి చెందిన ఎన్నారై సుఖ్‌దేవ్‌సింగ్‌కు 2007లో హర్‌ప్రీత్ హర్‌ప్రీత్‌కౌర్‌తో వివాహం జరిగింది. ఇటలీలో నివసిస్తున్న భర్త వద్దకు కొన్ని నెలల కిందట భార్య వెళ్లింది. అయితే ఆ దంపతుల మధ్య ఉన్న విభేదాల నేపథ్యంలో ఆమె పంజాబ్‌కు తిరిగి వచ్చింది. కాగా, గత నెల 30న సుఖ్‌దేవ్‌సింగ్ ఇటలీ నుంచి పంజాబ్ చేరుకున్నాడు. ఆ మరునాడు గ్రామంలోని తన ఇంట్లో భార్య హర్‌ప్రీత్ కౌర్‌ను హత్య చేశాడు. ఆమె తలను నేలకేసి బాది చంపి పారిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుడు సుఖ్‌దేవ్‌సింగ్ కోసం వెతికారు. ఇటలీ వెళ్లేందుకు నిందితుడు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడకు వెళ్లి నిందితుడిని అరెస్టు చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో డ్రైవర్ వద్ద రూ.5కోట్ల నగదు స్వాధీనం

**రాయ్‌పుర్,నవంబర్3 :** అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో మహదేవ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్‌కు భారీస్థాయిలో గనదు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల వేళ ఛత్తీస్‌గడ్‌లో కీలకపరిణామం చోటుచేసుకుంది. భిలాయ్‌లోని ఓ డ్రైవర్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్(ఇడి)సోదాలు జరి పింది. ఈ క్రమంలో భారీగా నోట్ల కట్టలను ఈడీ గుర్తించింది. ఆ నగదు మొత్తంగా రూ.5కోట్లుగా పేర్కొంది రాయ్‌పుర్‌లోని ఓ హోటల్‌లోని తడి కారులో రూ.3.12కోట్లు కలిపి మొత్తంగా రూ.5కోట్లు సీజ్ చేసినట్లు



తెలిపింది. ఛత్తీస్‌గఢ్‌లో వీఇని సరఫరా చేసేందుకు దుబాయ్ నుంచి వచ్చిన ఇతన్ని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ నగదు మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. యూఏఈ నుంచి వచ్చిన ఆసీం దాస్ అలియాస్ బపాపను ఈడీ అధికారులు రాయ్‌పుర్ల్వని ఓ హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లు భావిస్తున్నారు. ఇతడి వాహనంలో రూ.3.12 కోట్లను సీజ్‌చేశారు. అదే సమయంలో భిలాయ్‌లోని రహస్యప్రదేశంలో దాడి చేశారు. అతడి ఇంటికి తాళం ఉండటంతోవాటిని పగలగొట్టిన అధికారులు లోనికి ప్రవేశించారు. అనంతరం పరిశీలించగా బెడ్, బాత్‌రూమ్‌లలో భారీసంఖ్యలో నోట్ల కట్టలు గుర్తించారు. వాటి విలువ రూ.1.8కోట్లుగా ఉన్నట్లు తేల్చారు. మొత్తంగా ఈ రూ.5కోట్లు మహదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలకు చెందినదిగా అంచనాకు వచ్చారు. భిలాయ్‌కు చెందిన ఓ కౌన్సిలర్ వద్ద గతంలో ఇతడు డ్రైవర్‌గా పనిచేసినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో మహదేవ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్‌కు భారీస్థాయిలో నగదు సరఫరాకు ప్రయత్నం చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం ఈడీకి అందింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు పలు బినామీ అకౌంట్లను గుర్తించినట్లు సమాచారం. వాటిలోని నగదు కలిపితే ఈ మొత్తం రూ. 10కోట్ల వరకు ఉండనున్నట్లు అంచనా. ఇందులో కొందరు ప్రభుత్వ అధికారుల ఖాతాలు కూడా ఉండటం గమనార్హం. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లుగా ఉన్నసౌరభ్ చంద్రశేఖర్, రవి ఉప్పల్‌లు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. ప్రస్తుతం వారు యూఏఈ కేంద్రంగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అనుమానిస్తున్నారు.

# పోలీసులే టార్గెట్.. పాకిస్థాన్‌లో భారీ బాంబు దాడి!

**ఇస్లామాబాద్, నవంబరు 3:** పాకిస్థాన్‌లో మళ్లీ ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పోలీసులే లక్ష్యంగా డేరా ఇస్మాయిల్ ఖాన్‌లో భారీ బాంబుదాడి జరిగింది. ఈ మేరకు పాక్‌కు చెందిన డాన్ పత్రిక




పేర్కొంది. ఈ ఘటనలో ఐదుగురు మరణించగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. తక్షణమే భద్రతా బలగాలు అక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నాయి. పోలీసు గస్తీ బృందాన్ని లక్ష్యంగా చేసుకొని బాంబు పేల్చినట్లు మహమ్మద్ అద్నాన్ అనే అధికారి పేర్కొన్నారు. పేలుడుకు సంబంధించిన అదనపు సమాచారం వెల్లడించలేదు. గత యేడాది పోలీసులను లక్ష్యంగా చేసుకుని పెషావర్‌లో జరిగిన దాడిలో 63 మంది చనిపోయిన విషయం విదితమే. గత కొన్ని నెలలుగా పాకిస్థాన్‌లో భారీగా బాంబుదాడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా కేపీ ప్రావిన్స్, బలోచిస్థాన్‌లలో అత్యధికంగా ఉగ్రదాడులు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం నుంచి పాక్ తాలిబన్ సంస్థ వైదొలిగిన నాటి నుంచి ఇవి ఎక్కువయ్యాయి. జూలైలో బలోచిస్థాన్‌లో జరిగిన ఉగ్రదాడుల్లో 12 మంది సైనికులు మృతి చెందారు. గత నెలో పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్' వెల్లడించిన గణాంకాల ప్రకారం ఈ యేడాది ఆగస్టులో అత్యధికంగా 99 మంది ఉగ్రదాడు జరిగాయి. గత తొమ్మిదేళ్లలో ఎప్పుడూ ఈ స్థాయిలో దాడులు జరగలేదని వెల్లడించింది.

# జల్ జీవన్ మిషన్ స్కామ్

## రాజస్థాన్‌లో 25 ప్రాంతాల్లో ఇడి దాడులు

**జైపూర్, నవంబరు 3:** రాజస్థాన్‌లో సంచలనం సృష్టించిన జల్ జీవన్ మిషన్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఇడి దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఏకకాలంలో రాష్ట్రంలోని 25 ప్రాంతాల్లో ఇడి దాడులు నిర్వహించింది. జైపూర్‌లోని పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఐఎఎస్ అధికారి సుబోధ్ కూడా ఇందులో ఉన్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులను దర్యాప్తు చేస్తున్నామని అధికారులు చెప్పారు. సెప్టెంబర్‌లో కూడా ఈ కేసులో ఇండి ఇన్వెస్టిగేషన్ చేసింది. శ్రీ శ్యామ్ ట్యూబ్‌వెల్ కంపెనీ యజమాని పదమ్‌చంద్ జైన్, శ్రీ గణపతి ట్యూబ్‌వెల్ కంపెనీ యజమాని మహేశ్ మిట్టల్‌తో పాటు మరికొందరు ప్రభుత్వ ఉద్యోగులకు లంచాలు ఇవ్వడంలో పాలుపంచుకున్నారని రాజస్థాన్ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా టెండర్ల నుంచి బిల్లుల వరకు వివిధ స్థాయిల్లో అక్రమాలు జరిగాయని ఎసిబికి సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన ఆ శాఖ ఒక్కొక్కరిగా దర్యాప్తు ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించింది. కేంద్రప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించింది. దీని ముఖ్య ఉద్దేశం మారుమూల ప్రాంతాలకు కూడా స్వచ్ఛమైన తాగునీటిని ఇంటింటికీ అందించడం. ఈ పథకం అమల్లో రాజస్థాన్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. త్వరలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఇడి దాడులు రాజకీయ వేడిని రాజేశాయి. అధికార విపక్ష సభ్యుల మధ్య మాటల మంటలు తారాస్థాయికి చేరాయి. ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకునేందుకు బిజెపి ఆదేశాల మేరకు కేంద్ర సంస్థలు వ్యవహరిస్తున్నాయని ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆరోపించారు. ఈ ఆరోపణల్ని బిజెపి నేతలు ఖండిస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ అవినీతితో కూరుకుపోయిందని, రాష్ట్ర ప్రజలు ఆ పార్టీని ఇంటికి సాగనంపేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు.



# జ్ఞానవాపి మసీదులో ఎఎస్ఐ సర్వే పూర్తి

**లక్నో,నవంబర్3 :** జ్ఞానవాపి మసీదులో భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ ) చేపట్టిన సర్వే పూర్తయింది. అయితే నివేదిక సమర్పించేందుకు ఏఎస్ఐ గడువుకోరడంతో నవంబర్ 17వ తేదీ దాకా వారణాసి కోర్టు సమయం ఇచ్చింది. జ్ఞాన వాసి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వేపూర్తి చేసి, నివేదిక ఇవ్వడానికి భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ)కు వారణాసి కోర్టు మరింత గడువిచ్చింది. ఈ నెల 17 వరకు సమయమిస్తూ జిల్లాన్యాయమూర్తికే విశ్వేష్ గురువారం ఉత్తర్వేలు జారీ చేశారు. సర్వేకు ఉపయోగించిన పరికరాలు వివరాలతో పాటు సర్వేనివేదిక పూర్తిస్థాయిలో సిద్ధం చేసేందేకు టైం కోరిందని , అందుకు కోర్టు అంగీకరించిందని ప్రభుత్వ న్యాయవాది అమిత్ శ్రీవాస్తవ మీడియాకు వెల్లడించారు. ఇదిలా ఉం టే.. అక్టోబర్ 5వ తేదీన జ్ఞానవాసి సర్వే కోసం నాలుగు వారాల గడువు ఇచ్చిన వారణాసి కోర్టు.. తర్వాత గడువు ఉండబోదని స్పష్టం చేసింది.

# అమెరికాలోకి అక్రమంగా ప్రవేశం, యేడాదిలో 97వేల మంది భారతీయుల అరెస్టు

**వాషింగ్టన్,నవంబర్3 :** గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది అమెరికాలోకి అక్రమంగా పవ శించేందకు ప్రయతిననంచిన భారతీయుల సంఖ్య ఐదు రెట్లు పెరిగిందని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు తెలిపారు. గత ఏడాది కాలంలో అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన 97వేల మంది భారతీయులను అరెస్టు చేసినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డన్ ప్రొటెక్షన్ (యుసిబిపి) అధికారులు తెలిపారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య ఐదు రెట్లు పెరిగిందని వెల్లడించింది. తాజా అక్రమ వలసలకు సం బంధించి యూసీబీపీ డేటా విడుదల చేసింది. ఈ గణాంకాల ప్రకారం 2019-20లో 19,883 మంది. 2020 -2021లో 30,662 మంది 2021-2022 మధ్య 63,927 మంది అరెస్టు కాగా, 2022 అక్టోబరు నుంచి 2023 సెప్టెంబరు వరకు 96,917 మంది భారతీయులు అరెస్టయినట్లు యూసీబీపీ తెలిపింది. వీరిలో 30,010 మంది కెనడా సరిహద్దుల్లో 41,770 మంది మెక్సికో బోర్డర్‌లో అరెస్టు చేసినట్లు తెలిపింది. అరెస్టయిన వారిని నాలుగు కేటగిరీలుగా విభ జించినట్లు తెలిపింది. మైనర్లతో కలసి వచ్చేవారు, కుటుంబంగా వచ్చేవారు, ఒంటరిగా వచ్చే పెద్దలు, ఒంటరిగా వచ్చే పిల్లలు, 2022-23లో 84వేల మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా ప్రవేశించగా 730 మంది పిల్లలు ఒంటరిగా వచ్చారని తెలిపింది. వీరంతా ఫ్రాన్స్ నుంచి మెక్సికోకు చేరుకుని అక్కడి నుంచి బస్సులను అద్దెకు తీసుకుని అమెరికా సరిహద్దులకు చేరుకుంటున్నట్లు గుర్తించామని అమెరికా సెనేటర్ జేమ్స్ లాంక్ ఫోర్డ్ తెలిపారు.. అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించే వారంతా స్వదేశంలో తమకు రక్షణ లేదని చెబుతున్నారని



లాంక్‌ఫోర్డ్ వెల్లడించారు. దీంతో అంతర్జాతీయ నిబంధనలులోబడి వారికి ఆశ్రయం కల్పించాల్సి వస్తోందన్నారు. ఏటా అమెరికా లోకి 20లక్షల మంది అక్రమంగా ప్రవేశిస్తున్నారు. అమెరికాలో వీసా సమస్యలు కూడా అక్రమ వలసలు పెరగ డానికి కారణం కావచ్చని అంతర్జాతీయ వ్యవ హారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పునరావాస కేంద్రంలో అగ్ని ప్రమాదం - 27 మంది మృతి

**టెహ్రాన్,నవంబర్3:** ఇరాన్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తర ఇరాన్‌లో ఉన్న ఓ పునరావాస కేంద్రంలో మంటలు చెల రేగాయి. ఈ ఘటనలో 27 మంది మృతి చెందగా, మరో 17మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు 200 కి.మీ దూరంలో ఉన్న గిలాన్ ప్రావిన్స్‌లోని లాంగార్డ్ అనే ప్రాంతంలో మాదక ద్రవ్యాలు తీసుకునే వారికి చికిత్స అందించే పునరావ కేంనరదంలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పెద్ద ఎత్తున మంటలు ఎగసి పడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ప్రమాద గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, ప్రమాదంలో గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

4-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:32 AM Page 1



# నెల్లూరు ఫుడ్ కంట్రోల్ కార్యాలయంలో ఎసిబి దాడులు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 3, ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ లైసెన్స్‌ల జారీలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతోనే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలోని పలు రికార్డులను స్వాధీనపరుచుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు. అసిస్టెంట్ కంట్రోలర్ కార్యాలయ సిబ్బంది నుండి పలు వివరాలను ఆరా తీస్తూ.. క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అయితే అసిస్టెంట్ ఫుడ్ కార్యాలయంలోనే కాక, కార్యాలయ సిబ్బంది వాహనాలను సైతం తనిఖీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ దాడుల నేపధ్యంలో కార్యాలయంలో పలు ఉద్యోగులు కూడా సైతం బెంబేలెత్తిపోయి పరుగులు తీశారు. సోదాల్లో ఏసీబీ డీఎస్పీతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి-కదిరిదేవరపల్లి రైలు గుంతకల్లు వరకు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 3 ప్రభాతవార్త** -రాయలసీమ జిల్లా మీదుగా తిరుపతి- కదిరి దేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే రైలు సర్వీసులను శుక్రవారం నుంచి రద్దు చేసని ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తె లిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, తిరుపతి- కదిరి దేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను శుక్రవారం నుంచి రద్దు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై శుక్రవారం వార్త పత్రిక మెయిన్ ఎడిషన్‌లో నేటి నుంచి కొన్ని రైళ్ల రద్దు-ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు శీర్షిక వార్తాంశం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య రద్దు చేసిన నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసి, తిరుపతి-గుంతకల్లు-తిరుపతిల మధ్య డిసెంబర్ 1 వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి.

# 'పదవులకోసం బిజెపిలో చేరి పార్టీని తాకట్టుపెడుతున్న పురందేశ్వరి'

**విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త :** పురందేశ్వరి పదవులకోసం బిజెపిలో చేరి ఆ పార్టీని టిడిపికి తాకట్టుపెట్టడానికి పనిచేస్తున్నారే కానీ ఆమెకు తన పార్టీపై ప్రేమ, అభిమానం లేవు, మొదట టిడిపి...తర్వాత ఎన్టీఆర్ టిడిపి, తర్వాత బిజెపి, మళ్లీ కాంగ్రెస్...మళ్లీ బిజెపి..ఇలా వరుసగా నాలుగుసార్లు పార్టీలు మారిన చరిత్ర పురందేశ్వరీదని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బిజెపిలో చేరిన తర్వాతైనా ఆమె వల్ల ఒక్క ఓటు అయినా అదనంగా పార్టీకి వచ్చిందా అంటే..ఇంకా పార్టీ ఓట్లను టిడిపికి మళ్లించారనే చెప్పాల్సి ఉంటుంది. ఎయిర్ ఇండియా ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా కేంద్రంలో ఒక భాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఆ విమానయాన సంస్థ నమ్మకం విషయంలో మీరు మధ్యర్తిత్వం చేసి ఆ సంస్థ నుంచిముడుపులు తీసుకున్నది వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. మీ నిజాయితీని నిరూపించుకోవడానికి సిబిఐ విచారణకు సిద్దమేనా? ఆ మేరకు కేంద్రానికి రాయగలరా? అన్నారు. ఎపిలో మద్యం స్కాం అంటు ఆరోపణలు చేసి, మీరు మీ కుటుంబసభ్యులు మద్యం సిండికేట్ బ్రోకర్లతో మీ భర్త వెంకటేశ్వరరావు, మీ కుమారుడు హితేష్, గీతం భరత్ బేరాలాడి ముడుపులు తీసుకున్నది నిజంకాదా? అన్నారు. హైదరాబాద్ ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లో అత్యంత ఖరీదైన విల్లాను ఎలా నిర్మిస్తున్నారు? ఆ విల్లాకు సొమ్ములు పెడుతున్నది ఎవరు? అని ఎంపి విజయసాయిరెడ్డి పురందేశ్వరిని ట్విట్టర్‌లో ప్రశ్నించారు.

# ఎన్.కొత్తపలిల్లో తుప్పలలో పసిబిడ్డ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఓ పసిబిడ్డను తుప్పలలో వదిలి వెళ్లిన ఒదుచ్చెర్య ఉప్పలగుప్తం మండలం ఎన్.కొత్తపల్లి నల్లావారిపేటలో చోటుచేసుకుంది. గ్రామ శివారులో ఉదయాన్నే తుప్పలలో ఏడుస్తున్న ఒక చంటి బిడ్డను గ్రామస్థులు గుర్తించారు. ఆ పసిబిడ్డ ఆడపిల్ల. ఆ బిడ్డ జన్మించి బహుశా ఒక రోజు కావచ్చునని భావిస్తున్నారు. స్థానికులు ఈ విషయాన్ని వెంటనే స్థానిక ఎఎన్ఎంకి, పోలీస్ స్టేషన్‌కి సమాచారమందించారు. పసిబిడ్డను స్థాని కుల సహకారంతో దగ్గరలో ఉన్న ఎస్. యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఈ విషయమై కేసు నమోదు చేసి అమలాపురం రూరల్ సిఐ పి.వీరబాబు నేతృత్వంలో ఉప్పలగుప్తం ఎస్సై వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

# భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

**మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, నవంబర్03:** భార్యను భర్త గొడ్డలితో నరికి చంపిన సంఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు మండల సమితిసింగారన గ్రామానికి చెందిన గడ్డికొప్పుల రాములు, అతని భార్య మంగతాయారు(60) వీరి ఇరువురు మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి వీరి ఇద్దరి మధ్య గొడవ జరగడంతో ఆగ్రహంతో రాములు శుక్రవారం ఉదయం తన భార్య మంగతాయారును గొడ్డలితో మెడ భాగంపై నరకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. తన భార్యను హత్య చేసానని నిందితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పక్కనే నివాసం ఉంటున్న కొడుకు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దుర్గమ్మ సేవలో మంత్రి రోజా



మంత్రి రోజాకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు అందజేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 3, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది దసరా ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను శుక్రవారం సత్కరించారు. ఆలయ ఇఓ కెవిఎస్ రామారావు, ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి లు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఉత్సవాలు విజయవంతం చేయడానికి ఆయన చేసిన సహకారాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఇఓ మంత్రికి శ్రీ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదములను అందజేశారు. దుర్గమ్మ ఆలయంలో ఇఓ కెవిఎస్ రామారావు, ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఓం టర్నింగ్ వద్ద వున్న ప్రసాదాల కౌంటర్‌ను ఇఓ తనిఖీ చేశారు. అలాగే ఛైర్మన్ కర్నాటి రాంబాబు శానిటేషన్ పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. శుక్రవారం దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి వి శ్రీనివాస్ సతీసమేతంగా దర్శించుకున్నారు. అలాగే రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా, మాజీ ప్రిన్సిపల్ సెక్రటరి ఎల్‌వి సుబ్రహ్మణ్యం దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందించగా శ్రీ అమ్మవారి చిత్రపటం .

# 'చెత్త' పేరుకుపోయి కంపు కొడుతున్న మాచవరం గ్రామ పంచాయతీ

## రిలే నిరాహార దీక్ష చేపట్టిన కాంగ్రెస్‌పార్టీ

**అంబాజీపేట,నవంబర్ 03, ప్రభాతవార్త:** గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడంతో దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు నానావస్థలు పడుతున్నారని,విపరీతంగా పెరిగిన దోమల కాటులో ప్రజలు రోగాల బారిన పడుతున్నా అధికారుల పట్టించుకోరా? అని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు కామన ప్రభాకరరావు అధికారులను నిలదీసారు.అంబాజీపేట మండలం మాచవరం గ్రామ పంచాయతీలో ఏడాదికాలంగా ఎదుర్కోంటున్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించడంలో పంచాయతీ అధికారులు విఫలమయ్యారని,దీని ఫలితంగా గ్రామంలో ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా చెత్త పేరుకుపోయిందన్నారు.డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించి గ్రామాన్ని శుభ్రం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షుడు నెల్లి వెంకటరమణ ఆద్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షను శుక్రవారం చేపట్టారు.దీక్షా శిబిరానికి విచ్చేసిన ప్రభాకరరావు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆదాయం,జనాభాలో రెండవస్థానంలో ఉన్న మేజర్ పంచాయతీకి ఏర్పడిన డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించలేకపోతున్నారన్నారు.ముఖ్యంగా మూడు నెలల నుండి పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడంతో గ్రామ కంపు కొట్టుకుపోతుందన్నారు.మురుగుకాల్వలు నిండిపోయి నీరు రహదారులపై రావడంతో పెరిగిన దోమలతో ప్రజలు



మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న కామన ప్రభాకరరావు

రోగాలపాలవుతున్నారన్నారు.దీక్షా శిబిరం నుండి జిల్లా పంచాయతీ అధికారిణితో పోన్‌లో మాట్లాడారు.మాచవరం గ్రామ పంచాయితీలో ఏర్పడిన 'చెత్త' సమస్యను వెంటనే పరిష్కరించాలని,లేనిచో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.హుటాహుటిన దీక్షా శిబిరానికి చేరుకున్న డిఎల్‌పీఓ పి.బొజ్జరాజు తక్షణమే పారిశుద్యం పనులు చేపట్టి చెత్తను తొలగిస్తామని కాంగ్రెస్‌పార్టీ నాయకులకు హామీనిచ్చారు.అనంతరం రిలే నిరాహారదీక్షను విరమించారు.అంతకుముందు దీక్షాదారులకు గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి,ఉప సర్పంచి సుంకర పేరయ్యనాయుడు,పాలకవర్గ సభ్యులు సంఘీబావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబరు యార్లగడ్డ రవీంద్ర,ఏపీసీసీ ఉపాద్యక్షులు ముషిణి రామకృష్ణారావు,ఏపీసీసీ జనరల్ సెక్రటరీలు ఎండీ.ఆరీప్,మాచవరపు శివన్నారాయణ,అయితాబత్తుల సుభాషిణి,మండల కార్యదర్శి ఆదుర్తి నారాయణమూర్తి,చిట్టాల జోగేశ్వరరావు,గెడ్డం వెంకటేశ్వరరావు,ముషిణి లక్ష్మణరావు,ఎండీ.ఇస్మాయిల్, కొల్లి సరోజని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కిగౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి, చిత్రంలో టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ బిఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్లో మున్సిపాలిటీ వైస్ ఛైర్పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కిగౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రాష్ట్ర సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని.. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ నాడు రూ.400 ఉన్న వంటగ్యాస్ సిలిండర్.. నేడు రూ. 1200కు చేరిందని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆం దోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సిలిండర్ను రూ.500కు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. అలాగే మహిళలు ఒక్క రూపాయి కూడా చెల్లించ కుండా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పి స్తుందని, ప్రతీ నెల రూ.2,500 ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. గతంలో 200 ఉన్న పింఛన్లు క్రమంగా రూ.4వేలు పెంచిందని, దానిని రూ.5వేలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. గతంలో కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన పింఛన్లు తప్ప బీఆర్ఎస్ కొత్తగా ఇచ్చిన పింఛన్లు ఏమి లేవని అన్నారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు అంద జేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి తీరుతామని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక గ్రామాలు అభివృద్ధికి నోచు కోక సమస్యలతో అల్లాడు తున్నాయని, గతంలో ఇక్కడి గ్రామాలకు కేంద్ర పురస్కా రాలు అందాయని గుర్తు చేశారు. నేడు అదే గ్రామా లలో మౌలిక వసతులైన నీళ్లు, రోడ్లు, డ్రైనేజీ లేవని ఆరోపించారు. నాడు ఇందిరమ్మ పథకం కింద ఇచ్చిన ఇండ్లే తప్పు.. నేడు ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచిన దాఖలా లు లేవని ఆరోపించారు. నీళ్లు, నిధులు, ఉద్యో గాల కోసం పోరాడిన తెలంగాణ.. కేసీఆర్ కుటుంబ పాలనలో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని, అత్యధిక మెజార్టీ అందిస్తారని ఆశిస్తున్నారన్నారు. ఇక్కడ ప్రజలతో తనకు అనేక సత్సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు.



వరుణ్‌రాజ్ పుచ్చా (ఫైల్)

# దాడి నివేదికలు కలవరానికి గురిచేశాయి

## ఖమ్మం విద్యార్థి పరిస్థితిపై అమెరికా స్పందన

**వాషింగ్టన్, నవంబరు 3:** తమ దేశంలో భారత విద్యార్థిపై జరిగిన దాడి పట్ల అమెరికా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అతడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఈ మేరకు అమెరికా విదేశాంగ విభాగం ప్రతినిధి మీడియాతో మాట్లాడారు. అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలోని ఓ విశ్వవిద్యాలయంలో ఖమ్మం జిల్లా మామిళ్లగూడేనికి చెందిన పుచ్చా వరుణ్‌రాజ్ ఎంఎస్ చదువుతూ పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. మంగళవారం జిమ్ నుంచి ఇంటికి వెళ్తుండగా ఒక దుండగుడు కత్తితో కణతపై పొడిచాడు. మంగళవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది.
ఈ ఘటనలపై వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని వరుణ్‌ను ఆసుపత్రికి తరలించారు. లూథరన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు ఇంకా కోమాలోనే ఉన్నాడు. లైఫ్ సపోర్టుపై ఉంచి చికిత్స అందిస్తున్నారు. తీవ్రమైన నరాల బలహీనత ఏర్పడి ఎడమవైపు పాక్షిక వైకల్యం బారినపడే అవకాశం ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా విదేశాంగ ప్రతినిధి మాట్లాడుతూ, 'భారత విద్యార్థి వరుణ్‌రాజ్ పుచ్చాపై జరిగిన క్రూరమైన దాడి ఘటన నివేదికలు తీవ్రంగా కలవరపెడుతున్నాయి.

# నామినేషన్ వేస్తాం.. మంచి ముహూర్తం చెప్పండి!

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కీలక ఘట్టానికి తెరలేచింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈనెల 10న చివరి తేదీగా ఎన్నికల సంఘం ప్రకటించడంతో ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవు తున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నుంచి ఖరారైన అభ్యర్థులు సెంటిమెంట్‌ను సైతం పాలో అవుతున్నారు. మంచి ముహూర్తం చూసుకుని నామినేషన్ వేస్తే తమ గెలుపు ఖాయమనే విశ్వాసంతో ఆ తేదీ కోసం పంతుళ్ల వద్దకు పరుగులు పెడుతున్నారు.
తమకు తెలిసిన పంతుళ్ల వద్దకు వెళ్లి పంచాంగం ప్రకారం తమ పేరు మీద ఏ రోజు ముహూర్త బలం బాగుందో అడిగి తెలుసుకుంటున్నారు. ఎన్నికలలో విజయం సాధించడానికి ఈ వారం రోజుల్లో ఏరోజు ముహూర్తం బాగుందో తెలుసుకోవడానికి జ్యోతిష్యుల వద్దకు క్యూ కడుతున్నారు. వారి సలహా మేరకు తిథి, వార, నక్షత్రం వంటివి అన్నీ కలిసే రోజు చూసుకుని ఆ రోజు నామినేషన్ వేయ డానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.
ఈ క్రమంలో ఈ నెల 3, 6, 9 తేదీల్లో ఎక్కువగా ముహూర్తాలు బాగున్నాయని జ్యోతిష్యులు పేర్కొంటున్నారు. మిగతా రోజుల్లోనూ కొంత వరకు బాగున్నప్పటికీ ఈ మూడు రోజుల్లో ముహూర్త బలం విశేషంగా ఉందని చెబుతు న్నారు. ఇందులో భాగంగా నామి నేషన్ల స్వీకరణ తొలి రోజయిన శుక్రవారం కొందరు నామినేషన్లు దాఖ లు చేశారు. 6వ తేదీ ఉదయం 10.40 గంటల నుంచి మధ్యాహ్నం 2.16 వరకు, 7వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు, 8వ తేదీ ఉదయం 10.11 గంటల నుంచి 3.16 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు మంచి ముహూర్తాలు ఉన్నట్లు వివరిస్తున్నారు. ఇక 9వ తేదీ, ఏకాదశి, ద్వాదశి రెండు తిథులు ఒకేరోజు వస్తు న్నాయనీ, వర్జ్యం కూడా లేని కారణంగా దివ్యమైన ముహూర్తం ఉందనీ, ఆరోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3.16 వరకు నామినేషన్లు దాఖలు చేస్తే అభ్యర్థులకు శుభ ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. అలాగే, 10వ తేదీ ఉదయం 9.16 గంటల నుండి మధ్యాహ్నం 2.51 వరకు శుభ ముహూర్తాలు ఉన్నాయని జ్యోతిష్కులు చెబుతున్నారు. దీంతో ఈనెల 9న నామినేషన్లు దాఖలు చేయడానికి పెద్ద ఎత్తున అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ సైతం నవంబర్ 9ననే నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. కాగా, నవంబర్ 15వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహారణ ప్రక్రియ పూర్తి కానుంది. నవంబర్ 30న పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

> **జ్యోతిష్కుల వద్దకు అభ్యర్థుల పరుగు**
> **9న దివ్యమైన ముహూర్తం, భారీ సంఖ్యలో నామినేషన్లకు ఏర్పాట్లు**

# కాళేశ్వరంపై సిబిఐతో విచారణ జరిపించాలి

- 3 ప్రాజెక్టులను మరమ్మతు చేయించాలి
- రాష్ట్రపతికి లేఖ రాసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణంలో జరిగిన అక్రమాలను సిబిఐతో విచారణ జరుపాలని భారత రాష్ట్రపతికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి కుంగుబాటు అన్నారం బుంగ పడటం అంశాలను తెలంగాణ కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. కాళేశ్వరంలోని మూడు ప్రాజెక్టుల రిపేర్ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టాలని కోరారు. కేంద్రహోం శాఖ భద్రతపై దృష్టిసారించాలి. ప్రజలను అప్రమత్తం చేయాలని కాంగ్రెస్ కోరింది, ప్రజల భద్రతకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఏఐసిసి మెంబర్ ఎన్నికల సమన్వయ సంఘం కోఆర్డినేటర్ జి.నిరంజన్ ఫిర్యాదు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టుఏడవ నెంబర్ బ్లాక్‌లో 20నెంబర్ పిల్లరు ఏడు అడుగులు కుంగిపోయిన విషయం ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పునాదుల నుంచి తీసివేసి కొత్తది కట్టాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు కూడా నివేదించిన నివేదిక కూడా ఆయన ఉదహరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పరిధిలోని సరస్వతి బ్యారేజికి కూడా బుంగపడిన విషయం ఆయన రాష్ట్రపతికి తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరుపాలని ఆయన కోరారు. ప్రజల ఆర్థిక జీవితంపై కూడా ఈ ప్రాజెక్టు ప్రభావం చూపుతుందని నిరంజన్ తెలిపారు. ప్రాజెక్టు అక్రమాలు బయటకు రావాలంటే సిబిఐతో దర్యాప్తు ద్వారానే తెలుస్తుందని ద్రౌపదిముర్ముకు ఆయన లేఖలో పేర్కొన్నారు.



ఘనంగా నిర్వహించిన రాజశ్యామల యాగంలో పూర్ణాహుతి దృశ్యం

# రాజశ్యామల యాగం పూర్తి

## ఘనగా సాగిన పూర్ణాహుతి
## పాల్గొన్న సిఎం కెసిఆర్ దంపతులు
## తెలంగాణకు మంచి జరగాలని కోరుకున్నామన్న స్వరూపానందేంద్రస్వామి

**మర్కుక్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఎర్రవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం ముగిసింది. వైదిక నియమాలను అనుసరిస్తూ మూడు రోజులపాటు యాగాన్ని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం మహా పూర్ణాహుతితో యాగ క్రతువు పూర్తయ్యింది. తెలంగాణ ప్రజలందరినీ రాజశ్యామల అమ్మవారు అనుగ్రహించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ యాగాన్ని నిర్వహించారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కంకణం కట్టుకున్న నాయకుడు కెసిఆర్ అని ప్రశంసించారు. సశాస్త్రీయంగా యాగాన్ని పూర్తి చేశామని స్పష్టం చేశారు. ఈ యాగంతో తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అవుతుందని చెప్పారు. మహా పూర్ణాహుతి అనంతరం యాగంలో మంత్రించిన జలాలను కెసిఆర్ దంపతులపై చల్లారు. యాగ భస్మాన్ని కెసిఆర్ నుదుట దిద్దారు.

### వేదోక్తంగా మహా పూర్ణాహుతి

యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శుక్రవారం నర్తనకాళి అలంకరణలో దర్శనమిచ్చారు. వేకువ జాము నుంచే రాజశ్యామల, సుబ్రహ్మణ్యేశ్వర మూల మంత్రాల హవనం ప్రారంభమైంది. పూర్ణాహుతి ముహూర్తసమయానికి నిర్దిష్ట సంఖ్యలో హవనాలను పూర్తి చేశారు. మహా పూర్ణాహుతిలో కెసిఆర్ దంపతులతోపాటు బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు. పూర్ణాహుతిలో వినియోగించే పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సమక్షంలో కెసిఆర్ దంపతులు పూజలు చేశారు. అష్టదిక్పాలకులకు ఆర్ఘ్యం సమర్పించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం, 4 నవంబర్, 2023


# ఊహించని జనసందోహం...ఊహాకందని ప్రజాదరణ

**-దాదాపుగా 50 కిలోమీటర్లు సాగిన సమాజిక సాధికార బస్సుయాత్ర**

**-పోటెత్తిన అభిమాన గళం - సర్పంచ్ దొరబాబు**





విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గంలో సాగిన సామాజిక సాధికార బస్సు యాత్ర కన్నుల పండుగగా సాగింది. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నాయకత్వంలో జరిగిన యాత్ర కనీవినీ ఎరుగని రీతిలో సాగింది. ఇసుక వేస్తే రానంత జనం ఎటుచూసినా అభిమాన గళం సాక్షాత్తు మాడుగుల - మిగతా 11లో

# ఓటింగ్ ప్రక్రియలో ప్రత్యేక దృష్టి సారించాలి

**-పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి**


11లో

# సామాజిక సాధికార బస్సుయాత్ర సక్సెస్

**-ఆశ్చర్యపోయిన సీఎం నిఘా వర్గాలు -ఆరా తీసిన సీఎం నిఘా వర్గాలు**



విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు నాయకత్వంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర కనీవినీ ఎరుగని రీతిలో జరిగింది. మన బూడన్న నాయకత్వంలో దాదాపు 50 కిలోమీటర్లు పాటు సాగింది. సీఎం నిఘా వర్గాలను సహితం ఆశ్చర్యపరిచింది. రాష్ట్రంలో ఒక సభకు ఇంత జనము రావడం ఇదే మొదటిసారి అని, అందరికి జగనన్న పార్టీ అంటే ఈర్ష్య కలిగే విధంగా జరిగింది. జగనన్నకు ప్రజాదరణ తగ్గలేదనడానికి ఒక చక్కటి నిదర్శనం. సీఎం నిఘా వర్గాలు ఆరా తీసాయి.

## రుషికొండపై చురుగ్గా
# సీఎం క్యాంపు కార్యాలయం పనులు

**కార్యాలయాలు, అధికారుల కోసం భవనాల గుర్తింపు - సుప్రీంకోర్టు తీర్పుతో ఊపిరి పీల్చుకున్న యంత్రాంగం - హైకోర్టులో తేల్చుకోండి**



విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి

రుషికొండలో సీఎం క్యాంపు కార్యాలయ పనులు చకాచకా సాగుతున్నాయి. ఇక్కడ కార్యాలయం ఏర్పాటుకు పర్యవేక్షణ కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడమే కాకుండా, శుక్రవారం ఆయా నిర్మాణాలపై వేసిన కేసును సుప్రీంకోర్టు డిస్మస్ చేయడంతో ప్రభుత్వానికి ఊరట కలిగించింది. అయితే ఈ కేసు ప్రస్తుతం హైకోర్టులో ఉందని, అక్కడ తేల్చుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఇదిలా ఉంచితే డిసెంబర్‌లో ఎట్టి పరిస్థితుల్లో సీఎం క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించాలని యంత్రాంగం పనిచేస్తోంది. సీఎం క్యాంపు కార్యాలయం, నివాసం వంటి, తదితర విషయాలపై పర్యవేక్షణ కమిటీ - మిగతా 11లో





# గ్రేటర్‌లో ఏసీబీ గుబులు!

**- జీవీఎంసీ జోన్-8లో ఆకస్మిక సోదాలు**



11లో

# ఆరోగ్యాంధ్రప్రదేశే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

**వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి**


11లో



# పదవుల కోసం బిజెపిని తాకట్టుపెడుతున్న పురందేశ్వరి

**-రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**



జగదాంబ, నవంబర్ 3, ప్రభాతవార్త

పురందేశ్వరి పదవుల కోసం బిజెపిలో చేరి ఆ పార్టీని టిడిపికి తాకట్టుపెట్ట డానికి పనిచేస్తున్నారే కానీ, ఆమెకు తన పార్టీపై ప్రేమ, అభిమానం లేవు, మొదట టిడిపి ...తర్వాత ఎన్టీఆర్ టిడిపి, తర్వాత బిజెపి, మళ్లీ కాంగ్రెస్ ...ప్రస్తుతం బిజెపి..ఇలా వరుసగా నాలుగుసార్లు పార్టీలు మారిన చరిత్ర పురందేశ్వరిదని రాజ్యసభసభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బిజెపిలో చేరిన తర్వాతైనా ఆమె వల్ల ఒక్క ఓటు అయినా అదనంగా పార్టీకి వచ్చిందా అంటే..ఇంకా పార్టీ ఓట్లను టిడిపికి మళ్లించారనే చెప్పాల్సి ఉంటుంది. ఎయిర్‌ఇండియా ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా కేంద్రంలో ఒక బాధ్యతా యు తమైన పదవిలో ఉండి ఆ విమానయాన సంస్థ నమ్మకం విషయంలో మీరు మధ్యర్తిత్వం చేసి ఆ సంస్థ నుంచిముడుపులు తీసుకున్నది వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. మీ నిజాయితీని నిరూపిం చుకోవడానికి సిబిఐ విచారణకు సిద్ధమేనా? ఆ మేరకు కేంద్రానికి రాయగలరా? అన్నారు. ఎపిలో మద్యం స్కాం అంటు ఆరోపణలు చేసి, మీరు మీ కుటుంబసభ్యులు మద్యం సిండికేట్ బ్రోక ర్లతో మీ భర్త వెంకటేశ్వరరావు, మీ కుమారుడు హితేష్, గీతం భరత్ బేరాలాడి ముడుపులు తీసుకు న్నది నిజంకాదా? అన్నారు. హైదరాబాద్ ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లో అత్యంత ఖరీదైన విల్లాను ఎలా నిర్మిస్తు న్నారు? ఆ విల్లాకు సొమ్ములు పెడుతున్నది ఎవరు? అని విజయసాయిరెడ్డి పురందేశ్వరిని ట్విట్టర్‌లో ప్రశ్నించారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి




11లో

# ఎంపికు అడుగడుగునా జన నీరాజనం

**- 12వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణ**




11లో

# రెండోరోజూ ఐసిఐడి 25వ కాంగ్రెస్ వేడుకలు


11లో



# చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

**- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామకృష్ణబాబు**




11లో

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం అభినందనీయం

## -పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## -ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు



విశాఖపట్న, నంబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీను బాబు కొనియాడారు. శుక్రవారం చోడవరంలో జరిగిన ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం వల్ల అనేక కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అయితే అక్రిడేషన్ లేకుండా ఉన్న మిగిలిన వారికి కూడా ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించాలన శ్రీనుబాబు ఆకాంక్షించారు. అలాగే జర్నలిస్టు ల ఇతర సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుదన్నారు.సమావేశంలో అర్బన్ అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తమ యూనియన్ మరింత బలోపేతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఖ్యాపరంగా అత్యధిక జర్నలిస్టులను కలిగి ఉన్నది తమ అసోసి యేషన్ అని పేర్కొన్నారుచోడవరం మాజీ శాసనసభ్యులు కె ఎస్ ఎన్ రాజు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామమూర్తి జనసేన చోడవరం ఇన్చార్జి పివిఎస్ఎన్ రాజు, రమణాజి, తెలుగుదేశం పార్టీ నేతలు గూడూరు మల్లు నాయుడు ఆడార కిషోర్‌కుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్ సీఐ శ్రీనివా సరావు, చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రేడుల డేవిడ్ గోర్ల కృష్ణవేణి, బి ఈశ్వర్‌రావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇ ఈశ్వర్‌రావు కార్యదర్శి నాయుడు, రమేష్, బాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, దొంగతనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

## అవేర్నెస్ ప్రోగ్రాంలో క్రైం ఏసిపి వెంకటరావు

ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త



నగరంలో జరుగుతున్న దొంగతనాలు, సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని క్రైం ఏసిపి వెంకటరావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాలు మేరకు స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ భవన్‌లో ద్వారకా సబ్ డివిజన్ క్రైం సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రైం ఏసిపి వెంకటరావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న దొంగతనాలు, సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్ళల్లో ఎక్కువగా బంగారం, నగదు దాచుకోవద్దని, మీ బ్యాంక్ లాకర్‌లో భద్రపరచాలని సూచించారు. వీలైనంత వరకు ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. మీ ఇంటికే కాక మీ ప్రాంతంలో ఉన్న ముఖ్య ప్రదేశాలలో సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అదే విధంగా రోడ్లపై జరుగుతున్నటువంటి దారుణలు, దొంగతనాలు, గంజాయి మొదలగు వాటిని అరికట్టడం పై ఏసిపి మాట్లాడారు. కార్యక్రమంలో క్రైం ఎస్.ఐ. రుకమాగదరావుతో పాటు క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

## - దేశానికే ఆదర్శం జగనన్న సంక్షేమ పథకాలు - జెసిఎస్ మండల కన్వీనర్ ఆవుల మరియాదాస్

## - ఎంపిపి పాయం రంగమ్మ



కూనవరం, నవంబర్ 3, ప్రభాతవార్త ః

రాష్ట్రంలోజగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ప్రజలకు మంచి జరగాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని జేసీఎస్ మండల కన్వీనర్ ఆవుల మరియాదాస్, ఎంపిపి పాయం రంగమ్మలు అన్నారు. కూనవరంలో శుక్రవారం రోజున జరిగిన మండల వైఎస్ఆర్‌సిపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి అండగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వమని గుర్తు చేశారు. సామాజిక న్యాయం ముఖ్యమంత్రితోనే సాధ్యమని వివరించారు. సమావేశంలో మేరుకుల కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధరరావు, వైఎస్ఆర్‌సిపి నాయకులు గుజ్జా విజయ, ఇంటి పూర్ణయ్య, భరతమూర్తి, సోడి లక్ష్మి, ఎలిపి రమేష్, మునాఫ్, వీరబాబు, సర్పంచ్‌లు సున్నం అభిరామ్, సొది పాపారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి విస్తృత పర్యటన

కూనవరం, నవంబర్ 3, ప్రభాతవార్త ః



కూనవరం మండలంలో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య శుక్రవారం విస్తృత పర్యటన చేశారు. ముందుగా స్థానిక ఎంపిడీఓ కార్యాలయంను సందర్శించి ఎంపిడీఓ ప్రేమ్ సాగర్ ను మరియు ఎఈపిఆర్‌లలో సమావేశమై గడువు లోపుల ప్రయారిటీ బిల్డింగ్ అన్ని పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు. తర్వాత కూనవరం రుద్రకోటల మధ్య నున్న గోదావరి బోట్ పాయింట్‌ను సందర్శించి ప్రయాణికులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని, ఎంపిడీఓను ఆదేశిం చారు. తర్వాత స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో వారి యొక్క భవిష్యత్ ప్రణాళికలను, వారి యొక్క ఆశయాలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. తర్వాత మండలంలోని కెజిబివి పాఠశాలను సందర్శించారు. పంద్రాజుపల్లి వెళ్లి ఇటీవల మృతి చెందిన విద్యార్థి ముచ్చిక మాధవి తల్లిదండ్రులను పరామర్శించారు. విద్యార్థులు మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ బాలరాజునున ఆదేశించారు. ఆయన వెంట స్థానిక మండల అధికారులు పాల్గొన్నారు.

# తొలి రింగ్ లైట్‌తో లావా బ్లేజ్ 2 ఫైవ్‌జి

జగదాంబ, నవంబర్ 3, ప్రభాతవార్త

పోటీధర వద్దకట్టింగ్ ఎడ్జ్ ఫీచర్స్ అందించాలనే తన సిద్ధాంతానికి కట్టుబడి, లావా ఈ రోజు కొత్త బ్లేజ్2 ఫైవ్‌జి ఫోన్‌ను ప్రవేశపెట్టింది. ఈ పరికరము ప్రీమియం గ్లాస్ బ్యాక్ విభాగంలో మొట్టమొదటి రింగ్‌లైట్‌తో వస్తుంది. ఇది 3 ప్రకాశవంతమైన రంగులలో గ్లాస్, బ్లాక్, గ్లాస్‌బ్లూ,గ్లాస్ లావెండర్ రంగులలో అందుబాటులో ఉంటుంది.ఈ తాజా స్మార్ట్‌ఫోన్‌లో 3,90,000 కంటేఎక్కువ ఎఎన్‌టియుటియు స్కోర్‌తో మెరుపు వేగం కలిగిన మీడియాటెక్ డైమెన్సిటి 6020 ప్రాసెసర్ ఉంది. బ్లేజ్ 2 ఫైవ్‌జి రెండు వేరియంట్‌సలో అందుబాటులో ఉంటుంది.ఫోర్‌ప్లస్4 జిబి,/64జిబి సిక్స్ ప్లస్ సిక్స్‌జిబి,యుఎఫ్ఎస్ 2.2 మెమొరీ వరకు విస్తరించబడింది.

# నేడు రాజవొమ్మంగిలో సిపియం ప్రజారక్షణ బేరి బస్సుయాత్ర

## సిపియం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు లోతా రామారావు

రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో నాలుగో తేదీ శనివారం జరిగే సిపియం ప్రజారక్షణ బేరి బస్సు యాత్రను అన్ని కార్మికసంఘాలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు లోతా రామారావు కోరుతున్నారు.

# 11న రాజవొమ్మంగిలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం 11 తేదీన జరుగుతుందని మండల యుటిఎఫ్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ తెలిపారు. మండలంలో గల అందరూ ఉపాధ్యాయులు ఈకార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నారు.

# పులగలరాఘవను పరామర్శించిన చిక్కాల



నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త

ఇటీవల గాయపడిన ఎంపీటీసీ పులగ ల రాఘవను జిల్లావ్యవసాయ సలహామండలి చైర్మన్ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఉత్తరాంధ్రా రైతువిభాగం ఇంచార్జ పాయకరావుపేట మండల అధ్యక్షులు చిక్కాలరామారావు పరామర్శించారు. ఈకార్యక్రమంలో వైకాపానాయకులు పాల్గొన్నారు.

# న్యాయంకోసం గాజువాక పోలీసులను ఆశ్రయించిన వివాహిత

గాజువాక నవంబర్ 3, ప్రభాతవార్త

వేధింపులకు పాల్పడుతున్న భర్త ఆకుల శ్రీధర్‌రెడ్డి, బెదిరింపులకు పాల్పడుతున్న ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు సంపత్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కోరుతూ శ్రీధర్ రెడ్డి భార్య కోమలి గురువారం గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాలు ప్రకారం........జింక్ ఆంజనేయ స్వామి ఆలయం సమీపం ములగాడ కాలనీలో నివాసం ఉంటున్న కోమలి,గాజువాక డిపో ప్రాంతానికి చెందిన ఫోటో గ్రాఫర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల శ్రీధర్‌రెడ్డిలు 2013నుంచి ప్రేమించుకున్నారు. అనంతరం ఏడాది క్రితం పెద్దల సమక్షంలో పెళ్ళి చేసుకున్నారు. పెళ్ళి సమయంలో కట్నకానుకులుగా సుమారు రూ. 5లక్షల లను ముట్ట జెప్పామని, అయితే భర్త చెడు వ్యసనాలకు బానిసై ప్రతీ రోజూ అదనపు కట్నం తెమ్మని వేధించడంతో మళ్ళీ రూ.3లక్షలు ఇచ్చారు. అయినా ఇతర అమ్మాయిలను ఇంటికి తీసుకొచ్చి ఇష్ట వచ్చినట్లు తనముందే అసభ్యకరంగా ప్రవర్తించడం, తనను మరింత చిత్రహింసలకు గురి చేయడంతో పాటు తనను నిర్లక్షంచేసాడని తెలిపారు. మా ఇద్దరి మధ్య వివాదంలో గాజువాక కు చెందిన ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధి సంపత్ తలదూర్చి బెదిరింపులకు పాల్పడ్డాని, తన ఆఫీసుకురావాలని, లేని యెడల నిన్ను కోర్టుకు ఈడ్చుతానని బెదరించడంతో పాటు కొంతమంది మహిళలను తానుంటున్న ఇంటికి పంపించి బెదరింపులకు పాల్పడ్డాడని, దీంతో మనస్తాపానికి గురై అక్టోబర్ 31న నిద్రమాత్రలు మింగి తాను ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిపింది. తనభర్త శ్రీధర్ రెడ్డి, ఎన్ ఎహెచ్ ఆర్ సి ప్రతినిధి సంపత్ వలన తనకు ప్రాణ హాని ఉందని తనకు న్యాయం చేయాలని గాజువాక పోలీసులను ఆశ్రయించినట్లు కోమలి తెలిపింది.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రష అధ్యక్షుడు శంకరరావు దృష్టికి సమస్యలు

గాజువాక,నవంబర్3,ప్రభాతవార్త



విశాఖ జిల్లాలో వెనుకబడిన కులాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు దృష్టికి తీసుకు వెళ్ళినట్లు జిల్లా అధ్యక్షుడు పల్లా రమణ తెలిపారు. బుధవారం గాజువాకకు విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావుదంపతులకు స్వాగతం పలికి పలు అంశాలపై చర్చించినట్లు పల్లా రమణ తెలిపారు. శంకరరావు స్పందిస్తూ బీసీల హక్కుల సాధన, జనగణన వంటి అంశాలపై పోరాడుతున్నట్లు శంకరరావు తెలిపారు. జిల్లాలో బీసీ సంఘం బలమైన శక్తిగా ఎదగాలని ఆ దిశగా బీసీలందరినీ చైతన్య పరచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపి కామ్రేడ్ బొడ్డు వెంకటరయణ మృతి

గొలుగొండ నవంబర్ 3, ప్రభాతవార్త



గొలుగొండ మాజీ ఎంపిపి కామ్రేడ్ బొడ్డు వెంకటరమణ గురువారం సోంత గ్రామం అనీరోగ్యతో ఏఎల్ పురంలో మృతిచెందారు. గురువారం తెల్లవారు జామున 3గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారని బంధువులు తెలిపారు. సిపిఐ పార్టీలో కీలక నేతగా పనిచేసి ఎఎల్ పురం నుండి ఎంపిటీసిగా గెలిచి 2006లో ఎంపిపిగా పనిచేసారు. పార్టీలో కీలకంగా విధ్యార్థి, యువజన, ప్రజా నాట్యమండలిలో పనిచేసారని సిపిఐ నాయుకలు తెలిపారు. 14సంవత్సరాల వయస్సులోనే చదువుకోనే రోజుల్లోనే ఏంతో చురుకైన పాత్ర పోషించారని జిల్లా కార్యదర్సి బాలేపల్లి వెంటకరమణ అన్నారు. అయన మృతదేహన్ని సందర్సించి పలువురు నివాళులు అర్పించారు. సిపిఐ పార్టీ ముఖ్యనాయుకులు,కార్యకర్తలతో పాటు స్నేహిలు,ఇతర పార్టీ నాయుకులు పాలోన్నారు.

# నీటిసంఘంచైర్మన్‌గా 'గడుతూరి'సేవలు ఎనలేనివి!

## ఘననివాళులర్పించిన జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్

కొయ్యూరు, నవంబర్3, ప్రభాతవార్త



కొయ్యూరు నీటిసంఘం అధ్యక్షు లుగా పలుమార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన కొయ్యూరుగ్రామానికి చెందిన టిడిపినేత గడుతూరి రాజులు తనదైనశైలిలో రైతులకు సేవచే సారని టిడిపినేత, జీసిసిమా జీచైర్మన్ ఎంవివి ప్రసాద్ కొనియాడారు. కొయ్యూ రు ఆయకట్టుప్రాంత నీటిసంఘం చైర్మన్ గడుతూరిరాజులు ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. దీనితో గురువారం గ్రామంలో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎంవివిప్రసాద్, అనిశెట్టిచిరంజీవి, మేడిబోయినచిన్నా, సర్పంచ్ మాకాడబాలరాజు, టిడిపినేత మాకాడబూర్గులయ్య, దుమంతికిరణ్, ఉబ్బలరాజేష్ తదితరులు కుటుంబసభ్యులతో కలిసి రాజులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ-దివంగత మాజీఎమ్మెల్యే ఎంవివిసత్యనారా యణకు గడుతూరిరాజులు విశ్వాసపాత్రుడుగా గుర్తుంపుపొందారని, మితభాషి, మృధుస్వభావియైన రాజులు పార్టీకి ఎనలేనిసేవ చేసారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజులుభార్య చంటమ్మ, కుమార్తెలు వెంకటలక్ష్మి, నాగమణి, పైడితల్లి, గ్రామస్థుడు గేదెలభాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రంనాయుడుకి ఘన నివాళి

విశాఖసిటీ నవంబర్ 3, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీనాయకులు ఎర్రంనాయుడికి ఘన నివాళులు అర్పించారు. గురువారం కేంద్రమంత్రి ఎర్రంనాయుడు వర్ధంతి కార్యక్రమంను ఎన్‌టీఆర్ భవన్‌లో నిర్వహించారు. ముందుగా వారు కింజరపు ఎర్రంనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

# బస్సు యాత్ర ఏర్పాట్లుపై పరిశీలన

గాజువాక నవంబర్3,ప్రభాతవార్త



ఈనెల 6వ తేదీన గాజువాక ప్రధాన కూడలిలో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రకు ఏర్పా ట్లును ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డిలో కలిసి గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. బస్సు యాత్ర విజయవంతం చేసేందుకు క్లస్టర్ వారిగా అన్ని ఏర్పాట్లు చేస్తు న్నామని తిప్పల దేవన్ రెడ్డి తెలిపారు. ఈ యాత్రను విజయవంతం చేయడానికి నియోజకవర్గం నాయ కులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# హోంగార్డ్స్ సమస్యలు పరిష్కారించాలని ఎమ్మెల్యే నాగిరెడ్డికి వినతి ఎమ్మెల్యే నాగిరెడ్డికి వినతి

గాజువాక నవంబర్3,ప్రభాతవార్త



హోంగార్డ్స్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికు గాజువాక హోంగార్డ్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేసారు. శుక్రవారం ఎమ్మెల్యే నాగిరెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ సం దర్భంగా హోంగార్డ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ రోజుకి రూ.710 ఇస్తున్నారని దీనిని రోజుకు రూ. 910గా వర్తింపు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసేలా ఎమ్మెల్యే చొరవచూపాలని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా ఎమ్మెల్యే స్పందించారని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్క రించేవిధంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే నాగిరెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో హోంగార్డ్స్‌నాయుడు, గణపతి, చిన్న యాదవ్ వైకాపా నాయకులు మొల్లి చిన్న తదితరులు ఉన్నారు.

# బస్సు యాత్ర ఏర్పాట్లుపై పరిశీలన

గాజువాక నవంబర్3,ప్రభాతవార్త



ఈనెల 6వ తేదీన గాజువాక ప్రధాన కూడలిలో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రకు ఏర్పాట్లును ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డిలో కలిసి గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. బస్సు యాత్ర విజయవంతం చేసేందుకు క్లస్టర్ వారిగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తిప్పల దేవన్ రెడ్డి తెలిపారు. ఈ యాత్రను విజయవంతం చేయడానికి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# 12వేల638మందిలబ్ధిదారులకు రూ2కోట్ల70లక్షలు పెట్టుబడిసాయం

## -వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్



నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో 2023 సంవత్సరంనకు సంభందించి రైతుభరోసా రెండవవిడత లబ్ధిదారులు 12638కుగాను సుమారు రూ2కోట్ల70లక్షలు లబ్ధిదారుల జాబితాను వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈఅర్హత ఉన్న రైతులకు నవంబర్ 7వతేదీన పెట్టుబడి సాయం నగదు జమకానున్నట్లు ఈసంధర్భంగా తెలియచేసారు.

# ఉపాధిహామీ ఫీల్డ్‌అసిస్టెంట్ మృతి

రాజవొమ్మంగి,నవంబర్ 3 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయితీ ఉపాధిహామీ ఫీల్డ్‌అసిస్టెంట్ కోటం రాంబాబు(49)సం. శుక్రవారం అత్యవసర వైద్యసేవలకు కాకినాడ తరలిస్తుండగా పిఠాపురం సమీపానికి చేరుకునేసరికి మార్గమధ్యంలో మరణించడం జరిగిందని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్ళిన రాంబాబు అకస్మాత్తుగా పడిపోవడంతో స్థానికులు, కుటుంబీకులు జెడ్డంగి పిహెచ్‌సికి తీసుకుని వచ్చారు. జెడ్డంగి పిహెచ్‌సి డా.సుజి, స్టాఫ్‌నర్స్ నాగలక్ష్మిలు రాంబాబుకు వైద్యపరీక్షలు చేయగా హైబిపి ఉన్నట్లు నిర్ధారణ కావడం జరిగిందన్నారు. పెరాలసిస్ స్ట్రోక్ లక్షణాలు ఉన్నాయని డా. సుజి అన్నారు. ప్రాథమిక వైద్యసేవలను చేసి ఏలేశ్వరం సిహెచ్‌సికి రిఫర్ చేసారు. ఫీల్డ్‌అసిస్టెంట్లు జగదీష్, మల్లేశ్వరరావు, కుటుంబీకులు ఏలేశ్వరం తీసుకుని వెళ్ళారు. అక్కడ నుండి కాకినాడ తరలిస్తుండగా పిఠాపురం సమీపంలో మరణించారు. రాంబాబు మృతదేహాన్ని చెరుకుంపాలెం స్వగ్రామానికి తీసుకుని వచ్చారు. మృతునికి భార్య రామలక్ష్మి, కుమార్తెలు సంధ్యారాణి, రూతుసకేలా ఉన్నారు. ఇద్దరూ చదువుకొంటున్నారు. రాంబాబు మృతి పట్ల సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేస్‌కుమార్, యంపిటిసి మీనవల్లి సుబ్బారావు, మడకం కమలాదేవి, తుమ్మల వెంకట్రావు, ఉపాధ్యాయులు పొట్టబోయిన రమణ, కోటం అబ్బులు, కోటం సూర్యనారాయణ, కోటం సత్యంబాబు, పలువురు కుటుంబీకులను పరామర్శించి పార్థివదేహానికి నివాళులను అర్పించి సంతాపం తెలిపారు. శనివారం చెరుకుంపాలెంలో అంత్యక్రియలు జరుగుతాయి.

# తల్లి పాల కోసం తల్లడిల్లుతున్న పసి హృదయం

## పిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతూ గిరిజన బాలింత మృతి



రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాతవార్త

మూడు నెలలు శిశువు తల్లిపాలు కోసం తల్లడిల్లుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మాతా, శిశు సంక్షేమం కోసం గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలకు పోషకాహారానికి రాకుండా ఇంటివద్దకే బియ్యం, గ్రుడ్లు, పాలు,ఐదు రకాల పోషక విలువల పదార్థాలను ఇవ్వడం జరుగుతోంది. గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ జన్మనిచ్చిన ఆరు నెలలు వరకూ ఇంటికే పోషక పదార్థాలను అందించడం కొనసాగుతోంది. ఈప్రభుత్వ పాలనలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో ఇంటివద్దకే వైద్యం అందుతోంది. ప్రభుత్వ వైద్యసేవలు క్షేత్రస్థాయి నుండి క్రమం తప్పకుండా అందిస్తున్నారు. కాని గిరిజన బాలింత వైద్యసేవలు పొందుతూ జెడ్డంగి పిహెచ్‌సిలో ఈనెల ఒకటో తేదీన మరణించింది. తల్లి లేని ఆశిశువుని తండ్రి మాకాడ నాగరాజు, నానమ్మ గౌరమ్మ చూసుకొంటున్నారు. రక్తహీనతతో ఐరన్ సుక్రోజ్ ఎక్కిస్తుండగా పిట్సు వచ్చి చనిపోయినట్లు వైద్యులు అంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వ వైద్యసేవలు పట్ల గిరిజనులు ఆశక్తి చూపుతున్నారు. అయినా గిరిజన బాలింత మరణం ఆ గిరిజన ఇంటి విషాదాన్ని నింపింది. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలు సమయంలో వైద్యసేవలు పొందుతూ మాకాడ లక్ష్మీదేవి (28)సం. అనే గిరిజన బాలింత మృతి చెందింది. మూడు నెలలు ఆడశిశువుకి తల్లి లేని పరిస్థితి ఏర్పడింది. డా.సుజి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వణకరాయి గ్రామ కోడలు అయిన లక్ష్మీదేవి జూలై 26 తేదీన ఏలేశ్వరం సిహెచ్‌సిలో రెండో కాన్పుగా ఆపురేషన్ తదుపరి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అక్టోబరు 10 తేదీ నుండి 19 తేదీ వరకూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి లక్ష్మీదేవి పిట్సుతో వైద్యసేవలను తల్లిబిడ్డ పొందారు. 23 తేదీన కాకినాడ నుండి లోదొడ్డి అమ్మవారింటికి వెళ్ళింది, అక్కడ చెక్కమందు వాడినట్లు సమాచారంగా వైద్యులు తెలిపారు. నవంబరు ఒకటో తేదీన లోదొడ్డి ఆశ సులబం వెంకటలక్ష్మి బాలింత అయిన లక్ష్మీదేవిని జెడ్డంగి పిహెచ్‌సికి తీసుకుని రావడం జరిగింది. హెచ్‌బి పరీక్షలు చేయగా 7.8 శాతం ఉన్నట్లు గుర్తించి ఐరన్ సుక్రోజ్ ఎక్కిస్తుండగా పిట్సు వచ్చి లక్ష్మీదేవి మరణించింది. గతంలో కూడా లక్ష్మీదేవికి 10 సార్లు ఐరన్ సుక్రోజ్ ఎక్కించడం జరిగిందని వైద్యాధికారిణి సుజి వివరించారు.

# న్యూపోర్టు సిఐ ఎర్రంనాయుడు బాధ్యతలు స్వీకరణ

గాజువాక నవంబర్3, ప్రభాతవార్త



సౌత్ సబ్‌డివిజన్ పెదగంట్యాడ న్యూపోర్టు పోలీస్టేషన్ శాంతి భద్రల విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వి.వి.సి.యం ఎర్రంనాయుడు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.ఆయనకు స్టేషన్ సిబ్బంది ఘనస్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు. జిల్లాలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బదిలీ ప్రక్రియలో భాగంగా ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహించిన సి.ఐ. సువ్వారు రామును విశాఖకు బదిలీ కాగా ఆయన స్థానంలో ఎర్రంనాయుడు బాధ్యతలను చేపట్టారు. గతంలో ఎస్సైగా ఇదే పోలీస్టేషన్ లో ఎర్రం నాయుడు విధులను నిర్వహించడం గమనార్హం. బాధితులకు అండగా నిలిచి శాంతి భద్రతలను కాపాడి ప్రజల మన్నలను పొందేవిధంగా పై అధికారుల ఆదేశాలనుగుణంగా విధులను నిర్వహిస్తానని సి.ఐ. ఎర్రం నాయుడు తెలిపారు.

# 5న చింతూరులో సిపిఎం రక్షణభేరి సభ

చింతూరు నవంబర్ 3 ప్రభాతవార్త

ఈనెల 5న చింతూరులో జరిగే రక్షణభేరి సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. లౌకిక వాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి సాధ్యం కావలంటె సిపిఎం వామపక్షాల ప్రజాతంత్ర శక్తులు బలపడితేనే సాధ్యం అవుతుందని, ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రలో ఏజెన్సీ ప్రాంత సమస్యలను, ఆదివాసిల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చూస్తూ చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కార్యదర్శి సురేష్ పిలుపునిచ్చారు.మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి నాయకులు సన్నాలు చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమములో నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు మల్లం సుబ్బమ్మ,ముర్రం రంగమ్మ ,రాజయ్య తదితరులు పాల్గోన్నారు.

# రూ.3 కోట్లు రహదారి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లబ్బర్తి ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి ముంజవరప్పాడు గ్రామం మీదుగా కింద్రకాలనీ వెళ్ళేందుకు రూ.3.50 కోట్లు ఉపాధిహామీ నిధులతో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో నాలుగు కిలోమీటర్లు బిటి రహదారి పనులకు శుక్రవారం కింద్ర సర్పంచ్ బూసరి సత్యనారాయణ అధ్యక్షతన యంపిపి గోము వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే దనలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ సత్యనారాయణలను గ్రామస్తులు పూలమాలలను వేసి శాలువాలను కప్పి సత్కరించారు. ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ఏన్నో యేళ్ళుగా పరిష్కారం కాని రహదారి సమస్య ఈ ప్రభుత్వం తీరింద న్నారు. రూ.2.40 కోట్లుతో వివిధ అభివృద్ధి పనులను చేసారని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే ధనలక్ష్మిని యంపిపి వెంకటలక్ష్మి, సచివాలయ ఉద్యో గులు శాలు వాలను కప్పి పూలమాలలు వేసి సత్కరిం చారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీ నర్ శింగిరెడ్డి రామకృష్ణ, యం పిపి గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్ రాజు, సర్పం చులు బూసరి సత్యనారా యణ, కొంగర మురళీకృష్ణ, ఆగూరి సుబ్బ లక్ష్మి, మిరి యాల సత్యవతి, మిరియాల గణిలక్ష్మి, దాసరి నాగేశ్వం రావు, వైస్‌యం పిపి జుర్రా రాజేశ్వరి, కింద్ర ఉప సర్పంచ్ కొక్కుల సూర్యా రావు, యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, ఆవుగద్దు నిర్మలా దేవి, యంపి డిఓ యల్.యాదగిరేశ్వ రరావు, డిఇ గౌతమి, ఏఇ వీరభ ద్రరావు, ఫీల్డ్ అసి స్టెంట్ గంటిమళ్ళ నూక రత్నం, విద్యుత్ ఏఇ చిన్నబాబు, విఆర్వో నాగేశ్వరరావు, వైసిపి నేతలు బొడ్డు వెంకట రమణ, చీడిపల్లి అప్పారావు, జుర్రా జాన్‌బాబు, నాగులపల్లి కుశరాజు, చీడిపల్లి శాంతకు మారి, చింతల పూడి వెంకటరమణ, బంటుపల్లి చంద్రరావు, కనిగిరి వీరబాబు, బండి పార్వతి, కాకరలక్ష్మి, చిన్న బ్బాయి, వెంక టేశ్వర్లు, నీలి అంజిబాబు, ఆదిరెడ్డి సతీష్, రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్, ఎస్.హెచ్.ఓ. తొర్లపాటి గోపి నరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## 19వ వార్డులో రీడింగ్‌రూమ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంవివి సత్యనారాయణ




విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు లాసన్స్ బే కాలనీ లో రీడింగ్ నిర్మాణానికి గనాఉ శుక్ర వారం విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఎంపీ నిధులతో మంజూరై శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ నిధులతో మంజూరైన సుమారుగా 10.83లక్షల నిధులు వ్యయంతో ఈ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని స్థానిక గుత్తేదారులకు ఎంవివిసత్యనారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో 19వ వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ వెంకటలక్ష్మీ దాస్ వార్డు వైసీపీ అధ్యక్షుడు వాడమోదుల గణేష్ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొండా శ్రీనివాసరావు, వైసీపీ నగర కార్యదర్శి చొక్కర శేఖర్‌రావు మూడు జిల్లాల ఎస్సీ సెల్ ఇంచార్జి అల్లం పల్లి రాజుబాబు, స్థానికులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## సామాజిక భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన

### -ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



విశాఖపట్నం నవంబర్ 3, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 27వ వార్డు అమర్‌నగర్ సిబిఎం కాపౌండ్ లో సామాజిక భవనము మొదటి అంతస్తు నిర్మాణానికి గాను జీవీఎంసీ నిధులైన లక్షల 29.20 రూపా యలు వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమానికి గాను శుక్రవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరై సంబంధిత జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిర్మాణ పను లను త్వరితగతినా నిర్మాణం చేపట్టాలని గుత్తేదారులకు ఎం వి వి సత్యనారాయణ తెలిపారు. కార్య క్రమంలో డి ఈశ్రీనివాసరాజు ఏ ఈ నిహారిక వార్డు వైసీపీ అధ్యక్షుడు సర్వేశ్వర రెడ్డి మత్స్యకార కార్పొ రేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చంద్ర పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన పార్లమెంట్ యువజన విభా గం ప్రధాన కార్యదర్శి బోండా శ్రీనివాసరావు వైసీపీ నగర కార్యదర్శి చొక్కర శేఖర రావు మూడు జిల్లాల ఎస్సీ సెల్ ఇంచార్జి అల్లం పల్లి రాజు బాబు, స్థానికులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 51వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లో పాల్గొన్న కెకె రాజు



విశాఖపట్నం నవంబర్ 3, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు మాధవదార వుడా కోలని, రాజీవ్ నగర్, చిట్టిబాబు కాలనీ లో 1కోటి 78లోల 95వేలు రూపాయల వ్యయంతో బీటీ రోడ్లు సీసీ రోడ్లు సీసీ డ్రైన్లు , పలు అభివృద్ధి పనులు కోసం శంకుస్థాపన కార్యక్రమం మాధవదార వుడా కోలనిలో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నగర మేయర్ హరివెంకట కుమారి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బ రికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఈఈ మచ్చిరాజు, డిఈ భరణి, ఈఈ రత్నాకర్ మండలపార్టీ అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్ సీనియర్ మహిళ నాయకురాలు పేడాడ రమణి కుమారి డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్ ప్రసన్న రెడ్డి, 51వ వార్డు నాయకులు పైడి ప్రతాప్ తిరుమల రావు, అంబటి శైలేష్, మెట్ట దమయంతి, కరిమిరెడ్డి శ్యామ్ రత్నం, వరలక్ష్మీ, పి చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు సచివాల యం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి బుద్దే లేదా అక్రమ కేసులకు హద్దే లేదా

### -బుద్ధ నాగజగదీష్



అగనంపూడి, నవంబర్ 3, ప్రభాతవార్త

రాజకీయంగా చంద్రబాబు నాయుడును ఎదుర్కొలేక ఎన్నికల సమీపిస్తున్న వేళ అక్రమ కేసులు పెట్టి నిర్బందించాలని జగన్‌రెడ్డి ప్రభుత్వం చూసు_ందని సుమారు 12కేసలు పెట్టే ఆలోచన వైసీపీ ప్రభుత్వానికి ఉందని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి రోజా అంబటి రాంబాబు వంటి వారు ప్రతిరోజు మీడియాలో మాట్లాడుతు ఎవరు ఎన్ని కేసులు పెట్టిన చంద్రబాబు వసు_న్న ప్రజాదరణ ముందు ఏమి చేయలేరని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి పై విరుచుకుపడ్డారు నాలుగున్నర సంవత్సరలుగా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ అప్పులు ఏపీగా ఉచితంగా దొరికే ఇసుక ను కొత్త పాలసీ పేరట కార్మికుల పొట్ట కొట్టిన జగన్‌రెడ్డి 40వేల కోట్లు మంత్రులు ఎమ్మెల్యేలు చోటామోటా నాయకులు అందరూ కలిపి 26జిల్లాల్లో ఇసుక ధరలు పెంచేసి దోచుకుంటున్నారని అటువంటి వారు చంద్రబాబుపై కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కేసులు పెట్టేముందు తగిన ఆధారాలు సేకరించకుండా ఎదుటి వాళ్లపై బురదజల్లే విధంగా జగన్‌రెడ్డి అండ్ గ్యాంగ్ కు నిత్యం ఇదే పని పెట్టుకున్నారని అవినీతి అక్రమాలపై ఆధారాలతో సమా 1312 పేజీలతో పిల్ దాఖలు చేశారని చట్టం ముసుగులో ఎన్ని అవాంతరాలు సృష్టించిన చివరకు అక్రమాలకు పాల్పడిన వారందరికీ శిక్షలు తప్పవని జయలలిత, శశికళ అక్రమ కేసుల్లో చూసామని చివరికి భూమ్మీద లేకుండా పోయారని అలాగే జగన్ రెడ్డికి కూడా జరిగేది ఇదేనని జో ష్యం చెప్పారు. ఈకార్యక్రమంలో బోడి వెంకటరావు సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, కుప్పిలి జగన్ మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో జర్నలిస్టుల సంబరాలు

### -ఇళ్ల స్థలాలు కేటాయించిన సీఎం కి కృతజ్ఞతలు




విశాఖపట్నం నవంబర్ 3, ప్రభాతవార్త

ఏపీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్న ఏపీ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల విశాఖలో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు ఈ మేరకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు సంబరాలు జరిపారు. కేక్ కట్ చేసి పరస్పరం స్వీట్లు పంచుకున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార యక్రమంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రావులవస రామచం ద్రరావు, విశాఖ అక్రిడేటెడ్ జర్నలిస్టులు బి రవికాంత్, విశాలాంధ్ర బ్యూరో చీఫ్ అనురాధ, ఏపీడబ్ల్యూజే జాయింట్ సెక్రటరీ గోగుల శ్రీనివాసరావు, పలువురు ఫోటోగ్రాఫర్లు కెమెరామెన్లు హాజరయ్యారు ఈసందర్బంగా జర్నలిస్టు సంఘ నాయకులు రామచంద్రరావు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం తీసుకొని రీతిన జర్నలిస్టు ల విషయంలో ఏపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిర్ణయించిందని అన్నారు. అక్రిడిటెడ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రతి హామీ నెరవేర్చిన సీఎం అత్యంత సానుకూలంగా వ్యవహరించారని అన్నారు. తొలిదశ నుంచి విశాఖ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో విశాఖ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ జర్నలిస్టు అధ్యక్షులు జి జనార్ధన్ రావు సలహాదారులు ధవళేశ్వరం రవికుమార్, సహాయ కార్యదర్శి శివప్రసాద్, ఉపాధ్యక్షు లు డి మురళీకృష్ణ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు బొల్లం కోటేశ్వరరావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు గంటల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## గీతంలో యూత్ కాన్‌క్లేవ్ -2023ప్రారంభం



విశాఖపట్నం నవంబర్ 3, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగంకు అనుబంధంగా గల సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డు మరియు ఇండియన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ సంయుక్తంగా నిర్వహి స్తున్న జాతీయ స్థాయి యువ సమ్మేళనం యూత్ కాన్‌క్లేవ్ 2023 ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ గ్లోబల్ ఛాలెంజెస్ పేరుతో జరుగుతున్న ఈ యువ సమే ్మళనంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఐఐటి ఎన్ఐటిల నుంచి పరిశోధకకులు యువ ఇంజనీర్‌లు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ యువజనోత్సవాలను విశాఖ స్టీల్‌ప్లాంట్ చైర్మన్ అతుల్‌భట్ట మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణల ద్వారా దేశ ఆర్థిక పురోభివృద్ధి సాధ్యపడుతుందన్నారు పరిశ్రమల ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని ముఖ్యంగా ప్రమాదకర పరిస్థితులలో పనిచేయడానికి కృత్రిమ మేధ రోబోటిక్స్ వంటివి అభివృద్ధి చేయాలన్నారు. ఉక్కు పరిశ్రమలలో సివిల్ నుంచి ఐటి వరకు వివిధ ఇంజనీరింగ్ విభాగాల అవసరం ఉంటుందని ఈకారణంగా గ్రీన్ స్టీల్ నినాధంతో ఉక్కుపరిశ్రమలలో విద్యుత్తు వినియోగం నుంచి నీటి వనరుల వాడకం వరకు నూతన సాంకేతిక పరిజ్ఞానం పై దృష్టి నిలిపామన్నారు. పరిశ్రమ లు విద్యాలయాల మధ్య మెరుగైన సంబందాల ద్వారా నూతన ఆవిష్కరణలు సాధ్యపడుతా యన్నారు. ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు సాధ్యపడతాయన్నారు. ప్రభుత్వం రూ. 28వేల కోట్లతో దేశ వా ్యప్తంగా 25టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. అయితే దేశంలో యువత ఇంజనీరింగతో సమానంగా సైన్సు కోర్సులలో ప్రవేశం పొందినప్పుడే కొత్త ఆలోచనలకు మార్గం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఇండి యన్ నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ (ఐఎన్ఎఇ) జాతీయ అధ్యక్షుడు ప్రొ. ఇంద్రనీల్ మన్నా మాట్లాడుతూ దేశంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థుల నుంచి పరిశోధ నలు జరిపే సాం కేతిక నిపుణుల వరకు అందరితో కలిసి తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక విభాగం సైన్స్ ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డు సహకారంతో తాము చేపడుతున్న కార్యక్రమా లను వివరించారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ్ ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొ.వై. గౌతమ్‌రావు గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర ప్రొఫెసర్ కె నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ యువతో నైపుణ్యాలను వెలికితీయడానికి భారత ప్రభుత్వం నిర్వహి స్తున్న ఈ యువ సమ్మేళనం విజయవంతం కావలన్నా ఆకాంక్ష ను వ ్యక్తం చేశారు. గీతం రీసెర్చి డవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజాపప్పు మాట్లాడుతూ ఈ యువ సమ్మేళనంలో పరిశోధ కకులు యువ ఇంజనీర్‌లు, స్టార్టప్ పై ఆసక్తి గల యువత దాదాపు 500మంది పాల్గొన్నారు. ఈ యువ సమ్మేళనం ఆరోగ్యరంగం అంతరిక్ష రంగం రోబోటిక్స్ గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్ స్మార్ట్‌సిటీ అర్బన్ ప్లానింగ్ బయోమెడికల్ ఇంజనీరింగ్ వంటి రంగాలపై ప్రముఖ ల ప్రసంగాలను ఏర్పాటు చేసారు. అలాగే స్టార్టప్ ల ప్రదర్శనల నమూనా ఇంజనీరింగ్ ప్రాజెక్టులు పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

## ప్రజల ఆరోగ్య భద్రతే మన ముఖ్యమంత్రి లక్ష్యం కె కె రాజు





విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

ప్రజా ఆరోగ్య భద్రతే లక్ష ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 45, 46 వార్డులలో వాసుదవనగర్ కమ్యూనిటీ హాల్లో 47వ వార్డు సచివాలయం కప్పరాడ డై వైయస్ఆర్ పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్యసురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈక్యాంపులో ముఖ్య అతిధిగా కె కె రాజు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక విధాలుగా కృషిచేస్తున్నారని అన్నారు. వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అనేక వ్యాధులను ఈ పథకం లోకి చేర్చడం జరిగిందని ఒక్క రూపాయి నుంచి ఎంత ఖర్చైన కూడా అమలయ్యే విధంగా సమూల మార్పులు తీసుకురావడం జరిగింది ఆయన అన్నారు. ఒక వేళ ఆ వైద్యం ఆరోగ్య శ్రీ లోకి రాని ఎడల హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని దానికి సంబందించిన బిల్స్ సీఎం కారా ్యలయానికి సబ్మిట్ చేస్తే సీయంఆర్ ఎఫ్ ద్వారా ఆ ఖర్చులు రియంబర్స్మెంట్ పెట్టుకునే విధంగా కూడా ఈ ప్రభు త్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటు మూరి సతీష్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్ పాల్గొన్నారు.

## ఐటిసి మసాలా కారం మసాలా మిక్స్‌ను లాంచ్ చేసిన ఐటిసి ఆశీర్వాద్

విశాఖపట్నం నవంబర్ 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంతాలలో సుగంధ ద్రవ్యాల విభాగంలో ప్రముఖ బ్రాండ్ లలో ఒకటైన ఆశీర్వాద్ స్పైసెస్, తాజా సమర్పణగా మసాలా కారం అందిస్తుంది. త్రి వంటగదిలో రుచి సౌలభ్యాలను పునర్నిర్వచించే విధంగా బహు ఉపయోగాల మసాలా మిక్స్‌ను పరిచయం చేస్తోంది. వారసత్వం ఆధునికత మధ్య అంతరాన్ని తగ్గించే సంప్రదాయ సుగంధ ద్రవ్యాల ఆసాధారణమైన కలియికగా ఈ సమున్నతమైన ఏపి మసాలా మిక్స్ రూపొందింది. ఆంధ్రా వంటల వారసత్వం తెలుగువారి గృహాలలో కూర కారం సృష్టించే కాలాతీత సంప్రదాయన్నీ ఐటీసీ లిమిటెడ్ బిజినెస్ హెడ్ పీయూష్ మిశ్రా చెప్పారు. స్పైసెస్‌లో పాకశాస్త్ర వారసత్వాన్ని సంరక్షించడం రుచులకు మించి విస్తరించిన అంశమని గుర్తించామన్నారు.అలాగే ఈ ప్రాంతంలోని రైతుల నుంచి నైతికత ప్రకారం సేకరించబడిందని తెలిపారు.

## పెదపాడు గ్రామంలో శ్రీ జువ్వాలమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

### - మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ



విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం పెద పాడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ జువ్వాలమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట శుక్రవా రం ఘనంగా జరిగింది. ఈకార్య క్రమానికి ము ఖ్య అతిధిగా అచ్యుతా పురం మం డలం ప్రజా ప్రతినిధులు నాయకులు ఎల మం చిలి ఎమ్మెల్యే యు వి కన్నబాబురాజు తనయుడు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) పాల్గొని శ్రీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ జువ్వా లమ్మ అమ్మవారి చల్లని దీవెనలు కృపా గ్రామ ప్రజల మీద వుండాలని కోరారు. 2024లో జరిగే ఎన్నికలలో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని ప్రార్ధించారు.

## విక్స్ ఖోల్ ఇండియా బోల్చీర్ గీతం ఆనందాన్ని ఆస్వాదించేలా చేస్తుంది

విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

ఈనెల మొదటి లో యువరాజ్ సింగ్‌తో కలిసి ప్రారంభించిన విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతం భారతదేశం 142కోట్ల వాయిస్ ఛాంపియన్ ల శక్తిని ప్రదర్శిస్తుంది. వినికిడి లోపం ఉన్న 6.3కోట్ల మందికి క్రికెట్ అభిమానుల కోసం ఇండియా సైనింగ్ హ్యాండ్స్‌తో కలిసి ప్రత్యేక భారతీయ సంకేత భాషా గీతాన్ని విక్స్ రూపిందించింది. ఎటువంటి ఖిచ్ ఖిచ్ లేకుండా భారతీయులు జీవితంలోని క్లిష్టమైన క్షణాలలో మాట్లాడేందుకు ఎలా సహాయపడిందో హైలైట్ చేసే ఐకానిక్ క్యాంపెయిన్‌లతో గుర్తింపు దక్కింది. ఈనెల ప్రారంభంలో విక్స్ కాఫ్ డ్రాప్స్ తన కొత్త విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ఆవిష్కరించేందకు క్రికెట్ ఐకాన్ యువరాజ్ సింగ్‌తో చేతుల మీదుగా 142కోట్ల వాయిస్ ఛాంపియన్ లు తమ జట్టును ఉత్సాహపరించేందుకు అవకాశాన్ని కల్పించింది. మనలో చాలామందికి ఇంటిబ్రాండ్ , ఈసీజన్ లో వినికిడి లోపం ఉన్నవారు కూడా ఉత్సాహంగా పాల్గొనేందుకు వీలుగా భారతీయ సాంకేత భాషలో సరదా గీతాన్ని రూపొందించేందుకు విక్స్ కాఫ్ డ్రాప్స్ ని సంప్రదించినందుకు చాలా సంతోషిస్తున్నాము.

## ప్రజల సంపూర్ణ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



అగనంపూడి, నవంబర్ 3, ప్రభాతవార్త

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం వైద్య శిబిరాలు నిర్వమించడం జరుగుతుం దని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి నిర్వాసిత కాలనీ దిబ్బపాలెం సచివాలయం పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఈసందర్భంగా హాజరైన ప్రజలను ఉద్దేశించి ఎమె ్మల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణే ధే ్యయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది అని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దిబ్బపాలెం సచివాలయం పరిధిలోని న్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య శిబిరం ప్రజలతో సందడిగా మారింది ఇంకా ఈ వైద్యశిబిరంలో గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం , రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు వరలక్ష్మీప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు, సీనియర్ నాయకులు, ఎల్వి రమణ, బొట్ట గంగరాజు, నక్క రమణబొట్ట గంగరాజు, కృష్ణ, ప్రసాద్, తోటాడ చంద్రమౌళి ఈగల రమణ సచివాలయం అడ్మిన్ దిలీప్ మాదవ్ సచివాలయం సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ఏపీ ప్రభుత్వ కేబినెట్ ఏపీ కులగణనకు ఆమోదం తెలుపుతూ తీర్మానం చేయడం ఎంతో అభినందించదగిన విషయం గా భావించి ఆల్ ఇండియా జ్యోతి రావు పూలే ఓబీసీ అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అణగారిని వర్గాల అభ్యున్నతికి కులగణన మరింత ఉపయోగ పడుతుందని అభిప్రాయపడ్డారు ఈసందర్భంగా ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.**

**విశాఖపట్నం ప్రభాతవార్త**

## చంద్రబాబు ప్రజాదరణతో వైసీపీకి వెన్నులో వణుకు

### -ప్రస్తుత పరిణామాలు జగన్ ప్రభుత్వపతనానికి సంకేతం

### -తెలుగుశక్తి అధ్యక్షుడు బి వి రామ్ వెల్లడి



విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

ఎన్నికలలో దేశానికి చంద్రబాబు నాయుడు ప్రధాని కావాలని, ప్రస్తుత పరిణామాలు జగన్ ప్రభుత్వ పతనానికి సంకేతం అని తెలుగుశక్తి అధ్యక్షుడు బి వి రామ్ ఆకాంక్షించారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దేశం అన్ని రంగాల లోనూ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా చంద్రబాబునాయుడుకి లభిస్తున్న విశేష ఆదరణను చూసి జగన్‌ప్రభుత్వం వెన్నులో వణుకు పుడుతోందని వ్యాఖ్యానించారు. రాజమండ్రి నుంచి విజయవాడ సమీపం ఉండవల్లి లోని చంద్రబాబు నివాసానికి చేరుకునే మార్గమధ్యంలో ప్రజలు విశేష స్థాయిలో తరలిరావడం ఒక రికార్డుగా పేర్కొన్నారు. చంద్రబాబును చూసేందుకు 13లక్షల మంది హాజరైనట్లు ఇంటెలిజెన్స్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిం దన్నారు. ఇదిలా ఉండగా జగన్మోహన్‌రెడ్డి సామాజిక బస్సు యాత్రకు స్పందన కరువైంద నానరు. వసు_న్న కొద్ది మంది కూడా బలవంతంగా రపి ్పంచిన వారేనని ఆరోపించారు. ప్రస్తుత పరిణా మాలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పతనానికి స్పష్టమైన సాంకేతాలు అని అన్నారు. రాబోయే ఎన్నికలలో వైసీపీ 175స్థానాల్లోను ఓడపోతుందనే భయంతో మంత్రులు, ఆ పార్టీ నాయకులు నోటికి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడతు న్నారని అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే ప్రజలు తరిమి కొట్టక తప్పదని రామ్ హెచ్చరించారు. తెలుగువీర లేవరా ..బాబు కోసం కదిలిరా ఆడియోకు మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కొనసాగిన ఈ పాటను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ప్రజల ఆదరణకు కృతజ్ఞతగా ఈనెల 11వ తేదీన తెలుగువీర లేవరా...బాబు కోసం కదిలిరా సక్సెస్ మీట్ విశాఖలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విశాఖపార్లమెంటు కమిటీ కార్యదర్శి దోడేపూడి దొరబాబు పాల్గొన్నారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

### -డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు



విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంధాలయానికి ఆధ్యాపకులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం కళాశాల గ్రంధాలయానికి డాక్టర్ ఐ. విజయబాబు ప్రిన్సిపాల్ విలువైన పుస్తకాలను గ్రంధాలయానికి శుక్రవారం అందించారు. ఈ పుస_కాలు చదివి ప్రయోజకులు అవ్వాలని కోరారు. గ్రంధాలయ పరిధిలోని వారందరూ ఈ పుస్తకాలను అభ్యసించాలని కోరారు. వ్యక్తి త్వ వికాస పుస_కాలను సైకాలజి సంస్కృత తెలుగు సాహిత్య సంబంధించినవి ఇంగ్లీషు, సంస్కృతం తెలుగు డిక్షనరీ లు బహూకరించారు.ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంధాలయం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పుస్తకాలు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో కష్టపడి చదవటం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రంధ పాలకులు డా. ఎం శ్రీనివాస్‌ప్రసాద్, అధ్యాపకులు డాక్టర పి గోపాల్ నాయుడు, డ. ఎం గోపి, డా. ఎస్ వి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఔషధ రంగంలో మార్పులు

### గీతం సదస్సులో డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ రామకిషన్



విశాఖపట్నం నవంబర్ 3,ప్రభాతవార్త

దేశ ఔషధ రంగంలో నాణ్యత ప్రమాణాలను పెంచడానికి ప్రభుత్వం మార్పులకు శ్రీకారం చుట్టిందని డిప్యూటీ డ్రగ్స కంట్రోలర్ డాక్టర్ ఎ రామకిషన్ పేర్కొన్నారు. గీతం డీమ్డ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఫార్మాబజా జాతీయ సదస్సులో ఆయన విశిష్ట అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో దేశంలో ఔషధ ఉత్పత్తులు 50బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ప్రపంచంలో ఔషధ ఉత్పత్తిలో 12వ స్థానంలో ఉన్నామన్నారు. ఏటా 12 శాతం మేర వృద్ధి సాధిస_న్న భారత ఔషధ పరిశ్రమ రంగం ప్రపంచంలోని 205దేశాలకు ఔషధాలను ఎగుమతి చేస్తుందని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతితో 8వేక్సిన్ ఉత్పత్తి పరిశ్రమలు 43 రకాల వివిధ వేక్సిన్ లు తయారు చేస్తున్నాయని ఇవి ప్రపంచంలోని 65శాతం బాలలకు అందుతు న్నాయని పేర్కొన్నారు. ఔషధ తయారీ రంగంలో పారదర్శకతను నూతన చట్టాలను దేశంలో అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి జిమ్‌సర్ ప్రొఫెసర్ బి గీతాంజలి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధేశించిన ప్రమాణాలతో భారత ఔషధ పరిశ్రమ తక్కువ వ్యయం అయ్యే జనరిక్ ఔషధాలను తయారు చేయడంతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేస్తోందని తెలిపారు. గీతం రిజిస్ట్రార్ ప్రొ. డి గుణశేఖరన్ మాట్లాడుతూ ఇతర దేశాల నుంచి భారత్‌లో వైద్య పరీక్షలు చికిత్సకు వస్తున్న వారి సంఖ్య క్రమేపి పెరుగుతూ మెడికల్ టూరిజంగా అబివృద్ధి చెందుతోందన్నారు.ఔషధ పరిశ్రమల రంగంలో అవకాశాలు పెరుగుతు న్నాయని తెలిపారు గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్‌దాస్ మాట్లాడుతూ ఔషధ ఉత్ప త్తిలో దేశం పేరుపొందినప్పటికి ప్రపంచ వాణిజ్యంలో వెనుకబడి ఉందన్నారు. ఔషధ పరిశోధ నలలో దేశం 10శాతం మాత్రమే కేటాయిస్తోందని ఇది పెరగాలిసి ఉందన్నారు. యువతరం నూతన అవిష్క రణలపై దృష్టి సారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో యాస్పైర్‌పరిశ్రమ డైరెక్టర్ సుబేందు సాహ, శ్రీకృష్ణ ఫార్మా ఉపాధ్యక్షుడు డా. పి ఎమ్ కృష్ణ ప్రసాద్ క్రీస్ట్ విశ్వవిద్యాలయం రీసెర్చి డైరెక్టర్ ప్రొ.గురుమూర్తి హెగ్డె పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజా, ప్రొఫెసర్ రామారావు, ప్రొ శివకుమార్ ప్రొఫెసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు నగరంలోని వివిధ కళాశాలల నుంచి ఫార్మశీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.


## జగన్ రెడ్డికి బుద్దే లేదా అక్రమ కేసులకు హద్దే లేదా

### -బుద్ధ నాగజగదీష్





అగనంపూడి, నవంబర్ 3, ప్రభాతవార్త

రాజకీయంగా చంద్రబాబు నాయుడునుఎదుర్కొలేక ఎన్నికల సమీపిస్తున్న వేళ అక్రమ కేసులు పెట్టి నిర్బందించాలని జగన్‌రెడ్డి ప్రభుత్వం చూసు_ందని సుమారు 12కేసలు పెట్టే ఆలోచన వైసీపీ ప్రభు త్వానికి ఉందని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి రోజా అంబటి రాంబాబు వంటి వారు ప్రతిరోజు మీడియాలో మాట్లాడుతు ఎవరు ఎన్ని కేసులు పెట్టిన చంద్రబాబు వస్తున్న ప్రజాదరణ ముందు ఏమి చేయలేరని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీ శ్వరరావు విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి పై విరుచుకుపడ్డారు. నాలుగున్నర సంవత్సరలుగా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ అప్పులు ఏపీగా ఉచితంగా దొరికే ఇసుక ను కొత్త పాలసీ పేరట కార్మికుల పొట్ట కొట్టిన జగన్‌రెడ్డి 40వేల కోట్లు మంత్రులు ఎమ్మెల్యేలు చోటామోటా నాయకులు అందరూ కలిపి 26జి ల్లాల్లో ఇసుక ధరలు పెం చేసి దోచుకుంటున్నారని అటువంటి వారు చంద్రబాబుపై కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కేసు లు పెట్టేముందు తగిన ఆధారాలు సేకరిం చకుండా ఎదుటి వాళ్లపై బురదజల్లే విధంగా జగన్‌రెడ్డి అండ్ గ్యాంగ్ కు నిత్యం ఇదే పని పెట్టుకు న్నారని అవినీతి అక్ర మాలపై ఆధా రాలతో సమా 1312 పేజీలతో పిల్ దాఖలు చేశా రని చట్టం ముసుగులో ఎన్ని అవాం తరాలు సృష్టించిన చివరకు అక్ర మాలకు పాల్ప డిన వారందరికీ శిక్షలు తప్ప వని జయల లిత, శశికళ అక్రమ కేసుల్లో చూసామని చివరికి భూమ్మీద లేకుండా పోయా రని అలాగే జగన్ రెడ్డికి కూడా జరిగే ది ఇదేనని జో ష్యం చెప్పారు. ఈకా ర్యక్రమంలో బోడి వెంకటరావు సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, కుప్పిలి జగన్ మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



**CLASSIFIEDS**

VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, M.IMTIAZ AHMED S/O GHOUSE MOHIUDDIN MOHAMMAD** R/o 7-32/6, Prasanthi Nagar, Vizag, changing my name from M.Imtiaz Ahmed to Mohammad Moulana Imtiaz Ahmed S/o Ghouse Mohiuddin Mohammad henceforth being called as **MOHAMMAD MOULANA IMTIAZ AHMED** for all purposes.

(Ro.No.34124)

★ **I, SAYEEDA FARAHAT SULTANA W/O MOHAMMAD MOULANA IMTIAZ AHMED** R/o 7-32/6, Prasanthi Nagar, Vizag, changing my name from Sayeeda Farahat Sultana to Sayeeda Farhat Sultana W/o Mohammad Moulana Imtiaz Ahmed henceforth being called as **SAYEEDA FARHAT SULTANA** for all purposes.

(Ro.No.34114)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## విద్యార్థులకు చిన్ననాటి నుండి ఆధ్యాత్మికత అవసరం



యలమంచిలి, నవంబర్ 3, ప్రభాతవార్త

చిన్ననాటి నుండి విద్యార్థుల్లో భక్తితో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలు అలవర్చుకోవాలని యలమంచిలి మున్సిపాలిటీ సచివాలయాల కన్వీనర్ కర్రి శివ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వేద విజ్ఞాన సమితి ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని శివ ప్రారంభించి విద్యార్థులకు వేద విజ్ఞాన సమితి ఉచితంగా ఇచ్చిన నోట్ పుస్తకాలను అందజేశారు. నోట పుస్తకం మొదటి పేజీలో భవద్గీత శ్లోకాలు ముద్రించడం ద్వారా విద్యార్థుల్లో భక్తి భావం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ ఆడారి జోగేశ్వరరావు మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో మరికొన్ని పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కర్రి లక్ష్మి, స్కూల్ చైర్మన్ కర్రి కొండలరావు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి మల్ల రాము, గ్రామస్తులు ఎల్లపు భూలోకనాయుడు, దొడ్డి గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

యలమంచిలి, నవంబర్ 3, ప్రభాతవార్త



యలమంచిలి మండలంలో గుండ్రబిల్లి గ్రామంలో శుక్రవారం బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా యలమంచిలి నియోజకవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం ఇంచార్జి ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ గల నాయకుడని, ఈ ప్రజలకు మరింత సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో మహానాడులో ప్రవేశపెట్టిన ఈ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మరియు చంద్రబాబు నాయుడుకు మద్దతు తెలిపి 2024లో చంద్రబాబును సీఎం చేసే విధంగా ప్రజలందరూ మద్దతు తెలపాలని కోరారు. మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని, 18సం.లు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తారని, ప్రతి అన్నదాతకు సంవత్సరానికి 20 వేలు ఆర్థిక సాయం అందిస్తారని, చదువుకున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు అందిస్తారని, బీసీ రక్షణ చట్టం తెస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజన సూర్య నాగేశ్వరరావు, మొల్లి నూకరాజు, కొలగాని నాగేశ్వరావు, పరమదాసు లోవా, కొల్లి లోవ, యడ్ల చినబాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించిన డీఈవో

నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



నక్కపల్లి గురుకుల పాఠశాలలో జరుగుతున్న స్కూల్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేలో భాగంగా విద్యార్థులలో ఆంగ్లం, గణితంలో 6, 9 తరగతులకు కనీస సామర్థ్యాలను తెలుసుకునేందుకు జరిగే పరీక్షలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. జరుగుతున్న పరీక్ష విధానాన్ని ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం నక్కపల్లి బాలుర హైస్కూల్ను పరిశీలించి విద్యార్థులతో బోధన విషయమై మాట్లాడారు ప్రధానోపాధ్యాయురాలు లలితతో బోధన విషయాలపై చర్చించారు.

## ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయండి



వి.ఆర్.పురం, నవంబర్ 3,ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంత వాసులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయటాన్ని నిరసిస్తూ, సిపిఎం తలపెట్టిన ప్రజా రక్షణభేరి బస్సుయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం జీడిగుప్ప గ్రామంలో సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న సత్యనారాయణ 5వ తేదీ ఆదివారం రేఖపల్లిలో ప్రజా రక్షణ భేరి బహిరంగ సభ జరుగుతుందని, సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సి.హెచ్ సుబ్బారావు, కదల కొండయ్యరెడ్డి, వాళ్ళ కృష్ణారెడ్డి, ఖధర్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను నియమించాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

అరకులోయ, నవంబర్ 3, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తక్షణమే అధ్యాపకుల నియమించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్ ఐసుబాబు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజవర్గం మండల పరిధిలో గల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను నియమించాలి గతంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు. పోరాటం ఫలితంగా జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయిలో అధ్యాపకులు నియమిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, నాటి ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు, అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ అధ్యాపకులను నియమించడానికి కృషి చేస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రారంభమై 6 నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు అధ్యాపకులను నియమించ లేదని ఆయన వాపోయారు. అధ్యాపకులు ను నియమించకపోవడం వలన గిరిజన విద్యార్థిని లకు నాణ్యమైన విద్య అందక సతమతమవుతున్నారని, ఒక్క ప్రిన్సిపాల్, ఒక్క వైస్ ప్రిన్సిపాల్ తో కళాశాల నడుస్తుందని చెప్పారు. గత సంవత్సరం విద్యార్థినిలు పోరాటాల ఫలితంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇప్పటికే గిరిజన విద్యార్థినిలు నాణ్యమైన విద్య అందించకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అధ్యా పకులను నియమిస్తారని 6 నెలలు ఎదురుచూసిన ఫలితం దక్కలేదని అన్నారు. విద్యార్థిని జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా అధ్యాపకుల ను నియమించేంతవరకు భవిష్యత్తు పోరాటానికి సిద్ధం చేయడం జరుగుతుంది అన్నారు. అరకువేలి మహిళా డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామ రాజు జిల్లా 11 మండలాలు మారుమూల ప్రాంతాల నుంచి సుమారు 600 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థినిల తల్లితండ్రులు ఎన్నో ఆశలు పెట్టి కళాశాల పంపితే ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించకుండా గిరిజన విద్యార్థినిలకు ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని వ్యతిరేకంగా విద్యార్థినిలకు చైతన్యం చేసి భవిష్యత్తుల పోరాటానికి సిద్ధపడతామన్నారు. ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు శిరగం చరణ్, ఎస్ఎఫ్ఐ మండల సహకాయ కార్యదర్శి వంతల బలరాం పాల్గొన్నారు.

## 9న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి



నర్సీపట్నం,నవంబర్ 3, ప్రభాతవార్త

నర్సీపట్నం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9న నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని బిఎస్పీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బహుజన కార్యాలయంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9న జరిగే బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి, రాష్ట్ర కోఆర్డినేటర్ పాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. కావున ఈ సభకు నియోజకవర్గంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎన్.చిరంజీవి, కార్యదర్శి సంజీవ్ వాడపల్లి, కన్వీనర్ కొల్లి గంగాధర్, సీనియర్ నాయకులు నల్లి కళ్యాణం ఆదివాసి, అప్పారావు, బివిఎఫ్ జిల్లా కన్వీనర్ ఆనంద్, నర్సీపట్నం. నాయకులు సూరిబాబు, రాజు, కృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెూరా.. హెూరీగా... తలపడుతున్న హాకీ జట్లు..

నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నక్కపల్లిలో జరుగుతున్న 67వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు రాష్ట్ర నలుమూల నుంచి వచ్చిన జట్లు హోరాహోరిగా తలపడుతున్నాయి. శుక్రవారం నక్కపల్లి బాలుర హై స్కూల్ క్రీడా మైదానంలోని, నక్కపల్లి ఎటిరో క్రీడ మైదానంలోని జరుగుతున్న బాలురు, బాలికల హాకీ టీంలో కోచ్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగ స్వామీ



ముంచంగిపుట్టు, నవంబర్ 3, ప్రభాతవార్త

బాబుతోనే రాష్ట్ర అభివృధి జరుగుతుందని ముంచింగిపుట్టు మండలములో, పేతమలి పుట్‌లో బాబు స్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకుడు పాండు రంగ స్వామీ మాట్లాడుతూ ఏపి అభివృధి జరగాలంటే రాష్ట్రంలో తెలుగదేశం పార్టీ అధికారంలో వస్తానే పేద ప్రజలకు సంక్షేమం అందుతుందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని రాబోయే ఎన్నికల్లో తెలుగదేశం గెలుపు కృషి చెయ్యాలని టిడిపి నాయకులు పాండు రంగ స్వామీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెండ గోపాల్, సిద్దు, ముకుంద్, శేషాద్రి, సోమేష్ పాల్గొన్నారు.

## 8న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి



నర్సీపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 8న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఎస్ఐ, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ మేరకు శుక్రవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. ఫణీంద్ర కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ కన్నా చేయడానికి వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉద్యమం నవంబర్ 8వ తేదీకి 1000 రోజులవుతున్న సందర్భంగా మరొకసారి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించాలనే ఉద్దేశ్యంతో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. నవంబర్ 8వ తేదీన జరిగే బంద్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు దొర, రవి అప్పారావు, ఏఐవైఎఫ్ నాయకులు రాధాకృష్ణ, ఎస్ఎఫ్ఎస్ఐ మండల కార్యదర్శి గీతాకృష్ణ, డివైఎఫ్ఎస్ఐ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ కన్వీనర్లు, మున్సిపాలిటీ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

నర్సీపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజవర్గం ఓటర్ల సవరణ, కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు గాను ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పోలింగ్ బూత్ కన్వీనర్లు, మున్సిపాలిటీ నాయకులతో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ లిస్ట్ ప్రకారం ఓటరు. లిస్టులో మార్పులు చేర్పులు పై ప్రత్యేక దృష్టి సారించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఐదు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి పోలింగ్ బూత్ కన్వీనర్లతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జ్లు, నాయకులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## రోడ్డుపై గంజాయి ప్యాకెట్లు



నర్సీపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం మెయిన్ రోడ్డులో గంజాయి ప్యాకెట్లు ప్రత్యక్షమయ్యాయి. గంజాయి స్మగ్లర్ ద్విచక్ర వాహనంపై ఒక సంచిలో ప్యాకింగ్ చేసిన గంజాయిని తీసుకొని తుని వైపుకు వెళుతున్నారు. ఈ సమయంలో ఎదురుగా వస్తున్న ఒక వ్యాన్‌ను ఆ బైక్ ఢీకొట్టాడు. దీంతో బైక్కు వేలాడుతున్న సంచి రోడ్డుపై పడిపోయి, అందులో ఉన్న గంజాయి ప్యాకెట్లు రోడ్‌పై చెల్లాచెదరయ్యాయి. వెంటనే గంజాయి స్మగ్లర్ పరారయ్యాడు. అదే సమయంలో నర్సీపట్నం నుంచి నాతవరం వెళ్తున్న ఎస్సై రామారావు జనం గుమికూడి ఉండటం చూసి పోలీస్ వాహనం ఆపి వెంటనే సమాచారాన్ని నర్సీపట్నం టౌన్ పోలీసులకు తెలియజేశారు. టౌన్ ఎస్సై సుధాకర్ రావు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదంపై, గంజాయి ప్యాకెట్లు వ్యవహారంపై విచారణ చేపట్టారు.

## నక్కపల్లి మండలాన్ని కరువు మండల ప్రకటించాలి : టిడిపి

నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



నక్కపల్లి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని టిడిపి మండల శాఖ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో వేంపాడు ప్రాంతంలో నీరు లేక ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. అక్కడున్న రైతులతో చోటు చేసుకున్న నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో రైతులు కన్నీరు వినిపించారు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టామని అయినప్పటికీ పొలాలు నీరు లేక ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నక్కపల్లి మండలంలో వర్షం లేక ఎండిపోయిన పరిస్థితులను పరిశీలించాలని రాష్ట్రస్థాయిలో ప్రకటించిన కరువు మండలాల జాబితాలో అనకాపల్లి జిల్లా అని అందులో నక్కపల్లి మండలాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పార్టీ నాయకులు కొండ్ర కాసులు, వైబోయిన వెంకటరమణ, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు కల్లేపల్లి వెంకటపతి రాజు, అయినంపూడి రవిరాజు, శ్రీను రాజు, సురకాసుల గోవిందు, సత్యనారాయణ, అప్పలరాజు తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో వేంపాడు విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలించారు. కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ లోడ్లు అధికంగా ఉండడం వలన ఫీడర్లు పాడుతున్నాయని, దానివల్ల రైతులకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని అన్నారు తక్షణమే రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పాడైన ఫీడర్లు బాగు చేసి రైతులకు పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని పంటలను కాపాడాలని కోరారు. స్పందించకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## ఇప్పటికైనా అక్రమ కేసులు పెట్టడం మానండి : టిడిపి



నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఇంకా మీకు కక్ష తీరలేదా అంటూ బయటికి వచ్చిన కొన్ని రోజుల్లోనే అక్రమంగా మద్యం టెండర్ల కేసు పేరు మీద అక్రమంగా కేసు పెట్టడం దారుణమైన చర్యని ఇటువంటి అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు న్యాయబద్ధంగా బెయిల్ పొంది బయటకు వచ్చారని అటువంటి వ్యక్తిపై మళ్ళీ జన ప్రభంజనం చూసి తట్టుకోలేక వేరే మార్గంలో మరో కేసు నమోదు చేయడానికి ప్రయత్నించడం దారుణమైన చర్యని ఇది తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇదే కాకుండా బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై మద్యం కేసు పెట్టడం దారుణమైన చర్యని ఎందుకు ఇటువంటి చర్యలు పాల్పడుతున్నారో అర్థం కావడం లేదని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎంత తొక్కలని చూస్తే అంత పైకి లేచి అవకాశాలు ప్రజలు కల్పిస్తారని వాస్తవాలు గమనిస్తున్నారని అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వెంకటరమణ, కొండ్రకాసులు, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు ఉన్నారు.

## మెడికల్ ఆఫీసర్ల పోస్టులను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుటకు దరఖాస్తులు ఆహ్వానం

పీఎం పాలెం, నవంబర్ 3, ప్రభాతవార్త

కమీషనర్, వైద్య, ఆరోగ్య శాఖా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాలు ప్రకారం మెడికల్ ఆఫీసర్ల పోస్టులను కాంట్రాక్టు పద్ధతిపై మెరిట్, రిజర్వేషన్‌ల ప్రకారం వివిధ కార్యాలయంలలో నియామకం జరుపుటకు అనుమతించిన కారణముగా దరఖాస్తులు కోరడమైనదని కావున అర్హతగల అభ్యర్థుల తమ దరఖాస్తులను హెచ్‌టిటిపిఎస్:విశాఖపట్నం.నిక్.ఇన్ నుంచి డౌన్లోడ్ చేసుకొని సంబంధిత నకళ్ళను జతపరచి ఈనె 4 నుండి 8 వరకు సాయంత్రం 5గం.లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయం, విశాఖపట్నం నందు సమర్పించ గలరని కోరడమైనదని తెలిపారు. పై నియామకానికి సంబందించిన ఖాళీలు, అర్హత నిబంధనలతో మార్పులు, చేర్పులు చేయుటకు లేదా ఎటువంటి కారణములు చూపకుండానే ఈ నియామకపు ప్రకటనను రద్దు చేసే అధికారం చైర్మన్, డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ వారికి కలదని తెలియపరచడమైన డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం తెలిపారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి




ముంచంగిపుట్టు, నవంబర్ 3, ప్రభాతవార్త

రోగులకు మెరుగైన సేవలు అందించాలని, వారి పట్ల దురుసుగా ప్రవర్తించరాదని అల్లూరి జిల్లా జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ కృష్ణారావు వైద్యాధికారులను సిబ్బందిని సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. పలు రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో వార్డు గదులను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మందుల నిల్వలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా జిల్లా మెడికల్ సూపర్డెంట్ కృష్ణారావు మాట్లాడుతూ రూ.10లక్షల నాడు-నేడు నిధులతో సామాజిక ఆరోగ్య కేంద్రంలో త్వరలోనే మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారితో స్నేహభావంతో ఉండాలని,దురుసుగా ప్రవర్తించకూడదని ఆయన సూచించారు. రోగులపై ఎటువంటి దురుసుగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులు తమ దృష్టికి వ సహించేది లేదని వైద్యాధికారులు, సిబ్బందిని ఆయన హెచ్చరించారు సిహెచ్ వైద్యాధికారులు మౌనిక, ధరణి, కిలగడ వైద్యాధికారి రమేష్, ఎస్ఎన్‌సియు వైద్యాధికారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన గిరిజనులకు మేలుగైన వైద్యం అందించాలి

మాడుగుల, నవంబర్ 3, ప్రభాతవార్త



ఈనెల రెండవ తేదీన మాడుగుల మండలం ఘాట్ రోడ్డు జంక్షన్‌లో వైఎస్సార్ పార్టీ నిర్వహించిన సాధికార బస్సుయాత్ర బహిరంగ సభకు వచ్చి ప్రమాదానికి గురైన గిరిజనలకు వెంటనే మేరుగైన వైద్యం అందించాలని గిరిజన సంఘం ఐదవషెడ్యూల్డ్ సాదన కమిటీ జిల్లా కార్యదర్శి ఇ నరసింహమూర్తి డిమాండ్ చేసారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం అయన ఓ ప్రకటన విడుదల చేసారు. మాడుగుల మండలం ఆవురువాడ పంచాయతీలో పెద్ద గోర్రిగెడ్డ గ్రామస్తులు వైసిపి బస్సుయాత్ర మీటింగ్‌కు బొలరా వెన్‌లో వచ్చి తిరిగి వెళ్ళేటప్పుడు ఏ వీరనారాయణం దగ్గరలో కరెంటు స్తంభానికి బొలోరా ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలతో పాటు చేతులు వేళ్ళు మొక్కలై క్రిందకు పడి పోయాయని పేర్కొన్నారు. వీరు కోలుకోవాడానికి సమయం పడుతుందని కాబట్టి వారికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మేరుగైన వైద్యంతో పాటు కోలుకోనె వరకు ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేసారు. గాయపడ్డ వారిలో కిలంబోయిన రాజబాబు(48) దిద్దిన రాజు(26) కోప్పల దేముడు (40) ఉన్నారని ప్రస్తుతం వారు కెజిహెచ్‌లో వైద్యం పొందుతున్నారని నరసింహమూర్తి తెలిపారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు పట్ల హర్షం

నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో అక్రిడియేషన్ కలిగిన జర్నలిస్టులందరికి 8 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ఏపిడబ్ల్యుజెజిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆచంటరామకృష్ణ, కార్యదర్శి డీ శ్రీనివాస్‌కుమార్‌లు హర్షం వ్యక్తం చేసారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికి ఇళ్లస్థలాలు కేటాయించేందుకు మంత్రి మండలి సమావేశంలో ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడం పట్ల యావత్ జర్నలిస్టు సోదరులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. మంత్రిమండలి నిర్ణయాన్ని త్వరగా అమల్లోకి తీసుకు వస్తారని ఆశాబావాన్ని వారు వ్యక్తం చేసారు. కాగా జర్నలిస్టులకు మూడు సెంట్ల చొప్పున ఇళ్లస్టలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుని ఆమోదం తెలపడం పట్ల ఏపి ఎఫ్‌యుఐడీసీ డైరక్టర్ వీసం రామకృష్ణ హర్షం వ్యక్తం చేసారు. మండలంలో ఉన్న విలేకర్లందరికి త్వరలో స్టలాలు కేటాయించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు.

## విద్యార్థులకు నాస్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయి

### జిటిడబ్ల్యుఏ బాయ్స్-2 హెచ్ఎం జె.లక్ష్మణుడు -30 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహణ

ముంచింగిపుట్టు, నవంబర్ 3, ప్రభాతవార్త



విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షలు ఎంతగానో దోహద పడతాయని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు-2 పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లక్ష్మణుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు-2 పాఠశాలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే అధికారులు 3, 6, 9వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లక్ష్మణుడు మాట్లాడుతూ ఈ పరీక్షలను ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. జాతీయస్థాయిలో నాస్, రాష్ట్ర స్థాయిలో స్లాష్ పరీక్షలను ప్రభుత్వ నేషనల్ అచీవ్మెంట్ సర్వే అధికారులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, అందుకు పగడ్బందీగా ఏర్పాట్లు చేసి ప్రత్యేక గదితోపాటు పరీక్ష పర్యవేక్షకులను ఏర్పాటు చేయడం జరిగిందని, వేక్షకులుగా పదవ తరగతి విద్యార్థులు 30 మంది హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షకు పర్యవేక్షకులుగా భాషా వాలంటరీ ఎస్.రమేష్, ఎస్ నారాయణరావు, ఎస్.ప్రసన్నకుమార్, డిప్యూటీ వార్డెన్ బి.సత్యారావు, పాతని నాగేశ్వర రావు, కవేర్ల కృష్ణారావు లతోపాటు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నాడు నేడు నూతన ఏసియర్స్‌కు నిధులు మంజూరు చేసేది ఎప్పుడు...

### విద్యార్థులకు శాపంగా మారిన వైసిపి ప్రభుత్వం దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి

ముంచంగిపుట్టు, నవంబర్ 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగి పుట్టు మండలంలో రేపటి భవిష్యత్ తారలకోసం మంజూరు చేసిన నాడు నేడు స్కూల్ భవనలు అసంపూర్ణంగా ఉన్నాయనీ సర్పంచ్ పాండు రంగ స్వామీ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు, పెద్దపేట స్కూల్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం సర్పంచ్ పాండు రంగ స్వామీ మాట్లాడుతూ విద్యా అభివృధి కోసం భవిష్యత్ తారల కోసం అధనపు తరగతి గదులు కేటాయిస్తే మండలంలో సుమారుగా పదిహేను పాటశాలలు అవి రయాపల్లి, పెద్దపేట, చీకుచింతా, బొండపుట్టు, దారపల్లి, కర్లపోధార్ ఇలా సుమారుగా ఉన్నాయనీ, ఎలా మంజూరు చేసిన నాడు నేడు పాఠశాలలు అన్నింటికీ నిధులు నిలుపుదల చెయ్యడం వల్ల విద్యార్థులకు చదువుకొనే వాతావరణం ఉండట్లేదు అని, వైసిపి ప్రభుత్వం నాలుగు ఏళ్లలో ఒక్కా బిల్డింగ్ కూడా పూర్తి చెయ్యలేదని విద్యార్థుల జీవితలతో వైసిపి ప్రభుత్వం చలగటం అడుతుందని జిల్లా కలెక్టర్ స్పందించి సబ్ ప్లాన్ నిధుల నుండి ఆయిన నాడు నేడు ద్వారా ఆగిపోయిన స్కూల్ బిల్డింగ్ వెంతనే పునార్ధించలని సర్పంచ్ పాండు రంగ స్వామీ కొరారు. సతీశ్, శేషు, సోమేష్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ నిధులతో మారుమూల గ్రామాలలో సిసి రోడ్డు సౌకర్యం

ముంచంగిపుట్టు, నవంబర్ 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జర్రేల గ్రామపంచాయతీ సున్నం కోట గ్రామలలో జిల్లా పరిషత్ నిధులతో సుమారు ఐదు లక్షల రూపాయలు (5.00) మంజూరు చేస్తూ సిసి రోడ్డు సదుపాయనికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ నిధులతో సిసి రోడ్డు పనులను స్థానిక జర్రేల సర్పంచ్ భాగ్యవతి, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు మలికర్జున్, జిల్లా వైఎస్సార్ కార్యదర్శి జగబందు, స్థానిక వైసీపీ నేతలు చేతుల మీద కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. సున్నంకోట గ్రామస్తులు ఎన్నో ప్రభుత్వాలు మారిన ఎందరో పాలకులు పరిపాలించిన మా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు విఫలమ య్యారని వైఎస్ఆర్ ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని అడిగిన వెంటనే తమ సమస్య పరిష్కరించినందుకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర గ్రామ స్తులు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు సుందరరావు, రాంప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు దామోదరం, సురేష్, వార్డు మెంబర్ నీలకంఠం, చలం, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాయి, మన్మధ, చంటి, కిరణ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేడు రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

చోడవరం, నవంబర్ 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ఎలెక్టోరల్ రిజిస్టేషన్ అధికారి ఉత్తర్వులు ప్రకారం, అనకాపల్లి జిల్లాలో గల 26 చోడవరం అసెంబ్లీ నియోజక వర్గంలోచేరిన చోడవరం మండలంలో ఈనెల 4,5 తేదీల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం తహశీల్దార్ తిరుమలబాబు శుక్రవారం తెలిపారు. చోడవరం మండలంలో గల 76 పోలింగ్ కేంద్రములలో ఈ కార్యక్రమం నిర్వహించబడునని పేర్కొన్నారు. 18ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసుకోనందుకు, ఓటరు జాబితలో ఏ విధమైన తప్పులు చోటుచేసుకున్న సరిచేసుకోనుటకు ఓటరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వాటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## వచ్చే ఎన్నికల్లో ఎర్రజెండా సత్తా చూపాలి: సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

పాడేరు, నవంబర్3, ప్రభాతవార్త



ప్రజా క్షేత్రంలో సిపిఎం అవనీతిరహితమైనదని, రైతులు కార్మికులు, శ్రమజీవులకు, అండగా నిలిచే ఎర్రజెండా సత్తా చూపాలని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ సత్తాను చాటాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. పాడేరు ఐటిడిఏ కార్యాలయం అవరణలో సి.పి.ఎం పార్టీ ప్రజా రక్షణ భేరి బస్‌యాత్ర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో 9 తెగల గిరిజనుల వెనుకబాటులో ఉన్నారన్నారు. ఏజెన్సీలో అభివృద్ధి పరంగా సుమారు తొమ్మిది తెగల గిరిజ నులు వెనుకబడి ఉన్నారని శ్రీనివాసరావు వెల్లడించారు. అనేక ప్రాంతాల్లో గిరిజనులకు విద్యా వైద్య రవాణా సేవలు అందుబాటులో లేవని అన్నారు. పి.వి.టి.జి. గిరిజనులకు ఉచిత రేషన్ అందించే అంచో దయ కార్డులు కూడా ప్రభుత్వం మంజూరు చేయడం లేదని అనేక గ్రామాల్లో పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని గిరిజనుల మౌలిక సౌకర్యాల కోసం పెట్టిన ఎస్టీ సబ్‌ప్లాన్ సిసిడిపి వంటి పథకా లను అమలు చేయడం ఆపేసారని అన్నారు. ఏజెన్సీలో అటవీ సంపదను కొల్లగొట్టడానికె ప్రభుత్వాలు ఈ హైవే రోడ్డు నిర్మాణాలు చేస్తున్నాయని. రోడ్లే లేని గిరిజనులు నివసించే అనేక గ్రామాలకు ఈ రోడ్లు వేస్తే బాగుండునని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దడాల సుబ్బారావు మాట్లాడుతూ అభివృద్ధిలో అసమానతలకు గిరిజనుల దుస్థితే నిదర్శనమని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఉన్నత విద్యా అవకాశాల్ని ప్రభుత్వం పెంపొందించడం లేదన్నారు. సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస ప్రశ్నించారు. ఏజెన్సీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం లేదని మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ల కొరత ఉందన్నారు. ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి హైమావతి మాట్లాడుతూ గిరిజన మహిళల పట్ల ప్రభుత్వాలు వివక్ష చిన్న చూపుతో వ్యవహరిస్తున్నాయని మహిళలకు పురస్కారాలతో సాధికారత రాదని ప్రభుత్వ స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిం చాలని సిపిఎం మండల కార్యదర్శి ఎల్ సుందర్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు ఎం.సూర్యనారాయణ స్థానిక సిపిఎం నాయకులు పాలికి లక్కు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్ఠికాహారం పంపిణీ చేసిన జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనురాధ

మాడుగుల, నవంబరు 3, ప్రభాతవార్త



దేవరపల్లి మండలంలోని బోయిలకింతాడ అంగన్వాడీ కేంద్రంలో పౌష్ఠికాహారం సక్రమంగా అండించడం లేదని తెలుసుకున్న జిల్లా పరిషత్ మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్ల అనురాధ గత నెల పౌష్ఠికాహారం కిట్లను స్వయంగా లబ్ధదారులకు అందజేశారు. అదే విధంగా ప్రతి నెల ఈ కార్యక్రమం సక్రమంగా అవుతుందా లేదా అనే క్రమంలో అమె మరోసారి శుక్రవారం కేంద్రాన్ని పరిశీలించి స్వయంగా కిట్లు అందజేశారు.

## ఊహించని జనసందోహం...ఊహాకందని ప్రజాదరణ

7వ పేజీ తరువాయి..

మోదకొండమ్మ తల్లి జాతరను తలపించింది. మాడుగుల చరిత్రలో ఇంతకు మునుపు ఎన్నడూ రాని జన సందోహం జగనన్న సామాజిక సాధికార బస్సుయాత్రకు కదిలి వచ్చారు. ఇంత భారీ స్థాయిలో ఎన్నడూ ఏ సభకు జనం రాలేదు మన బూడన్న నాయకత్వంలో నే ఇంత అభిమాన గళం తరలి వస్తే మరి జగనన్న వస్తే సభ ఎలా ఉండేదో అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈసభకు ముఖ్య అతిథులుగా మంత్రి బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ ఎంపీ సత్యవతి , ఎమ్మెల్యేలు హాజరయ్యారు వీరంతా జగనన్న అభిమాన జనసందోహం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన సభను చూస్తే మన బూడన్న హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అని వార్ వన్ సైడే అని వ్యక్తం అవుతుంది. మళ్ళీ జగనన్న రావాలని కోరిక ప్రజలలో బలంగా ఉంది.

## ఆరోగ్యాంధ్రప్రదేశే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

జివిఎంసి 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్యక్షులు బీశెట్టి గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం త్రినాధపురం లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ చేయడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యం అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్య అందించడానికి పౌరులందరికీ వారి ఇంటివద్ద ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించడం కోసం ఏర్పాటు చేసిన కార ్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అని ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటి తలుపు తట్టి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వాటిని పరి ష్కరించడమే ధ్యేయం అని అన్నారు.వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు అని అన్నారు. పరీక్షలు చేయించుకుని వెళ్లిపోవడమే కాకుండా నిరంతరం వైద్యులు సచివాలయం సిబ్బంది ఏఎన్‌ఎంలు మిమ్మల్ని పర్యవేక్షించి మీకు సలహాలు సూచనలు ఇచ్చి ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించి ఇంటికి వచ్చేవరకు బాధ్యత తీసికోవడం జరుగుతుందన్నారు. ముందుగా వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసి ఆన్లైన్లో ఎంటర్ చేయడం జరిగింది. వైద్య శిబిరానికి వచ్చిన రోగుల సౌకర్యార్థం మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు , తదితరులు పాల్గొన్నారు.

## ఎంపికు అడుగడుగునా జన నీరాజనం

ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ఉందని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని విశాఖ పార్లమెంట సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక 12వ వార్డు వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్, దుర్గానగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడప వద్ద ఎంవీవీకు ప్రజలు పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే తిరుగుతుండడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషితో ప్రతి ఇంటిలో సంక్షేమ సంతోషం కనిపిస్తుందన్నారు. గడపగడపకు వెళ్తుంటే జగనన్న మమ్మల్ని లక్షాధికారుల్ని చేశారని ప్రజలు సంతోషంగా చెబుతున్నారని, అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల్లా జగనన్న పాలన సాగిస్తున్నారని చెపుతున్నారన్నారు. దేశం మెచ్చిన నాయకుడు జగనన్నని ... అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని, ఆయన నేతృత్వంలో అలుపెరుగని నాయకునిగా నడుస్తున్న ఎమ్మెల్యేగా గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పీర్ల విజయ్ చందర్, సత్తి మందరెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి ,బోండా శ్రీనివాసరావు, చొక్కర శేఖర్, వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ ప్రక్రియలో ప్రత్యేక దృష్టి సారించాలి

విశాఖపట్నం నవంబర్ 3, ప్రభాతవార్త

ఓటింగ్ ప్రక్రియలో ప్రత్యేక దృష్టి సారించాలని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శుక్రవారం 58, 59, 60, 40, 61, 62, 63వ వార్డులకు సంబంధించి బూత్‌లెవెల్ ఏజెంట్లు బూత్ సూపర్వైజర్లు, వార్డు అబ్జర్వర్లు తో కొత్త నక్కవానిపాలెం లోని వైయస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో ఆడారి ఆనంద్‌కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓట్లు చేర్పించడం దొంగ ఓట్లు తొలగించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పూర్తిగా భాగస్వాములు అయ్యి న్యాయం చేయగలను నుకునే వారే ఈ కార్యక్రమంలో కొనసాగాలని ఆయన తెలిపారు. డోర్ టు డోర్ సర్వే చేసి దొంగ ఓట్లు తొలగించాల్సి న బాధ్యత మీ అందరిపై ఉందని అన్నారు. అదేవిధంగా కొత్త ఓట్లు చేరి ్చంచడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, గొంతిన నాగేశ్వరావు, వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు బూత్ లెవెల్ ఏజెంట్లు బూత్ సూపర్వేజర్లు వార్డు అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## రుషికొండపై చురుగ్గా సీఎం క్యాంపు కార్యాలయం పనులు

7వ పేజీ తరువాయి..

చర్యలు చేపట్టింది. రుషికొండపై నిర్మించిన రిసార్టుల భవనాలను సీఎం క్యాంపు కార్యాలయానికి అత్యంత అనుకూలంగా ఉన్నాయన్న అధికార్ల నివేదిక ఇచ్చారు. శుక్రవారం సుప్రీంకోర్టు కూడా రుషికొండ నిర్మాణాలపై కేసు డిస్మస్ చేయడంతో ప్రభుత్వం ఊపిరి తీసుకుంది. రుషికొండ నిర్మాణాలు సీఎం నివాసానికి, క్యాంపు కార్యాలయం ఉండడం వల్ల వీవీపీల రాకపోకలకు , ప్రజలకు ఎటువంటి అసౌకర్యాం ఉండదని పర్యవేక్షణ కమిటీ పేర్కొంది నిరాష్ట్ర స్థాయి సీనియర్ అధికార్లు, ఇతర అధికార్లు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి అవసరమైన భవనాలను గుర్తించారు. విశాఖలో ఇప్పటికే పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలు కోసం 2,27,287 చదరపు అడుగులు విస్తీర్ణంలో ఉన్నాయని పర్యవేక్షణ కమిటీ గుర్తించింది. వీటిలో సీనియర్ అధికార్లు క్యాంపుకార్యాలయాలు ఏర్పాటు చేసుకోవచ్చునని కమిటీ పేర్కొంది. నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడదని, పార్కింగ్ , ఆఫీసు భవనాలు, భద్రతా సిబ్బందికి , సీఎం కార్యదర్శిల కార్యకలాపాలకు ఈ భవనాలు సరిపోతాయని కమిటీ వెల్లడించింది. హెలిపాడ్ కూడా సమీపంలో ఉందని, దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బంది ఉండదని కమిటీ తెలిపింది. ఇదీ ఇలా ఉండగా, మధురవాడ ఐటీ హిల్స్‌పై ఉన్న మిలీయనం టవర్‌లో అందుబాటులో ఉంది. ఈ టవర్‌లో 1,75,516 అడుగుల విస్తీర్ణం ఉంది. మరికొంత మంది అధికార్లుకోసం , వారి కార్యాలయాలు కోసం మరికొన్ని ప్రవేటు భవనాలను గుర్తించారు. 3,98,600 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కమిటీ గుర్తించింది. మొత్తంగా 8,01,403 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని గుర్తించామని కమిటీ , సీఎం కు ఇటీవల వివరించింది.

## చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర టీడీపీ ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో 17వ వార్డు ఆదర్శనగర్‌లో పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని ఇంటింటికి తిరిగి చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఇవ్వబోయే పథకాలను ప్రజలకు వివరించారు. ఈసందర్బంగా పట్టాబి రామ్ మాట్లాడుతూ చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, వెలగపూడి రామకృష్ణని మళ్ళీ గెలిపించాలని కోరారు. నెక్కంటి సత్తిబాబు, కాళ్ళ శంకర్, గోవమ్మ, రాములమ్మ, జీవిత, లక్ష్మి పూసపాటి రాజు, ఈశ్వరి ,నరేంద్ర దేముడు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజూ ఐసిఐడి

# 25వ కాంగ్రెస్ వేడుకలు

విశాఖసిటీ, నవంబర్ 3, ప్రభాతవార్త

ఐసిఐడి 25వ కాంగ్రెస్‌ను కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ప్రారంభించారు.శుక్రవారం రెండవ రోజు నీటిపారుదల యొక్క వివిధ అంశాలపై 12 ప్రత్యేక సెషన్‌లుతో పాటు 4 సైడ్ ఈవెంట్‌లను కలిగి ఉంటుంది. ఈ సెషలలో కాంగ్రెస్ ప్రశ్నలు 64,65 పై దృష్టి కేంద్రీకరం చబడ్డాయి. ప్రధానంగా నీటిపారుదల నీరు ,డిమాండ్ నిర్వహణ సరఫరా వైపు పెంపుదల గురించి ప్రస్తావించారు. యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ), ఇంటర్నేషనల్ వాటర్ మేనేజ్‌మెంట్ , ఇండియా నేషనల్ కమిటీ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజీ , ఎమ్ఎస్ స్వామినాధన్ రీసెర్చ్ ఫౌండేషన్, నార్వే గ్లోబల్ ప్రత్యేక అంశాలపై ఈ 4 సైడ్ ఈ వెంట్‌లను నిర్వహించాయి. నీటి పారుదల సంభావ్యత ,అవసరాలు మహిళలు, నీరు తదితర వాటి మ్యాపింగ్ ఈ ప్రతిష్టాత్మక కాంగ్రెస్ 57 సంవత్సరాల భారతదేశంలో నిర్వహించబడుతోంది. ఇది దాదాపు 1300 మంది నిపుణులతో కూడిన ప్రపంచ సమాజాన్ని ఒకచోట చేర్చింది. ఇందులో 40 దేశాల నుండి 350 మంది విదేశీ ప్రతినిధులు జలవనరుల నిర్వహణ నీటిపారుదల , పారుదల సవాళ్లను పరిష్కరించడానికి అంకితభావంతో ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాడిసన్‌బ్లూరిసార్ట్‌లో ప్రారంభించారు. కుటుంబ సంక్షేమం వైద్యవిద్య,పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబ డులు,వాణిజ్యం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ. ఆంధ్రప్రదేశ్, నీటిపారుదల నీటిపారుదలపై అంతర్జాతీయ కమిషన్ (ఐసిఐడి) అధ్యక్షుడు సెంట్రల్ వాటర్ కమిషన్ చైర్మన్ ప్రభుత్వ ఎక్స్-అఫిషియో కార్యదర్శి భారతదేశం, ప్రధాన కార్యదర్శి జలవనరుల శాఖ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం .నీటివనరుల నిర్వహణ రంగంలో పలువురు ప్రముఖులు ఈ కాంగ్రెస్‌లో పాల్గొన్నారు. కంబాలకొండ ఎకోపార్క్, ఇందిరాగాంధీ జూలజికల్ పార్క్, సింహాచలం ఆలయం, రిషికొండ బీచ్ తదితర ప్రదేశాలకు పర్యాటక గమ్యస్థానాలు సాంస్కృతిక నిర్మాణ వారసత్వాన్ని ప్రదర్శించడం ప్రచారం చేయడం కోసం అనేక అధ్యయన పర్యటనలు విహారయాత్రలు కూడా నిర్వహిస్తున్నారు.

## రోగుల పేటలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఘన స్వాగతం



పెదబయలు, నవంబర్ 3, ప్రభాతవార్త

నవంబర్ 3మండల కేంద్రం సీతాగుంట పంచాయితీ రోగులపేటలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు ఘన స్వాగతం, అటవీ ఉత్పత్తి అడ్డకు డోప్పాలో చోడి తోపాను అల్పాహారంగా తీసుకొంటూ, ఎంపీ ఎలి మెంటరి పాఠశాలను పరిశీలన, అసంతృప్తి గా ఉన్న పాఠశాల భవనం పరిశీలన, రోడ్డు మార్గాన గలగండ పంచాయితీ ఇదుల పుట్టు కాపీతోటలు పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మండల కేంద్రంలో సిపిఎం ప్రజా రక్షణ బేరి బస్సుయాత్ర మూడవ రోజు మండల కేంద్రంలో చేరుకుంది. అనంతరం సీతగుంట పంచాయతీ రోగుల పేటలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స రాష్ట్ర కమిటీ సభ్యులు కిల్లో సురేంద్ర సుబ్బారావులు చేరుకొని ప్రజా సమస్యలు తెలుసుకొన్నారు అనంతరం కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి ఎలా మోసం చేస్తున్నారో శ్రీనివాసరావు వివరించారు అనంతరజం రోగుల పేట ఆదివాసీ గిరిజనులు తయారు చేసిన చోడి పిండితో తయారు చేసిన చోడి తోపాను అల్పాహారంగా భుజించారు. అనంతరం స్థానిక ఎంపీ ఎలిమెంటరీ ప్రధమిక పాఠశాలను ఉదయం 9.30ని.లకు పర్యవేక్షణ చేశారు. విద్యార్థుల ఉపాధ్యాయులు హాజరు నమోదు తెలుసుకొన్నారు విద్యార్థులను సృజనత్మక ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అందుతున్నాయా లేదా అరా తీశారు ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం సమీపంలో గల నూతనంగా నిర్మిస్తున్న అసంతృప్తిగా ఉన్న అదనపు పాఠశాల భవనాన్ని పరిసిలించి అసంతృతిగా ఉన్న భవనం గూర్చి అరా తీశారు గ్రామస్తులు అందించిన వివరాల మేరకు అదనపు పాఠశాల భవనం నిర్మాణజం కొరకు మంజూరైనా డి,పి, ఈ, పి,నిధులు మొత్తంగా ఖర్చు ఐపోయిందని కానీ భవనం పూర్తి కాలేదని మండలం మొతంగా 14 పాఠశాల భవనాలు ఇలానే అసంతృతిగా మిగిలి ఉన్నాయని అధికారులకు ఎన్ని మార్లు మోరపెట్టుకొన్న ప్రయోజనం లేదని వర్షాకాలంలో పాతబడిన పాఠశాలలో ఇబ్బందిగా ఉందని మధాహ్న భోజన పదకం వస్తు సామాగ్రీ తడసి ముద్దవుతుందని తరగతిపై కప్పు పిచ్చు లూడి విద్యార్థుల మీద పడుతుందని తెలిపారు. 14 పాఠశాలలు అసంతృప్తిగా ఉండడానికి సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపని చిల్లర ఖర్చులకు కక్కుర్తిపడి గిరిజన విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వ యంత్రాంగం చెలగాటం ఆడుతుందని ఉన్నత అధికారులకు పిర్యాది చేయనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు అనంతరం చుట్టూమెట్ట కాపీ తోటలను గలగండ పంచాయతీ ఇదుల పుట్టు గ్రామాన్ని ప్రజా రక్షణ బేరి బస్సులో బయలు దేరి వెళ్లి ఈదులపుట్టు గిరిజన ప్రజలతో కొద్దిసేపు మాట్లాడి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం రైతులతో కలసి కాపీతోటలను పరి సిలించి కాపీ వ్యాపార వాణిజ్యల గూర్చి, కాపీ పంట దిగుబడి రాబడి క్రయం విక్రాయల దళారీల మోసలా గూర్చి అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు బోండా సన్నిబాబుజిల్లా కమిటీ సభ్యులు హైమావతి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సూర్య నారాయణ శరబన్న సిహెచ్ రామారావు బోండా గంగాదరం తదితరులు పాల్గొన్నారు.

## గౌట్ వ్యాధిపై అవగాహన : డా.కుప్పిలి సురేష్‌బాబు



పీఎం పాలెం, నవంబర్ 3, ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొన్న దీర్ఘకాలిక సమస్యలలో గౌట్ సమస్య ఒకటి, కాళ్లలో ఉప్పు గడ్డలాంటి స్ఫటికాలు తయారై సూదులు వలే పొడుస్తున్నట్టు కీళ్లల్లో వాపు నొప్పి, మంట, లక్షణాలతో మొదలయ్యింది. నిత్య జీవితాన్ని దుర్భరంగా మారుస్తుంది. మన శరీరంలో యూరిక్ యాసిడ్ అసమ తుల్యత వలన ఈ గౌట్ వ్యాధి వస్తుంది ఈ గౌట్ అనేది శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడాన్ని హైపర్ యురే సేమియా అంటారు. మనం శరీరంలో ఉత్పత్తి అయిన యూరిక్ యాసిడ్ మూత్రం ద్వారా బయటకు వెళుతుంది కొన్ని సార్లు ఈ యూరిక్ యాసిడ్ ఎక్కువై అంతే స్థాయిలో బయటికి పోక రక్తంలో నిలిచి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్లు చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి స్ఫటికాలుగా పేరుకుపోయి వాపు, నొప్పి, ఎరుపు దనము కీళ్లు పట్టేయడం వంటి వస్తాయి.కారణాలు ఏమనగా ఇది ఎవరికైనా రావచ్చు మధ్య వయసుకు గాని మెనుపాజ్ కు దగ్గరగా ఉన్న స్త్రీలలో గాని, కుటుంబంలో ఎవరికైనా ఉంటే గౌట్ రావచ్చు, అలాగే మాంసాహారము, చేపలు, చికెను ఎక్కువగా తీసుకున్న వారికి, కొన్ని రకాల డైయూరిటిక్స్ మందుల వలన, మూత్రపిండాల వ్యాధుల వలన, థైరాయిడ్ వ్యాధుల వలన, స్థూలకాయం వలన రక్తపోటు వలన, డీహైడ్రేషన్ వలన నిర్జలీకరణ వలన ఇది ముఖ్యంగా బొటనవే కాలి బొటనవేలు దగ్గర వస్తుంది ఎక్కువగా ధూమపానము మధ్యపానము చేయడం వలన కూల్ డ్రింక్స్ తాగడం వలన బటానీలు, బచ్చలి కూర వేరుశనగ పలుకులు, పాలకూర ఎక్కువగా తినడం వలన లిలక్షణాలు ఏమనగాలి ఈ గౌట్ వ్యాధిలో ముందుగా కాలి బొటనవేలులో వాపులు వచ్చి ఎర్రగా మారి విపరీతమైన నొప్పి మంట, వేడిగా ఉండడము, రాత్రి వేళ విపరీత జ్వరంగా ఉండటము, నీరసంగా ఉండడం ఇది కాలి బొటనవేలు మరియు మడమలలో ఎక్కువగా వస్తుంది ఇది ఒక్కొక్కసారి మోకాళ్లలో కూడా వస్తుంది నిజానికి ఈ యూరిక్ యాసిడ్ అనేది శరీరానికి చాలా అవసరం కానీ ఒక్కొక్కసారి దీని అసమతుల్యత వలన ఈ గౌట్ వ్యాధి వస్తుంది ఇది ఎప్పుడూ కూడా చేతులు గాని భుజాలు గాని మోచేయిల్లో గాని సర్వ సాధారణంగా రాదు జాగ్రత్తలు ఏమనగాలి- ఇది కాలి బొటనవేలులో ఏర్పడి లావుగా మారి మోకాళ్ల వరకు యూరిక్ యాసిడ్ క్రిస్టల్స్ ఏర్పడతాయి దీనిని గౌటీ ఆర్థరైటిస్ అంటారు. ముఖ్యంగా కూల్ డ్రింక్స్ ఆల్కహాలు ధూమ పానము చేయరాదు, బఠానీలు, బచ్చలి కూర ,పాలకూర వంటివి తినకూడదు, మాంసాహారము చికెను, గుడ్లు ఎక్కువగా తీసుకోరాదు, ఇది సహజంగా 30 నుండి 45 సం.ల మధ్య వయసులో కూడా రావచ్చు ముఖ్యంగా తీసుకొన వలసిన ఆహార పదార్థాలు ఏమనగా బార్లీ నీరు, సూపు, నిమ్మకాయ నీరు, ఎక్కువ మోతాదులో నీరు, విటమిన్ సి ఉన్న పండ్లు తాజాగా ఉన్న ఆకుకూరలు కూరగాయలు తినాలి, బెర్రీ ఫ్రూట్స్, నేరేడు పళ్ళు, రేగిపళ్ళు, స్ట్రాబెరీస్, చిక్కుళ్ళు ఎక్కువగా తినాలి సోయా మిల్క్, సోయా బీన్స్, సోయా చపాతి వంటివి తింటే యాంటీ గౌట్ ఏజెంట్స్‌గా పనిచేసి ఈ జబ్బు కొంతవరకు తగ్గుతుంది. మెగ్నీషియం ఎక్కువ ఉన్న ఆహార పదార్థాలు అయినా అల్లము, యాపిల్ వెనిగర్ చెర్రీస్ వంటివి మన శరీరంలో పేరుకుపోయిన యూరిక్ యాసిడ్ లెవెల్స్‌ను తగ్గిస్తాయి. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నివారణ ఏమనగా రక్తంలో యూరిక్ యాసిడ్ లెవెల్స్‌ను పరీక్షిం చాలి, ఎక్స్రేలో మాత్రము చాలా తక్కువ సమాచారం మాత్రమే తెలుస్తుంది, ఒకవేళ కీళ్ల దగ్గర టోఫర్స్ అనే పెద్ద పెద్ద గడ్డలు ఏర్పడితే తప్పనిసరి పరిస్థితుల్లో సర్జరీ అవసరం. అవుతుంది శరీరంలొ ఉన్న యూరిక్ యాసిడ్ బయటకు పోవాలంటే ఎక్కువగా నీరు తాగాలి. శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవాలి. రోజు వ్యాయామం, స్విమ్మింగ్ చేయాలి చురుకుగా కీళ్ళని బాగా కదపాలి ఆహర నియమాలు పాటిం చాలి. వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా శరీరంలో యూరిక్ కేసిడ్ లెవెల్స్‌ని పరీక్షించాలి, ఆర్థరైటిస్ ప్రొఫైల్ అనే పరీక్షలు చేయాలి, గౌట్‌ని ప్రారంభంలోనే గుర్తించి వైద్యున్ని సంప్రదిస్తే ఇది పెద్ద సమస్య కాదు, పై విధంగా సమాజ సుస్థిర అభివృద్ధిలో ది పిఎంపి ది అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబుపై విధంగా వివరించారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు మృతి

నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం గొడిచర్ల జాతీయ రహదారిపై గురువారం రాత్రి, శుక్రవారం ఉదయం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదల్లో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. కాకినాడ జిల్లా పందురుకి చెందిన తాండ్ర అమ్ముకొని బ్రతికే ఎన్.అమ్మిరాజు మామిడి తండ్రి అమ్ముకునేందుకు బైక్‌పై వస్తుండగా ఉద్దండ పురం వద్ద వెనుక నుంచి లారీ అదుపుతప్పి ఢీకొట్టడంతో పాటు ఆ వాహనం తనపై నుంచి వెళ్లిపోవడం తో అతడు అక్కడే మరణించాడు. ఇది ఇలా ఉండగా గొడిచెర్ల జాతీయ రహదారిపై గురువారం రాత్రి నక్కపల్లి మండలం డొంకాడకి చెందిన ప్రగడ గంగేశ్వర రావు పాయక రావుపేట మండలం పీఎల్ పురంలో ఉన్న సిమెంట్ గోదాంలో పనిచేస్తున్నాడు. పని ముగించుకుని ప్రగధ గంగేశ్వర్ రావు బైకుపై వస్తుండగా వెనుక నుంచి లారీ అదుపుతప్పి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన విషయాలు తెలిసిన వెంటనే ఎస్పై విభూషణరావు చేరుకొని పరిస్థితులను కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ విభేషణరావు తెలిపారు.

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను, ఆశాలుగా గుర్తించాలి : ఎమ్మెల్యేకి వినతి

పాడేరు,నవంబర్3,ప్రభాతవార్త

కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా గుర్తించాలి. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను, ఆశాలుగా గుర్తించాలని, గతంలో ఇచ్చిన హామీ అమలు చేయాలని, ఏదైతే కొత్తగా ఇచ్చిన నోటిఫికేషన్‌లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయా లని, గతంలో అధికారులకు అనేకమార్లు విన్నవించుకున్నప్పటికీ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ లను ఆశలు గా గుర్తించడానికి అధికారులు చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. గతంలో అధికారులకు కలిసినప్పుడు కొత్తగా వచ్చిన నోటిఫికేషన్‌లో గత ఏడు సంవత్సరాల నుంచి చేస్తున్న వారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పి నోటిఫికేషన్‌లో కేవలం 53 ఖాళీలు వరకు మాత్రమే చూపించడం జరిగినది. 36 పీహెచ్‌సీల పరిధిలో సుమారుగా 750 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా మారుమూల గ్రామాలలో పని చేస్తున్నారు. వీళ్లకు సమాన పనికి సమాన వేతన ఇవ్వకపోగా, యూనిఫామ్, సెల్‌ఫోన్, తదితర ఇతర రాయితీలు కల్పించాలని, తమ సొంత ఖర్చుతో సెల్‌ఫోను, సొంత ఖర్చుతో యూనిఫామ్ కొను క్కొని పిహెచ్‌సి పరిధిలో జరుగుతున్నటువంటి వివిధ కార్యక్రమాల్లో ఆశాలతో సమానంగా విధులు నిర్వ హిస్తున్నారు. అయినప్పటికీ వేతనంలో రూ.6వేలు వ్యత్యాసం ఉన్నాయన్నారు. కావున ఆశాలుగా గుర్తిం చాలని కోరారు. ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మంగమ్మ, బేబీ రాణి, కొండమ్మ, రాజీ, సుందరమ్మ, సీత, దలిమ్మ, రాధమ్మ, బీమాలమ్మ, వివిధ పీహెచ్‌సీల నుండి కార్మికులు పాల్గొన్నారు.

## వల్లాయి గ్రామానికి బీటి రోడ్డు మంజూరు చేయాలి

పాడేరు,నవంబర్3, ప్రభాతవార్త

పాడేరు శాసన సభ్యురాలు కోట్టగుల్లి భాగ్యలక్ష్మిని కలిసి తమ వల్లాయి గ్రామానికి బీటి రోడ్డు మంజూరు చేయాలని బడిమెల పంచాయతీ సర్పంచ్ సోమిలి లక్ష్మణరావు, గ్రామస్తులు కోరారు, శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి గతంలో మా గ్రామానికి కోటి రూపాయలతో జీఎస్‌బి రోడ్డు మంజూరు చేశారు ఇది పూర్తయ్యింది కావున వెంటనే తారు రోడ్డు మంజూరు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, సర్పంచులు వనుగు బసవన్న దొర, వంతాల రాంబాబు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పసుపుల సత్యనారాయణ, కన్వీనర్లు పలాసి రామారావు, ముదిలి సత్యనారాయణ, సింహచలం తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌లో ఏసీబీ గుబులు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) జోన్-8లో శుక్రవారం జరిగిన ఏసీబీ దాడులు కలకలం రేపాయి. రాష్ట్రంలోని పలు టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం జీవీఎంసీ పరిధిలోని జోన్-8 కార్యాలయానికి వెళ్లిన ఏసీబీ అధికారుల మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకూ తనిఖీలు నిర్వహించారు. ఈ మధ్యకాలం లో ఇక్కడి జోన్‌లోని టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల్లో అవినీతి ఎక్కువగా జరుగుతున్నట్టు ఆరోపణలు రావడంతో పాటు, వాటిపై స్పందనలో ఎక్కువ ఫిర్యాదులు వెల్లాయి. దీంతో జీవీఎంసీ జోన్-8లో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాలపై ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టడం విశేషం. ఇదిలా ఉండగా ఏసీబీ ముందుగా జోన్-8 అధికారులు, సిబ్బంది వద్ద ఉన్న ఫోన్లు,జేబుల్లో ఉన్న డబ్బులను తీసుకొన్నారు. తర్వాత సౌకర్యం విభాగానికి వెళ్లి రికార్డులను తనిఖీ చేశారు. తర్వాత టౌన్ ప్లానింగ్ విభాగానికి వెళ్లి ఇటీవల కాలంలో అనుమతులు ఇచ్చిన బిల్డింగ్ ప్లాన్స్‌పై ఆరా తీశారు. ఏసీబీ అధికారులు జరిపిన తనికీల్లో అనధికార నిర్మాణాల పట్ల జోన్-8 అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు గుర్తించినట్టు తెలుస్తుంది. పూర్తి నిర్ధారణ కొరకు ప్లాన్స్ కొరకు అనుమతులు పొందిన కొన్ని బిల్డింగ్స్ వద్దకు శనివారం వెళ్లి పరిశీలించనునట్టు తెలుస్తుంది. సోదాలు అనంతరం ఉద్యోగుల వద్ద తీసుకొన్న సెల్ ఫోన్లు, డబ్బులను ఏసీబీ అధికారులు తిరిగి ఇచ్చేసారు.అయితే ఏసీబీ దాడులు జరుగుతాయని ముందు గానే కొంతమందికి సమాచారం వెళ్లడంతో వారంతా డ్యూటీకి రాకుండా ఎస్కేప్ అయ్యారని సహచర ఉద్యోగులు చెబుతున్నారు. ఏసీబీ అధికారుల సోదాల నేపథ్యంలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోనల్ కార్యాలయాల్లోని అధికారులు, సిబ్బంది బెంబేలెత్తిపోయారు. జీవీఎంసీలో ప్రధానం గా టౌన్‌ప్లానింగ్ విభాగంపై చాలాకాలంగా అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ప్లాన్‌కు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించుకునేందుకు డబ్బులు తీసుకుని సహకరిస్తున్నారంటూ ఏసీబీ అధికారులకు ఫిర్యా దులు అందుతూనే ఉన్నాయి. నగరంతో పోల్చితే గాజువాక, మధురవాడ, పెందుర్తి వంటి శివారు ప్రాం తాల్లో నిర్మాణ రంగం జోరు మీద వుండడంతో అక్కడ అవినీతి మరింత ఎక్కువగా వున్నట్ట ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనాఏసీబీ సోదాల నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బందితోపాటు అక్రమ భవన నిర్మాణ యజమానుల్లో కూడా ఆందోళన రేపినట్టయింది. అడిషనల్ ఎస్పీ శ్రావణి,డీఎస్పీ రమ్య ఆధ్వర్యంలో దాడులు జరిగాయి. పూర్తి వివరాలు అధికారులు వెల్లడించాల్సి ఉంది.

## ప్రతిష్టాత్మకంగా ఎస్ఇఎస్

పాడేరు,నవంబర్3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో అన్ని యాజమాన్యాల పాఠశాలలకు ఎన్‌సిఈఆర్టీ ఆధ్వర్యంలో ఎస్సీఈఆర్టీ పతిష్టాత్మకంగా నిర్వహించిన ఎస్సీఈఆర్టీ శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో ఎంపిక చేయబడిన పాఠశాలలు 742 ఈ పరీక్ష నిమిత్తం పర్యవేక్షకులుగా డిగ్రీ కళాశాల విద్యార్థులు 818 మంది 39 మంది మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ పరీక్ష జిల్లాలో 1782 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ పరీక్ష ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు, జిల్లాలోని ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో కూడా ఈ పరీక్ష నిర్వహించడం జరిగిందని డిఇఓ బి.గౌరీ శంకరరావు తెలియజేశారు. పరీక్షల నిర్వహణ తీరును ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాడేరు శ్రీకృష్ణాపురం, లగిసపల్లి, కేజీబీవీ పాడేరు నందు తనిఖీ చేయడం జరిగింది. డిఈఓతో పాటు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.అప్పరావునాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

చోడవరం, నవంబర్ 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ఎలెక్టోరల్ రిజిస్టేషన్ అధికారి ఉత్తర్వులు ప్రకారం, అనకాపల్లి జిల్లాలో గల 26, చోడవరం అసెంబ్లీ నియోజక వర్గంలోచేరిన చోడవరం మండలంలో 4,5 తేదీల్లో ఉదయం 10గం.ల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం తహశీల్దార్ తిరు మలబాబు తెలిపారు. చోడవరం మండలంలో గల 76 పోలింగ్ కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించ బడునని పేర్కొన్నారు. 18ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసుకోనందుకు, ఓటరు జాబితలో ఏ విధమైన తప్పులు చోటుచేసుకున్న సరిచేసుకోనుటకు ఓటరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాబట్టి అర్హులైన వాటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

# జాతీయ రహదారిపై పోలీసుల తనిఖీలు

### - స్కార్పియోలో తరలిస్తున్న 94 కేజీల గంజాయి పట్టివేత

### - ముగ్గురిని అరెస్టు చేసిన చింతూరు పోలీసులు

చింతూరు, నవంబర్ 3, ప్రభాతవార్త



తెలంగాణాలో ఎన్నికల నేపథ్యంలో సరిహ ద్దున ఉన్న ఎపిలో సైతం నిత్యం పోలీసులు వాహనాల తనిఖీ చేపడుతున్నారు.అందులో భాగంగా చింతూరు మండలం చట్టి వద్ద శుక్రవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు అటుగా వచ్చిన స్కార్పియో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహనంలో గంజాయి ఉన్నట్టు పసిగట్టిన పోలీసులు వాహనంలో ఉన్న వారిని అదుపులోకి తీసు కున్నారు. ఒరిస్సా నుంచి తెలంగాణాలోని నూజివీడుకు గంజాయిని తరలిస్తున్నట్టు నిందితులు తెలిపినట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో సీసా చందర్ బురదకోట గ్రామం,వైరామవరం మండలం, ఈసాల క్రాంతికుమార్ ,మూలగూడెం గ్రామం, ఖమ్మం జిల్లా .పలివేల నాగరాజు మెట్టగూడెం,ఏలూరు జిల్లా ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న మూడు సెల్ ఫోన్లు,94 కేజిల గంజాయి, స్కార్పియో వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు ప్రమాద బాధితులను ఓదార్చిన సివిల్ డిఫెన్స్ సిబ్బంది

విశాఖసిటీ, నవంబర్ 3, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన కంటికాపల్లి రైలు ప్రమాదంలో గాయపడిన వారికి సివిల్ డిఫెన్స్ సిబ్బంది ఓదా ర్చారు.శుక్రవారం విజయనగరం,విశాఖలో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నావారిని వారు పరా మర్శించారు. వీరితో పాటు రైల్వే సిబ్బంది కూడా బృందాలు ఏర్పడి వారితో పాల్గొన్నారు. గాయపడిన ప్రయాణికులకు అవసరమైన వైద్యసహాయం అందేలా రైల్వే వైద్యులు ఆసుపత్రి పరి పాలనతో మాట్లాడుతున్నారు. వైద్యుచికిత్స అందించడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## మానసిక వైద్యశాల సూపరింటెండెంట్‌కి వినతి

విశాఖసిటీ, నవంబర్ 3, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి పిచ్చి నయం చేయాలని చిన్నవాల్తేరు మానసిక వైద్యశాల సూపర్‌టెండెంట్ కి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్బంగా వారు జగన్‌రెడ్డికి మా నసిక జబ్బు తగ్గేవరకు వైద్యం అందించాలని నినాదాలు చేసారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రనధాన కార్యదర్శి పొడుగు కుమార్ ,తెలుగు మహిళ పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి గణగళ్ళ సత్య ,పార్లమెంట్ సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌రామలక్ష్మి, వేణు పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి రాష్ట్ర బంద్‌కు టిఎన్ఎస్ఎఫ్ మద్దతు

### రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్‌గోపాల్

విశాఖసిటీ, నవంబర్ 3, ప్రభాతవార్త

వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు ఈ నెల 8న తలపెట్టిన రాష్ట్రబంద్‌కు టిఎన్ఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నాట్లు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్‌గోపాల్ తెలిపారు. విశాఖస్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోరుతూ కడప స్టీల్‌ప్లాంట్ ఏరా ్పటు చేయాలని వెయ్యిరోజులుగా దీక్షలు పోరాటాలు చేస్తూన్నారని ఆయన తెలిపారు. ఐనా ప్రభుత్వ తీరు మార్పు లేకపోవడంతో అఖిల విద్యార్థి సంఘాలు సంఘటితమైన ఈ నిరసన చేస్తున్నారని చెప్పారు. నాడు కేంద్రం మెడలు వంచుతామని నేడు కేసులు భయంతో మోదీ ముందు మోకరిల్లుతున్న జగన్‌మోహన్‌రెడ్డి శిలాఫలకాలకే పరిమితమైయారని చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్ విషయంలో సొంత జిల్లాలోని స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోలేని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి అధపాతాలనికి తొక్కేసారని అందుకే మా ఈ పోరాటం అనితెలిపారు. మాకు రాష్ట్ర ప్రజామద్దతు ఉంటుందని ఆశీస్తున్నామని చెప్పారు.

## క్రైస్తవ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తా

### -ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ

జగదాంబ, నవంబర్ 3, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా రెండోసారి నియమిం చబడిన డా.బొల్లవరపు జాన్‌వెస్లీ శుక్రవారం తాడేపల్లిలోలోని కార్యాలయంలో పదవీ భాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అమర్లపూడి శేఖర్, పిఎస్‌సిఎంఎఫ్‌సి డైరెక్టర్లు పి.జగదీష్, ఎ.జాన్‌వెస్లీ రెవరెండ్ జి.జ్యోతిఆనంద్, ఫాదర్ కరుణానిధి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా.జాన్‌వెస్లీ మాట్లాడుతూ తనను రెండోసారి చైర్మన్‌గా నియమించినందుకు గౌరవ సిఎం జగన్మోహనరెడ్డికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రెండు సంవత్సరాల్లో ఈ పదవికి మరింత వన్నెతెచ్చే విధంగా క్రైస్తవులందరికి మేలు జరిగేవిధంగా విధులు నిర్వహిస్తానన్నారు. తన పదవి కాలంలో సిఎం జగన్మోహనరెడ్డి క్రైస్తవ సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్య క్రమాలను మరింతగా వివరిస్తానన్నారు.

## దుప్పులవాడ గుమ్మిరేవులలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ

### రైతన్నల కష్టాలు తీర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే -పంటలు పాడై నష్టపోతున్న రైతులకు ప్రభుత్వమే ఆదుకోవాలి -కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేయాలి : అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతల సుబ్బారావు



గూడెంకొత్తవీధి నవంబర్ 3 ప్రభాతవార్త

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ముందంజలో ఉండేదని రైతులకు పెద్దపీట వేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలకంగా వ్యవహరించిందని అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతల సుబ్బారావు అన్నారు. గురువారం దుప్పులవాడ గుమ్మిరేవుల పంచాయితీలలో జీకేవీధి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కిల్లో చిరంజీవి అధ్యక్షతన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, జిల్లా జనరల్ సెక్రటరీ కంకిపాటి వీరన్న పడాల్, అరకు పార్లమెంట్ సీనియర్ నాయకులు సమిరెడ్డి బాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో రైతులను గుర్తించడంలో విఫలమయ్యాయని ఎండనక వాననక అహర్నిశలు శ్రమించి పంటలు పండించే రైతులపై కనీస కనికారం చూపకపోవడం బాధాకరమైన అంశమని అన్నారు. దేశానికే రైతు వెన్నెముకని రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని రైతుల కష్ట నష్టాలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. 1971 సంవత్సరంలో లిగరీబ్ బచావో దేశ్ బచావోలిఅంటూ ఇందిరాగాంధీ ప్రసంగించిన మాటలను నేటి రాజకీయ నాయకులు మరిచారని రైతులకు బ్యాంకు రుణాలు ఇందిరమ్మ ఇల్లులు ఉచిత కరెంటు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలకు ఆ ఊసే పట్టడం లేదని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని మోపడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు, ఇంటి గృహినికి 2500, వంట గ్యాస్ 500, రైతు భరోసా 15000, వృధాప్య పింఛన్ 4000, స్త్రీలకు బస్ టికెట్ ఫ్రీ, రుణమాఫీ రెండు లక్షలు, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి హామీలను తక్షణమే అమలు చేస్తామని తెలిపారు. అనంతరం రైతులు పండించిన పంటలను పరిశీలించారు. సాగు నీరు లేక పంట పొలాలు నష్టపోయిన రైతులతో ముచ్చటించి వారి బాధను పాలుపంచుకున్నారు. తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి రైతుల కష్టనష్టాలపై దృష్టి సారించి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేకుంటే రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విశేష జనవాహిని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సభకు తరలిరావడంతో కాంగ్రెస్ పార్టీకి జనాధారణ తగ్గలేదని కాంగ్రెస్ పార్టీ మరింత బలంతో పుంజుకుంటుందని ఉత్సాహంతో ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. చింతపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లకే వెంకటరమణ, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొర్ర సూరిబాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వంతల గోపీనాథ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగిన కృష్ణ పడాల్, అరకు పార్లమెంటరీ సోషల్ మీడియా అధ్యక్షులు రీమల రాజేష్, చంద్రరావు,శెట్టి ప్రసాద్, పాడేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్ర మోహన్, యుడబ్ల్యూఈసి జిల్లా అధ్యక్షులు పాంగి శ్రీనుబాబు, వంతల గోవర్ధన్, కొర్ర మోహన్,కారే శ్రీనుబాబు,పోతురాజు మల్లు దొర, అల్లంకి రాజు, పూజారి బాబురావు, కిల్లో సొన్ను, కొర్ర రాంబాబు, సుందరయ్య, గుంట సన్యాసిరావు, గొరిలోవ రాజు, అప్పారావు, రాంబాబు చిన్నారావు ఘూన్సీ సూర్యనారాయణ చిన్నారావు ముఖ్య నాయకులుకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వైఎస్సార్ బీమా సొమ్ము అందజేత

### పేదవారి కష్టాలను ఆదుకోవడంలో ప్రభుత్వం ముందంజ : సర్పంచ్ కుందేరి రామకృష్ణ

గూడెంకొత్తవీధి, నవంబర్ 3, ప్రభాతవార్త



మండలంలో దామనాపల్లి డిపో సేల్స్‌మెన్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి భరోసాగా వైఎస్సార్ భీమ్ పథకం ద్వారా దహన సంస్కారాలు నిమిత్తం పదివేల రూపాయలు సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదవాడి కష్టనష్టాలలో ఆదుకోవడంలో వైఎస్సార్ పార్టీ ముందంజలో ఉందని ఆయనన్నారు. అనారోగ్యాలతో మృతి చెందిన కుటుంబాలకు భరోసాగా వారికి బాసటగా ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ బీమా పథకం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రీత్యా ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన నిర్ణయాలు తీసుకొని పేదవాడి చెంతకి ఆరోగ్యం అనే నినాదంతో జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీర్ఘకాలంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవచూపి పరిష్కరించడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే సాధ్యమని ఆయన అన్నారు. మృతునికి నివాళులు అర్పించి కుటుంబానికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ కళ్యాణకృష్ణ, వెల్ఫర్ పాత్రుడు, వాలంటీర్ పాల్గొన్నారు.

## గుమ్మిరేవులలో వరి రాజ్మా పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

### సాగునీటి సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం : వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు

గూడెంకొత్తవీధి, నవంబర్ 3, ప్రభాతవార్త



మండలంలో పంట పొలాలలో సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు అన్నారు. శుక్రవారం దారకొండ గుమ్మిరేవుల పంచాయితీలో పంట పొలాలను ఆయన సందర్శించారు. సీజన్లో వర్షాలు పడకపోవడంతో సాగునీరు లేక ఎండిపోయిన పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. నీటి ఎద్దడి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని రైతులకు అన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకునేలాగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపడతామని ఆయన అన్నారు. వీఏఏలు కృష్ణ పదాల్, శ్రీదేవి, వీఆర్వో జీవరత్నం, ఎంపీఈవో గణేష్, రైతులు పాల్గొన్నారు.

## హాజరు కాని సిబ్బందిపై చర్యలు :ఎంపీడీవో

గొలుగొండ, నవంబర్ 3, ప్రభాతవార్త



లింగంపేట గ్రామ సచివాలయంలో ఎంపీడీవో ఎస్ దేవిరాజు శుక్రవారం విచారణ నిర్వహించారు. గురువారం సాయంత్రం సచివాలయానికి తాళం వేయకుండా వదిలివేయడంపై సిబ్బంది నిర్లక్ష్యం అంటూ వాట్సాప్‌లో వచ్చిన వీడియోలపై విచారణ చేపట్టారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఇంత నిర్లక్ష్యం వహించడం తగదని హెచ్చరించారు. ప్రస్తుతం ఎంతమంది సిబ్బంది హాజరవుతున్నారు. హాజరు కాని సిబ్బందిపై హాజరు రిజిస్టర్‌లో పరిశీలించి తగుచర్యలకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారి కానుకుని ఉన్న గ్రామ సచివాలయంపై సిబ్బంది ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పండా యతీలో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి తగిన సిబ్బందిని నియమించిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే సిబ్బంది అంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ప్రధాన రహదారిలోనే ఈ విధంగా ఉంటే మిగిలిన సచివాలయ పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని స్థానికులు పలువురు ఆగ్రహిస్తున్నారు. మండలంలో ఉన్న 20 సచివాలయాల్లో కొన్ని సచివాలయాల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికే పని ఫిర్యాదులు అందినప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంతో నిర్లక్ష్యం పెరిగిందని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. గ్రామ సచివాలయంలో విలువైన సమాచారంతోపాటు, ప్రజల వివరాలు వారి కుటుంబ సమాచారం, ప్రభుత్వ సంపద కలిగి ఉంటాయని ఇలా సిబ్బంది నిర్లక్ష్యం వహించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సచివాలయాల్లో సమయపాలన లేకపోవడం ఈ నిర్లక్ష్యానికి కారణంగా కనబడుతున్నాయి అంటున్నారు.

## టీటీడీ నిధులతో ఆలయ నిర్మాణానికి భూమి పూజ

గొలుగొండ, నవంబర్ 3, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో శ్రీరాంపురం గ్రామంలో రామాలయం నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. దేవాదాయ శాఖ డిఈ సైదు ఆలయ నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు. మండలంలో నూతనంగా 40 కొత్త దేవాలయాలు నిర్మాణానికి అనుమతులు వచ్చాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఇందు కృషి చేశారని మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ తెలిపారు. హిందుత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి గ్రామంలో ఆలయం ఉండాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పాటుపడుతున్నారని ఆయన అన్నారు. శ్రీరాంపురంలో ఆలయ నిర్మాణానికి 10 లక్షల మంది సర్పంచ్ కసిపెల్లి అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ డైరెక్టర్ బలిరెడ్డి సూరిబాబును రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటలక్ష్మి చేతుల మీదుగా ఘనంగా సత్కరించిన దృశ్యం. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ తోపాటు గోసల కాసులమ్మ, ఏనుగుపల్లి రత్నం, వీసం నానాజీ, నేతల జయ రత్నకుమారి, కొప్పిశెట్టి వెంకటేష్, కోసూరి శీను, మేడేటి శంకర్, మీగడ సత్యనారాయణమూర్తి, కొల్నాటి తాతాజీలు ఉన్నారు. (నక్కపల్లి ప్రభాతవార్త)

## విద్యార్థులు క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలి

### జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.వెంకటలక్ష్మి -అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలు : వై.సి.పి.నాయకులు వీసం రామకృష్ణ -బి.ఎస్.హాకీ క్లబ్ సభ్యులను అభినందించిన స్కూల్ గేమ్స్.ఫెడరేషన్ సభ్యులు





నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 67వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు శుక్రవారం స్థానిక హెట్రో క్రీడాప్రాంగణంలో హైస్కూలు ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా విద్యా శాఖాధికారి ఎమ్.వెంకటలక్ష్మమ్మ, అసిస్టెంట్ డైరక్టర్ రవిబాబు, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, టి.డి.పి.సీనియర్ నాయకులు కొప్పిశెట్టివెంకటేష్ తదితరులు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి హాకీ క్రీడలను అట్టహాసంగా ప్రారంభించారు. క్రీడాజ్యోతిని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ మీసం రామకృష్ణ చేతుల మీదుగా వెలిగించి అనంతరం శాంతి పావురాలను ఎగురవేశారు. హాకీ క్రీడకు సంబంధించిన ప్రతిజ్ఞను క్రీడాకారులచే హెచ్.ఎం.కోడి శ్రీనివాసరావు చేయించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈపోటీలలో నక్కపల్లి, రాయవరం,పాయకరావుపేట మండలాల ప్రధానోపాధ్యాయులు, మండలవిద్యాశాఖాధికారి, వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.వెంకటలక్ష్మమ్మ, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణలు మాట్లాడుతూ నక్కపల్లి గ్రామంలో రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలను నిర్వహించడం ఒక అదృష్టమని అన్నారు. ధ్యాన్ చంద్ ఆశయాలను అలవరచుకోవాలని చదువుతో పాటు క్రీడలలో రాణిస్తే ఉజ్జ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. వీసం రామకృష్ణ. మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం హాకీ క్రీడను ప్రోత్సహిస్తున్న బలిరెడ్డి సూరిబాబు, కొల్నాటి తాతాజీలను వారు ఘనంగా సత్కరించారు. బాలురు విభాగంలో హెట్రో క్రీడాప్రాంగణంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో శుక్రవారం కడప-శ్రీకాకుళం అనంతరం విశాఖపట్నం-కర్నూలు హాకీ జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఇదిలావుండగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు క్రీడా మైదానంలో బాలికల విభాగంలో గుంటూరు-విజయనగరం అనంతరం వెస్ట్ గోదావరి-చిత్తూరు కర్నూలు-తూర్పు గోదావరి జిల్లాలు హోరాహోరీగా తలపడుతున్నాయి. నక్కపల్లి సబ్ రిజిస్టర్ జిలాని గౌసి బేగం, ఎంఈఓ నరేష్, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసంరాజు, పట్నానికి చెందిన పలు రాజకీయ పార్టీ నాయకులు కోసూరి శ్రీనివాసరావు, మేడేటి శంకర్, ఎల్లేటి సత్యనారాయణ, తుమ్మ కల్పన, మీగడ సత్యనారాయణమూర్తి, నెల్లిపూడి సర్పంచ్ సురేష్ వర్మ, మాజీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎ.శేఖర్, కె.ఎం.నాయుడు, ఉమ్మడి జిల్లాల గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నీటి కోసం రైతాంగం పాట్లు


ఎస్.రాయవరం, నవంబర్ 3, ప్రభాతవార్త



తీవ్ర వర్షాభావంతో వరిపంటకు నీటికోసం రైతాంగం పిట్లు పడుతున్నారు. శుక్రవారం ఉదయం మండలం లోని పల్లపు గ్రామాలైన వాకపాడు, కర్రివానిపాలెం, వెంకటాపురం తదితర గ్రామాలనుండి రైతులు ధర్మవరం వద్ద నున్న ఏటి ఆనకట్ట వద్దకు వచ్చారు. ఏటి నుండి వస్తున్న చిన్నపాటి ఊట నీటిని తమ ప్రాంతాలకు వచ్చే కాలువకు మళ్ళించేందుకు ఏటికి అడ్డుగా ఇసుక బస్తాలతో తాత్కాలికంగా గట్టు నిర్మించారు. ఏటి మధ్యలో కాలువలు తీసి నీటిని మళ్ళించారు. సుమారు ఎనిమిది గ్రామాలలో పదిహేనువేల ఎకరాలకు నీరు అందక రైతాంగం తీవ్ర ఇక్కట్లు పడుతున్నట్లు వాకపాడు గ్రామనాయకుడు పిట్లనాయుడు తెలిపారు. ఆయన నేతృత్వంలో సుమారు ఇరవై మంది రైతులు పారలతో వచ్చి ఏటి వద్ద కష్టపడుతున్న తీరు కరువు తీవ్రతకు అద్దం పడుతుంది. నీటికోసం వచ్చిన వారిలో వెంకటాపురం గ్రామ నాయకుడు పినపాత్రుని సూర్యనారాయణ, గంపా వెంకటసూరి, గంపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో వృత్తి మార్గదర్శకత్వం, వ్యక్తిత్వ వికాసంపై ఒకరోజు సెషన్

మాధవధార, నవంబర్ 3, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్‌పై ఒక రోజు స్పెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణ ప్రసాద్,కార్పోరేట్ ట్రైనర్, దుబాయ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్వ్యూ నైపుణ్యాలు, విద్యార్థులకు భవిష్యత్ అవకాశాల గురించి, అలాగే విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు విద్యావకాశాలను గురించి వివరించారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

మాధవధార, నవంబర్ 3, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఇన్చార్జి చిక్కాల విజయబాబు సూచన ప్రకారం 51వ వార్డులో సనపల కీర్తి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి బాబు పెట్టిన పథకాల గురించి వివరించామని బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను కూడా పంచామని తెలిపారు. క్లస్టర్ ఇంచార్జి జయరాజు యూనిట్ ఇన్చార్జీలు పేడాడ మధుసూదన్ రావు సనపల కీర్తి గురుబల్లి షణ్ముఖరావు బొడ్డేపల్లి లలిత వార్డు మహిళా అధ్యక్షురాలు ధవళకుమారి నియోజన వర్గ మహిళా సెక్రటరీ పేడాడ లలిత కుమారి బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మూల అప్పారావు బూత్ ఇన్చార్జీలు కె. సతీషు ఎస్.మురళి కె.శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూడో పోటీలో మౌనికకు కాంస్య పతకం

మాడుగుల, నవంబర్ 3, ప్రభాతవార్త



స్థానిక ఉషోదయ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న విద్యార్థిని సిహెచ్ మౌనికకి అక్టోబర్ 28 నుండి 30వ తేదీ వరకు అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి జూడో పోటీలో తృతీయ స్థానం పొంది కాంస్య పతకం గెలుచుకుంది. ఈ విజయం సాధించిన విద్యార్థిని కళాశాల చైర్మన్ జె.రామనజీ, డీన్ వెంకట వాసు, ప్రిన్సిపాల్ వివిఎస్ అప్పారావు, రఘు, పీడీ హేమసుందర్ అధ్యాపక బృందం అభినందించారు.

## విద్య సాఫల్య గణనను పరిశీలించిన అధికారులు

చోడవరం నవంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థ బలాలు, బలహీనతలు అంచనా లోపాలు గుర్తించడం, ఉపాధ్యాయుల వృత్తి పరమైన ఎదుగుదలకు తోడ్పాటు నందించడం అభ్యాసనా లక్ష్యాలను చేరుకోవడం కోసం ఎంపిక చేసిన పాఠశాలల్లో నిర్వహిస్తున్న విద్యా సాఫల్య గణన (స్టేట్ ఎడ్యుకేషన్ ఎచీవ్ మెంట్ సర్వే, నేషనల్ ఎచీవ్ మెంట్ సర్వే) నిర్వహణా పరిశీలనలో భాగంగా శుక్రవారం చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 3,6,9 తరగతులను చోడవరం మండలం విద్యాశాఖాధికారులు జయలక్ష్మి, సింహాచలం సి.ఆర్.పి. కె.వి.ఎం.నాయుడు పరిశీలించి పలు సూచనలు చేశారు.

## మట్టిలో మాణిక్యం అబిషా కళ

### జిల్లాస్థాయి అండర్-17 స్కేట్ బోర్డింగ్ విభాగంలో గోల్డ్ మెడల్

పీఎం పాలెం, నవంబర్ 3, ప్రభాతవార్త



మధురవాడ స్వతంత్రనగర్‌కు చెందిన ఎస్.ఎఫ్.ఎస్.స్కూల్ విద్యార్థిని బి.అబిషా కళ జిల్లాస్థాయి అండర్-17 కేటగిరీ స్కేట్ బోర్డింగ్ విభాగంలో అత్యంత ప్రతిభని కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. విశాఖపట్నం డిస్ట్రిక్ రోలర్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లాస్థాయిలో సుమారు 60 మంది క్రీడాకారులపై తన ప్రతిభను కనబరిచి అబిషాకళ ఈ ఘనత సాధించి జాయింట్ కమిషనర్ వి.ఎం.ఆర్.డి.ఎ. వి.రవీంద్ర చేతుల మీదుగా ఈ అవార్డును అందుకుంది. గతంలోను ప్రతిభ కనబరిచి స్కేట్ బోర్డింగ్‌లో మెడల్స్ గెలుపొందారు. సుమారు 2సంవత్సరాల కష్టం కృషికి ఫలితం దక్కిందని ఈ విజయంపై తల్లిదండ్రులు బి.ఏం.వి. ప్రసాద్ బాబు, శిల్పా దంపతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభ చూపాలని గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శీనుబాబు

చోడవరం, నవంబరు 3, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు మూడు సెంట్లు చొప్పునఇళ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. శుక్రవారం చోడవరంలో జరిగిన ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం వల్ల అనేక కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అయితే అక్రిడేషన్ లేకుండా ఉన్న మిగిలిన వారికి కూడా ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు. అలాగే జర్నలిస్ట్‌ల ఇతర సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ నెల 5న ఫెడరేషన్ 17వ ఆవిర్భావ దినోత్సవం, 10న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అంశం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీనుబాబు చెప్పారు. సమావేశంలో అర్బన్ అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తమ యూనియన్ మరింత బలోపేతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంఖ్యాపరంగా అత్యధిక జర్నలిస్టులను కలిగి ఉన్నది తమ అసోసియేషన్ అని పేర్కొన్నారు. చోడవరం మాజీ శాసనసభ్యులు కెఎస్ఎన్ రాజు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామ మూర్తి జనసేన చోడవరం ఇన్చార్జ్ పివిఎస్ఎన్ రాజు, రమణాజి, తెలుగుదేశం పార్టీ నేతలు గూడూరు మల్లు నాయుడు ఆడారి కిషోర్ కుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, సీఐ శ్రీనివాసరావు చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంద్రేగుల డేవిడ్ కార్యదర్శి గొర్ల కృష్ణవేణిలు మాట్లాడి జర్నలిస్ట్‌లకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వర్ రావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇ.ఈశ్వర్‌రావు, కార్యదర్శి నాయుడు, రమేష్, బాషా పాల్గొన్నారు. చోడవరం ఫెడరేషన్ ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా వంటాకు జగదీష్‌బాబు, ఉపాధ్యక్షులుగా ద్వారపు రెడ్డి శ్రీనివాస్‌రావు, కార్యదర్శిగా జూరెడ్డి కళ్యాణ్, కోశాధికారిగా వరదా శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులను ప్రకటించారు.

## కల్వర్టు పనుల పరిశీలన

గాజువాక నవంబర్ 3,ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డులోని పలు కోలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు జోనల్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇక్కడి భవానీ నగర్‌లో ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న శిథిల కల్వర్టు స్థానంలో కొత్తగా మళ్లీ నిర్మాణం చేపట్టారు. ఆ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా కాలనీల్లో ప్రజావసరాలను పరిగణనలోకి తీసుకుని పనులకు అంచనాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.

## రాజ్‌మాతా భారత్ గౌరవ్ పరిష్కారంకి ఎంపికైన కేఎన్ఆర్



గాజువాక నవంబర్ 3,ప్రభాతవార్త

న్యూఢిల్లీ అశోకా రోడ్డు వై డబ్ల్యూ సిఎ కాన్సెటెంట్యుల్ హాల్‌లో నవంబరు ఐదవ తేదీన జరగనున్న జాతీయ స్థాయి రాజ్ మాతా భారత్ గౌరవ్ పురస్కార్ ప్రధానోత్సవానికి తాను ఎంపికైనట్లు గాజువాక కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావుకి న్యూఢిల్లీ శ్రీ రాజమాతా విజయరాజీ సింధియా ఫౌండేషన్ నుంచి ఆహ్వానం అందిందని నరసింగరావు తెలిపారు. తన సామాజిక సేవలను గుర్తించి తనకు ఈ అవార్డుకి ఎంపిక చేసిన సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష సేవలందించిన పలువురుకి అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

## నేషనల్ షెడ్యూల్ ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాలు సక్రమంగా తిరిగి చెల్లించండి



### ట్రైకార్ డీజీఎం కెఎస్ ప్రభాకర్ రావు

పాడేరు, నవంబర్ 3, ప్రభాతవార్త

టైగర్ సంస్థ నుండి వివిధ రకాల యూనిట్లు నెలకొల్పడానికి తీసుకున్న రుణాలను లబ్ధిదారుల సకాలంలో తిరిగి చెల్లించాలని ట్రైకార్ డిజిఎం కేఎస్ ప్రభాకర్‌రావు అన్నారు. శుక్రవారం పాడేరు, పెదబయలు మండలాల్లో పర్యటించి ట్రైకార్ ఆధ్వర్యంలో మంజూరు చేసిన యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ యూనిట్ ఇవ్వడం ద్వారా మీకు ఏ విధంగా లబ్ధి చేకూరింది మీ జీవన ప్రమాణాలు ఏమైనా మార్పులు వచ్చినాయ అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే లబ్ధిదారులు క్రమం తప్పకుండా వాయిదాలు సక్రమంగా చెల్లించాలని వాహనాలను సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. స్వయం ఉపాధి పథకాలను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. లబ్ధిదారులు ఇప్పటివరకు ఎంత కట్టారు ఎంత కట్టాలని ఆరా తీశారు. లబ్ధిదారులు ఏమైనా ఇబ్బందులు అడిగారు. దానికి లబ్ధిదారులు అప్పు తిరిగి కట్టడానికి ఇచ్చిన 60 నెలలు వాయిదాలు పూర్తి అయినందున మాకు కొంత సమయం ఇవ్వాలని కోరారు. కోవిడ్ కారణంగా 2సం.లు వ్యాపారం జరగలేదని అందుచేత వాయిదాలను పెంచాలని లబ్ధిదారులు కోరడం జరిగింది. దీనికి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం పెదబయలు గ్రామంలో ఉన్నా భారత గ్యాస్ ఏజెన్సీని సందర్శించారు. కాఫీ ఏ.డి అశోక్, షెడ్యూల్ ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్)ఐ.టి.డి.ఎ., సిబ్బంది.ఎన్.సీతారామయ్య,వంతల లక్ష్మయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అనంతగిరి స్పందనకు విశేష స్పందన

### రికార్డ్ స్థాయిలో452 విజ్ఞప్తులు -ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మండల స్థాయి స్పందన : సంయుక్త కలెక్టర్ శివ శ్రీనివాసు

పాడేరు/అనంతగిరి, నవంబర్ 3,ప్రభాతవార్త




శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపంలో తగు పరిష్కారం కోసం జెసి, పిఓలకు సమర్పించారు. రికార్డు స్థాయిలో 452 విన్నపాలు సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్ తో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్దఎత్తున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. అందులో అధిక శాతం డిఆర్డిఎ, పంచాయతి రాజ్, గృహ నిర్మాణ, ఆర్.డబ్ల్యుఎస్ శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ శివ శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించటానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం వచ్చినందున సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు విజ్ఞాపనలు సమర్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిశ్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని జెసి ఆదేశించారు. అదేవిధంగా జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి తగు పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన ఫిర్యాదులు వెంట వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదు దారులను పదేపదే తిప్పించుకోవద్దని హితబోధ చేశారు. ఫిర్యాదులను నాణ్యవంతంగా పరిష్కరించాలని సూచించారు. జేసి జే. శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, ఎంపిడిఓ శ్రీహర్షిత్, తహసీల్దార్ రాంబాయి, ఎంపిపి శెట్టి నీలవేణి, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడక పంట నష్టపోయిన రైతులు

### ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

మాడుగుల, నవంబర్ 3, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం, కే కోటపాడు మండలం, కింతాడ పంచాయితీ, గంగాభవానిపాలెంలో మాడు గుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి పివి జి.కుమార్ వరి పంట పరిశీలించారు. సకాలంలో వర్షాలు లేక ఎండిపోయిన వరి పంట ఎండిపోయిందని రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. కాబట్టి ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాలు లేక కష్టాలు పడుతుంటే ఈ వైసీపీ ప్రభుత్వం సామాజిక సాధికార బస్ యాత్రలు చేస్తుందన్నారు. రైతులు కష్టాలు తీర్చలేనిప్పుడు ఈ సామాజిక బసుయాత్రలు ఎందుకు అని ప్రశ్నించారు. వెంటనే పంటపోయి నష్టపోయిన రైతుల అందరికీ ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు కసిరెడ్డి అప్పల నాయుడు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంఛార్జి జురెడ్డి రాము, క్లస్టర్ ఇంఛార్జి కన్నురు సూర్యనారాయణ, ఎక్స్ సర్పంచ్ రొంగలి అప్పల నాయుడు, రాష్ట్ర పార్టీ ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పైలా నారాయణ మూర్తి, చిన బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాంపురం ఫీడర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, నవంబర్ 3, ప్రభాతవార్త

శనివారం 4న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు, 11కెవి రాంపురం ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిందని ప్రసాద్ నగర్ శ్రమశక్తి నగర్, 3.4 లాస్ట్ బస్సు స్టాప్ బంగారమ్మ కాలనీ సత్య నగర్ పెట్రోల్ బంక్ ఏరియా చినముసిడివాడ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## దిశా యాప్ రిజిస్ట్రేషన్‌పై స్పెషల్ డ్రైవ్

పార్వతీపురం, నవంబర్ 3 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ స్ఫూర్తితో రాష్ట్ర డైరెక్టర జనరల్ ఆఫ్ పోలీసు వారి దిశా నిర్దేశం ప్రకారం మహిళల భద్రతా, రక్షణ ప్రామాణికంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోతున్న దిశా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లాలో దిశాయాప్ డౌన్‌లోడ్, రిజిస్ట్రేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులతో కలిసి దిశాయాప్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, వారి స్టేషన్ పరిధిలో గల గ్రామాలు, వార్డు, ముఖ్య కూడళ్ళు, విద్యా సంస్థలు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలు ఎగ్జిబిషన్స్, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్ హాస్పటల్స్ పార్కు, సినిమాహాల్ సందర్శించి ప్రజలు, మహిళలు, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మహిళలపై లైంగిక వేదింపులు, అఘాయిత్యాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక దిశాయాప్ తీసుకొచ్చిందని, ఈ దిశా ఎస్ఓఎస్ యాప్ ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్లలో ఉండాలని ఆపద సమయాలలో ఉపయోగించి పోలీస్ సహకారం పొందాలని, దిశా ఎస్ఓఎస్ యాప్ ప్రాధాన్యతను వివరించి ఆపద సమయంలో యాప్ వినియోగించి ఏవిధంగా రక్షణ పొందవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో దిశా డిఎస్పీ ఎస్.ఆర్ హర్షిత, పాలకొండ డిఎస్పీ జి.వి.కృష్ణారావు, ఎస్.సి, ఎస్.టి డిఎస్పీ జి.మురళీధర్, జిల్లాలోని వివిధ పోలీస్టేషన్‌ల సిఐలు, ఎస్.ఐలు సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్ళు శతశాతం ఉండాలి : ఆర్.డి

సాలూరు, నవంబర్ 3 ప్రభాతవార్త



సాలూరు పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం రీజనల్ డైరెక్టర్ జె.నాగరాజు కమీషనర్, సచివాలయ ఆడ్మిన్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా సచివాలయం ఆడ్మిన్‌లు పట్టణంలో ఉన్న ఇంటి పన్నులు, కొళాయి పన్నుల అలాగే ఖాళీ స్థలం పన్నులు వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంతేకాకుండా ఆస్తి పన్నులు శతశాతం వసూళ్ళు అయ్యేటట్లు కమీషనర్‌కు సచివాలయ ఆడ్మిన్‌లకు ఆదేశాలిచ్చారు. సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందుతున్న సేవలు ఇంకా ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేయాలని సెక్రటరీలకు సూచించారు. అనంతరం పట్టణ డంపింగ్ యార్డ్‌ను కమీషనర్ జయరాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పకీర్‌రాజుతో కలిసి వెళ్ళి ఆర్.డి నాగరాజు పరిశీలించారు.

## అభిప్రాయాలు తరువాతే టిక్కెట్ కేటాయిస్తారట

శృంగవరపుకోట, నవంబర్ 3 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణల ఇద్దరూ ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఆశిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యే టిక్కెట్ నాకే వస్తుందని కోళ్ళ, గొంపకృష్ణల ఇద్దరూ గట్టి నమ్మకంతోనే ఉన్నారు. అలాగే నియోజకవర్గంలో నువ్వానేనా అన్నట్లుగా పార్టీ కార్యక్రమాలు కూడా పోటీ పోటీగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్.కోట నియోజకవర్గ ఎవరికి ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించే ముందు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరిస్తామని తరువాత ఆ విషయాన్ని అదిష్టానం దృష్టికి తీసుకెళతామని ఆ తరువాత ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఖరారు చేస్తామని ఇటీవల ఎస్.కోటలో ఎస్.కోటలో జరిగిన టీడీపీ జనసేన పార్టీల ఆత్మీయ సభలో నియోజకవర్గ పరిశీలకులు చౌదరి నారాయణమూర్తి ప్రకటించారు. ఈ ప్రకటన ప్రస్తుతం పార్టీలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మరి పరిశీలకులు ప్రకటన చూస్తుంటే ఎమ్మెల్యే టిక్కెట్ దక్కాలంటే ఇటు కోళ్ళ అటు గొంప ఇద్దరూ ముందు పార్టీలో తమ బలబలాలను నిరూపించుకోవాలని అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ఇద్దరూ ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ఇటు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ బాబుల నుంచి అటు రాష్ట్ర టీడీపీ పార్టీ అధ్యక్షుడు అచ్చెంనాయుడు మిగిలిన పార్టీ ముఖ్య నేతలు బుద్దా వెంకన్న, అశోక్‌గజపతిరాజు, అయ్యన్నపాత్రుడు తదితర నేతలను గట్టిగానే ప్రసన్నం చేసుకున్నారు. ఇక ఆఖరుకు ఎమ్మెల్యే టిక్కెట్ దక్కాలంటే నియోజకవర్గంలోని టీడీపీ పార్టీ శ్రేణులను కోళ్ళ గొంప ఇద్దరూ ప్రసన్నం చేసుకోక తప్పదన్నట్లు తెలుస్తోంది. మరి నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఇద్దరులో ఎవరికి అవకాశం ఇస్తారో వేచి చూడాల్సిందే. కొసమరు గత నెలలో కొత్తవలసలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి ఆధ్వర్యంలో ఒక సమావేశంలో నియోజకవర్గ టీడీపీ పార్టీ పరిశీలకులు చౌదరి నారాయణమూర్తి పాల్గొని రానున్న ఎన్నికల్లో కోళ్ళ లలితకుమారిని గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించినట్లు సమాచారం. మరి అక్కడ ఇక్కడ నియోజకవర్గ పరిశీలకులు చేసిన ప్రకటనలతో నియోజకవర్గ పార్టీల శ్రేణులతో అయోమయం నెలకొంది.

## నాలెడ్జ్ అసెస్మెంట్ ఎగ్జామ్‌లో శ్రీ చైతన్య విజయ దుందుబి

బొబ్బిలి, నవంబర్ 3 ప్రభాతవార్త



ఆద్భుత విజయాలకు అలవాలంగా, ర్యాంకుల రిజర్వ్ బ్యాంకుగా వెలుగొందుతున్న స్థానిక బొబ్బిలి శ్రీ చైతన్య విద్యార్థులు, జాతీయస్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ అసెస్మెంట్ (క్యాట్) ఎగ్జామ్, వివిధ కేటగిరీల్లో అత్యున్నతమైన ర్యాంకులు సాధించి ఏ పోటీ పరీక్షల్లోనైనా తమకు ఎవరు సాటిరాలేరని మరోసారి రుజువు చేశారు. ఇటీవల కాలంలో నిర్వహించిన క్యాటర్ లెవెల్ -1 ఎగ్జామ్స్‌లో బొబ్బిలి శ్రీ చైతన్య పాఠశాల నుంచి, మ్యాట్‌కి 71 మంది, ప్యాట్‌కి 67మంది, చాట్‌కి 56 మంది, విద్యార్థులు ర్యాంకులు సాధించి, క్యాట్ లెవెల్ 2 ఎగ్జామ్‌కి ఎంపికయ్యారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ కోట మురళీధర్ ప్రసంగిస్తూ పాఠశాలలో సి బ్యాచ్ విభాగం నుంచి మొత్తంగా అధిక స్థాయిలో 196 మంది విద్యార్థులు క్యాట్ లెవెల్ 2 కి అర్హత పొందడం గర్వించదగ్గ విషయమని, ఈ ఫలితాల విశ్లేషణ శ్రీ చైతన్య సమర్థతను సమాజానికి రుజువు చేస్తుందని, విద్యార్థులు మరెన్నో విజయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఇంతటి ఘన విజయాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కోట మురళీధర్, వైస్ ప్రిన్సిపాల్ గోన చంద్రశేఖర్, డీన్ దుర్గా ప్రసాద్, సి విభాగం ఇన్‌చార్జి ప్రసాద్, అసిస్టెంట్ డీన్ పాదాల నాయుడు, ఒలింపియాడ్ ఎగ్జామ్స్ ఇన్‌చార్జి మేడిద చంద్రశేఖర్, వైజాగ్ జోన్ ఏజిఎం సురేష్, రీజనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్, జోనల్ కోఆర్డినేటర్ బాలరాజు, విద్యార్థులను అభినందించారు.

## పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయం : బావితరాల ఆరోగ్య ప్రదాయం

గరుగుబిల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



తోటపల్లి జట్టు కార్యాలయంలో ఈ రోజు పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయం అనే అంశంపై వర్క్‌షాప్ రైతు సాధికార సంస్థ సిలబస్ డెవలప్‌మెంటు సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన జరిగింది. ఇందులో కోస్తా ఆంధ్ర రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ జె.హేమసుందర్ పాల్గొన్నారు. భవిష్యత్‌లో సురక్షిత ఆహారం కావాలి, భావితరాల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే బాల్యంలోనే వారికి ప్రకృతి వ్యవసాయ విదానాలు నేర్పడం చాలా అవసరమని పోషకాహార లోపాన్ని నివారించేందుకు, బాలలు ఆరోగ్యవంతంగా పరుగులకు సురక్షిత ఆహారం అందించాలని, చదువులేని తల్లిదండ్రులకు విష రసాయాలతో వాటిల్లే ప్రమాదాలు తెలియాలంటే విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారి తల్లిదండ్రులకు విజా ్ఞనాన్ని అదించడం ఒక్కటే మార్గమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలు చేయదగ్గ సురక్షిత, పోషకాహార పంటల నమూనాలు, సేంద్రీయ ఎరువుల తయారీ విధానాన్ని సందర్శించి రైతులు, కార్యకర్తలు ఈ వనరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం షణ్ముఖరాజు, రైతు సాధికార సంస్థ బడి నుంచి పొలంబడి కన్సల్టెంట్ టి.శివాజి, జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, కోఆర్డినేటర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం

భోగాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని రెండవ గూడెపువలస గ్రామ సచివాలయం పరిధిలో గల దల్లిపేట, గాలిపేట, ముగడపేట గ్రామాలలో ఇంటింటా గడపగడపకు ప్రచారంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ మూడేళ్ళ కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు మన ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి వారిని అండగా తమకు జగన్ ప్రభుత్వం వచ్చాక చాలా మేలు జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అనాడు సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భోగాపురం మండల ఎంపిపి ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ, వైఎస్సార్ సిపి ప్రతినిధి పడాల శ్రీను, సుందర్ హరీష్, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## సీతారామాలయానికి మైక్‌సెట్ వితరణ


వేపాడ, నవంబర్ 3 ప్రభాతవార్త



మండలంలో చినగుడిపాల గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయానికి 31 వేల రూపాయలతో మైక్‌సెట సామాగ్రిని సచ్చిరెడ్డి దేముడునాయుడు కొనుగోలు చేసి శుక్రవారం స్థానిక సర్పంచ్ బోజంకి రామునాయుడు, గ్రామ పెద్దలకు అందజేశారు. స్వర్గీయ నచ్చిరెడ్డి పెదతాత, అప్పడమ్మ, దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారుడు యాంపిల్ ప్లేయర్, రెండు హారన్లు, ఒక చాటుకున్నారని ఈ సందర్భంగా సర్పంచ్ రామునాయుడు, గ్రామ పెద్దలు గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేచలపు నాయుడు బాబు, వేచలపు రామకృష్ణ, కోట అప్పలనాయుడు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ది నీచమైన పాలన : జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నీచమైన పాలన చేస్తున్నారని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబుపై రోజుకోక తప్పుడు కేసు పెడుతున్నారని ఆరోపించారు. ప్రతిపక్షనేతుల లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, కేసులు పెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరాచక పాలన అంతమొందించే సమయం దగ్గర పడిందన్నారు. రాజకీయ కక్షతో రగిలిపోతున్న సీఎం తీరు ఎలా ఉందో రాష్ట్ర ప్రజలకు అర్థమైందని, ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు స్కాంలో నేటికీ ఒక్క ఆదారం కూడా చూపించలేదన్నారు. మద్యంపై బీజెపి రాష్ట్ర అద్యక్షురాలు పురందేశ్వరి లేవనెత్తిన ప్రశ్నలు సమాధానం చెప్పి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వాటికి సమాధానం చెప్పకుండా ప్రజలను మబ్బ పెట్టడానికి గత ప్రభుత్వం హాయంలో జరిగిన మద్యం కంపెనీల అనుమతులపై కేసు నమోదు చేయడం సిగ్గు చేటన్నారు. పాడిగేదెల కొనుగోలు 2887 కోట్ల రూపాయల మేర కుంభకోణం జరిగిందని సాక్ష్యాధారాలతో జనసేన పీఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపణలు చేశారన్నారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ స్కాంపై శ్వేత పత్రం విడుదల చేయాలని సీబీఐ విచారణకి ఆదేశించాలని డిమాండ్ చేశారు.

## బలభద్ర రాజపురంలో రామ మందిర ప్రతిష్ట

దత్తిరాజేరు, నవంబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని బలభద్రరాజపురంలో మిత్తిరెడ్డి అప్పలనాయుడు కుమారుడు వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, సర్పంచ్ ధనలక్ష్మి సహకారంతో రామ మందిరాన్ని నిర్మించారు. పురోహితులు రేజేటి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమం మూడు రోజుల నుంచి భక్తులు పూజతో పాల్గొని అబిషేకాలు హోమం, కుంకుమ పూజ సీతారామ కల్యాణం ఘనంగా నిర్వహించారు. రామ మందిరం ప్రతిష్టా కార్యక్రమానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు పాల్గొని స్వామివారికి కొబ్బరికాయ కొట్టి స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఆయన వెంట ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్యామ్యాలు అందిన పని జరగలేదు!

### వెలుగు కార్యాలయంలో వెలుగు చూసిన వైనం

మెంటాడ, నవంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని జగన్నాథపురం గ్రామ పంచాయతీలో శ్రీ ఆంజనేయ గ్రూప్ ఎరగడ రత్నకుమారి బ్యాంకు లింకేజి డబ్బులు కోసం 320 రూపాయలు తీసుకున్నట్లు ఆమె తెఇపారు. ఆమె అందించిన వివరాల ప్రకారం గత ఆరు ఏడు నెలల నుంచి శ్రీనిధి డబ్బులు కావాలని ఏపీఎం, సీసీని కలవడం జరిగింది. అయితే అదిగో ఇదిగో అంటూ కాకమ్మ కబుర్లు చెబుతూ సుమారు నెల రోజులైనా బ్యాంకు లింక్ ఏది అని చెప్పి మెంటాడ యూనియన్ బ్యాంకు తీసుకెళ్ళారు. గ్రూపు సభ్యులందరికీ యాభై వేల రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది. అయితే ఆమెకు మాత్రం రేపు ఇస్తాం ఎల్లుండి ఇస్తామని 25 రోజులు కాలయాపన చేశారు. శుక్రవారం మూడో తేదీన విలేజ్ బుక్ పేపర్ వచ్చి ఏపీఎం నిన్ను ఆఫీసుకు రమ్మంటున్నారని మలేరియా జ్వరంతో బాధపడుతున్నట్లు లబ్దిదారులు తెలిపారు. ఇదిలా ఉండగా కొత్త ఎపిఎం పాత ఎపిఎం దృష్టికి తీసుకురావడం జరిగింది. నిమ్మకు నీరెత్తినట్లు తెలిసి తెలియనట్లు వ్యవమరించడం అలాగే మండలంలో వెలుగులో చాలా అవినీతి జరిగినట్లు గ్రూపు సభ్యులకు తెలియకుండా వారిపై రుణాలు వాడుకున్నట్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇదంతా మమ్మల్ని ఏం చేసేవారు లేరులే అని నిదర్శనం ఈమె 320 రూపాయలు లంచం ఇచ్చినా ఇంతవరకు బ్యాంకు లింకేజి అందకపోగా మూడో తేదీన పొదుపు డబ్బులు బ్యాంకు డబ్బులు కట్టమని ఇంటికి గ్రూపు సభ్యుడు వచ్చారని ఆమె తెలిపారు. నాకు డబ్బులు అందలేదని వాపోతున్నారు. సంబందిత అధికారులు మెంటాడ మండల వెలుగు ఆఫీస్‌పై విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బాబుతో భవిష్యత్‌కు ష్యూరిటీ : పోలిట్ బ్యూరో సభ్యురాలు

మక్కువ, నవంబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని కొయ్యన్నపేట పంచాయతీలో బాబుతో షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం టీడీపీ పార్టీ నిర్వహించింది. సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని రపజలను కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్‌కు గ్యారంటీ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జి.వేణుగోపాలరావు, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, రౌతు రామారావు, మత్స గోదావరి, బొంగు వాసుదేవరావు, చింతల తవిటినాయుడు, మల్లేశ్వరరావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు : ఎమ్మెల్యే


దత్తిరాజేరు, నవంబర్ 3 ప్రభాతవార్త

వైద్యరంగలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మబండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ కాలం చెల్లిన టీకా వేయకపోవడం వల్ల ఏ ప్రమాదం జరగలేదని విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వైద్యం అందించిన డాక్టర్లులే గొడవలు పడవద్దని వైద్యులకు తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి వైద్యానికి ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తూ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న తరుణంలో ఇటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని వైద్యులని కోరారు. పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమా అనే శీర్షిక వార్తలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు ఆరోగ్య కేంద్రానికి విచారణకు వచ్చింది డిప్యూటీ జిల్లా అధికారి రవికుమార్ జిల్లా పార్మసిస్ట్ అధికారి తస్యనారాయణ సత్యవతి విచారణ చేశారు. వైద్య సిబ్బందిపై ఆరా తీసి జిల్లా అధికారుల దృష్టిలో పెట్టి తప్ప చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని విలేకర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్‌బాబు, ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

### సెంచూరియన్ వైస్ చాన్సలర్ ప్రశాంత్‌కుమార్

నెల్లిమర్ల, నవంబరు 3 ప్రభాతవార్త




బిబిఎ విద్యార్థులు నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏర్పాటుచేసిన మేనేజ్‌మెంటు ఈవెంట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తరగతి గదిలో నేర్చుకున్న విద్య మాత్రమే విద్యార్థులకు సరిపోదని, ఎప్పటికప్పుడు వ్యాపార అనుకూల వాతావరణం తెలుసుకోవడం తో పాటు వాటిపై విశ్లేషణ చేయాలని అన్నారు. తమలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మేనేజ్‌మెంటు విద్యకు డిమాండ్ ఎక్కువగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, బిబిఎ విభాగం అధిపతి ఎ.శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొపెసర్‌లు డాక్టర్ మోహన్‌బాబు, ఎం.సోమశేఖర్, అమిత్‌తో పాటు ఎంఆర్ కళాశాల ఆఫ్ మేనేజ్‌మెంటు , ఆదిత్య డిగ్రీ



## 380 ఎకరాల్లో వరి పంట ఎండిపోయింది ఏఓ స్వాతికుమారి

లక్కవరపుకోట, నవంబర్ 3 ప్రభాతవార్త



మండలంలో ఇప్పటివరకు గుర్తించిన వ్యవసాయ పొలాలను 380 ఎకరాల్లో వరి పంట ఎండిపోయిందని ఎల్.కోట మండల వ్యవసాయ అధికారి స్వాతికుమారి తెలిపారు. శుక్రవారం ఆమె లక్కవరపుకోట మండలంలోని రేగా, కళ్ళేపల్లి, లచ్చంపేట గ్రామంలో ఎండిపోయిన పొలాలు పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా అదికారిక లెక్కల ప్రకారం నుంచి పోయిన పొలాలు 380 ఎకరాలు ఉన్నట్లు నివేదిక పంపటం జరిగిందన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపుపై హర్షం

పాచిపెంట, నవంబర్ 3 ప్రభాతవార్త



జర్నలిస్టులకు మంచి రోజులు వచ్చాయి. మాట ఇస్తే తప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అద్యక్షతన మంత్రివర్గం జర్నలిస్టుల పట్ల సానుకూల దృక్పథంలో తీసుకున్న ఇళ్ల స్థలాల కేటాయింపు తీర్మానానికి పాచిపెంట ప్రెస్‌క్లబ్ కన్వీనర్ నల్లి గోవిందరావు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గతంలో పాత్రికేయులకు ఇచ్చిన హామీ మేరకు ఐదేళ్ల అనుభవం కలిగిన ప్రభుత్వం అక్రిడేషన్ ఆమోదం చేయడం హర్షణీయమని వ్యక్తం చేశారు. పై కార్యక్రమం ప్రెస్‌క్లబ్ సమన్వయకర్త దండి ఏడుకొండల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సభ్యులు ప్రభుత్వ చర్యను, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారిదిగా ఎలాంటి ప్రయోజనాలు ఆశించకుండా సేవలందిస్తున్న పాత్రికేయులకు ప్రత్యేక జీవో ద్వారా ఇళ్ల స్థలాలు కేటాయింపు చర్యలు తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి యజ్జపరుపు గౌరీశ్వరరావు, ఉపాధ్యక్షుడు సి.హెచ్ రమణ, కోశాధికారి పి.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పి.వెంకటరమణ, సభ్యుడు పాచిపెంట సంతోష్‌కుమార్, ఎస్.ఆర్.టి.సి ప్రసాద్ రాజు, లావేటి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## సరస్‌కు అపూర్వ స్పందన

విజయనగరం అర్బన్, నవంబర్ 3 ప్రభాతవార్త



అఖిలభారత డ్వాక్రా (సరస్)కు విజయనగరంలో అపూర్వ స్పందన లబిస్తోందని డిఆర్‌డిఎ, వైకెపి ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.కల్యాణ్ చక్రవర్తి అన్నారు. గత నెల 28న ఈ సరస్‌ను ప్రారంభించగా, ఇప్పటి వరకు సుమారు రూ.2.8 కోట్ల విలువైన విక్రయాలు జరిగాయని తెలిపారు. సరస్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు మన జిల్లాలో తొలిసారిగా ప్రభుత్వం ఈ సరస్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇక్కడ మొత్తం 194 స్టాల్స్ ఏర్పాటు అయ్యాయని, 15 రాష్ట్రాలకు చెందిన సుమారు 45 స్టాల్స్ బయట రాష్ట్రాల నుంచి రాగా, మిగిలిన స్టాల్స్‌లో అధికశాతం మన రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చాయని తెలిపారు. మన జిల్లాకు చెందిన స్టాల్స్‌ను కూడా ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సరస్ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వంతో పాటు, స్త్రీనిధి, మెప్మా, ఎస్‌బిఐ డిసిసిబి, కెనరాబ్యాంకు, యూనియన్ బ్యాంకు, ఆప్కాబ్ తదితర సంస్థలు సహకరిస్తున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో వెదురు ఉత్పత్తులు, వస్త్ర ఉత్పత్తులు, చీరలు, జ్యువెలరీ, హ్యాండ్‌లూమ్, హ్యాండిక్రాఫ్ట్స్, బెడ్‌షీట్స్ గృహలంకరణ వస్తువులు, హ్యాండ్‌లూమ్స్, కుర్తాలు, రెడీమేడ్ దుస్తులు ఆభరణ వస్తువులు, పచ్చళ్ళు మసాల దినుసులు, ఆయుర్వేద ఉత్పత్తులు, తినుబండరాలు, జ్యూట్ ఉత్పత్తులు, నాబర్డ్‌మెప్మా, అందుబాటుల ఉన్నాయ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ ఏపిడి సావిత్రి, డిపిఆర్ఒ డి.రమేష్ పాల్గొన్నారు.

## ఇజ్జురోతు శ్రీహరికి రసాయన శాస్త్రంలో డాక్టరేట్

నెల్లిమర్ల, నవంబరు 3 ప్రభాతవార్త




మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన ఇజ్జురోతు శ్రీహరి రసాయన శాస్త్రంలో చేసిన పరిశోధనకు పిహెచ్‌డి పటా ్ట (డాక్టరేట్) అందుకున్నారు. 'సింథసిస్ ఆఫ్ న్యూ హెటిరో సైక్లిక్ కాంపౌండ్స్ అండ్ దెయిర్ బయోలాజికల్ ఇవల్యూషన్'అంశంపై ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ మార్గదర్శకత ్వంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) లో ఈ పరిశోధన పూర్తి చేసి శ్రీహరి సమర్పించారు. ఉస్మానియా యూనివర్శిటీ 83వ స్నాతకోత్సవంలో రెండు రోజుల క్రితం శ్రీహరికి అమెరికాకు చెందిన ఎడాబ్ ఇన్‌క్ చైర్మన్ అండ్ సిఇఓ పద్మశ్రీ అవార్డు గ్రహీత శాంతాను నారాయణ్,ఉస్మానియా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డి.రవీందర్ చేతుల మీదుగా శ్రీహరికి ఈ డాక్టరేట్ అవార్డును అందజేశారు. శ్రీహరి గత 12 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ కామర్స్ అండ్ ఇండస్ట్రీ శాఖలో చెన్నై కార్యాలయంలో పేటెంట్ అండ్ డిజైన్స్ విభాగం అసిసె ్టంట్ కంట్రోలర్‌గా గ్రూప్ ఎ గజిటెడ్ స్థాయి అధికారిగా పనిచేస్తున్నారు.శ్రీహరి సోదరుడు సూరినాయుడు జిల్లా లోని మెరకముడిదాం ఎపిజివిబి బ్రాంచి మేనేజర్‌గా, మరో సోదరుడు యోగేశ్వరరావు అరబిందో ఫార్మలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు.కుమారుడు శ్రీహరికి డాక్టరేట్ రావడం పట్ల తల్లిదండ్రులు ఇజ్జురోతు సన్యాసినాయుడు, ఆదిలక్ష్మిలతో పాటు సతీమణి భవాని, కుమార్తెలు హేశ్రిత, రేష్మిత, గ్రామ పెద్దలు, మామయ్య లండ కామునాయుడు అభినందించారు.

## ఘనంగా టిడిపి ఇన్‌చార్జ్ బంగార్రాజు జన్మదినోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, నవంబరు 3 ప్రభాతవార్త



టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగారాజు జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం నెల్లిమర్లతో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. అన్ని ప్రాంతాల్లోనూ పార్టీ నాయకులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రదానంగా నియోజక వర్గ కేంద్రం నెల్లిమర్లలో నగర పంచాయితీ క్లస్టర ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి) ఆధ్వర ్యంలో కన్యకాపరమేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే జరజాపుపేటలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. పూసపాటిరేగ మండలం చౌడు వాడలో పార్టీ నాయకుడు పసుపులేటి గోపి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో అట్టాడ శ్రీధర్‌తో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, పార్టీ నాయకులు కాళ్ల రాజశేఖర్, కింతాడ కళావతి, కాళ్ల సత్యవతి, మజ్జి ఆదినారాయణ,పోలుబోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు

గజపతినగరం, నవంబరు 3 ప్రభాతవార్త



జిల్లాలో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కష్టించి పని చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నడికుదిటి ఈశ్వరరావు సూచించారు. గజపతినగరంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. పార్టీ నియోజక వర్గ నాయకుడు దేవర ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈశ్వరరావు మాట్లాడారు. కేం ద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో, ప్రతి కుటుంబానికి తెలిసేలా ప్రచారం చేయాలని అన్నారు. పార్టీని గ్రామగ్రామాన పటిష్టం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ రామరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో శక్తి కేంద్రాలు పోలింగ్ బూత్‌లను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో దేవర ఈశ్వరరావుతోపాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, పార్టీ నాయకులు కుసుమంచి సుబ్బారావు,ప్రధాన కార్యదర్శులు బొబ్బిలి శ్రీనివాసరావు,రాజేష్, కామేష్, అల్లూరి రామకృష్ణంరాజు తిదితరులు పాల్గొన్నారు

# వేలమందినిదాటి పరిశోధనలో పురస్కారం



స్టెమ్ రంగాల్లోకి వేలమంది మహిళలను నడిపి.. ప్రతిష్ఠాత్మక 'విమెన్ ఆఫ్ ఇంపాక్ట్' పురస్కారాన్నీ అందుకున్నారు హిమానీ ఎర్నేని. బయాలజీలో పిహెచ్‌డి అందుకోవాల్సిన ఆమె. కంప్యూటర్స్ వైపు ఎందుకొచ్చారు? ల్యాబ్‌లో పరిశోధనల స్థానంలో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లపై ఎలా పనిచేస్తున్నారు? ఆ ప్రయాణం ఆవిడ మాటల్లోనే..

నాన్నలా డాక్టర్ అవ్వాలనుకున్నా. కానీ కుదరక డిగ్రీలో చేరా. డాక్టర్ అనిపించుకోవాలని బలంగా కోరుకున్నానేమో పిహెచ్‌డి వరకూ వెళ్లా. పెళ్లయ్యి అమెరికా వెళ్లడంతో అదీ పూర్తవలేదు. మాది గుంటూరు జిల్లా తడికెలపూడి. మావారు డాక్టర్ కిరణ్‌కుమార్ అమెరికాలో రిసెర్చర్. దీంతో నేనూ అక్కడ రిసెర్చ్ కొనసాగించొచ్చు అనుకున్నా.కానీ అసాధ్యమని తేలింది. కారణం.. మావారిది బయోకెమిస్ట్రీ. నాదేమో బయాలజీ. మొక్కలపై పరిశోధనలే అరుదక్కడ. ఏడాది ప్రయత్నమే కాదు. చదువే వృథా అయ్యింది అనిపించింది. పోనీ అక్కడ ఆదరణ ఉన్నదే నేర్చుకుందాం అనుకున్నప్పుడు 'ఐటి' కనిపించింది. ఎంఐఎస్ అనే కోర్సులో చేరా. అంటే బయాలజీ నుంచి కంప్యూటర్ ఇంజినీరింగ్ విద్యార్థినయ్యా అన్నమాట.

**తొలి విజయం...** పేరుకు చేరా కానీ ఈ తెల్లవాళ్లతో పోటీపడగలనా అన్న సందేహం. అందుకే అందరూ గంట చదివితే నేను 5 గంటలు కష్టపడేదాన్ని. అదనపు అసైన్‌మెంట్లనీ చేసేదాన్ని. ఎలాగైతేనేం కోర్సు పూర్తయ్యేనాటికి టాపర్‌గా నిలిచా. నేనూ ఎవరికీ తీసిపోనన్న నమ్మకమొచ్చిన సందర్భమది. చదువు పూర్తవుతూనే ఉద్యోగమొచ్చింది. లిన్‌క్లాన్ లీమన్ బ్రదర్స్ వంటి ప్రముఖ సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేశా. అప్పట్లో వాల్ స్ట్రీట్ సంస్థల్లో పనిచేయడం గొప్ప. దానిలో చేరాలని ఎప్పటికప్పుడు నన్ను నేను మెరుగుపరుచుకున్నా. చివరికి 2008లో లీమన్ బ్రదర్స్‌లో చేరడం ద్వారా ఆ కల నెరవేర్చుకోవడమే కాదు.. వైస్ ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగా. అదీ అంత సులువుగా కాలేదు. విపరీతమైన పోటీ. అందుకే అదీ నా ప్రయాణంలో పెద్ద విజయమే. ప్రస్తుతం 'ఎక్స్ఛేంజీ'లో క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్‌గా చేస్తున్నా. ట్రేడింగ్ అనగానే బిఎస్ఇ, ఎన్ఎస్ఇ గుర్తొస్తాయి కదా! అలాంటి 40 స్టాక్ ఎక్స్ఛేంజ్‌లను ఒకే వేదికపై తెస్తూ సాఫ్ట్‌వేర్ తయారు చేశాం. దాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్థలు ఉపయోగిస్తున్నాయి. దాని పనితీరు గమనించుకోవడం, లోపాలు తలెత్తితే సరిచేయడం మా పని.

**వాళ్లకి సాయపడాలని...** 'భలేగా కొత్త కెరియర్‌లో స్థిరపడ్డావ్..' ఉద్యోగంలో చేరిన కొత్తల్లో చాలామంది నుంచి ఈ మాట వినేదాన్ని. అప్పుడే అమెరికా వచ్చాక చదివిన చదువు పనికిరాక ఖాళీగా ఉండిపోయిన మహిళలు చాలామంది ఉన్నారని అర్థమైంది. వాళ్లకు సాయపడాలనుకున్నా. 2004 నుంచి ఆసక్తి ఉన్నవారికి వారాంతాల్లో బోధన ప్రారంభించా. శిక్షణయ్యాక ఉద్యోగాలూ చూపిస్తా. ఇన్నేళ్లలో నేను సాఫ్ట్‌వేర్ రంగంలోకి నడిపిన మహిళలు 3 వేలకు పైమాటే! కెరియర్‌లో పైకి వెళ్లే కొద్దీ మీటింగ్ రూముల్లో, కాన్ఫరెన్సుల్లో ఒక్కదాన్నే మహిళని ఉండేదాన్ని. ఇల్లు, పిల్లల బాధ్యతల కోసం ఆడవాళ్లే కెరియర్ త్యాగం చేస్తున్నారు. తీరా బాధ్యతలు పూర్తయ్యాక వద్దామన్నా వీలుపడదు. లేదా వెనకపడిపోతారు. అలా కాకూడదని ఎవరైనా కొలువు మానేయాలనుకుంటే ప్రత్యామ్నాయాలు చూపుతూ, వీలైనంత సాయమూ చేస్తుంటా. ఓ రోజు 'విమెన్ ఇంపాక్ట్' ప్రతినిధుల నుంచి ఫోనొచ్చింది. అమెరికాలో స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మేథ్స్) రంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచుతోన్న వారికి ఏటా పురస్కారాలు అందిస్తుంది సంస్థ. అయితే ఎవరికివారు నామినేట్ చేసుకోలేరు. నన్ను నా విద్యార్థులు చేశారట. విని ఆశ్చర్యపోయా. అదనపు సమాచారం తీసుకున్నాక కాన్ఫరెన్స్‌కి ఆహ్వానించారు. అప్పటికా సంగతే మర్చిపోయాన్నేను. ఎందుకంటే వాళ్ల ఈ ప్రక్రియంతా పూర్తి చేసుకోడానికిఈ, సమాచారం రూఢీ చేసుకోవడానికీ, వడపోతలకీ రెండేళ్లు పట్టింది మరి. అప్పటికీ అవార్డు దక్కుతుందన్న నమ్మకం లేదు చాలా మంది సీఇఓలే. తీరా నా పేరు పిలవగానే ఆశ్చర్యపోయా 23 ఏళ్ల ప్రయాణం.. నన్ను నిరూపించుకోవాలి, ఇతరులూ నిలదొక్కుకునేలా చేయాలనుకున్నా. కానీ అమెరికా వ్యాప్తంగా వేలమందిని దాటి యాభైమందిలో ఒకరిగా పురస్కారం అందుకోవడం సంతోషమేగా మరి! ❑



# ఒత్తిడితో బాధపడేవాళ్లకి ఇన్‌స్టంట్ ..

మనసు ఆహ్లాదంగా ఉంటేనే మొహం మెరుస్తుంది. అలసట లేని అందం కావాలంటే.. హ్యాండ్స్-ఫ్రీ హెడ్ మసాజర్ మీ ఇంట్లో ఉండాల్సిందే. ఈ ఎలక్ట్రిక్ స్కాల్ప్ మసాజర్.. మొత్తం నాలుగు వైబ్రేషన్ మోడ్స్‌తో పని చేస్తుంది. దీన్ని తలకు పెట్టుకుంటే..రక్త ప్రసరణ పెరుగుతుంది. నిద్రలేమి దూరమై.. హాయిగా నిద్రపడుతుంది. అలసట మాయమవుతుంది. ఉద్యోగులు, డ్రైవర్లు, క్రీడాకారులు, వృద్ధులు, అలసటతో ఉన్నవారు కార్మికులు, తలనొప్పి లేదా ఒత్తిడితో బాధపడుతున్న వాళ్లందరికీ ఇది చాలా ఉపయోగపడుతుంది.

యాక్టివ్ మోడ్, రిలాక్స్ మోడ్, బ్యూటీ మోడ్, స్లీప్ మోడ్ ఇలా.. ప్రతి మోడ్ భిన్నంగా ఉంటుంది. కావల్సిన ఆప్షన్‌ను ఈజీగా ఎంచుకోవచ్చు. చూడటానికి సాలెపురుగులా ఉన్న ఈ మసాజర్ పొడవాటి పది ఫ్లెక్సిబుల్ టూల్స్.. చేతి వేళ్ల మాదిరిగా తలను పట్టి ఉంచుతాయి. లోపలి భాగంలో బాల్స్ లాంటి మెత్తటి నాలుగు టూల్స్ ఉంటాయి. వాటన్నిటి నుంచి తలకు మృదువైన వైబ్రేషన్ లభిస్తుంది. సుమారు 15 నిమిషాలు దీన్ని వాడితే మంచి ఫలితం ఉంటుంది.

**అన్ని తెలిసిన స్టార్టర్స్‌కైనా..** ఆప్షన్స్ పెద్దగా తెలియని పెద్దవాళ్లకూనా దీని వాడడం సులభం. మెషీన్‌ను స్టార్ట్ చేయడానికి లేదా షట్ డౌన్ ఏయడానిక ఇపవర్ బటన్‌ను 3 సెకన్ల పాటు నొక్కి ఉంచాలి. మోడ్ మారడానికి అదే బటన్ ఉపయోగపడుతుంది. హైక్వాలిటీ సిలికాన్‌తో రూపొందిన ఈ డివైజ్ చాలా తేఇకగా.ఎక్కడికైనా తీసుకెళ్లడానికి ఈజీగా ఉంటుంది. డిజైన్‌ను బట్టి దీని దీని దర ఉంటుంది.

## చెలి చిట్కా



ఫ్రిజ్‌లో పెట్టిన పనీర్ గట్టి పడితే.. వేడినీటిలో ఐదు నిమిషాలు ఉంచి తీస్తే సరి.

# చీరెకి జోడీ పెప్లమ్ బ్లౌవుజులు

కుచ్చులతో చిన్నపాటి షర్టులా వచ్చే పెప్లమ్ బ్లౌవుజులు పలాజో, లాంగ్ స్కర్ట్‌లకు భలే నప్పుతాయి కదూ! ఈసారి వంతు చీరలది. వేడుకలేవైనా మన మగువల మనసు మళ్లేది చీర మీదకే! వాటికీ ఆధునిక టచ్ ఇవ్వాలంటే పెప్లమ్ బ్లవుజును ఎంచుకోండి. ప్రీస్టిచ్‌డ్ శారీల నుంచి పట్టు చీరల వరకూ ప్రతిదానికీ కొత్త లుక్ ఇచ్చేస్తున్నాయిలా. అందుకే తారలూ మనసు పారేసుకుంటున్నారు. మరి.. మీ సంగతేంటి?











## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో దంత సమస్యలు -2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి



**లక్షణాలు** : చిగుళ్ళు, దంతాలు దురద, ఇరిటేషన్‌గా ఉండడం, నోట్లో ఎంగిలి ఎక్కువగా ఊరడం వల్ల నోటి చివర్లు పెదవులు పగిలి, గుల్లలు రావడం ఉంటుంది. నాలుకతో పండ్లని ముందుకు తోయడం, పెదవులు, గోళ్ళు కొరుక్కోవడం, పంటి ఎనామిల్ పోవడం వల్ల ఏదైనా తగిలినా, వేడిగా లేదా చల్లగా ఏదైనా తిన్న, త్రాగినా జివ్వుమని లాగడం, పంటి చిగుళ్ళు దళసరిగా ఉండి దంతం లోపలే ఉండి బైటికి రాక ఇబ్బంది పెట్టడ, నోట్లో బొమ్మల్ని వస్తువుల్ని పెట్టుకోవడంవల్ల నొప్పి చిరాకు, దౌడల్ని కొరుక్కోవడం, నోటిపూత, ఇన్ఫెక్షన్స్ వల్ల వాంతులు, విరేచనాలు, ముఖంవాపు, నొప్పికి చెవుల్నిలాగడం, కొట్టుకోవడం, ఏడ్వడం, జ్వరం, ముఖంపై రాష్ రావడం, దగ్గు, సైనస్ వాపు, చిగుళ్ళవాపు వంటి లక్షణాలుంటాయి.

**కాంప్లికేషన్స్:** ఎత్తు పళ్ళు, వంకర టింకర పళ్ళు, పళ్ళ సంధులు, ఫ్లోరోసిస్, దంతాలు పసుపు వర్ణంగా మారడం, మిక్స్‌డ్ డెంటీషన్, పళ్ళు గారపట్టడం, దౌడ సమస్యలు, పళ్ళు పుచ్చిపోవడం, చిగుళ్లవాపు, రక్తం కారడం, దంతాలు వదులుకావడం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు- చికిత్స:** పాల పళ్ళ సమస్యలున్నప్పుడే డాక్టర్ని సంప్రదించాలి. శుభ్రపర్చిన వేలితో కాని, క్లాత్‌లోకాని చిగుళ్ళని వత్తాలి. నోటిని శుభ్రపర్చాలి. పిల్లలు నోట్లో ఏమి పెట్టుకోకుండా చూడాలి. టీతింగ్ టాయ్స్, శుభ్రపర్చిన బొమ్మలు ఇవ్వాలి. మెత్తని బ్రష్‌తో పద్ధతి ప్రకారం, గుండ్రంగా పైకి క్రిందికి మృదువుగా బ్రష్ చేయాలి. పిల్లలకి 3 సంవత్సరాలు రాగానే ఎలా బ్రష్ చేసుకోవాలో నేర్పించాలి. ఉదయం, సాయంత్రం బ్రష్ చేయించడం, నోరు పుక్కిలించడం, చిగుళ్ల మర్దన చేయించాలి. బ్రష్‌ని 2,3 నెలలకోకసారి మార్చాలి. పిల్లలు, టూత్ పేస్ట్ తినకుండా, బ్రష్ కొరక కుండా చూడాలి. స్వీట్స్, చాక్‌లెట్స్, కాండీలు తియ్యని పండ్ల రసాలు, పులుపు పదార్థాలు, జంక్‌ఫుడ్ ఇవ్వరాదు. తగిన పాళ్ళలో పోషకాహారం ఇవ్వాలి. ఆహారంలో కాల్షియం, ఫాస్ఫరస్ ఉండేలా చూడాలి. పళ్ళ సంధులు లేకుండా డెంటల్ స్పేస్ మెయింటెయానర్స్‌ని ఎంచుకోవాలి. ఎత్తు పళ్ళు, ఎగుడు దిగుడు పళ్ళని డెంటల్ క్లిప్స్ ద్వారా సరిదిద్దాలి. యుక్తవయస్సులో హార్మోన్ల లోపం వల్ల వచ్చేదంత సమస్యల్ని సరిదిద్దాలి. 18 సంవత్సరాల తర్వాత సర్జరీ చేయించవచ్చు. అవసరమైతే రూట్‌కెనాల్ థిరపీ చేయించాలి. నోట్లో వ్రేలువేసుకోవడం, గోళ్ళు కొరుక్కోవడం, బాటిల్‌తో పాలు త్రాగించే అలవాట్లని మాన్పించడం మంచిది. పిల్లలకి ఆంటిబయాటిక్స్, టెట్రాసైక్లిన్స్, పెయిన్‌కిల్లర్స్ మందుల్ని ఎక్కువగా ఇవ్వరాదు. దంతాలు సకాలంలో రాకపోయినా డాక్టర్ని సంప్రదించాలి. నోటి పరిశుభ్రత చాలా అవసరం.

**చికిత్స** : కాల్కేరియాఫాస్ 3 ఇన్ టు ముప్పై పండ్లు పుచ్చి ముక్కలు ముక్కలుగా విడిపోవుట వల్ల వచ్చే బాధలకి, రాత్రిళ్ళు వచ్చే పంటి సలుపుకిది మంచి మందు.

ప్లాంటాగో 3 ఇన్ టు 30 - పండ్లు తాకిన నొప్పి, పంటి సలుపు వున్న వైపు పడుకున్న ఎక్కువై టైమ్ ప్రకారం నొప్పి రావడం ఉంటుంది.

క్రియాసోటమ్ 6-30 - పాల పండ్లు సకాలం కన్నా ముందుగా పసుపు పచ్చగా, నల్లగా అయి ఊడిపోయినప్పుడు, దంతాలు పుచ్చి పోయినప్పుడు ఇది వాడదగ్గ మందు.

కాఫీ 12-30: పొడుస్తున్నట్లు నొప్పి నములుతున్నప్పుడు వెచ్చని పానీయాలు త్రాగినప్పుడు ఎక్కువై చన్నీళ్ళు నోట్లో ఉన్నంత వరకు రిలీఫ్‌గా ఉండి నరాల నిస్త్రాణతో బాధపడే వారికిది మంచి మందు.

ఇవేగాక స్టాఫిశాగ్రియా, ఆసిడ్‌ఫ్లోర్, స్పైజోలియా కేమొమిల్లా, మెర్క్‌సాల్, మెగ్నీషియా కార్బ్ మందుల్ని వాడాలి. ❑

# ఓట్స్ రోజూ తింటే..



**తగ్గాలనుకునేవారికి సూచించే వాటిలో ఓట్స్ ఒకటి. వీటిని రోజూతినడం వల్ల బరువు అదుపులో ఉండటమే కాదు. ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలుసా?**

- వీటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ.ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలిని పించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడమే కాదు. రక్తంలో చక్కెర స్థాయిలను నిలకడగా ఉంచుతుంది. రక్త పోటునూ దరిచేరనివ్వదు.
- పిల్లలు పుట్టాక సహజంగానే మన ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోతుంది. దీనిలోని మినరల్స్ ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి. మెనోపాజ్ తర్వాత చాలామంది మహిళ్లో ఎదురయ్యే ఆస్టియోపోరోసిస్‌నూ అడ్డుకుంటుంది.
- అందరూ తిన్నాక తినడం, ఆలస్యంగా పడుకోవడ మనకలవాటే! దీనికితోడు మరుసటిరోజు చేయాల్సిన పనులతో బుర్రంతా నింపేసుకుంటాం. దీంతో గాఢనిద్ర త్వరగా దరిచేరదు. ఉదయానికి నీరసం. అందుకే ఉదయాన్నే ఓట్స్ తీసుకోండి. సత్తువనిస్తుంది. సాయంకాలం స్నాక్స్‌గా తీసుకుంటే. దీనిలోని అమైనోయాసిడ్‌లు, ఇతర న్యూట్రియంట్లు మెలటోనిన్‌ను విడుదలయ్యేఆలా చేస్తాయి. ఇది గాఢనిద్రను అందిస్తుంది. దీనిఓని మినరల్స్ విటమిన్ బి6 ఒత్తిడిని దూరంచేసి, సెరటోనిన్‌ను ప్రేరేపిస్తాయి. దీంతో మనసుకి తేలిక పడ్డ భావన కలుగుతుంది.
- నెలసరి సమయంలో ఉండే కడుపుబ్బరం మలబద్ధకం లాంటి సమస్యలనూ తగ్గిస్తుంది. మెనోపాజ్‌లో నీరసం, భావోద్వేగాల్లో మార్పులు మొదలైన ఎన్నో సమస్యలకూ చెక్ పెడుతుందట. దీన్ని బిస్కెట్, మీల్, వేఫర్.. ఇలా ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు. తోడుగా పండ్లు, మల్టీగ్రెయిన్స్, తేనె, పాలు వంటివి జోడించుకుంటే అదనపు ప్రయోజనాల్నీ పొందొచ్చు. ❑

# చీజ్ పరోటా


**కాలసినవి :** గోధుమ పిండి- 120 గ్రాములు, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా, చీజ్-అరకప్పు, తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పచ్చిమిర్చి-రెండు, మిరియాల పొడి-అర టీస్పూన్, గోధుమపిండి-కొద్దిగా (పొడిపిండి అద్దడం కోసం )

**తయారీ విధానం :** ఒక మిక్సింగ్ బౌల్‌లో గోధుమపిండి తీసుకుని అందులో కొద్దిగా నూనె, ఉప్పు వేసి, తగినన్ని నీళ్లు పోసుకుంటూ మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేట్‌లో తురిమిన చీజ్, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, మిరియాల పొడి వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. పిండిలో నుంచి కొద్ది కొద్దిగా మిశ్రమం తీసుకుని రెండు చపాతీల్లా ఒత్తుకోవాలి. ఒక చపాతీపై చీజ్ మిశ్రమం పెట్టాలి. తరువాత దానిపై మరో చపాతీపెట్టి చివర్లు వేళ్లతో ఒత్తాలి. పొడి పిండి అద్దుకుంటూ చపాతీ కర్రతో నెమ్మదిగా ఒత్తుకోవాలి. స్టవ్‌పై పెనం పెట్టి ఈ పరోటాను



కాల్చుకోవాలి. కొద్దిగా నూనె వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. సాయంత్రం స్నాక్స్ గా ఈ పరోటాలు సర్వ్ చేసుకోవచ్చు. ❑

# తిరుమల శ్రీనివాసుడు



ఏడు కొండలపై అనంత స్వర్ణమయమైన ఆనందనిలయంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, ఆదిమధ్యాంతరహితుడు శ్రీ వేంకటేశ్వరుడు కొలువై, కోట్లాది మంది భక్తుల పాలిట కొంగు బంగారంగా కీర్తింపబడుతున్నాడు. తిరుమల శ్రీనివాసుడు ఉత్సవాల దేవుడు. తెల్లవారుఝామున మూడు గంటలకు సుప్రభాత సేవ నుంచి అర్ధరాత్రి 12.30 గంటలు ఏకాంతసేవ వరకు ఎన్నో విశేష ఉత్సవాలు తిరుమలలో శ్రీవారికి నిర్వహిస్తారు. అలవైకుంఠలో సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా స్వయంభువుగా ఆవిర్భవించిన దివ్య మనోహర రూపం శ్రీనివాసుడు. ఎంతో దివ్య మనోహర రూపం స్ఫురించే కళ్యాణ చక్రవర్తికి నిత్యమూ సేవలే! కలియుగంలో శ్రీ వెంకటేశ్వ రుడే ప్రత్యక్ష దైవం. భక్తుల ఆర్తితో పలికే దైవం తెలుగువారి ఇలవేల్పు అయిన శ్రీనివాసుడు అనగానే స్వామి కొలువుదిరిన సప్తగిరులు, తిరుమల క్షేత్రం, ఆనంద నిలయం గుర్తుకు వస్తాయి. ఒక్కసారైనా తిరుమల క్షేత్రాన్ని దర్శించుకోవాలనీ, ఆ స్వామిని కన్నులారాచూడాలని అనుకోని భక్తులు ఉండరంటే అతిశయోక్తికాదు. భక్తుల కోరికలను తీర్చడంలో పారిజాతం వంటివాడు. అందరికీ సులభంగా ప్రసన్నుడయ్యే అవతారమూర్తి శ్రీవేంకటేశ్వరుడు. శ్రీవారిని దర్శించి ఆలయంలో కొద్దిసేపు గడపడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మానసిక ప్రశాంతతను ప్రసాదించే స్వామివారిని దర్శించిన భక్తులు దివ్యానుభూతులు పొందుతారు. ఆనంద నిలయంలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వరుడు కోట్లాది మంది భక్తుల పాలిట ఆపద మొక్కులవాడిగా కీర్తింపబడుతున్నాడు. ఆయన కరుణాకటాక్షాలవల్లే చిన్న గ్రామమైన తిరుపతి నేడు మహానగరంగా రూపుదిద్దుకుంది.

ఆధ్యాత్మికం

# చిన్నారి వైద్యానికి రూ.లక్ష ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త



కేశుపురం గ్రామానికి శివంగి కూర్మారావు, భూలక్ష్మిల బాబు హర్షవర్ధన్ బోన్‌నేరో వ్యాధితో బాధ పడుతున్నాడు. చికిత్స నిమిత్తం సుమారు 30లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలియజేశారు. దీంతో అదే గ్రామానికి చెందిన కాళీమాత సేవా సమితి సన్నిహితులు లక్ష రూపాయలు ఆర్థికసాయం చేశారు. మిగతా వారు కూడా ఆర్థికసాయం చేయాలని కోరారు.

# అలరించిన భక్తిరంజని



ఇచ్ఛాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త

సింహాచలం వరహాలక్ష్మినర్సింహస్వామి దేవస్థానంలో నిర్వహించిన భక్తిరంజని కార్యక్రమం అలరించింది. స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ కళాబృందం చిన్నా గురుస్వామి, నీలాపు మనీషాలు గాత్రకచేరి అందజేశారు. హేమంత్‌కుమార్ బాడిత్య, నిత్యానంద బాడిత్యలో వాయిద్య సహకారమందించారు. కోఆర్డినేటర్ మారుతీరావు బృందాన్ని అభినందించారు.

# ప్రశాంతంగా పరీక్ష

ఇచ్ఛాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త



స్థానిక జ్ఞానభారతి సీనియర్ సెకండరీ స్కూల్‌లో స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పరీక్ష జరిగింది. 3, 6, 9 తరగతుల విద్యార్థులు 90 మంది పరీక్షకు హాజరయ్యారు. సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తిలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రిన్సిపాల్ ఐబి పండా, ఎఓ ప్రేమ్‌ఖాన్, హెచ్‌ఎం రషీదా సుల్తానా పాల్గొన్నారు. ఫీల్డ్ ఇన్విజిలేటర్లు పర్యవేక్షణలో పరీక్ష కొనసాగింది.

# మృతుని కుటుంబానికి తెలగ సంఘం వితరణ



ఇచ్ఛాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త

విజయదశమి ముందు రోజు విద్యుదాఘాతానికి గురై షరాబువీధికి చెందిన బెహరా రమేష్ అనే బైక్ మెకానిక్ మృతి చెందిన సంగతి తెల్సిందే. ఈ కుటుంబానికి తెలగ సంక్షేమ సంఘం 17వేల రూపాయలు ఆర్థిక సాయం చేసింది. అంతకు ముందు తక్షణసాయంగా 4వేల రూపాయలు అందించారు. తెలగ సంక్షేమ సంఘం నాయకులు కట్టా సూర్యప్రకాశరావు, బాల సూర్యకుమార్, ముత్యాల శ్రీనివాస్‌రాజు, జోగారావు, పల్లంటి చిరంజీవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రక్రియలో రాజకీయ ఒత్తిళ్లుకు గురి కావద్దు

ఇచ్ఛాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త



ఓటర్ల నమోదు ప్రక్రియలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు గురి కావద్దని పలాస ఆర్‌డిఓ ఎస్.భరత్ నాయక్ అన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై బిఎల్‌ఓలు, విఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అర్హులైన వారికి కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని అన్నారు. జాబితాలో తప్పుల్లేకుండా చూడాలని రెండు ఓట్లు, చనిపోయిన ఓట్లు తొలగించాలని, డిసెంబర్ 9 వరకు సవరణకు అవకాశం ఉందని చెప్పారు. ధరఖాస్తులను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఓటర్లుకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గురుప్రసాద్, ఎలక్షన్ డిటి శ్రీహరి పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనానికి వచ్చి ప్రమాదవశాత్తు వృద్ధురాలు మృతి

పాతపట్నం, నవంబర్ 3 ప్రభాతవార్త



సారవకోట మండలం బుడితి గ్రామానికి చెందిన జాడ సూరమ్మ (70) అనే వృద్ధురాలు కుటుంబ సభ్యులతో కలిసి పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారి దర్శనం నిమిత్తం వచ్చింది. దర్శన అనంతరం మధ్యాహ్నం 12.145 గంటల సమయంలో అతని మనవడు సాయిరోహిత్ మోటార్ సైకిల్ తీసుకు రాగా ఆ మోటార్ సైకిల్‌పైకి ఎక్కుతుండగా తూలి వెనక్కి పడిపోవడంతో తల రోడ్డుకి బలంగా గుద్దుకోవడం వల్ల తల వెనుక బలమైన గాయం తగిలినట్లు, వెంటనే ఆమెను ఆటోలో చికిత్స కోసం పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి జాయిన్ చేయగా చికిత్స పొందుతూ ఆమె మరణించినట్లు ఆమె కోడలు జాడ కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాతపట్నం ఎస్సై మహమ్మద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

# వైకాపా గెలుపే తన ధ్యేయం

## -సీనియర్ నాయకులు కోట గోవిందరావు



ఆముదాలవలస, నవంబర్ 3 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో వైఎస్సార్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకుని వెళ్లి మరలా వైకాపా ప్రభుత్వాన్ని రావడానికి తన వంతు కృషి చేస్తానని నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు కోట గోవిందరావు అన్నారు. శుక్రవారం పట్టణంలో తన కార్యాలయంలో తమ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట గోవిందరావు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజల వద్దకు తీసుకుని వెళ్లి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి మరలా వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో దళారులు లేని వ్యవస్థను నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న ఏపీని టీడీపీ నాయకులు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గం సీనియర్ సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం దేశంలో మన రాష్ట్రమేనని అన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందజేయడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో మరల జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటరమణారావు, కోట జశ్వంత్‌కుమార్, నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

# యడ్లకు వైఎస్సార్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు

సంతకవిటి, నవంబర్ 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్, సిఎం వైఎస్ జగన్, వైఎస్ విజయమ్మ చేతుల మీదుగా పద్య నాటక రంగంలో ప్రముఖ రంగస్థలం నటుడు పద్మభూషణ్, నంది అవార్డు గ్రహీత యడ్ల రాజగోపాలరావు వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు పొందిన శుభ సందర్భంలో రాజాం తూర్పు కాపు సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు టౌన్ వైసీపీ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మందరాడ గ్రామంలో ఉన్న ప్రజలు ఎంతో సంతోషంగా ఆయన మా గ్రామంలో జన్మించడం మా గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చాయని సంబరపడ్డారు. అలాగే మండలంలో ఉండే నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు రక్ష... ఆరోగ్య సురక్ష

## ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు

వీరఘట్టం, నవంబర్ 3 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి రక్ష అని ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని నవిమికెళ్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు మంచి స్పందన వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ విధమైన శిబిరాల నిర్వహణ మంచి విషయమని, ప్రజలకు అందుబాటులో స్పెషలిస్ట్ వైద్యుల చికిత్స లభిస్తుందని ఆయన అన్నారు. ఆరోగ్య సమస్యలు ప్రజలు తెలుసుకోగలరని ఆయన చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష వలన బిపి, మధుమేహం వంటి వ్యాధులు ఉన్నట్లు తెలుసుకుంటున్నారని చెప్పారు. జీవనశైలిలో మార్పులు కారణంగా బిపి, మధుమేహం వంటి సైలెంట్ కిల్లర్‌లు వస్తున్నాయని, ముందుగా గుర్తించడం ద్వారా అవసరమగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వం వైద్యం, విద్యపై దృష్టి సారించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వై.వెంకటరమణ, సర్పంచ్ డోకల సుజాత, ప్రతినిధి డోకల శ్రీనివాసరావు, వైద్యాధికారులు ఉమామహేశ్వరి, నితీష, పిఎసిఎస్ డైరెక్టర్ బోగి మణి, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఎం.నాగభూషణరావు, కార్యదర్శి కోటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.జ్ఞానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ ఆకట్టుకున్న అంగన్వాడీ స్టాల్



వీరఘట్టం, నవంబర్ 3 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా శుక్రవారం మండలంలోని నడిమికెళ్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అంగన్వాడీ స్టాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. పాలకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి బి.సిమ్మాలమ్మ ఆదేశాలతో వారి సిబ్బంది ఏర్పాటు చేసిన పలు వంటకాలు ఆరోగ్యానికి సూచికలుగా మారాయి. బాలామృతంతో తయారు చేసిన వంటకాలు ఎంతో రుచికరంగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తాయని, సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయని అంగన్వాడీ కార్యకర్తలు వివరించారు. అలాగే రాగి పిండితో కూడా చేసిన పలు వంటకాలను అక్కడ ప్రదర్శించారు. వీటి వల్ల కూడా ఎన్నో లాభాలు ఉంటాయని వారు తెలియజేస్తూ పండ్లు, ఆకుకూరలు ఇతర పదార్థాలు కూడా ప్రదర్శించి వీటి వలన ఆరోగ్యం ఏ విధంగా రెట్టింపు అవుతుందో అక్కడికి వచ్చిన వారందరికీ అర్థమయ్యే రీతిలో వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ స్టాల్‌ను సందర్శించిన ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు వంటకాలను రుచి చూసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జంపు జ్ఞానమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు బి.రోజారాణి, పి.శ్రీదేవి, ఎన్.చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

నరసన్నపేట, నవంబర్ 3 ప్రభాతవార్త



నరసన్నపేటలోని స్థానిక చిత్రివీధి వద్ద ఉన్న పెద్ద సత్యసాయి మందిరం వద్ద చేపట్టిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిబిరంలో సుమారు 114 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించగా 42 మంది శస్త్ర చికిత్సకు ఎంపికయ్యారని మందిర కన్వీనర్ వి.నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నేత్ర రోగులకు ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేశారు.

# మా బాధలు గాధలు వినండి

## -స్పీకర్ వద్ద మొరపెట్టుకున్న సొండి కులస్తులు



బూర్జ, నవంబర్ 3 ప్రభాతవార్త

అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని సొండి కులస్తులు స్పీకర్ తమ్మినేని సీతారాం వద్ద మొరపెట్టుకున్నారు. శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆమదాలవలస నియోజకవర్గం సొండి కుల సభ్యులు అనేక సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందించారు. మా పూర్వీకులు గతంలో నాటుసారా అమ్మకాలు చేసి జీవనం సాగించేవారని ప్రస్తుతం మద్యం అమ్మకాలు రావడంతో నా కులవృత్తికి పని లేకుండా పోయిందని వారు వాపోయారు. తమ కులాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని వారు కోరారు. రాష్ట్రంలో 60వేల మంది జనాభా ఉన్న తమ కులాన్ని ఓబిసిలో చేర్పించాలని, సొండి కులాని మైనార్టీగా గుర్తించాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019 సుమారు 130 కులాలకు 56 ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్, కార్పోరేట్ పదవులు కేటాయించినప్పటికీ సొండీలకు మాత్రం ఒక్క డైరెక్టర్ పదవి మాత్రమే కేటాయించినప్పటికీ సొండీలకు మాత్రమే ఒక్క డైరెక్టర్ పదవి మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. మా సొండి కులానికి కూడా ప్రత్యేక కార్పోరేషన్‌లో చైర్మన్, డైరెక్టర్ పదవులను మంజూరు చేసి మాకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సొండికుల సంఘ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# అంట్లవరంలో తొలగిన త్రాగునీటి సమస్య

సంతబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని అంట్లవరం గ్రామంలో ఎట్టకేలకు త్రాగునీటి సమస్య తొలగింది. గ్రామస్తులు నీటి ఇబ్బందులు స్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి శుక్రవారం అధికారులతో గ్రామానికి వెళ్లి సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడిన సర్పంచ్ సత్వరమే బోరుబావి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ జెఈ మధు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్లు

## ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, నవంబర్ 3 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సరుబుజ్జిలి జంక్షన్ నుంచి బొర్రంపేట వరకు ఆర్‌అండ్‌బి రహదారికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. సుమారు 2 కోట్ల 75లక్షల నిధులతో సుమారు 7 కిలోమీటర్లు ఆర్‌అండ్‌బి రహదారికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రహదారులు నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కెవిజి సత్యన్నారాయణ జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి వెంకట సూర్య చాందిని, బిసి సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ, ఎస్.సి సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బద్రి రామారావు తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌బి కొత్తూరులో టీడీపీ భవిష్యత్ గ్యారెంటీ




సంతబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం ఎస్‌బి కొత్తూరు గ్రామంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు శుక్రవారం టీడీపీ శ్రేణులు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందించబోయే పథకాలను ప్రతి ఇంటికి ప్రమాణపత్రం ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువత యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వలస బాధితులను కాపాడండి

## తెదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నకు వినతి

సంతబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త



సౌత్ అమెరికాలో గయనాకు పొట్టకూటి కోసం వెళ్లి బాధలు పడుతున్న సంతబొమ్మాళి మండలం లక్కివలస గ్రామానికి తమ వారిని రక్షించి రప్పించాలని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడుకి బాధిత కుటుంబాలు వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు కోటబొమ్మాళి టీడీపీ పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబాలు శుక్రవారం అచ్చెన్నాయుడును కలిశారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఢిల్లీలో అధికారులతో మాట్లాడి వారు స్వదేశంకు చేరుకునే విధంగా మన పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు చొరవ తీసుకుంటారని హామీ ఇచ్చారు.

# సర్కార్ బస్సుతో ప్రయాణీకులు సర్కస్

## పెద్దపేట వద్ద ఆగిపోయిన ఆర్టీసీ -ప్రయాణీకులకు తప్పని పాట్లు

బూర్జ, నవంబర్ 2 ప్రభాతవార్త



మండలంలోని సిఎస్‌సి రోడ్డులో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు (ఎక్స్‌ప్రెస్) పెద్దపేట వద్ద శుక్రవారం మొరాయించింది. డ్రైవర్ ఎంత ప్రయత్నించినా అడుగు కూడా ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో ప్రయాణీకులకు పాట్లు తప్పలేదు. ప్రయాణీకులంతా కిందకు దిగి సర్కార్ బస్సును ముందుకు నెట్టుతూ సర్కస్ చేయవల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ప్రభుత్వంలో రోడ్లు, ఆర్టీసీ బస్సులు ఎప్పటికప్పుడే మరమ్మతులకు గురి కావడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వృద్ధులు, గర్భిణీలు, రోగులు పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఏ క్షణంలో ఏమి జరుగుతుందోనన్న భయం వారిని తీవ్రంగా వేధిస్తుంది. అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. తప్పు చేసింది మనమే కధా అని తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణీకులు ఎవరిని ప్రశ్నించలేకపోతున్నారు. చేసిన తప్పుకు శిక్ష అనుభవించాల్సిందేనని గుసగుసలాడుకుంటూ బస్సును ముందుకు నెట్టుకుపోయారు. దీంతో బస్సు కాసేపటికి స్టార్ట్ అయి ముందుకు సాగింది.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

# అయ్యప్ప ట్రేడర్స్ పురుగు మందుల దుఖాణంలో ఎంఏఓ ఆకస్మిక తనిఖీ

కొత్తూరు, నవంబర్ 3 ప్రభాతవార్త



మండలంలో మెట్టూరు బిట్ 3 పరిధిలో ఉన్న ఇరపాడు గ్రామంలో గల అయ్యప్ప ట్రేడర్స్ ఎరువులు పురుగుమందుల దుఖాణంలో శుక్రవారం కొత్తూరు మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ కంపెనీకి చెందిన యూరియా, గ్రీన్‌స్టార్ ఫెర్టిలైజర్స్ కంపెనీకి చెందిన 20:20:0:13 వంటి రెండు రకాల ఎరువుల నమూనాలు సేకరించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. దుఖాణంలో సేకరించిన నమూనాలు తిరుపతిలో గల కోడింగ్ కేంద్రానికి విశ్లేషణ నిమిత్తం పంపించడం జరిగిందన్నారు. నమూనాలు ఎరువుల ప్రామాణికాల ప్రకారం లేని యెడల ఎరువులు నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునని యజమానికి సూచనప్రాయంగా తెలిపారు. అలాగే నిల్వ రిజిష్టర్లు, గొడౌన్‌లో ఉన్న నిల్వలు సరిపోల్చడం జరిగింది. గరిష్ట చిల్లర ధరకి మించి అమ్మినట్లు ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకోబడునని హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణాధికారి రమేష్, మాధవరావు పాల్గొన్నారు.

# కరువు రక్కసి కోరల్లో చిక్కుకున్న బూర్జ

## సాగునీరందని వైనం -సాగునీటి కాలువలు బాగు చేయకపోవడమే ప్రధాన కారణం

బూర్జ, నవంబర్ 3 ప్రభాతవార్త



బూర్జ మండలం ఈ ఏడాది కరువు రక్కసి కోరల్లో చిక్కుకుని ఒక్క గింజ కూడా ఇంటికి చేరే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రారంభంలో వర్షాలు కురవడం వలన సాగునీరు అనుకూలించి రైతులు ఆనందంతో వరినాట్లు వేశారు. మరి కొంత మంది రైతులు ఎదలు వేశారు. సుమారు నెల రోజులుగా వర్షాలు లేకపోవడంతో సాగునీరు అందక వరి పంట పూర్తిగా ఎండిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో వెన్నుదశ, మరికొన్ని ప్రాంతాల్లో పొట్టదశలో ఉన్న ఈ తరుణంలో సాగునీరు అందక వరి చేను విలవిల కొట్టుకుంటుందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ ఏడాది సాగునీటి కాలువలు మరమ్మతు చేపట్టకపోవడం, పూడికలు తొలగించకపోవడంతో చుక్కనీరు లేని పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. మరికొద్ది రోజుల్లోనే పంట చేతికి వస్తుందని ఆశించిన రైతులకు నిరాశ మిగిలింది. నాగావళి నదీ తీరంలో ఉన్న వావాం, ఉవ్వపేట, మామిడివలస, పెద్దలంకాం ప్రాంతాల్లోనే ఈ పరిస్థితి నెలకొంటే ఇక కొరగాం, వైకుంఠపురం, బొడ్లపాడు, ఉప్పినివలస, లచ్చయ్యపేట, సింగన్నపాలెం, ఓవిపేట వంటి ప్రాంతాలు మరింత దారుణంగా ఉంటాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. పంటలు ఎండిపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో లంకాలంలో పశువులు మేతగా వరి పంటను ఉపయోగించాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మండల రైతులకు ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# బాల్య వివాహాల నిషేద చట్టం 2006పై అవగాహన

కొత్తూరు, నవంబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని వంశధార నదీ తీర గ్రామమైన నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్‌ల సౌజన్యంతో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నిర్మల అధ్యక్షతన బ్రెడ్స్ కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ గువ్వాడ జగన్నాధం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిషేద చట్టం 2006పై అవగాహన కార్యక్రమం జరిగినట్లు కోఆర్డినేటర్ జి.జగన్నాధం స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు అవగాహన కార్యక్రమంలో జగన్నాధం 6, 7, 8, 9 తరగతులకు చెందిన 105 మంది బాలికలకు బాల్య వివాహాల చట్టం 2006పై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడకు కలిసి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. అలాంటి వివాహాలు చేయడం ఎంత నేరమో ప్రోత్సహించడం కూడా నేరమేనని విద్యార్థులకు సూచించారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు విధిస్తారని తెలిపారు. ప్రభుత్వం బాల్య వివాహాలపై జీఓఎంఎస్ నెంబర్ 31 ప్రకారం బాల్య వివాహాలు జరుపరాదని చెబుతుందన్నారు. మన దేశాన్ని బాల్య వివాహాల రహిత భారతదేశంగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం నిర్మల మాట్లాడుతూ చట్టాలపై బాలలకు అవగాహన చాలా అవసరమన్నారు. బాల్యం బాలల హక్కు కనుక వాటి లక్ష్య ఉద్దేశ్యం దిశగా బాలలు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్రెడ్స్-కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ జగన్నాధం జెడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.నిర్మలతో సహా 105 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గిరిజన సేద్యం ప్రకృతి వరం



కొత్తూరు, నవంబర్ 3 ప్రభాతవార్త

గిరిజన సేద్యం ప్రకృతి వరమని మండల ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ జగన్ అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని కంఠమానుగూడ గిరిజన గ్రామంలో మండల ఎంపీపీ ప్రతినిధి రమేష్ అధ్యక్షతన మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమక్షంలో ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులతో సమావేశం జరిపి ఖరీఫ్ పంట కోత బూమిని ఖాళీగా ఉంచకూడదని అపరాలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు తదితర వాటిని సాగు చేయాలన్నారు. ఈ విధంగా సాగు చేయడం వలన భూమిలో కార్బన్ శాతం పెరిగి తద్వారా భూమి సారవంతంగా మారుతుందని మండల ప్రకృతి వ్యవసాయ రిసోర్సు పర్సన్ జగన్ వివరించారు. గిరిజనదారులు సాగు చేస్తున్న రాగులు, కందులు, పసుపు, అల్లం మొదలగు ఔషద గుణాలతో పాటు కల్తీ లేని నాణ్యమైన వనరులను వినియోగదారులకు అందించేందుకు రైతులను లోకల్ గ్రూపులుగా విభజించడంతో పాటు రైతులు పండించే వనరులకు మార్కెట్ సదుపాయం కల్పిస్తామని జగన్ వివరించారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పి ముఖలింగం, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# జలుమూరులో ప్రత్యేక ఓటర్లు నమోదు : ఎమ్మార్వో

జలుమూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రంలో 4, 5 తేదీల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగునని ఎమార్వో బి.సత్యం శుక్రవారం తెలిపారు. ఎపి ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాట్కర్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక ఓటర్లు నమోదు కార్యక్రమం జరుపుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డ్రోన్ పద్ధతిలో వ్యవసాయం అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి

శ్రీకాకుళం, నవంబర్ 3 ప్రభాతవార్త



రేగిడి ఆమదాలవలస మండలంలో తునివడ గ్రామంలో డ్రోన్ పద్ధతిలో వ్యవసాయం అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఆర్ట్స్ సంస్థ వారు నాబార్డు వారి సహకారంతో ఏర్పాటు చేసిన ప్రకృతి వనం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ రైతులకు డ్రోన్ యాజామన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రానున్న కాలంలో లేబర్ పడుతున్నందు వలన ఈ మందు పిచికారికి డ్రోన్ ఉపయోగించినట్టయితే మంచి ఆదాయం వస్తుందని వేగంగా పిచికారి చేసుకోవచ్చని రైతులకు అవగాహన చేశారు. ప్రస్తుతం ఈ రైతు ఉత్పత్తి కంపెనీ వల్ల మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ డ్రోన్ కంపెనీ సభ్యుడు మూర్తి, గ్రామస్థాయి వ్యవసాయాధికారి బి.శ్రీనివాసరావు, సీఈఓ ప్రకృతి వనం రైతు ఉత్పత్తుల కంపెనీ ఎం.రవి సీఈఓ మాతోట వన సహజ ఎఫ్‌పిఓ, ఆర్ట్ సిబ్బంది, ప్రకృతి వనం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# వైకాపా నుంచి తెదేపాలోకి

కోటబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని కురుడు పంచాయతీ నుంచి 20 కుటుంబాలు స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం టెక్కలి శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో వైకాపాను వీడి తెదేపాలో చేరారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న కక్ష పూరిత పాలన వలన రాష్ట్రం నాశనమైపోయిందని వారు వాపోయారు. టీడీపీలో చేరిన వారిలో బి.తౌడు, బి.గణపతి, బి.జగ్గారావు, ఎం.సోమేష్, పి.కసవయ్య, ఎ.శ్రీను, ఎస్‌కె.అహమ్మద్, ఎస్.కె.బాషా, ఎం.వీరాస్వామి, ఎస్.మస్తాన్, వీరందరికీ అచ్చెన్నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

4-11Pg10exHNWMJQEf:Layout 1 1/1/02 6:33 AM Page 1



# నెదర్లాండ్స్‌పై అఫ్ఘాన్ గెలుపు




## 7 వికెట్ల తేడాతో ఘన విజయం

## పాయింట్ల పట్టికలో 5స్థానానికి చేరిక

## పాకిస్థాన్ సెమీస్ ఆశలకు గండి

**లక్నో :** వన్డేవరల్డ్‌కప్‌లో సంచలన ఫలితాలు సాధిస్తున్న అఫ్గానిస్థాన్ క్రికెట్‌జట్టు ఈమెగా టోర్నిలో నాలుగు మ్యాచ్ గెలిచింది. శుక్రవారం లక్నో ఏకనా స్టేడియం వేదికగా నెదర్లాండ్‌తో ముగిసిన 34వ లీగ్ మ్యాచ్‌లో అఫ్ఘాన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుని తమ జైత్రయాత్రను కొనసాగించింది. తొలుత నెదర్లాండ్ 179 పరుగులకే కట్టడి చేసిన అఫ్ఘాన్‌జట్టు ..అనంతరం లక్ష్యాన్ని 31.3ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. దీంతో 7వికెట్ల తేడాతో నెదర్లాండ్‌పై విజయం సాధించింది. ఈవిజయంతో అఫ్ఘాన్ ..పాకిస్థాన్ సెమీస్ ఆశలకు గండికొట్టింది. పాయింట్ల పట్టికలో అఫ్ఘానిస్థాన్ జట్టు ..ఆస్ట్రేలియా ,న్యూజిలాండ్‌తో కలిసి (8) పాయింట్లతో సమానంగా ఉండటం విశేషం. కాగా స్వల్పఛేదనలో బరిలోకి దిగిన అఫ్ఘాన్‌జట్టు ఆరో ఓవర్లోనే వికెట్ కోల్పోయింది. ఈటోర్నిలో వరుసగా విఫలమవుతున్న వికెట్ కీపర్ బ్యాటర్ రెహ్మానుల్లా గుర్బాజ్ (10) మరోసారి నిరాశపరిచాడు. వన్‌డౌన్ వచ్చిన ఇబ్రహీం జద్రాన్ (20) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. 55పరుగులకే రెండు వికెట్లు కోల్పోయినా అఫ్ఘాన్ బెదరలేదు. వరల్డ్‌కప్‌లో నిలకడగా ఆడుతున్న రెహ్మత్‌షా ..(54బంతుల్లో 52, 8ఫోర్లు) మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిది (64బంతుల్లో 56 నాటౌట్, 6ఫోర్లు)తో కలిసి మూడో వికెట్‌కు 77 బంతుల్లోనే 74 పరుగులు జోడించాడు. ఈఇద్దరూ అఫ్గాన్ విజయాన్ని ఖాయం చేశారు. అర్థ సెంచరీ చేశాక రెహ్మత్ షా నిష్క్రమించినా హష్మతుల్లా ..ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్ జాయ్ (28బంతుల్లో 31నాటౌట్ )తో కలిసి లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ ఇరువురూ కలిసి నాలుగో వికెట్ నష్టానికి అజేయంగా 52 పరుగుల జోడించారు.

**పాక్‌కు కష్టమే ..**

నెదర్లాండ్స్‌ను ఓడించిన తర్వాత ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అఫ్ఘానిస్థాన్ ..ఏడుమ్యాచ్‌లలో నాలుగు మ్యాచ్‌లు విజయాలు సాధించి 8పాయింటన్లతో ఐదోస్థానంలో ఉంది. మూడు,నాలుగో స్థానాల్లో ఉన్న అసీస్ ,కివీస్ ఖాతాలో కూడా 8పాయింట్లే ఉన్నా నెట్‌రన్‌రేట్ మెరుగ్గా ఉండటంతో ఆరెండు జట్లు టాప్3,4లో నిలిచాయి. అయితే సెమీస్ చేరాలంటే పాకిస్థాన్ తాము తర్వాత ఆడబోయే న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌జట్లను ఓడించాలి. అంతేగాక ఆఫ్గానిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలు తాము తర్వాత ఆడబోయే మ్యాచ్‌లలో ఓడాలి. ఇదే సమయంలో సెమీస్ చేరడానికి ఆఫ్గాన్‌కు అవకాశం ఉంది. ఆజట్టు ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా ,సౌతాఫ్రికాతో మ్యాచ్‌లలో కూడా ఇదే జోరు కొనసాగించి విజయాలు సాధిస్తే ఆజట్టు క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయం లిఖించడం పెద్దకష్టమేమీ కాదు.



## కోల్‌కతా చేరుకున్న టీమిండియా

## రేపు దక్షిణాఫ్రికాతో రసవత్తర పోరు

**కోల్‌కతా:** వన్డే ప్రంచకప్‌లో వరుసవిజయాలతో దూసుకుకుపోతున్న టీమిండియా ..మరోరసవత్తర పోరుకు సిద్ధమైంది. ఈమెగా టోర్నిలోభాగంగా ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్ వేదికగా దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది. ఈమ్యాచ్‌కోసం భారత జట్టు శుక్రవారం కోల్‌కతా చేరుకుంది. దీంతో ఎయిర్‌పోర్టువద్ద రోహిత్ సేనకు ఘన స్వాగతం లభించింది. బెంగాల్ గడ్డపై అడుగుపెట్టిన టీమిండియా శనివారం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొననుంది. కాగా ఇప్పటికే ఈమెగా ఈవెంట్‌లో ఆడిన 7మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన భారతజట్టు ..సెమీఫైనల్‌లో అడుగు పెట్టింది. భారత్ తన చివరి మ్యాచ్‌లో 302 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది.

## చరిత్ర సృష్టించిన నేపాల్ జట్టు

## 2024 టీ20 వరల్డ్‌కప్‌కు అర్హత

**న్యూఢిల్లీ:** ఓవైపు హోరాహోరిగా వరల్డ్‌కప్ పోరు జరుగుతుంటే ..మరోవైపు నేపాల్ క్రికెట్ జట్టు సంచలనం సృష్టించింది. ప్రపంచకప్‌లో ఆడాలనే తన కలను సాకారం చేసుకుంది. అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న 2024 టీ20 ప్రపంచకప్ అర్హత సాధించింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన యుఏఈ 134 పరుగులు చేయగా ..నేపాల్ 2 వికెట్లు కోల్పోయి మరో 17బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. నేపాల్ బ్యాటర్లలో అసిఫ్ షేక్ (64నాటౌట్) హాఫ్ సెంచరీ చేయగా..ఆజట్టు కెప్టెన్ రోహిత్ పాడేల్ (34) పర్వాలేదనిపించాడు. మరోమ్యాచ్‌లో బెహ్రాయిన్‌పై 10వికెట్ల తేడాతో విజయం సాధించిన ఒమన్‌సైతం 2024 వరల్డ్‌కప్‌కు అర్హత సాధించింది.

# పసిపిల్లలు చనిపోతున్నారు.. మౌనమెందుకు?

## ఇజ్రాయెల్ -హామాస్ ఘర్షణపై ఇర్ఫాన్ పఠాన్



**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్ -హమాస్ మధ్య జరగుతున్న భీకర ఘర్షణతో గాజా ప్రాంతంలో అమాక ప్రజల జీవితం ఛిద్రమవుతుంది. చిన్నారులతో సహా వేలల్లో ప్రజలకు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ దాడుల వలన్ల పౌరులు మృతి చెందడాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖులు ఖండిస్తున్నారు. తాజాగా భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తన అబిప్రాయం వ్యక్తం చేశాడు. " ప్రతిరోజు గాజాలో పదేళ్లలోపు ఎందరో అమాయకపు చిన్నారులు అసలువులు బాస్తున్నారు. ఈసమయంలో ప్రపంచం మౌనం వహిస్తుంది. ఒక క్రీడాకారుడిగా నేను నా గళాన్ని వినిపించగలను. స్పృహ మరిచి చేస్తున్న ఈహత్యలను ఆపేందుకు ప్రపంచ నేతలంతా ఏకం కావడానికి ఇదే సరైన సమయం " అని ఇర్ఫాన్ సామాజజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టి దాన్ని ఐరాస(యుఎన్)ను ట్యాగ్ చేశారు. ఇదివరకు భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా కూడా గాజాలోని మరణాలపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా మీఅభిప్రాయం ఏదైనా సరే..గాజా నీరు, కరెంట్, ఆహారం అందక అల్లాడిపోతున్న ప్రజల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని అభ్యర్థించార

## ఐపిఎల్ 2024 వేలానికి ముహూర్తం ఖరారు

## డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా వేలం




**న్యూఢిల్లీ:**ఐపిఎల్ 2024 సీజన్‌కు సంబంధించిన మినీ వేలానికి ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా క్యాష్‌రిచ్ లీగ్ వేలం జరగనుంది. అదేవిధంగా ఈవెంట్‌లో భాగమయ్యే మొత్తం 10ఐపిఎల్ ప్రాంఛైజీలు తమ రిటైన్ ,విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాను నవంబర్ 26 నాటికి ఐపిఎల్ కమిటీకి సమర్పించాలి. కాగా ఐపిఎల్ వేలం భారత్‌లో కాకుండా బయట దేశంలో జరగడం ఇదే తొలిసారి. కాగా ఈసారి వేలం ఒక్కో ప్రాంఛైజీ విలువ రూ.95కోట్లుగా ఉంది. ఇప్పుడు రూ.5కోట్లు పెరిగితే ఒక్కో ప్రాంఛైజీ 100కోట్ల మొత్తాన్ని కలిగి ఉంటుంది.

# శ్రీలంకలో యుపిఐ సర్వీస్!: నిర్మలా సీతారామన్


**కొలంబో, నవంబరు 3:** శ్రీలంకలో యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) త్వరలో ప్రారంభం అవుతోందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. శ్రీలంకలో మూడు రోజుల పర్యటనలో ఉన్న ఆమె, ఒక కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. భారత్ డిజిటల్ చెల్లింపు ప్రమాణీకరణ యుపిఐ పరిధి విదేశాలలో కూడా నిరంతరం పెరుగుతుండడం విశేషం. అనేక దేశాలు ఈ చెల్లింపు విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇప్పుడు దీనికి త్వరలో శ్రీలంక పేరు కూడా చేరబోతోంది. భారతదేశంతో పాటు మొత్తం ప్రపంచంలో యుపిఐ ఆధిపత్యం చాలా వేగంగా పెరుగుతోంది. ఈ చెల్లింపు వ్యవస్థ భారతదేశంలో గొప్ప విజయాన్ని సాధించిన తర్వాత, ఇప్పుడు పొరుగు దేశం శ్రీలంక కూడా దీనిని అనుసరించబోతోంది. భారతీయ తమిళులు శ్రీలంకకు వచ్చి 200 యేళ్ల పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఇందులో త్వంలో శ్రీలంకలో యుపిఐని ప్రారంభిస్తామని చెప్పారు. రెండు దేశాల మధ్య పెరుగుతున్న కనెక్టివిటీతో మేము అనేక ఇబ్బందులను



అధిగమించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలుగుతామని తెలిపారు. భారత దేశం శ్రీలంకకు కష్టసమయాల్లో సహాయం చేసిందని, దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి భారతదేశం 4 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. కష్టకాలంలో శ్రీలంకకు ఆర్థిక సాయం అందించిన తొలి దేశం భారతే అని నిర్మలా అన్నారు. భారతదేశంలో యునిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ వినియోగం గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా పెరిగింది. దీని తర్వాత అనేక ఇతర దేశాలు కూడా ఈ డిజిటల్ చెల్లింపు సాంకేతికతపై తమ ఆసక్తిని చూపించాయి. శ్రీలంకతో పాటు ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాలు కూడా ఈ టెక్నాలజీని ఆమోదించాయి. ఫిబ్రవరి 2023లో, ఈ చెల్లింపు వ్యవస్థకు సంబంధించిన ఒప్పందంపై సింగపూర్ సంతకం చేసింది. దీని తర్వాత ఇప్పుడు మీరు సింగపూర్ నుంచి భారతదేశానికి క్యూఆర్ కోడ్, మొబైల్ నంబర్ ద్వారా మాత్రమే డబ్బు లావాదేవీలు చేయవచ్చు.

## వాడని ఫోన్ నంబరు 3 నెలల తర్వాతే వేరొకరికి: ట్రాయ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** డీయాక్టివేట్, రద్దు చేసుకున్న మొబైల్ నంబర్లను కనీసం 90 రోజుల తర్వాతే వేరొకరికి కేటాయిస్తామని టెలికం నియంత్రన సంస్థ ట్రాయ్ సుప్రీంకోర్టుకు తెలిపింది. వ్యక్తుల డేటా గోప్యతను దృష్టిలో పెట్టుకుని కొత్త వ్యక్తులకు నంబర్‌ను కేటాయించే విషయంలో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. రద్దైన డీయాక్టివేట్ అయిన నంబర్ల విషయంలో సుప్రీంకోర్టులో దాఖలైన ఓ పిటిషన్‌పై ఈ మేరకు సమాధానం ఇచ్చింది. చాలా మంది తమ ఫోన్ నంబర్లను వినియోగించకుండా వదిలేస్తుంటారు. దీంతో అవి కొన్నాళ్లకు డీయాక్టివేట్ అయిపోతాయి. మరికొందరు ఎక్కువ నంబర్లు ఉన్నప్పుడు నంబర్లను రద్దు చేసుకుంటూ ఉంటారు. ఇలా రద్దైన నంబర్లు కొన్నాళ్ల తర్వాత వేరొకరికి కేటాయిస్తారు. ఇలా చేయడం వల్ల ఆ నంబర్ వాడిన వ్యక్తి డేటా దుర్వినియోగానికి గురయ్యే అవకాశం ఉందంటూ 2021లో సుప్రీంకోర్టులో ఓ రిట్ పిటిషన్ దాఖలైంది. వాట్సప్ అకౌంట్ ఇన్ఫర్మేషన్ సహా వ్యక్తుల పర్సనల్ డేటా ప్రమాదంలో పడే అవకాశం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. ఫోన్ నంబర్ల రీసైక్లింగ్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై ట్రాయ్ తన స్పందనను తెలియచేసింది. మునుపటి చందాదారుడి గోప్యతకు భంగం వాటిల్లకుండా ఉండేందుకే 90 రోజుల వ్యవధిని పాటిస్తున్నామని ట్రాయ్ తెలియచేసింది. సబ్‌స్క్రైబర్లు సైతం తన స్పందనను కోర్టుకు తెలియచేసింది. ఇలాంటి సందర్భాల్లో డేటా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అకౌంట్ ఇన్-యాక్టివిటీని తాము పరిశీలిస్తామని, ఒకవేళ 45 రోజుల కంటే ఎక్కువ రోజుల పాటు ఇన్-యాక్టివ్ మోడల్‌లో ఉండి, ఆ తర్వాత కొత్త డివైజ్‌లో యాక్టివేట్ అయితే అందులోని డేటా మొత్తం ఆటోమేటిక్‌గా తొలగిపోతుందని వాట్సప్ పేర్కొంది. దీని వల్ల వ్యక్తుల డేటా అక్రమార్కుల చేతిలో దుర్వినియోగం కాకుండా ఉంటుందని తెలిపింది.



## ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ షురూ

**ముంబై, నవంబరు 3:** ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ శుక్రవారం సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఈ ఐపిఒ నవంబరు 7 మంగళవారంతో ముగుస్తుంది. ఇఎస్ఎఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరు ప్రైస్‌ను రూ.57నుంచి రూ.60 వరకు నిర్ణయించారు. ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు లాట్ పరిమాణం 250 ఈక్విటీ షేర్లుగా ఉన్నాయి. ఇఎఫ్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ ఇష్యూలో 50శాతం కంటేఎక్కువ షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 35శాతం రిజర్వ్ చేసింది. ఎంప్లాయి రిజర్వ్ పోర్షన్‌లో వేలం వేసిన అర్హులైన ఉద్యోగులకు ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ.5 తగ్గింపు అందిస్తారు. నవంబరు 2, గురువారం ఇఎఫ్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ యాంకర్ పెట్టుబడిదారుల నుంచి రూ.135.15 కోట్లను సేకరించింది. ఒక్కో షేరుకు రూ.60 చొప్పున 2,25,24,998 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ ఎక్చేంజీలకు తెలియచేసింది. బిఎన్‌పి పరిబాస్ ఆర్బిట్రేజ్, కాప్తాల్ మారిషస్, ఫౌండర్స్ కలెక్టివ్ ఫండ్, ఎసిఎం గ్లోబల్ విసిసి ఫండ్, కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్, ఎడెల్వీస్ టోక్యో లైఫ్ ఇన్సూరెన్స్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్‌బిఐ జనరల్ లైఫ్ ఇన్సూరెన్స్, అనంత కేపిటల్ వెంచర్స్, ఆల్కెమ్, విసిసి యాంకర్ పెట్టుబడిదారులుగా ఉన్నారు. ఇఎస్ఎఎఫ్ బ్యాంకు ఐపిఒలో కంపెనీ రూ.390.7 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేసింది. ముగ్గురు షేర్‌హోల్డర్‌ల ద్వారా రూ.72.3కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ఆఫర్-ఫర్-సేల్ (ఒఎఫ్ఎస్) ఉంటుంది. ఐపిఒ నుంచి రూ.463 కోట్లను సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఒఎఫ్ఎస్‌లో ప్రమోటర్ ఇఎస్ఎఎఫ్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ రూ.49.26 కోట్ల విలువైన షేర్లను విక్రయిస్తాయి. అయితే పిఎన్‌బి మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.23.04 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నాయి.




# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసింది. బిఎస్ఇ సెన్సెక్స్ 282 పాయింట్లు లాభపడి 64,363 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 97 పాయింట్లు పెరిగి 19,230 పాయింట్ల వద్ద నిలిచింది. ముడి చమురు అధిక అస్థిరతను చవిచూడడంతో యుఎస్ డాలర్ ఇండెక్స్, బాండ్ ఈల్డ్‌లు రెండింటిలో లాభాలను పరిమితం చేయడంతో అంతర్జాతీయ మార్కెట్లు కోలుకున్నాయి. యుఎస్ ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్స్ రాకపోయేసరికి డాలర్ ఇండెక్స్, యుఎస్ 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్‌లు రెండింటిలో లాభాలను పరిమితం చేయడంతో అంతర్జాతీయమార్కెట్లు కోలుకున్నాయి. యుఎస్ ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్స్ రాకపోయేసరికి డాలర్ ఇండెక్స్, డాలర్ ఇండెక్స్ 106మార్కుల దిగువకు పడిపోయింది. యుఎస్ 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్‌లు కూడా 4.70శాతం దిగువకు పడిపోయాయి. మరోవైపు బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ కూడా వడ్డీరేట్లను మార్చలేదు. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో టైటాన్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ ఎన్, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, హిందుస్థాన్



యూనిలీవర్, ఐటిసి, పవర్‌గ్రిడ్, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి, కోటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టాల్లో ముగిసాయి.

సెప్టెంబరు త్రైమాసికంలో జొమాటో వరుసగా రెండవ త్రైమాసిక నికర లాభం రూ.36 కోట్ల వద్ద నమోదుచేసింది. అదే సమయంలో ఆదాయం 71శాతం పెరిగి రూ.2,848 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం విస్తృత ఇ-కామర్స్ రంగం అధిక ద్రవ్యోల్బణం, మ్యూట్ డిమాండ్ ఒత్తిడితో కొట్టుమిట్టాడుతోంది. గత యేడాది ఇదే త్రైమాసికంలో జొమాటో రూ.302 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేయగా, దాని ఆదాయాలు రూ.1,661 కోట్లుగా ఉన్నాయి. శుక్రవారం జొమాటో 9 శాతానికిపైగా పెరిగి రూ.117లకు చేరుకుంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ లిమిటెడ్‌తో అర విండ్ ఫ్యాషన్స్ షేర్ కొనుగోలు ఒప్పందం (ఎస్‌పిఎ) కుదుర్చుకుంది.

## ఏరోస్పేస్, ఈవీ విడిభాగాల ఉత్పత్తిలోకి రేమండ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ టెక్స్‌టైల్ వ్యాపార సంస్థ రేమండ్‌గ్రూప్‌ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్ విడిభాగాల వ్యాపారంలోకి అడుగుపెట్టనుంది. మైని ప్రెసిషన్ ప్రొడక్ట్ లిమిటెడ్‌లో 59.25 శాతం వాటాను కొనుగోలు చేయడం ద్వారా ఈ వ్యాపారంలోకి ప్రవేశించనుంది. మొత్తం రూ.682కోట్లతో వాటాను కొనుగోలు చేయనుంది. కొంత రుణం, మరికొంత సొంతనిధులను ఇందుకోసం వినియోగించనుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో లావాదేవీని పూర్తి చేయనున్నట్లు రేమండ్ గ్రూప్ స్టాక్ ఎక్చేంజీకి సమాచారం ఇచ్చింది. ఎంపిపిఎల్‌లో వాటాల కొనుగోలు ద్వారా రేమండ్ గ్రూప్‌నకు ఉన్న ఇంజినీరింగ్ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని రేమండ్ గ్రూప్ భావిస్తోంది. రేమండ్ గ్రూప్‌నకు చెందిన జెకెప్లయిస్ అండ్ ఇంజినీరింగ్ కంపెనీ అనుబంధ సంస్థ అయిన రింగ్ ప్లస్ ఆక్వాలిమిటెడ్ ద్వారా ఈ కొనుగోలు పూర్తి చేయనుంది. కొనుగోలు పూర్తయ్యాక జెకె ఫైల్స్, ఆర్‌పిఎఎల్, ఎంపిపిఎల్ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి కొత్త సంస్థను ఏర్పాటుచేయాలని రేమండ్ గ్రూప్ భావిస్తోంది. కొత్తగా ఏర్పాటయ్యే కంపెనీలో రేమండ్‌కు 66.3 శాతం వాటా ఉండనుంది. వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ ఎలక్ట్రిక్ వాహనాల వంటి వ్యాపార విభాగంలో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వీలు పడుతుంది' అని రేమండ్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హరి సింఘానియా తెలిపారు.

## ఆపిల్‌కు భారత్ కీలక మార్కెట్: టిమ్ కుక్

**న్యూయార్క్, నవంబరు 3:** భారత్ మార్కెట్‌ను ఆపిల్ చాలా కీలకంగా భావిస్తోందని ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ పునరుద్ఘాటించారు. తాము ప్రధానంగా దృష్టిసారించిన మార్కెట్లలో ఇదొకటని తెలిపారు. అతిపెద్ద మార్కెట్ అయిన భారత్‌లో తమ వాటా చాలా తక్కువగా ఉందని వెల్లడించారు. తమ కంపెనీ వృద్ధికి ఇక్కడ చాలా అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో భారత్‌లో ఆపిల్ ఆదాయం రికార్డు స్థాయిలో నమోదైనట్లు టిమ్‌కుక్ తెలిపారు. రెండంకెల వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. భారత్‌లో చాలా మంది మధ్యతరగతి ఆదాయ వర్గంలోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆపిల్ ఉత్పత్తుల విక్రయాలు మెరగవుతున్నాయని తెలిపారు. ముంబై, ఢిల్లీలో రిటైల్ స్టోర్లను తెరచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అవి తమ అంచనాల కంటే మెరుగ్గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే ఆరంభంలో లభించినంత స్పందన మాత్రం లేదన్నారు. మరోవైపు చైనాలో నమోదైన వృద్ధితో భారత్‌ను పోల్చలేమని, ప్రాంతాన్ని బట్టి పరిస్థితులు మారతాయన్నారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఆపిల్ ఆదాయం 89.5 బిలియన్ డాలర్లుగా నమోదైంది. క్రితం యేడాది నమోదైన 89.5 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఒక శాతం క్షీణత కనిపించింది. మరోవైపు భారత్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 48శాతం పెరిగి రూ.49,322 కోట్లకు చేరినట్లు బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ ఇటీవల వెల్లడించింది. మరోవైపు ఐఫోన్ 17 మోడల్‌ను భారత్‌లో అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడే తయారుచేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే సంవత్సరం రెండో అర్థభాగంలో ఈ ఫోన్ల తయారీని ప్రారంభించేందుకు ఆపిల్‌కు కాంట్రాక్టు తయారీ సంస్థలైన ఫాక్స్‌కాన్, పెగట్రాన్, టాటా గ్రూపు కొనుగోలు చేసిన విస్ట్రాన్ సన్నద్ధమయ్యే అవకాశం ఉందని కూడా వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.